UNIVERSAL LIBRARY
OU_206284
UNIVERSAL LIBRARY

OUP—552—7-7-66—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T294 / V46K Accession No. T1891

Author

Title కార్తీక మాహాత్మ్యము.

This book should be returned on or before the date last marked below.

శ్రీః.

స్కాన్దపురాణాన్తర్గత

# శ్రీకార్తికమాహాత్మ్యము

## ఆంధ్రతాత్పర్యసహితము.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1936.

*All Rights Reserved.*

శ్రీ ర స్తు.

# శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే

## ప్రథమోఽధ్యాయః.

హరిః ఓమ్.

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం,
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే.
అభీప్సితార్థసిద్ధ్యర్థం పూజితో యస్సురైరపి,
సర్వవిఘ్నచ్ఛిదే తస్మై గణాధిపతయే నమః. ౧

యా కుందేందుతుషారహారధవళా యా శుభ్రవస్త్రావృతా
యా వీణావరదండమండితకరా యా శ్వేతపద్మాసనా,
యా బ్రహ్మాచ్యుతశంకరప్రభృతిభిర్దేవైస్సదా పూజితా
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేషజాడ్యాపహా. ౨

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుర్గురుర్దేవో మహేశ్వరః,
గురుస్సాక్షాత్పరం బ్రహ్మ తస్మై శ్రీగురవే నమః. ౩

జ్ఞానానందమయం దేవం నిర్మలస్ఫటికాకృతిం,
ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవ ముపాస్మహే. ४

ఋషయ ఊచుః—వసిష్ఠేన విదేహాయ కథితం బ్రూహి నో మునే, శ్రోతుకామా వయం త్వత్తః కార్తికోత్తమ ముత్తమమ్. ౧. శ్రీసూతః—కార్తికస్య చ మాహాత్మ్యం సర్వ ధర్మసమృద్ధయే. ౨ వసిష్ఠేన విదేహాయ కథితం కీర్తివర్ధనమ్, బ్రహ్మణా కథితం తద్వ న్నారదాయ మహాత్మనే. ౩. మహాదేవేన పార్వత్యై రమాయై చక్రిణా తథా, త దహం సంప్రవక్ష్యామి శృణ్వంతు మునయోఽఖిలాః. ४. యచ్ఛ్రుత్వా ముచ్యతే జంతుర్జన్మసంసారబంధనాత్, అగాత్కదాచిద్వై దేహీం వసిష్ఠో బ్రహ్మనందనః. ౫. దిష్ట్యా సిద్ధాశ్రమం గంతుం విదేహగృహ మావిశత్, దృష్ట్వా విదేహ స్తం విప్ర మాసనా

---

మొదటియధ్యాయము.

తొల్లి యొకప్పుడు శౌనకాదిమహర్షులు సూతపౌరాణికుం గాంచి, యోమహాత్మా! తమవలనఁ గార్తికమాసమాహాత్మ్యమును వినఁగోరుచున్నాము. మా కానతీయవే యని యడిగిన, సూతుఁ డిట్లనియె. ఈమాసమహిమంబును పూర్వము వసిష్ఠమునీంద్రుఁడు జనకమహారాజునకును, బ్రహ్మ నారదమునీంద్రునకును, ఈశ్వరుఁడు పార్వతికిని, మహావిష్ణుండు లక్ష్మీదేవికిని నుపదేశించిరి. ఈమహిమంబును వినిన, జన్మజన్మంబులందు నొనర్చిన పాపంబు లెల్లఁ దొలఁగును. మీరు సావధానులరై వినుండు.

తొల్లి యొకప్పుడు బ్రహ్మపుత్రుఁ డయిన వసిష్ఠమహాముని సిద్ధాశ్రమంబునకుఁ బోవుచు, మార్గవిశ్రాంతి తీర్చుటకై జనకరాజునగరంబగు మిథిలకుఁ బోయెను. అంత నాజనకరాజు తననగరున కేతెంచిన వసిష్ఠమునీంద్రుఁ గాంచి యాసనంబు డిగ్గి దండవత్ప్రణామంబు లాచరించి యన్నివిధం

దవరుహ్యా చ. ౬. ననామ దండవ ద్భూమౌ సంతోషపులకాంకితః, అర్ఘ్యపాద్యాదిభిస్సమ్య గభ్యర్చ్య విధివ త్తదా. ౭. పాదప్రక్షాళన స్యాపః స్వయం ధృత్వాఽథ మస్తకే, తస్య దివ్యాసనం దత్వా భక్తిభావేన తం మునిమ్. ౮. ఉత్ఫుల్ల వదనాంభోజం సర్వభూతదయాపరమ్, శాంతం దాంతం సదాచారం బాలసూర్యసమప్రభమ్. ౯. సమస్తగుణసంపన్న ముువాచ నృపతి స్తదా. రాజా—ధన్యోఽస్మి కృతకృత్యోఽస్మి దర్శనా త్తవ భూవర. ౧౦. అస్మాకం పితర స్సర్వే తృప్తిమాయాంతి సాంప్రతమ్, మహతాం దర్శనం శ్రేష్ఠం దుర్లభం గృహమేధినామ్. ౧౧. భవే దాగమనం మహ్యం హేతుః కల్యాణసిద్ధయే. శ్రీ సూతః—ఏవం వదంతం రాజానం విప్రేంద్రంఫుల్లలోచనః. ౧౨. కృపాభావేన సంతుష్టః ప్రాహేదం ప్రహసన్నృపమ్, స్వస్తి తేఽస్తు నృపశ్రేష్ఠ యాస్యామ్యాశ్రమమండలమ్. ౧౩. శ్వో యజ్ఞో భవితాఽస్మాకం ద్రవ్యం దాతు

---

బులఁ బూజ లొనరించి పులకితగాత్రుఁడై యానందంబున డెంద ముప్పొంగఁగడుభక్తితో నతనికి నర్ఘ్యపాద్యముల నొసఁగి యమ్మునీంద్రునితో నిట్లనియె. మహీసురోత్తమా! తమరాకవలన నాజన్మంబు సఫలంబయ్యె. నా పెద్దలెల్లఁ దనివి నొందిరి.

లోకంబున సజ్జనదర్శనంబు గృహస్థులకు సులభము గాదు. ఎన్నో జన్మంబుల నొనర్చిన పుణ్యములకు ఫలంబు. ఇప్పుడు తమరాక నా కెన్నియో తెఱఁగుల మేలొనర్చుటకే కాని వేఱు కాదు. తమరాకకుఁ గారణంబు తెలిఁగించి నన్నుఁ గృతార్థుం జేయవే యని యడుగ వసిష్ఠమునీంద్రుఁడు చిఱునగవు మోమున నొలయ జనకమహారాజుతో నిట్లనియె. నరేంద్రా! నీకు మేలయ్యెడు. సిద్ధాశ్రమంబున నొకజన్నంబు జరుగ నున్నది. మే మక్కడికిఁ బోవుచున్నారము. తాము జన్నమునకు వలసిన ద్రవ్యం బొసఁగవలయు నని

మి హార్హసి. రాజా—దాస్యామి ద్రవిణం భూరి ధర్మగోప్యం మహామునే. ౧౪. త్వత్తోఽహం జ్ఞాతు మిచ్ఛామి శ్రోతౄణా మఘనాశనమ్, జానాసి సర్వధర్మాణాం సూక్ష్మం భూరి ఫలప్రదమ్. ౧౫. జ్ఞాతు మిచ్ఛామి విప్రేంద్ర ధర్మం వక్తుమిహార్హసి, కార్తిక స్సర్వమాసేభ్యో ధర్మేభ్యో హ్యధికః కథమ్. ౧౬. శ్రోతుకామాయ మే బ్రూహి ధర్మజ్ఞోఽసి మహామతే. వసిష్ఠః—శృణు రాజ న్ప్రవక్ష్యామి శ్రోతౄణా మఘనాశనమ్. ౧౭. సాధు త్వ యోదితా వాణీ లోకోద్ధరణహేతవే, పూర్వకర్మవిపాకేన సత్వశుద్ధిః ప్రజాయతే. ౧౮. తులాసంస్థే దినకరే కార్తికే మాసి యో నరః, స్నానం దానం

---

యడిగెను. జనకనరేంద్రుఁడును వసిష్ఠమునీంద్రునిఁ గాంచి ధనం బెల్ల దానంబుచే సంరక్షింపవలయును. దానంబు సేయని ధనంబు నశించును. కావున తమయానతిచొప్పున విస్తారధనం బొసఁగెదను. వినువారలకు సకలపాపంబులఁ బోకార్చు నొక్క-చరిత్రము సెలవిండు. తమకుఁ దెలియని ధర్మంబులేవియుం లేవు. సకల ధర్మములలోని సూక్ష్మంబుల నెఱిఁగినవాఁడవు. తాము సకల ధర్మముల మా కెఱింగింపఁ జాలుదురు. కార్తికమాసంబు సకలమాసంబులలో శ్రేష్ఠమందురు. అదెట్లు మాసంబులలో నెల్ల సుప్రసిద్ధంబయ్యె? తాము సకలధర్మవేత్తలు, గాన, నా కీ కార్తికమాసమహిమం బెఱిఁగింపరేయని యడుగ నమ్మునీంద్రుఁడిట్లనియె. ఓరాజేంద్రా, వినుము. వినువారికి దోసఁగులెల్లఁ దొలఁగించి పుణ్యంబుల నొసంగు కార్తికమాసమహిమంబు నెఱిఁగించెద. జన్మాంతరకర్మపరిపాకమువలన సత్త్వశుద్ధి గలుగును. సూర్యుఁడు తులాలగ్నంబున నుండ, కార్తికమాసంబున నేమానవుఁడు పరిశుద్ధమనస్సుతో స్నానదానములును, పితృశ్రాద్ధమును, దేవార్చనంబును నాచరించునో,

పిత్రృశ్రాద్ధం అర్చనం శుద్ధమానసః. ౧౯. త దక్షయ్యఫలం ప్రాహు ర్య త్కరోతి నరేశ్వర, సంక్రమం వా సమారభ్య మాస మేకం నిరంతరమ్. ౨౦. మాసస్య ప్రతిపద్యాం వా ప్రారభే త్కార్తిక వ్రతమ్, నిర్విఘ్నం కురు మే దేవ దామోదర నమోఽస్తు తే. ౨౧. ఇతి సంకల్ప్య విధివ త్పశ్చా త్స్నానం సమాచరేత్, మార్తాండోదయవేళాయాం కార్తిక్యాం కారయేన్నృప. ౨౨. కావేర్యాం కార్తికే మాసి నదీస్నానం విశిష్యతే, తులారాశిం గతే సూర్యే గంగా త్రైలోక్యపావనీ. ౨౩. సర్వత్ర ద్రవరూపేణ సా సంపూర్ణా భవేత్తదా, యస్మి న్స్నాస్తే హృషీకేశ స్తులాయాం గోష్పదోదకే. ౨౪. తటాకకూపకుల్యాసు నిత్యం సన్నిహితో హరిః, నృపైషాం చ తదాచారో వర్ణినాం కార్తికే తథా. ౨౫. గంగాం నత్వా శనై ర్విప్రో నమస్కృత్య హరిం స్మరన్, ప్రక్షాళ్య పాదౌ హస్తౌ చ ఆచమ్య

---

ఆస్నానాదులవలనిఫలంబు లెన్నటికిని దఱుగవు. కార్తికమాసము సంక్రాంతి మొదలుకొనియో శుద్ధపాడ్యమి మొదలుకొనియోయాకార్తికవ్రతము ప్రారంభింపవలయును. ఓదామోదరా! కార్తికవ్రతంబు నిర్విఘ్నముగా నెఱవేర్పవలయును అని సంకల్పించి, సూర్యోదయవేళయందే కార్తికస్నానవ్రతంబు నాచరింపవలయును. సూర్యుఁడు తులారాశిగతుఁడైనయప్పుడు త్రైలోక్యపావని యగు గంగాదేవి యన్ని ప్రదేశములను ద్రవరూపంబున నిండియుండును. ఇట్టితులామాసమున గోవుపాదమంతటిజలమయప్రదేశమున నైతము మహావిష్ణుండు సన్నిహితుఁడైయుండు. గుంటలు, చెఱువులు, బావులందును విష్ణువు సన్నిధానంబునొసఁగు. అట్టియాకార్తిక మాసంబున విప్రుఁడు హరినామస్మరణము సేయుచు, కాలుసేతులు కడుగుకొని యాచమనము నొనర్చి,

ప్రయత శ్శుచిః. ౨౬. అతిశుద్ధేన మంత్రేణ చాను
జ్ఞాతోఽథ భైరవాత్, కటిప్రమాణ ముదకం గత్వా స్నానం
సమాచరేత్. ౨౭. దేవాన్పితౄ నృషీన్భక్త్యా తర్పయిత్వా
యథావిధి, త త్రాఘమర్షణం కుర్యా ద్భక్తిభావేన
కేశవ. ౨౮. జాన న్నాలోడ్య తత్తోయం అంగుష్ఠాగ్రేణ
భూమిప, పశ్చాత్తీరమనుప్రాప్య కుర్యాత్తత్రోదకాంజలిమ్.
౨౯. నిష్పీడ్య ధృతవస్త్రం తు ద్వి రాచమ్య తతో నృప, న
కుర్యా దార్ద్రవస్త్రేణ శిరసోద్వర్తనం సదా. ౩౦. ధారయేద్ధౌ
తవస్త్రం తు నారాయణ మనుస్మరన్, తతోర్ధ్వపుండ్ర
కాన్ ధృత్వా గోపీచందనతో ద్విజః. ౩౧. సంధ్యా ముపా
స్య విధివ ద్గాయత్రీజప మాచరేత్, తత శ్చాగ్ని మనుక్రమ్య
హుత్వాచౌపాసనం శుభమ్. ౩౨. బ్రహ్మయజ్ఞం తతః కృత్వా

---

కడుఁ బరిశుద్ధుఁడై, యింద్రియనిగ్రహం బొనర్చి, కాలభైరవులయనుజ్ఞ నైకొని, మొలబంటినీటిలోఁ దిగి, స్నానం బొనర్ప వలయును. అట్లు స్నానం బొనర్చి స్నానాంగ దేవర్షి పితృదేవతాతర్పణము భక్తితో గావించి, అఘమర్షణసూక్తములను జపించి, యానీటిని బొట్టన వ్రేలితోఁ గలియఁబెట్టి, తటాకంబుగట్టునఁ జేరి యర్ఘ్యము నొసంగవలయును. తర్వాత, కట్టుబట్టను జక్కఁగాఁబిడిచికొని, యిరుమాఱులాచమనము చేసి, పొడిబట్టతోఁదలదుడుచుకొనవలయును గాని, తడిబట్టతోఁ దల దుడుపరాదు. అట్లు తల దుడుచుకొని మడుగుబట్టలఁ గట్టి భగవన్నామము స్మరించుచు, గోపిచందనంబుతో నూర్ధ్వపుండ్రముఁ దాల్చి, సంధ్యావందనము సేసి యర్ఘ్యప్రదానం బొనర్చి, గాయత్రీజపంబు సేయవలయును.

అటుపిమ్మట నగ్నిహోత్రము వేల్చి, యౌపాసనంబు గావించి, బ్రహ్మయజ్ఞ వైశ్వదైవములను గావించి, దేవతార్చనకై తమయింటితోటలం

దేవపూజాం సమాచరేత్, ఆహృత్య పూజాపుష్పాణిస్వారా మోద్భవనాని చ. 33. షోడశైరుపచారై శ్చ సాలగ్రామ నివాసినమ్, శంఖచక్రధరం దేవం భక్తిభావేన చార్చయేత్. 34. తతః పురాణపఠనం శ్రుత్వా భక్తిసమన్వితః, గృహం గత్వా హరిం పూజ్య వైశ్వదేవ మతఃపరమ్. 35. భుక్త్వా చాంతే ద్వి రాచమ్య పురాణశ్రవణం పునః, దినాంతే సర్వ కర్మాణి సమాప్య విధివ న్నృప. 36. ప్రదోషసమయే రాజన్ విష్ణోర్వా శంకరస్య చ, యథాశ క్త్యనుసారేణ దీపప్రజ్వాలనం శుభమ్. 37. భక్ష్యభోజ్యాదిభిస్సమ్యగర్చయేద్భక్తవత్సలమ్, వాచా. స్తోత్రం చ తద్విష్ణోః శైవం వా వాగ్యతశ్శుచిః. 38. జప్త్వా తద్ధ్యాననిరతః నమస్కారం తతః క్రమాత్, ఏవం యః

దున్నపూవులు గోసితెచ్చి; సాలగ్రామమునం దున్న శ్రీవిష్ణువును శంఖచక్ర గదాధారినిగా భావించి భక్తితో షోడశోపచారపూజలతోఁ బూజింపవల యును. ఆవల భక్తితోఁ గూడి, పురాణపఠనము గావించి, యింటి కేగి, దేవతార్చన గావించి, వైశ్వదేవంబు నొనర్చి, యతిథిపూజ చేసి, తానును బంధుజనులతోడ భోజనంబుసల్పి, యావల రెండుపర్యాయము లాచమించి, మధ్యాహ్నమున కావలఁ బురాణశ్రవణంబుసేసి, సాయంకాలమున సంధ్యా వందనాదికార్యముల నెఱవేర్చి, ప్రదోషసమయంబున విష్ణుసన్నిధానంబు ననో, శివసన్నిధానంబుననో దీపారాధనంబు గావించి, భక్ష్యభోజ్యాదుల తోడ భక్తవత్సలుఁ డగు విష్ణువును బూజింపవలయును. తరువాత, తనకు వచ్చినవిష్ణుస్తోత్రములను శివస్తోత్రములను పఠించి, మౌనియై, భగవద్ధ్యాన మందు మునిఁగియుండవలయును.

కార్తికే మాసి కురుతే భక్తిన మ్రధీః. ౩౯. స యాతి వైష్ణవం ధామ పునరావృత్తివర్జితమ్, ఇహ జన్మని య త్పాపం య త్పాపం పూర్వజన్మని. ౪౦. త త్పాపం విలయం యాతి కార్తికవ్రత ముత్తమమ్, బ్రాహ్మణః క్షత్రియో వైశ్యః శూద్ర శ్చైవ తపోధన. ౪౧. స్త్రియో వా భక్తిభావేన కార్తికోక్తం చరే ద్యది, తే యాంతి వైష్ణవం లోకం పునరావృత్తివర్జితమ్. ౪౨. కార్తికే ధర్మనిరతం దృష్ట్వా మోదతి యః పుమాన్, తద్దినాఘనివృత్తి స్స్యాత్ నాత్ర కార్యా విచారణా. ౪౩.

ఇతి శ్రీ స్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే, ప్రథమోఽధ్యాయః.

---

ఇట్లేమానవుఁడు భక్తితో నడఁగినవాఁడై కార్తికమాసంబున ననుష్ఠానంబు లాచరించుచున్నాఁడో, అతఁడు పునరావృత్తిరహితమైన మోక్షము నొందుచున్నాఁడు. ఈజన్మమందలి పాపములును, పూర్వజన్మములందలి పాపములును కార్తికవ్రతానుష్ఠానంబుచే నశించుచున్నవి. బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రులు గాని, స్త్రీలు గాని, పురుషులుగాని, కార్తిక వ్రతంబు నాచరించిరేని, మఱల పుట్టుకలేని విష్ణులోకంబు నొందుచున్నారు. కార్తికమాసధర్మంబుల నాచరించు మానవునిఁ జూచినవానికి ఆదినమందలి పాపము సర్వంబు తొలంగును. దీని కేసందియమును లేదు.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి ప్రథమాధ్యాయము.

# ద్వితీయోఽధ్యాయః.

శ్రీ వసిష్ఠః—శృణు రాజన్ ప్రవక్ష్యామి మాహాత్మ్యం కార్తికస్య చ, కర్మత్రయకృతా త్పాపా న్ముచ్యతే శ్రవణాదపి. ౧. యః కార్తికే మాసి నృపః సోమవారవ్రతం చరేత్, సోమశేఖరతుష్ట్యర్థం స యాతి శివమందిరమ్. ౨. కార్తికామిందువారే తు స్నానదానజపాదికమ్, అశ్వమేధసహస్రాణాం ఫలం ప్రాప్నో త్యసంశయః. ౩. ఉపవాసం చైకభక్తం నక్తం చాయాచితవ్రతమ్, స్నానం చ తిలదానం చ షడ్విధం కవయోవిదుః. ౪. ఉపవాససమర్థానా ముపవాసో విధీయతే, అసమర్థ శ్చోపవాసే నక్తభోజన మాచరేత్. ౫. తదశక్తస్య

---

## రెండవ యధ్యాయము

వసిష్ఠుఁడు వెండియుం జనకమహారాజుతో నిట్లనెను—నృపాలా! కార్తికమాసమాహాత్మ్యము మఱి యెఱిఁగించెద. సావధానుండవై యాలకింపుము. కార్తికమాసమాహాత్మ్య మాలకించినవారికి మనోవాక్కాయములచేఁ జేసినకర్మంబులనుండి విడుదల గలుగును. కార్తికమాసంబున సోమవారవ్రతంబు నాచరించునతఁడు పరమేశ్వరప్రసాదపాత్రుఁడై శివసాయుజ్యము నొందఁగలఁడు. ఆమాసమం దొనర్చు స్నానదానజపము లశ్వమేధాదియాగముల ఫలంబు నొసంగు. ఇందుఁ జేయు వ్రతములాఱు తెఱఁగులు—ఉపవాసము, ఏకభక్తము, (ఒంటిపూటఁ గుడుచుట) నక్తము (రాత్రిమాత్రము భుజించుట), తానడుగక ఇతరులు పెట్టిన భుజించుట, స్నానము, నూఁగులొసఁగుట యని. ఉపవాసము సేయఁగలవా రుపవాసము సేయ నగు. ఉపవాసమునం

తు చ్ఛాయానక్తభోజన ముచ్యతే, తదభావే ద్విజై స్సార్ధం దివాభోజన మేవ వా. ౬. యం ధర్మం కార్తికే మాసి నాచరే ద్యది యే నరాః, కుంభీపాకే తు పచ్యంతే రౌరవే తు యుగాష్టకమ్. ౭. కార్తికే సోమవారే తు ఉపోష్య గతభర్తృకా, సమభ్యర్చ్య విధానేన విష్ణుం లోకైకశంకరమ్. ౮. స్త్రియో వా పురుషా వాఽపి కార్తికే చేందువాసరే, నక్షత్రమండలం దృష్ట్వా యః కుర్యాన్నక్తభోజనమ్. ౯. తేషాం పాపాని నశ్యంతి వహ్నౌ ప్రక్షిప్తతూలవత్, సోమవారే తు కార్తిక్యాం శివలింగాభిషేచనమ్. ౧౦. పూజాం చ పంచనక్తం చ యః కుర్యాత్స శివప్రదః, అత్రైవోదాహరంతీమ మితిహాసం పురాతనమ్. ౧౧. శృణ్వతాం సర్వపాపఘ్నం వక్తౄణా మఘ

---

దసమర్థులు నక్తభోజనము సేయనగు. అందులకు నసమర్థులు ఛాయానక్తము (సూర్యాస్తమయములోన భోజనము) చేయవలయును.

అంతమాత్రము సైతము చేయలేనివారు బ్రాహ్మణోత్తములతోడ మధ్యాహ్నమైన భుజింపనగు. ఇందేదేని యాచరింపనివాఁ డెనిమిదియుగంబుల కాలము కుంభీపాకనరకంబు ననుభవించువాఁడు. కార్తికసోమవారంబున నుపవాసమునొనర్చు ననాథ యగు నబల లోకముల క్షేమంకరుఁ డగు విష్ణువు లోకమునొందు. కార్తికేందువార ముపవాస మొనర్చి, రాత్రి నక్షత్రదర్శనముగావించి, యూవల నక్తభోజనము సేయు స్త్రీపురుషులపాపము లెల్ల నగ్నియందుంచిన దూటరాశివలె భస్మమైపోవు. మఱియు నాకార్తిక సోమవారంబున రుద్రాభిషేకముతోడ శివలింగార్చనంబుగావించి పంచనక్తము (ఐదునక్తములు గావించువాఁడు) శివసాయుజ్యము నొందువాఁడు.

ఇందుల కొకయితిహాసంబు సెప్పెద. విదేహనరపాలా! వినుము. ఆ యితిహాసము విన్నను, చెప్పినను సకలపాపములు తొలఁగు. కాశ్మీరదేశమున

నాశనమ్, కాచి త్కాశ్మీర దేశే తు నామ్నా స్వాతంత్ర్యనిష్ఠు రీ. ౧౨. రూపయౌవనసంపన్నా సుకేశీ సుష్ఠు మంగళా, యాజకస్య సుతా తన్వీ పుంశ్చలీ బహుభాషిణీ. ౧౩. మాతాపితృపరిత్యక్తా శ్వశురాభ్యాం నరేశ్వర, పతిస్తాం కర్కశాం దృష్ట్వా ద్విజస్సౌరాష్ట్రసంభవః. ౧౪. మిత్రశర్మేతి విఖ్యాతో వేదవేదాంగపారగః, సదాచారసమాపన్న స్సర్వభూతదయాపరః. ౧౫. తీర్థయాత్రారత స్సమ్య క్సత్యవాదీ సదా శుచిః, ఏవం సర్వోత్తమో విప్ర స్తర్జితస్తాడితో భృశమ్. ౧౬. సగార్హస్థ్యాభిలాషేణ చేతసాఽసౌ న చాత్యజత్, కదాచి త్కర్కశా క్రుద్ధా పరేషాం రూపతోషిణీ. ౧౭. దుర్జనైః ప్రీతిసంయుక్తై ర్యౌవనోద్రేకబోధితా నృప, ద్రవ్యై రాభరణై స్సమ్య క్సంతుష్టా దుష్టచారిణీ. ౧౮. పతినా ప్రీతియుక్తేన రాత్రౌ శయ్యాం సమాగతా, పతినిద్రాం సమాజ్ఞాయ శనై రుత్థాయ సా తథా. ౧౯. శిలా మాదాయ మహతీం మస్తకే ప్రాక్షిప ద్రుషా, తేన సో

---

నొక పురోహితుని కొక్కకూఁతురు గలదు. దానికి నిష్ఠుర యని పేరు. అయ్యది రూపయౌవనములుగలదియై, లజ్జాభయంబులు మాని, కులధర్మంబు విడిచి గయ్యాళితనంబు గలదై, కులటావృత్తి నవలంబించె. ఈదుష్టురాలి నడతనోర్వఁజాలక, తల్లిదండ్రులు లిలువెడల నడిచిరి. సౌరాష్ట్రదేశసంభవుండును, వేదవేదాంగపారగుఁడును, సదాచారసంపన్నుఁడు నైన యొకవిప్రుఁడాయతివగుణంబు లిట్టివి యని యెఱుఁగక యానిష్ఠురను బరిణ మయ్యెను. అతఁడు సకలభూతదయాపరుఁడును, తీర్థయాత్రలందుఁ దలఁపుగలవాఁడును, సత్యసంధుఁడును నై పరిశుద్ధుఁడై యుండువాఁడు. అట్టివిప్రోత్తముఁ డెప్పుడైనను దనయిల్లాలినడత నోర్వక యించు కంతకఠినముగాఁ బలికెనేని అగయ్యాళి యగు నా చెడిపె మగని గద్దించి మాటాడును. మఱింతకోపము

ఉపి మమా రాథ కర్కశాసంగలాలసః. ౨౦. స్వాయ మా
దాయ తం పృష్ఠే శూన్యకూపే వ్యసర్జయత్, బహుభిర్యావ
నస్థైః తైః పరస్త్రీసంగలాలసైః. ౨౧. కామశాస్త్రకలా
ప్రైశ్చ పరిరంభణచుమ్బనైః, నానాజాతిధరైః పుంభిః వర్ణసం
కరకారణైః. ౨౨. కరోతి సంగమం నిత్యం సా రతిం పతిఘా
తకీ,పతిభక్తిరతస్త్రీణాం కుట్టనీ పరయోజనీ.౨౩.ఏకపత్నీవ్రతా
నాం చ తేషాం రతిపరాఽశుచిః, పరనిందాపరద్వేషీ సర్వదేవ
పరాఙ్ముఖీ. ౨౪ దంభేన వా దయాహీనా పరిహాసేన మా

---

వచ్చినా యాబ్రాహ్మణుని దండప్రహారమొనర్చి, యాతని నోరెత్తనీయకుం
డెను. అట్లా విప్రుఁడు గడుఁ గడగండ్లు పడుచుండియుం గృహస్థధర్మమునకు
లోపంబు గలుగునో యన్న భీతిచే నాదుశ్శీల యగు కాంతఁ బరిత్యజింపఁ
నొల్లఁడయ్యె. ఇట్లుండియు నొక్కనాఁడాదుష్టచరిత్ర విటపురుషులఁగూడి,
సరససల్లాపంబు లాడుచు, వారొసఁగునాభరణాంబరాదుల చేఁదనివినొందుచుఁ
గాలంబు పుచ్చుచుండి యొక్కరేయి, తనభర్త పాన్పుపైఁ బరుండి నిద్రింప,
నాతఁడు నిద్రించుటెఱిఁగి, మెల్లన పాన్పునుండి లేచి, దాపుననుండి బండ
యొక్కటి తెచ్చి యల్లన నామగనిశిరంబునుఁ బగులమోదెను. అంత
నాతఁడు పరలోకంబున కేగఁగా, ఆతనిఁ దెచ్చి, యొకపాడుబావిం ద్రోచి
పుచ్చి, యది మొదలు పరస్త్రీసంగమాభిలాషులగు పెక్కండ్రు విటులతోఁ
గూడి, కామశాస్త్రవినోదములచేతను, గౌఁగిలింతలచేతను, చుంబనములు
మున్నగువానిచేతను గాలంబుఁ బుచ్చుచుండెను. పతివ్రత లగుమగువల,
గాంచి వారిమనంబులఁ జెఱచి, వారిని సైతము తనమాడ్కిఁ జెడిపెలనుగఁ
జేయుచుండు. ఒకప్పుడేని, సదాచారసంపన్న గాదు. పరుల దూఱుచుఁ
బరులపైఁ బగ పూనుచు నుండును గాని, యొకవేళనైనను, భగవంతునిఁ
గూర్చి ధ్యానించుట గాని, దేవాలయముల కేగి, భగవదారాధనంబు సేయుట

యయా, న ధ్యాతం విష్ణుపాదాబ్జం న శ్రుతా హరిసత్కథా.
౨౪. యావనాతిక్రమం చాసీజ్జరా చాస్యా ఉపాగతా,
వ్రణవ్యాధి రభూ ద్రాజన్ క్రిమిభిః పూయశోణితా. ౨౫.
సర్వే భుజంగా స్తాం భూప రూపయంతో మదాన్వితాః, తత
శ్చ శాకలా రాజన్ వేశ్మ నాయాంతి దుఃఖితా. ౨౬.మమార
వ్యాధినా దుష్టా పాపాధిక్యా న్నరేశ్వర, యమదూతా
స్తదాజగ్ముః చండహాసభయంకరాః. ౨౭. యమస్యాంతికమానీ
య తాం యమా యార్పయన్ భటాః, యమస్తాం కోపతా
మ్రాక్షో శిక్షా మతిభయంకరీమ్. ౨౮. అయసా నిర్మితం
స్తంభం తప్తం చాతిభయంకరమ్, సకంటకం సజ్వలితం పరి

---

గాని కలలో నైన నెఱుఁగదు. భూతదయ పశ్చాత్తాపము లెట్టివో, యా
యిల్లాలు కలలోనైన నెఱుఁగదు.

భగవన్నామస్మరణమైనను జేసియెఱుఁగదు. మాయలమారి. దంబము
లకుఁ బుట్టినిల్లు కల్లలగుమి. పెద్దలఁ గనినఁ బరిహాసము లొనర్చు, ఇట్లు తన
ప్రాయ మంతయు బుచ్చిన యా పాపిష్ఠురాలికి జవ్వనము తొలఁగి, ముసలి
తనంబు వచ్చెను. అత్యుత్కటములగు పాపంబు లొనర్చినదియగుటం జేసి
యీలోకంబున మహాపాపఫలంబు లనుభవించుసమయ మాసన్నమయ్యె.
దేహము వ్యాధిపూరితమై దుర్గంధభూయిష్ఠమై యుండుటం జేసి, తన్నుఁ గోరి
విటు లెల్ల రోసి కన్నెత్తియైనను చూడరైరి. అట్లా చెడిపె వ్యాధులఁబడి దిక్కు
లేక తుట్టతుదకుఁ బాపపుటాధిక్యమున మృతినొందెను. యమునిదూత లేతెం
చి యా దుష్టురాలిం బెడకెక్కలు విఱిచికట్టి యమునిమ్రోల నిలుప, నాతఁడా
యతివయొనర్చిన మహాపాపంబుల గాంచి, యోర్వరాని యుగ్రదండన విధిం
పఁగోరి, యెఱ్ఱగాఁ గాఁచినముండ్లుగలయొక్క స్తంభ మొక్కటిఁ దెప్పించి,
యా దుష్టురాలి నా స్తంభంబుఁ గౌఁగిలింపఁ జేసెను. యమభటులు దండములు

రంభణకారణం. ౩౦. తాం వై తదా యమభటాః యమే
నాజ్ఞప్తచేతసః, ఆలింగయామాసు రతః పాపం ప్రతివదన్పునః.
౩౧ తత స్తన్మూర్ధ్ని పాతం చ యమదండై ర్భయంకరైః కుమ్భీ
పాకేన పశ్చా త్తాం బాధంతే యమకింకరాః. ౩౨. శిలోపరి
పునస్తాం చ పాదౌ సంగృహ్య తాడయన్, తత స్తే తప్తర
క్తం చ తస్యాః పానమచిక్లపన్. ౩౩. త్రపుం తప్తం సమాదాయ
ద్విశ్రోత్రే ప్రక్షిపంతి చ, ఇత్యాదిభిర్మహాఘోరైః రాజన్ తాం
యమకింకరాః. ౩౪. చిత్రగుప్తేన బహుశః ప్రేరితా స్తేయమేన
చ, సా మహాఘోరనరకం పితృభిశ్చ పితామహైః. ౩౫. సాబాం
ధవైరనేకైశ్చ దశపూర్వై ర్దశాపరైః, నారకీం యాతనాం
భుక్త్వా పున ర్భూమి ముపాగతా. ౩౬. శ్వానయోనౌ సము
త్పన్నా దశజన్మని పంచ చ, తతః పంచదశే రాజన్ కలింగే
బ్రాహ్మణాలయే. ౩౭. శ్వానదేహ మనుప్రాప్య చోదితా చ గృ
హేగృహే, కదాచి ద్బ్రాహ్మణగృహే కార్తికే చేందువాసరే

---

గైకొని తల పగులునట్లు మోదిరి. కుంభీపాకం బనునరకంబునఁ ద్రోచిరి. కాళ్లుతల క్రిందుగాఁ బట్టి, తల పగుల మోదిరి. మఱియు నాయమదూతలు సలసలఁగాచిన నెత్తుటిని దానినోటఁ బోసి త్రాగించిరి. కళకళఁగ్రాగిన సీసము నుదానిచెవులోఁ గ్రుమ్మరించిరి. ఇట్లాదుష్టచరిత్ర యగు బ్రాహ్మణి తనముం దటియేడుతరములవారిని, వెనుకటియేడుతరములవారిని నరకబాధలఁ బెట్టెను. ఇవ్విధంబున నాదుష్టకాంత నరకముల ననుభవించి, మరలఁ బుడమి నొంది, పదునైదుజన్మంబులు శ్వానయోనియందుజన్మించెను. అట్టిపదునైదవజన్మంబున నిల్లిల్లు దూరుచు నందఱుఁ దఱుమ నొక్కనాఁ డొక్కపాఱునింటఁజొచ్చి యాయింటఁ గార్తికసోమవారము గాన నాఁ డాయింటియజమానుఁ

౩౮. శివపూజాం చ విధివత్కృత్వా నక్షత్రమండలం, ద్రష్టుం సమాగా ద్రాజేంద్ర బలి మాదాయ పాణినా. ౩౯. నివేదనాం తే చ బలిం త్యక్త్వా బ్రాహ్మణపుంగవః, పాదౌ ప్రక్షాళ్య చాచమ్య ప్రావిశ ద్గృహ మంజసా. ౪౦. దివా న లబ్ధ్వా లేశం వా సా శునీ బలిభోజనం, కార్తికా మిందువారే తు శుని వా బలిభక్షణం. ౪౧. తదా జాతిస్మృతి రభూత్ పాహీ త్యాహ ముహుర్ముహుః, సవిప్రో విస్మితో భూత్వా గృహం గత్వాஉబ్రవీద్వచః. ౪౨. కిం కిం కరోషి చాస్మాకం గృహే తత్కారణం వద, భో బ్రహ్మన్ శృణు మే వాక్యం నారీ చాహం పురా ద్విజ. ౪౩. కులటా పాపనిరతా జాతిసంకరకారిణీ, పరేషాం సంగతిరతా పుంశ్చలీ పతిఘాతుకీ. ౪౪. ఏవమాదీని పాపాని

---

డగువిప్రోత్తముఁ డుపవసించి, యుమామహేశ్వరుల కభిషేకము గావించి, షోడశోపచారపూజలం జేసి, నక్షత్రదర్శనముగావించి, బలియొసఁగ వెలుపలికి వచ్చెను. అట్లు బ్రాహ్మణుఁడు శ్వానబలి యొసఁగి, పాదములు గడిగి, లోనఁ జొఱఁగా నా శుని పగలెల్లఁ గమికెడన్నమైనను లేక నకనకలాడుటంజేసి, యాబల్యన్నమును భుజించెను.

అట్లాశుని యాయన్నముఁ దినఁగా నది పూర్వజన్మ సంస్కారము నొంది, యోవిప్రోత్తమా! నన్నుఁ గాపాడుము కాపాడు మని యాయింటి పాఱుని వేఁడ నాతఁ డాశ్చర్యమగ్నుఁడై యాశునిని గాంచి, నీ వెవ రని యడుగ, నాశుని తనవృత్తాంతమెల్ల నెఱింగించి, "ఓమహాత్మ! నీ విడినబలి భోజనంబు సేయ నాకు జన్మాంతరసంస్కారము గలిగె. దీనికిఁ గతం బేమి" యని యడిగెను. అంత నా పాఱుఁడు దివ్యదృష్టిచే నెఱిఁగి, "ఓశునీ! నీవు నేఁడు కార్తికసోమవార మగుటం జేసి, నక్తభోజనము చేసితివిగాన, నీకు

కృత్వా చ యమమందిరే, తత్ర భుక్త్వా యాతనాం చ పున ర్భూమిం గతాఽస్మ్యహం. ౨౫. జన్మేదమంతిమం విప్ర జాతి స్మరణకారణం, తద్వదస్వ ద్విజశ్రేష్ఠ కృత్వా చాహం పునామి వై. ౨౬. ఏవం శ్రుత్వా స విప్రేంద్రో జ్ఞానచక్షు రదర్శయత్, కార్తిక్యామిందువారేతు బల్యన్నం నక్తభోజనాత్. ౨౭. జాతి స్మరణహేతుర్వై సాధు జ్ఞాత్వేతి సోఽవదత్, సాశునీతు పునః ప్రాహ బ్రాహ్మణం వేదపారగం. ౨౮. మాం పాహి కృపయా బ్రహ్మన్ శ్వానయోనిధరాం ద్విజ, ఏవం సంప్రార్థితో విప్రో దదౌ ధర్మమనుత్తమం. ౨౯. కార్తిక్యామిందువారేతు హ్యేక వారేణ యత్ఫలం, తత్ఫలం ప్రదదౌ సద్యః ఉపకారాయ భూపతే. ౩౦. దేదీప్యమానదేహాఢ్యాదివ్యస్రగ్వస్త్రభూషణా, పితృభిస్సహ రాజేంద్ర కైలాసం ప్రతిసా యయౌ. ౩౧. శివేన మోదతే తత్ర శివా యద్వన్మహీపతే, తస్మాత్కార్తికమాసే తు సోమవారవ్రతం చరేత్. ౩౨. యః కరోతి వ్రతం భక్త్యా

---

జాతిస్మరత్వంబు గలిగె." అనియావిప్రుఁడెఱిఁగింప, నాశుని! "యోమహాత్మా! నన్నుఁ గాపాడుము కాపాడు" మని మొఱలిడ నాద్విజపుంగవుఁడు దయ గొని తాను సంపాదించిన యొక కార్తికసోమవారమునాఁటిఫలమును శుని కొసంగె.

అంతనాశుని, యాస్వరూపంబుఁ దొఱఁగి దేదీప్యమానశరీరమునొంది దివ్యవస్త్రాభరణాదిశోభితయైనయతివరూపంబుఁదాల్చి తనపితరులతోడఁ గైలా సంబు సేరెను. కావున కార్తికసోమవారంబున నుపవాసం బొనర్చి నక్తాది వ్రతంబు లొనర్చువారు సకలపాపవినిర్ముక్తులై యంతంబున శివసాయుం

కైవల్యం కరసంస్థితం, తస్మాత్త్వమపి రాజేంద్ర కార్తిక్యాం ధర్మ మాచర. ౫౩.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే, ద్వితీయోఽధ్యాయః.

---

# తృతీయోఽధ్యాయః.

శ్రీవసిష్ఠః—కార్తికే మాసి రాజేంద్ర స్నానదానజపాదికం, లేశం వా కురుతే మర్త్యః త దక్షయ్యఫలం స్మృతం. ౧. అనిత్యం దేహ మాశ్రిత్య కార్తికోక్తం చరే న్నహి, స్త్రీయో వా పురుషో వాఽపి శ్వానయోనిశతం వ్రజేత్. ౨. పౌర్ణమ్యాం కార్తికే మర్త్యః స్నానదానం తు నాచరేత్,

---

జ్యము బడయఁగలరు గనుక ఓరాజేంద్రా! నీవును కార్తికసోమవార వ్రతం బొనరింపు మని వసిష్ఠమునీంద్రుఁడు జనకమహారాజున కెఱిఁగించెను.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి ద్వితీయాధ్యాయము.

---

## మూఁడవ యధ్యాయము.

వసిష్ఠమునీంద్రుఁడు జనకమహారాజుం గాంచి యిట్లనియె. కార్తికమాసమునఁ జేయుు స్నానదానాదులు బహుపుణ్యప్రదములు. అట్టి పుణ్యప్రదములైన వ్రతముల నాచరింపని మానవుఁడు స్త్రీ గాని పురుషుఁడు గాని వెయ్యి జన్మంబులు శ్వానయోనియందు జన్మింపఁ గలఁడు. కార్తికమాస మంతయుం స్నానము, దానము, వ్రతము, ఉపవాసము మొదలగువానిం జేయలేనివారు కార్తికపౌర్ణమినాఁడైనను వీనిని నాచరింపవలయును. అట్లాచరింపనివారు

కోటిజన్మసు చండాలయోనౌ సంజాయతే నృప. ౩. క్రమా
ద్యోనౌ సముత్పన్నో భవతి బ్రహ్మరాక్షసః, అత్రైవోదాహ
రంతీమ మితిహాసం పురాతనం ౪. తత్త్వనిష్ఠస్య చరితం తత్స
మాసేన మే శృణు, ఆంధ్రదేశే ద్విజః కశ్చిత్తత్వనిష్ఠ ఇతి శ్రుతః.
౫. సర్వశాస్త్రార్థకుశల స్సత్యవాదీ జితేంద్రియః, తీర్థయా
త్రాసు నిరత స్సర్వభూతదయాపరః. ౬. కదాచి త్తీర్థయా
త్రార్థ మటమానో నరేశ్వర, గోదావరీతటే రాజన్ వటే
చాంబరచుంబిని. ౭. తస్మిన్ త్రయః పిశాచాశ్చ బ్రహ్మరాక్షస
సంజ్ఞికాః, ఊర్ధ్వకేశాః కరాళాస్యాః కృష్ణదేహాః కృశో
దరాః. ౮. రక్తనేత్రశ్మశ్రుముఖాః దీర్ఘదంతాసిపాణయః,
కరాళవదనా రాజన్ సర్వభూతభయంకరాః. ౯. వటస్య

---

చండాలయోనియందుఁ బెక్కుజన్మంబులెత్తి యాపల బ్రహ్మరాక్షసులై పుట్టుచున్నారు. ఇందులకొక్క యితిహాసము గలదు. చెప్పెద. సావధానుండవై యాలకింపుము.

ఆంధ్రదేశంబున తత్త్వనిష్ఠుఁ డను బ్రాహ్మణుఁ డొక్కఁ డుండెను. అతఁడు సకలశాస్త్రార్థముల నెఱింగినవాఁడు. సత్యమే పలుకువాఁడు. ఇంద్రియనిగ్రహము గలవాఁడు, తీర్థయాత్రలం దాసక్తిగలవాఁడు. సకలభూతములందు దయగలవాఁడు. అతఁ డొక్కనాఁడు తీర్థయాత్ర సేయు నిమిత్తము పోవుచుండ నొక్కమఱ్ఱిచెట్టున మువ్వురు బ్రహ్మరాక్షసులు తల విరియఁ బోసికొని భయంకరముగా నోళ్లు దెఱచికొని క్రొక్కాఱుమబ్బులంబోలు నల్లని దేహములును, కృశించినయుదరంబులును గలిగి కన్నులు కెంజాయచే సంజప్రొద్దుటి సూర్యుని మీఱ మీసములు ముందు వ్రేలాడ నిడుదకోఱలు చూపఱకు దిగులు పుట్టింప, ఖడ్గములు చేతులఁ బట్టి, భూతంబుల కెల్ల నడలు పుట్టింపుచు వ్రేలుచుండిరి.

పరితో రాజన్ త్రిగవ్యూతి ర్నిరంతరం,మనుష్యాః పశవ స్తద్వ
త్పక్షిణశ్చ మృగా స్తథా. ౧౦. న కదాచి చ్చరంతి స్మ రాక్ష
సానాం మహాభయాత్, మహాపర్వతసంకాశైః పశుపక్షిమృ
గాదిభిః. ౧౧. వటవృక్షసమీపే తు బహుభిర్భీమదారుణైః,
ముచ్యంతే బహవోఽన్యోన్యం శబ్దాః ప్రాణభయప్రదాః.
౧౨. దిష్ట్యా ద్విజవరో రాజన్ కార్తికస్నానతత్పరః, గచ్ఛన్
దదర్శ తన్మార్గే రాక్షసాన్వృక్ష మాశ్రితాన్. ౧౩. సంత్రస్త
హృదయ స్తత్ర రుద్రం భద్రం చ విహ్వలః, స్మరన్ విష్ణుపద
ద్వంద్వం తత్త్వనిష్ఠోఽవనీపతే. ౧౪. త్రాహి దేవేశ లోకేశ
త్రాహి నారాయణావ్యయ, సమస్తభయవిధ్వంసిన్ త్రాహి
మాం శరణాగతం. ౧౫. నాన్యం పశ్యామి దేవేశ త్వత్తోఽ
హం జగదీశ్వర, ఏవం పలాయమానం తం రాక్షసానుగతా
స్తదా. ౧౬. భయాత్కంపాన్వితం విప్రం దృష్ట్వా తత్తేజసా

---

ఆమఱ్ఱిచెట్టునకు మూఁడుకోసులదూరము వఱకు ప్రాంతమున నా బ్రహ్మరాక్షసుల భయంబునంజేసి మానవులేమి, పశుపక్ష్యాదులేమి, మృగంబులేమి నడయాడ నడలుచుండిరి. ఆచెట్టుచుట్టును బహుభయంకరము లైనమ్రోఁతలు సర్వదా మ్రోగుచుండును. ఆబ్రాహ్మణోత్తముఁడు తీర్థయాత్ర సేయుచుఁ గార్తికమాసంబున నదీస్నానమున కేగుచు దైవవశంబున వటవృక్షాశ్రితులైన యాబ్రహ్మరాక్షసులను గాంచి, మనంబున నడలు గదుర వ్యాకులితమనస్కుఁడై, 'లోకనాయకా! దీనబంధూ! ఆర్తత్రాణ పరాయణా! నాశరహితా, శరణాగతుఁడయిన నన్నుఁ బ్రోవుము. నీవు దప్ప నాకు వేఱుదిక్కు లేదు. భయహారుఁడగు భవుని, విష్ణువును బ్రార్థించుచుఁ బరుగిడనారంభించెను. ఆబ్రహ్మరాక్షసు లాతనిం దఱుముచు వెంట నంటిరి. ఇట్లు బ్రహ్మరాక్షసులు కొంతదవ్వు ద్విజుని దఱిమి, యావిప్రుని దర్శనంబు సేసిరి. ఆద్విజపుంగవునిఁ

హాతాః, దర్శనా త్తస్య విప్రస్య సంజ్ఞా సంజాయ తేఽమలా.
౧౭. చక్రుః ప్రణామం తే భూమౌ బ్రాహ్మణాయ మహాత్మనే,
తే రాక్షసాః ప్రాంజలయః తదగ్రే నృపపుంగవ. ౧౮. తుష్టువు
ర్వివిధై ర్వాగ్భిః విప్రం భూతదయాపరం, బ్రహ్మన్ తే దర్శనా
త్సద్యో వయం నిష్కల్మషాలయాః. ౧౯. భవదాగమనం బ్ర
హ్మన్ లోకోపకరణాయ వై, మహతాం జీవనం లోకే ప్రాణినా
ముపకారకం ౨౦. మహద్వ్యచలనం విప్ర తే చ ప్రాహుర్మహీ
పతే, ఏవం ప్రత్యుదితం శ్రుత్వా బ్రాహ్మణో భయవర్జితః ౨౧.
కే యూయ మితి తా సాహ ప్రసన్నే నాంతరాత్మనా, కిమిదం
కర్మణా కేన వికారం రూప మీదృశమ్. ౨౨. భవద్భిః కిం
కృతం పూర్వం విద్వద్భి రతినిందితమ్, వదధ్వం నాత్ర సందే
హో యుష్మాకం మా భయం యతః ౨౩. తే న స్మరంతి తే
సర్వం పృథ క్తత్కర్మ నిందితం, విప్రాగ్ర్య మూచు స్తత్రేత్థం

---

జూచినంతనే యా బ్రహ్మరక్షస్సు లాద్విజపుంగవుని తేజంబునుఁ బాపంబులు దొలఁగి జన్మాంతరసంస్కారంబు నొంది, యావిప్రుని మ్రోలనిలచి, యాతనిఁ బెక్కుతెరంగులఁ బొగడి, ఇట్లనిరి. ఓమహాత్మా! తమదివ్యదర్శనంబునం జేసి, పాపంబులు దొలఁగె. తమరాక మా కుపకారం బయ్యె. సాధువులు పరులనిమిత్తమై భూలోకంబున మనువారు. మహాత్మా! భవద్దర్శనంబు మాకు జ్ఞానప్రదంబయ్యె.

అని యివ్విధంబునఁ బొగడుచున్న యా బ్రహ్మరాక్షసులం గాంచి ఓ పిశాచములారా! మీరలెవ్వరు? మీకేల యిట్టిజన్మంబులుగలిగె? తొంటిజన్మములందు మీరేమి యసత్కార్యము లాచరించితిరి? మీరు వెఱవవలదు. మీవృత్తాంతంబు లెఱింగింపుఁడని యానతిచ్చెను. ఆ బ్రహ్మరాక్షసు లివ్విధంబునఁ

తద్వాదాయస్సమాగతాః. ౨౪. బ్రహ్మరాక్షసాః—అహం పురా ద్రావిడేషు గ్రామణీః బ్రాహ్మణాధమః, నిష్ఠురో వాక్యచతురః గ్రామే మందరసంజ్ఞికే. ౨౫. బ్రహ్మస్వం చ మయా భుక్తం కుటుంబాసక్తబుద్ధినా, బంధుభ్యో బ్రాహ్మణేభ్యశ్చ నాన్నం దత్తం మయా పురా. ౨౬. బ్రహ్మస్వం ప్రణయా ద్భుక్తం దహత్యాసప్తమం కులం, తదేవ చౌర్యరూపేణ దహత్యాచంద్రతారకం. ౨౭. రౌరవే యాతనాం భుక్త్వా స భూయాం బ్రహ్మరాక్షసః, దోష స్యాస్య ప్రశమనే ఉపాయం కురు భూసుర. ౨౮. ద్వితీయోవాచ తం విప్రం వినయావనతో నృప, మాతాపితోరహం ద్వేష్యో నిత్యం నిష్ఠురభాషణః. ౨౯. దారాపత్య

---

దమతమవృత్తాంతములఁ దెలుపఁదొడంగిరి. బ్రహ్మరక్కసులలో నొక్కఁ డిట్లనియె. మహాత్మా! యేను ద్రవిడదేశమందలి మందరమను గ్రామమున బ్రాహ్మణవంశస్థుఁడ. ఏను గ్రామాధికారి నైయుంటిని. సేనాయధికార బలమునఁ గన్ను మిన్ను గానక కటికివాఁడనై కుటుంబపోషణమం దాసక్తుఁ డనై, బ్రాహ్మణ ద్రవ్యంబు లపహరించితి. అంతియ కాక చుట్టముల కేని బ్రాహ్మణోత్తముల కేని యమావాస్యయం దైనఁ బిడికె డన్న మిడియెఱుఁగ. బ్రహ్మస్వము ఏడేడుతరములవఱకుఁ బీడించు నని యెఱుఁగనైతి. అయ్యది యాచంద్రతారకము బాధించు ననియుఁ దలఁపఁ జాలనైతి. ఆపాపంబునం జేసి యేను రౌరవాది నరకంబులు గొంతకాల మనుభవించి యాపల భూలోకంబునఁ బెక్కునీచజన్మంబు లెత్తి కట్టకడ కీబ్రహ్మరాక్షస జన్మ మెత్తితిని. ఈపాపంబుఁ బోవు నుపాయంబుఁ జెప్పవేయని యాబ్రహ్మరాక్షసుఁ డా బ్రాహ్మణు నడిగెను.

రెండవ బ్రహ్మరక్షస్సు తనవృత్తాంత మాద్విజశ్రేష్ఠునితో నిట్లనియె. విప్రోత్తమా! యేను తల్లిదండ్రులయెడల ద్వేషించి వారిని జక్కఁగాఁ బోషిం

సమాయుక్తో మృష్టాన్నం భక్షయా మ్యహం, పిత్రో ర్మమోభయో శ్చాపి పర్యుషాన్నేన భోజనమ్. ౩౦. బంధుభ్యో బ్రాహ్మణేభ్యశ్చ ద్రవ్యాసక్తేన యన్మయా, నాదత్తం చాణుమాత్రం వా తస్మా ద్దుర్బుద్ధినా మయా. ౩౧ ఆంధ్రదేశనివాసేన చాజ్ఞానే నాల్పమేధినా, తేన కర్మవిపాకేన యాతనాం చ యుగాష్టకమ్. ౩౨. భుక్త్వా పశ్చా ద్భువం ప్రాప్య బ్రహ్మారాక్షసరూపధృత్, పాపపంకే నిమగ్నం మాం ఉద్ధరేహ మహీసుర. ౩౩. ఏవముక్తే తృతీయస్తు ప్రాహేదం ప్రణతో నృప, ఆంధ్రదేశేఽర్చకో విప్ర విష్ణో రాయతనే శుభే. ౩౪ స్నానసంధ్యాపరిత్యక్తః పరనిందాపరాయణః, బహుభాషీ నిష్ఠురోఽహం దయాహీనోఽశుచి ర్ద్విజః. ౩౫. తైలం విష్ణో ర్దీపసంస్థం మయా చాపహృతం పురా, వేశ్యాగారే తు తత్తైలం తద్ఘృతం దీప్యతే మయా. ౩౬. తస్మాత్తద్ద్రవ్య మాదాయ తయా

---

పక భార్యయం దాసక్తి గలిగి దానిని సకలవిధంబుల సంతోషపెట్టుచుఁ దల్లిదండ్రులకు చలిదియన్నంబు పెట్టించి, తాను భార్యయు మృష్టాన్నములు గుడుచుచు బంధుమిత్రుల నాదరింపక యుండుటంబట్టి యీమహాఘోరజన్మంబు సంప్రాప్తమయ్యె. నన్నీయధోజన్మనుండి తప్పించి కాపాడుము మహాత్మా! యని పలుమఱు ప్రార్థించెను.

అంత మూఁడవయాతఁడును, "ద్విజోత్తమా! యేనాంధ్రదేశంబున విష్ణ్వాలయంబునఁ బూజారినై యుండి, చెడుపను లొనర్చుచుఁ గడునిర్దయుఁడనై, పరదూషా, పరదారపరిగ్రహ, పరస్వాపహరణాదిదుష్కృత్యములు పెక్కు లాచరించుచు, విహితకృత్యంబులు మాని, దీపారాధనలనిమిత్తము భక్తు లొసఁగెడి ఘృతతైలంబులం దస్కరించి వేశ్యల కొసఁగి, యాకాంతల

రత్యాऽతిలాలసః, తేన కర్మవిపాకేన నరకే భుక్తయాతనః. ౩౭.
పశ్చాద్భూమి మనుప్రాప్య నానాయోనిషు వై క్రమాత్, బ్ర
హ్మరాక్షసయోనౌ తు సంజాతోऽస్యత్ర పాదపే. ౩౮. రక్ష
మాం కృపయా బ్రహ్మన్ సర్వభూతదయానిధే, తైరేవముది
తం శ్రుత్వా విప్రో విస్మితమానసః. ౩౯. మా భయం భవతా
మల్ప ముద్ధరిష్యేऽహి సంకటాత్, కార్తికస్నానకామేన ఆగ
చ్ఛధ్వం మయా సహ ౪౦. ఇత్యుక్త్వా తైస్తతోవిప్రో కావే
ర్యాం కార్తికే నృప, స్వయం కృత్వా తతః స్నానం తేషాం
ముక్తి మకారయత్. ౪౧. తత్క్షణా దేవ ముక్తా స్స్యుః దివ్య
రూపధరాశ్చ తే, యయు ర్విష్ణుపదం రాజన్ కార్తికస్నాన
మాత్రతః. ౪౨. మోహాన్నై వాథ వాజ్ఞానా త్కావేర్యాంచ
భృగూదయే, యో నిమజ్జతి రాజేంద్ర విష్ణోః పూజాంవిధాన
తః. ౪౩. వాజపేయాయుతానాం చ ఫలం యాతి న సంశ

---

తోడి ముచ్చటలఁ గాలంబు పుచ్చుచు నంత్యకాలమున నరకమునఁ బడరాని పాట్లెల్లం బడి మఱల జన్మమెత్తునప్పుడు పెక్కునీచయోనులందు జన్మించి, తుద కీపాడుబా మెత్తితినని యావిప్రోత్తమునితోఁ దనయిడుమలను గూర్చి వచించెను.

అంత నవ్విప్రుఁడు వారిమువ్వురపలుకులచంద మవధరించి, యాబ్రహ్మరక్షస్సులతో నిట్లనియె. మీరింతమాత్రమున కేల భయపడెదరు? మిమ్మీనీచజన్మమునుండి యుద్ధరించెదను. కార్తికమాసమునఁ గావేరియందు స్నానమొనర్చి యుపవసించి, యావ్రతఫలంబును ఆరాక్షసులకియ్యఁగా, వారలా బ్రహ్మరాక్షస జన్మమునుండి విముక్తులైరి.

కావున, కార్తికమాసమునఁ గావేరీనదియందు స్నానమొనర్చి నక్తాది వ్రతము లొనర్చువారలు సకలపాపములనుండి తొలఁగి, వేయివాజ

యః, యేన కేనా ప్యుపాయేన కావేర్యాం కార్తికే నృప. ౨౨. ఆవశ్యక మిదం స్నానం కుర్యాద్విష్ణుపరాయణః, న కుర్యా ద్యది కార్తిక్యాం స్నానం భక్త్యా నరాధమః. ౨౩. దశజన్మని చండాలో పశ్చా త్సూకరకో భవేత్, తస్మా త్కార్తికమాసే తు స్త్రియో వా పురుషస్య చ. ౨౬. స్నాన మావశ్యకం రాజన్నాత్ర కార్యా విచారణా.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే, తృతీయోఽధ్యాయః.

---

## చతుర్థోఽధ్యాయః.

రాజోవాచ.—తవ వాగమృతం పీత్వా తృప్తి ర్నాసీ న్మహామతే, కిం దానం కార్తికే మాసి కి ముద్దిశ్య వ్రతం

---

పేయంబు లొనర్చిన ఫలంబు నొందఁగలరు. అట్టులొనర్పని మానవులు పెక్కుజన్మములు నీచజన్మములెత్తి, నీచమగుసూకరజన్మంబులఁబడసి, కడపట బ్రహ్మరక్షసులయి పుట్టుదురు. స్త్రీపురుషులెల్లరు కార్తికమాసంబునం గావేరి మున్నగు పుణ్యనదులందు మజ్జనము నేసి, నక్తము మున్నగు వ్రతంబులు సల్పవలయును.

ఇది శ్రీ స్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి మూఁడవయధ్యాయము.

---

### నాల్గవ యధ్యాయము.

జనకనృపాలుఁడు వసిష్ఠుం గాంచి, 'యోమునిశ్రేష్ఠుఁడా! మతిమంతు లలో మేటీ, కార్తికమాసంబున నేవేల్పు నుద్దేశించి వ్రతంబు సేయవలయుఁ?

చరేత్. ౧. భూయోఽహం శ్రోతు మిచ్ఛామి ధర్మం కార్తిక సంభవమ్, వసిష్ఠః—భూయ శ్శృణుష్వాఘహారం సర్వపుణ్య వివర్ధనమ్. ౨. ప్రవక్ష్యామి మహారాజ ధర్మం కార్తిక సంభవం, కార్తికే మాసి సాయాంహ్నే శివాగారే శుభప్రదే. ౩. యో దీప మర్పయే ద్భక్త్యా తదనంతఫలప్రదం, గోపురద్వార శిఖరే లింగాగ్రే నృపపుంగవ. ౪ కార్తిక్యా మర్పయే ద్దీపం సర్వపాపైః ప్రముచ్యతే, యః కుర్యా ద్భక్తిభావేన కార్తిక్యా మీశ్వరాలయే. ౫. గవ్యేన చ ఘృతే నాపి తైలా ద్వా మధుతైలతః, నారంగతైలా ద్రాజేంద్ర దీపం యశ్శంభవేఽర్పయేత్. ౬. స ధన్య స్సర్వధర్మజ్ఞః స ధర్మాత్మా న సంశయః, యది తత్తదభావే తు కార్తికే మాసి భూమిప. ౭ దీప మేరండతైలం వా యోఽర్పయేత్స తు పుణ్యభాక్, మోహే

---

నాయందుఁ గరుణ యుంచి యానతిమ్ము. తమమాటలు వినవిన నింపు గులుకుచుండుఁ గాని తనివి కలుగదు. కావున నాకుఁ గార్తిక మాసప్రభావం బెఱుంగఁ జెప్పవే' యని యడుగ నమ్మునీంద్రుఁ డతని కిట్లనియె. ఓమహారాజా! సకలపుణ్యము లొసఁగునట్టి కార్తికమాసప్రభావంబు నెఱిఁగించెద నాలకింపుము. ఈచరిత్రము సకలపాపములఁ బోఁగొట్టు. సకలపుణ్యముల నొసఁగు. మహారాజా! నీవు సావధానుఁడవై యవధరింపుము.

కార్తికమాసమున సాయంకాలమున నీశ్వరాలయంబున నీశ్వరప్రీతికై దీపారాధనంబు చేయుట సకలపుణ్యముల నొసఁగు. మఱియు, గోపురద్వారంబునఁ గాని, లింగాగ్రమునఁ గాని, ఆవునేతితోను, తిలతైలంబుతోను, తుదకు ఇప్పనూనెతోను, నారింజతైలముతోను నీశ్వరునికి దీపారాధనంబు గావించువాఁడు పుణ్యములరాశియు, సకలధర్మజ్ఞుఁడును, ధర్మాత్ముఁడును నైయుండువాఁడు. దీన నెట్టిసంశయంబును లేదు. పైఁ జెప్పిన నెయ్యి

నైవాథవా దంభాద్భక్త్యా వా పార్వతీపతేః. ౮. కార్తికేచార్ప యే ద్దీపం స శివప్రియభాఙ్నరః, పురా పాఞ్చాలదేశేతురాజా ఒభూ ద్ధనదోపమః ౯. పుత్రహీన స్తప స్తేపే గోదావర్యా స్తటే శుభే, స్నాతుకామ స్సమాయాతః పైప్పలో ముని సత్తమః. ౧౦. రాజాన మబ్రవీ త్తత్ర కిమర్థం క్రియతే తపః, తతోవాచ మహీపాలో మునిం సత్యవచోఽన్వితం.౧౧. మునే పుత్రవిహీనోఽస్మి తదర్థం తప్యతే తపః బ్రాహ్మణః—కురుష్వ భక్త్యా విప్రేభ్య స్తుష్టిం వా పార్వతీపతేః. ౧౨. తేన తే పుత్ర సంతానం భవిష్యతి న సంశయః, ఇతి తేనోదితం శ్రుత్వా ప్ర

---

మున్ను గునవి లేకున్నను, అముదపు దీపమైనను, అజ్ఞానముననో, డంబము ననో, యీశ్వరునియందలి భక్తితోడనో కార్తికమాసంబున దీపారాధ నంబుఁ గావించునరుఁడు పుణ్యాత్ముఁడయ్యెడు. ఇందుల కొక్క ఇతిహాసము గలదు. చెప్పెద నాలింపుము. తొల్లి పాంచాలదేశంబునఁ గలిమిని గుబేరుం బురుడించు నృపాలుఁ డొక్కఁ డుండెను. అతఁడు సంతతిలేక, పవిత్రమైన గోదావరీనదీతీరమున నుగ్రతపం బొనర్చెను.

అట్టి తఱిఁ బైప్పలుఁడను మునీంద్రుఁడొకఁడు స్నానార్థము గోదావరీ తీరంబు నొంది యచ్చట దపం బొనర్చురాజుం గాంచి యోనృపాలా! యేలకో యీతపంబొనర్చెదవు అని యడుగఁగా, రాజు సత్యవ్రతుఁడయిన మునీంద్రుఁగాంచి యిట్లనెను:—ఓమహాత్మా, నేనపత్యుఁడను. సంతానార్థినై తపంబొనర్చెదను.

అనిన మాట లాలించి యావిప్రుఁడును నృపాలా! బ్రాహ్మణులకు వల సినదానంబు లొసఁగి తృప్తియైన నొందింపుము. శివారాధనముఁ జేయనైనఁ జేయుము. అట్లొనర్తువేని నీవుపుత్రసంతతిఁబడయుదువని యానతిచ్చె. రాజును బ్రాహ్మణునివాక్యము చొప్పున విని సంతుష్టుఁడై నిజగృహమున కేతెంచి విధి

హర్ష మతులం లభేత్.౧౩.నమస్కృత్య గృహం గత్వా సుస్నాత స్సమలంకృతః, చకార దీపదానం తు విధి నేశ్వరతుష్టయే. ౧౪. తత స్తేనైవ పుణ్యేన సాధ్వీ గర్భ మధత్త సా, ప్రసూత కాలే సా పుత్రం ద్వితీయ మివ భాస్కరం. ౧౫ రాజా ప్రహర్ష మతులం సంప్రాప్యైవ మువాచ హ, సత్యం కార్తిక మాసస్య మాహాత్మ్యం పురుషార్థదం. ౧౬. సర్వేషా మేవ భూతానాం సుఖహేతు ర్న సంశయః, తస్యాభిధానం చక్రేఽసౌ బాలస్య పృథివీపతిః ౧౭. శత్రుజిన్నామ పుత్రస్య విప్రా న్సంపూజ్య భక్తితః, తతో వృద్ధిం గతో బాలో రాజ పుత్రోఽవనీపతే. ౧౮. శూర స్సురూపో నృపతేః తనయః ప్రాప్తయౌవనః, వారాంగనాసు నిరతః పరస్త్రీరతిలాలసః. ౧౯. గురువిప్రజనద్వేషీ జాతిసంకరకారకః, నిందకో నిష్ఠురః పాపః

ప్రకారంబున కార్తికమాసంబున నీశ్వరుని భక్తితోఁ బూజించెను. ఆమహిమంబుచేతనే యారాజుపట్టమహిషి గర్భముదాల్చి సూర్యునిమాడ్కిఁ దేజరిల్లు పుత్రునింగనెను. కార్తికమాసమహిమము సకలపుణ్యములనొసంగు. సకలజంతువులకు సుఖప్రదము. సంశయము లేదు. తర్వాత రాజును సంతోషభరితుఁడై విప్రుల నెల్లర వస్త్రమాల్యాదులతోను రత్నభూషణాదులతోను సన్మానించి వారియనుమతిని సూనునకు శత్రుజిత్తని నామం బొనర్చెను.

అంతనాబాలుఁడును శుక్లపక్షచంద్రునిమాడ్కి దినదినప్రవర్ధమానుఁడై రూపలావణ్యంబు గలిగి శూరుం డయ్యెను. అట్లతండు పెంపొంది ప్రాయముఁబడసి, ధనమదంబున వారాంగనాలోలుఁడును, పరదారసంగమాసక్తుఁడును, గురువులందును ద్విజులయందును ద్వేషముగలవాఁడును, జాతిసంకరమునకుఁ గారణభూతుఁడును, సజ్జననిందసేయువాఁడును, నిర్దయుఁడును, పాపాత్ముఁడును నై యాయుధపాణి యగుచుఁ గ్రోధంబున నకృత్యము-

ఖడ్గపాణి ర్దురాగ్రహః. ౨౦. రూపయౌవనసంపన్నా నానాలంకారభూషితః, కస్యచి ద్ద్విజముఖ్యస్య భార్యా పరమశోభనా. ౨౧. హరిమధ్యా విశాలాక్షీ బృహచ్ఛ్రోణిపయోధరా, రంభోరూ శ్శుకవాణీ చ సౌందర్యస్మరవిభ్రమా. ౨౨. స రాజతనయ స్తాం తు దృష్ట్వా సౌందర్యతోషితః, తం దృష్ట్వా సా తథా రాజ౯ తస్య రూపేణ భామినీ ౨౩. సా గత్వా రాజతనయం ద్విజం త్యక్త్వా మహానిశి, తేన సా రమతే నిత్యం సంతుష్టా రాజమందిరే. ౨౪. రాత్రిశేషం తథా నీత్వా పునః పతి ముపాగతా, తత్ జ్ఞాత్వా స ద్విజః కోపా ద్భార్యాం దృష్ట్వాఽతినిందితామ్. ౨౫. ఖడ్గపాణి స్స కోపేన తస్యా శ్శోచపతే ర్నృప, వధోపాయం స్మర న్నిత్యం యేన కేనాప్యుపాయతః. కదాచి త్కార్తికే మాసి పౌర్ణమ్యా మిందువాసరే, దిష్ట్యా శివాలయం గత్వా రాజపుత్ర స్తయా

---

లాచరించుచుండెను. అతనిపురమునసే రూపలావణ్యశాలినియు, సన్ననినడుము గలదియు, మచ్చెకంటియు, దుర్భరములైన శ్రోణిపయోధరములుగలదియు, కదలికాస్తంభములఁ బోలు తొడలు గలదియు, చిలుక పలుకులవంటి పలుకులు గలదియు, సౌందర్యజితరతియు నైనయొక ద్విజకాంత గలదు. ఆరాజపుత్రుఁ డక్కాంతం జూచి, వలపుఁ గొనియెను. ఆపాఱుతయు నవమన్మథాకారుం డగు రాజపుత్రుం జూచి మరులుగొనెను. ఇట్లు వారిరువు రొండొరుల వలపు మీఱ నాద్విజకాంత రేయిని భర్తను గనుమఱచి యొంటరిగ రాజగృహంబున కేగి రాజపుత్రునిఁ గూడి క్రీడలు సల్పుచుండెను. అవిప్రుఁడును స్వపత్నిదుశ్శీల మెఱిఁగి దానిని వధింపఁ దఱి వేచియుండెను. అట్టి తరుణంబునఁ గార్తికపౌర్ణమిసంప్రాప్తంబు కాఁగా ద్విజకాంతయాశ్వరాలయం

సహ. ౨౯. సాకుర్యా ద్వార్తికాం సుభ్రూ శ్చేలాంతే నైవ భూమిప, స రాజపుత్రో మోహేన తైల మేరండకం స్వయం. దీపం సా దీపపాత్రే తు ప్రజ్వా ల్యాతిప్రయత్నతః, సంస్థాప్య వేదికాయాం చ శివాగ్రేఽశుభచారిణీ. తత్ర తత్తేజసా రాజ స్సురతోత్సాహనిర్భరైః, కామశాస్త్రకలాపై శ్చ క్రీడా శ్చక్రతు రాదరాత్. ౩౦. ఆత్మానం గోపయిత్వా తు శనైర్గత్వా తదాలయం,కవాటంసుస్థిరం బద్ధ్వా ఖడ్గ మాదాయ కోపతః. ౩౧. చిచ్ఛేద రాజతనయం తతో భార్యాం నరాధిప, రాజసూను శ్శనైః స్థిత్వా జఘ్ని వా నసినా చ తమ్. ౩౨. జీర్ణదేవాలయేదైవా దన్యోన్యాఘాతయోగతః,త్రయో ఽపి మరణం జగ్ముః కార్తిక్యా మీశ్వరాలయే. ౩౩. మోహా త్కార్తికపౌర్ణమాస్యా మిందువారే శివాలయే,పౌర్ణమాస్యా మిం

---

బున దీపారాధనంబు గావింప నేగినతఱి రాజపుత్రుఁడును దేవాలయమునకు నేఁగ వారిద్దఱును మోహించి యాలయంబుననే తమకోర్కులు దీర్ప నెంచికొనిరి. పాఱుత తనచీరకొంగు చించి వత్తివేసి యాముదము పోసియాశ్వరునికి దీపారాధనంబు గావించి గృహంబున కేగి భర్త నిద్రించు తఱి నర్ధరాత్రమునఁ దన నిమిత్తము వేచియుండు రాజపుత్రునికడ కేతెంచి తానుదీపపుఁబ్రమిద నిండుగ నాముదముపోసి దీపముఁ బ్రజ్వరిల్లఁజేసి వత్తి పెద్దదిగాఁ జేసి శివాలయంబుననే యాతనిం గూడి యానందాబ్ధిమునిఁగి యుండె. ద్విజపుంగవుండును నిద్ర మేల్కాంచి తనభార్యదుష్ప్రవర్తన మెఱింగి వా రున్నచోటి కేతెంచి మెల్లగా లోనికిఁ జొచ్చి కవాటంబు బంధించి, ఖడ్గముతో రాజపుత్రునిఁ దనభార్యను ఛేదించెను. రాజపుత్రుఁడును రోషమున నావిప్రునిఁ దునిమెను.

ఇట్లొండొరులు వధించుకొంటంజేసి, యాశ్వరాలయంబుననే కార్తిక పౌర్ణమిసోమవారమునాఁడు ముగ్గురును మృతినొందిరి.

దువారే తు సర్వపుణ్యఫలప్రదే. ౩౪. తదా గతా యమభ
టాః పాశహస్తైర్భయంకరాః, శివదూతా స్తదా జగ్మూరుద్రలో
చనభీతిదాః. ౩౫. అథ తాం రాజపుత్రం చ విమానే సన్నివేశ్య చ,
పాదౌ చాబధ్య తం విప్రం యమదూతా స్సుదారుణాః ౩౬.
ఏవం భిన్నాం గతిం దృష్ట్వా తానాహ ద్విజసత్తమః, తావుభౌ
తుల్యపాప్మానౌ కులటానృపపుత్రకౌ. ౩౭. అహం ద్విజవరః
పుణ్యో గతిభేదో హ్యభూదిహ, శివదూతా స్తతః ప్రోచు
ర్బ్రాహ్మణం దీనమానసమ్. ౩౮. మోహాత్త్వా కార్తికపౌర్ణమాస్యా
మిందువారే శివాలయే, ఏషా చాతిదురాచారా తైలఖండే
స వర్తికామ్ ౩౯. చకార తేన పుణ్యేన సర్వపాపక్షయో

---

అంత యమలోకమునుండి పాశాయుధధారులైన యమభటులును, శివలోకమునుండి శివకింకరులను నేతెంచిరి. శివదూతలా రాజపుత్రుని, విప్రకాంతను విమానముననుంచి కైలాసమునకుఁ గొంపోయిరి. భీకరాకారులగు యమదూతలు ద్విజుని, కాలుసేతులు గట్టి యీడ్చుకొనిపోవఁ దొడఁగిరి. అట్టితఱి ద్విజశ్రేష్ఠుఁడు భటులం గాంచి, "ఓయీ యమదూతలారా! ఇదేమి యాగడము! రాజపుత్రుఁడును, నాభార్యయుఁ బాపాత్ములు. వారు విమానంబునఁ గూర్చుండి కైలాసంబున కేఁగ, సదాచారసంపన్నుఁడ నగు బ్రాహ్మణోత్తముఁడ నైన నాకేల యీదుర్గతి కలిగె? ఏ నేమి పాపంబు సేసితి? సజ్జనులకు శిక్షగలుగ, దుర్జనులకు మహాగౌరవంబును గలుగఁ గారణమేమి?" యని యడుగ, శివకింకరు లిట్లనిరి.

బ్రాహ్మణోత్తమా! యీ నీయిల్లాలు దురాచారపరాయణ యయ్యు, మోహంబునం జేసి యైన, తనచీరకొంగుతో వత్తిచేసి, దీపారాధనంబు గావించెను. ఈ రాజపుత్రుఁడును పరదారాభిలాషతో నైనను నేరండ తైలం బా పాత్రయందుఁ బోసెను. తైలవర్తికా ప్రభావంబులం జేసి, నీకాం

భవత్, అనేన దీపపాత్రం చ తైల మేరండసంభవమ్. ౪౦. సర్వపాపక్షయ మభూ త్పుణ్యం తత్తైలపాత్రయోః, దాసై వాథవా మోహాత్కార్తిక్యాం శంకరాలయే. ౪౧ యోఽర్ప యేద్దీప మేకం వా స ధన్య స్సర్వయోగినాం, ఇతి తై రుదితం శ్రుత్వా రాజసూను ర్దయాన్వితః. ౪౨ దాస్యామి దీపపాత్ర స్య ఫలం విప్రవిముక్తయే, ఏక కాలమృతానాం చ గతి రేవా వశిష్యతే. ౪౩. ఇత్యుక్త్వా ప్రదదౌ పుణ్యం కార్తికే మాసి సంభవం, తేన పుణ్యప్రభావేన స ముక్తో యమపాశతః. ౪౪. దివ్యం విమాన మారుహ్య యయౌ శివనికేతనం, యయు రల్పేన పుణ్యేన తదా తే శివమందిరమ్. ౪౫. తస్మాత్సర్వప్రయ త్నేన కార్తిక్యాం ధర్మ మాచరేత్, నాచరే ద్యది మూఢాత్మా రౌరవం నరకం వ్రజేత్. ౪౬. యః కార్తికే మాసి రా జర్షే మాస మేకం నిరంతరం, శంకర స్యాథవా విష్ణోః దేవదే

---

తయొక్కయుం, రాజపుత్రునియొక్కయుఁ బాపంబులు నశించె. కార్తికసోమ వాసరంబున నజ్ఞానముచే నైనను దీపారాధనంబు గావించువాఁడు యోగీంద్రుఁ డనఁబరఁగు. అని యిట్లు శివకింకరు లొసఁగుప్రత్యుత్తర మాలకించి, రాజ పుత్రుఁడు జాలిఁ గొని, కార్తికేందువాసరమున, తాను బెట్టినదీపపాత్రపుణ్య ప్రభావంబు ఆపాటునికి నొసఁగెను. ఆపుణ్యఫలంబుచే విప్రుఁడును, యమ పాశమునుండి తప్పించుకొని, దానును దివ్యవిమానారూఢుఁడై కైలాసంబునకుఁ జేరెను. కావునఁ గార్తికమాసమునఁ దప్పక దీపారాధనంబుఁ గావింపవలయుఁ. అట్లులాచరింపనివాఁడు రౌరవ మను నరకంబు నొందఁగలఁడు. కార్తిక మాసం బంతయు శివాలయంబున నేని విష్ణ్వాలయంబున నేని దీప మాల లుంచి యా

వస్య చక్రిణః. ౪౭. దీపమాలార్పణం కుర్యా న్న పున ర్జాయ తే భువి, సోఽపి జ్ఞాన మనుప్రాప్య ముక్తో భవతి నిశ్చితమ్. ౪౮. స్త్రియో వా పురుషో వాఽపి కార్తికే కేశవాగ్రతః, స్వశక్త్యా చార్పయేద్దీతం సర్వపాపవిముక్తయే. ౪౯. తస్మాత్త్వ మపి రాజేంద్ర కార్తికే గిరిజాపతేః, మందిరే దీపమాలాం తు సమర్పయ న సంశయః. ౫౦.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే, చతుర్థోఽధ్యాయః.

---

రాధనంబు సేయుం వానికి దివ్యజ్ఞానమును, తన్మూలంబునఁ బునర్జన్మ రాహిత్య రూపంబగు ముక్తియుఁ గలుగు. కార్తికమాసంబున స్త్రీయేనియుఁ బురుషుఁ డేనియుం శక్తికొలఁది శివకేశవుల ప్రీతికై దీపారాధనంబు గావించిన సకల పాపంబులు దొలఁగు. కావున రాజేంద్రా! నీవును కార్తిక మాసంబున నీశ్వ రాలయంబున దీపతోరణంబు గట్టింపుము. నీకు సకలపాపంబులు దొలఁగు టయ కాక ముక్తియుఁ గలుగును. అని వసిష్ఠమునీంద్రుండు జనకమహా రాజున కెఱింగించెను.

ఇది శ్రీ స్కాందపురాణాంతర్గతంబగు కార్తికమాహాత్మ్యమందలి నాల్గవయధ్యాయము.

# పంచమోఽధ్యాయః.

శ్రీవసిష్ఠః — ఆచరేత్కార్తికే మాసి నారీ వా పురుషోఽపి వా, పాపక్షయార్థం రాజేంద్ర కార్తికే యత్ర భాజనమ్. ౧. యద్వాచరతి రాజేంద్ర ఫల మక్షయ మశ్నుతే, యః కార్తికే హరే రగ్రే గీతాపాఠం కరిష్యతి. ౨ స సర్వ పాపనిర్ముక్తః జీర్ణత్వచమి వోరగః, కార్తికే తులసీపత్రైః కరవీరై స్సితాసితైః ౩. అలంకరోతి సద్భక్త్యా విష్ణు మాద్యం జగద్గురుం, స విష్ణో ర్మందిరం ప్రాప్య విష్ణునా సహ మోదతే. ౪. విభూతిం విశ్వరూపం చ కార్తికే కేశవాగ్రతః, యో జపే ద్భక్తియోగేన స వైకుంఠేశ్వరో భవేత్. ౫. పాదం వా శ్లోక మేకం వా పురాణం కార్తికే హరేః, అగ్రతః కురుతే రాజన్ స ముక్త స్సర్వకర్మభిః. ౬. యః కార్తికే సితే పక్షే

---

ఐదవ యధ్యాయము.

౧. కార్తికమాసంబున పురుషుఁడేని స్త్రీయేని తా మొనర్చినపాపంబులు పోవు నిమిత్తమై కార్తికవ్రతంబు నాచరింపవలయును. ౨. ఎవఁడు కార్తికమాసంబున శ్రీవిష్ణుసన్నిధానంబున గీతను జదువునో, వానికిఁ గలుగు పుణ్య మెన్నటికిని దఱుఁగనేరదు. ౩. కార్తికమాసంబున శ్రీమహావిష్ణువును తులసీమాలలతో నెవ్వఁడు భక్తితో నలంకరించునో, అతఁడు పాము కుబుసమును విడుచునట్లు, సకల పాపములను తొలఁగి, వైకుంఠము నొంది విష్ణువుతోడ నానందించుచున్నాఁడు. ౫. కార్తికమాసంబునఁ గేశవుసన్నిధానమున భగవద్గీతలందు విభూతియోగము, విశ్వరూపయోగము, భక్తియోగము నెవ్వఁడు జపించునో వాఁడు భగవత్స్వరూపుఁ డగును. ౬. నృపాలా!

వనభోజన మాచరేత్, స యాంతి వైష్ణవం ధామ సర్వపాపైః ప్రముచ్యతే. ౭. జపహోమార్చనాకాలే భోజనే పితృతర్పణే, చండాలపతితానాం చ శూద్రసూతకభాషణమ్. ౮. శ్రుత్వా సమాచరే ద్ధీమాన్ కార్తికే వనభోజనమ్, నానాద్రుమలతా కీర్ణేవనే చామలకాగ్రతః. ౯. సమభ్యర్చ్య విధానేన సాలగ్రామనివాసినం, దామోదరం జగద్వంద్యం గంధపుష్పాక్షతాదిభిః. ౧౦. యథా విత్తానుసారేణ విప్రాన్ సంపూజ్య భక్తితః, ఏవం య ఊర్జే మాసేఽస్మిన్ వనభోజన మాచరేత్. ౧౧. సర్వపాపవినిర్ముక్తో యద్యత్కాలాదిసంభవైః, తస్మా త్సర్వప్రయత్నేన వనభోజన మాచరేత్. ౧౨. పురాణ శ్రవణం భక్త్యా మాహాత్మ్యం కార్తికస్య చ, యథా విప్ర

---

కార్తికమాసంబున హరిప్రోల కార్తికపురాణమున నెవఁడు శ్లోకమేని, ఒక శ్లోకపాదమునేనిఁ బఠించునో, అతఁడు సకలపాపకర్మలనుండి విముక్తుఁ డగుచున్నాఁడు. ౭. ఎవఁడు కార్తికమాసంబున వనభోజనము చేయునో, అతఁడు సకలపాపనిర్ముక్తుఁడై విష్ణులోకంబు నొందుచున్నాఁడు. ౮. జపము హోమము దేవతార్చనము భోజనసమయములందును పితృతర్పణము మొదలగు సమయములందును చండాలురతోను భ్రష్టులతోను శూద్రులతోను సూతకము గలవారితోను సంభాషణము చేసినందునఁ గలుగుదోషములు కార్తికమాసంబున వనభోజనము చేసినందువలనఁ దొలఁగును. ౧౩. నానావిధంబు లగు వృక్షములతోఁ గూడిన వనంబున ఉసిరికచెట్టునీడను సాలగ్రామమునందున్న లోకపూజ్యుఁడగు విష్ణువును యథావిధిగాఁ బూజించి తమశక్తికొలఁదిని బ్రాహ్మణసంతర్పణము గావించి, వనభోజనంబు చేయవలయును. ఇట్లు కార్తికమాసమున భక్తితో వనభోజనంబు నెవఁడాచరించునో, పురాణము, కార్తికమాహాత్మ్యమును వినునో, అతఁడు బ్రాహ్మణపుత్రుం

సుతో ముక్తో రాజన్ దుర్యోనిసంకటాత్. ౧౩. రాజా—కో విప్రసూనుః కిం కర్మ కృతవాన్యేన ముచ్యతే, ఏతద్బ్రహ్మన్ సమాచక్ష్వ శ్రోతుమిచ్ఛామి సాంప్రతమ్. ౧౪. వసిష్ఠః—శృణు రాజన్ ప్రవక్ష్యామి కావేర్యా వై తటే శుభే, దేవశర్మ ఇతి ఖ్యాతో వేదవేదాంగపారగః. ౧౫. తస్య సూను ర్దురాచారస్త మాహ స్వసుతం పితా, వక్ష్యామి శృణు తే పుత్ర సర్వపాపవిముక్తయే. ౧౬. కురుష్వ కార్తికే మాసి స్నానం కేశవపూజనం, దీపమాలార్పణం తస్య విష్ణో రమితతేజసః. ౧౭. ఇతి శ్రుత్వా సుత స్తస్య పితరం పున రబ్రవీత్, కుతః కార్తికధర్మేతి తన్న కార్యం మయా సకృత్. ౧౮. తచ్ఛ్రు

---

డు హీనయోనినుండి తప్పించుకొన్న చందంబున సకలపాపములనుండి తొలఁగుచున్నాఁడు. ౧౪. అని వసిష్ఠమునీంద్రుఁడు పలుకఁగా, జనకమహారాజు "మునీంద్రా! ఆబ్రాహ్మణపుత్రుఁ డెవ్వఁడు? అతఁ డెట్టిపాపకర్మ చేసెను? ఎట్లు ముక్తుఁ డయ్యెను? చెప్పు" మని యడుగఁగా, వసిష్ఠమునీంద్రుఁ డతనితో నిట్లనెను. ౧౭. రాజా! ఆద్విజపుత్రునిచరితము చెప్పెద నాలకింపుము. పుణ్యప్రద మగుకావేరీనదీతీరమున నొకయగ్రహారమున వేదవేదాంగములను జదివిన దేవశర్మ యను బ్రాహ్మణుఁ డొకఁడు గలఁడు. అతనికుమారుఁడు చెడునడతలతోఁ గూడియుండఁగా, తండ్రి పుత్రునిఁ గాంచి యిట్లనియె. "ఓరీ పుత్రా! ఏల చెడునడతలఁ బూనెదవు? సకలపాపములు దొలఁగుటకై వ్రతంబు సెప్పెద చేయుము. కార్తికమాసంబున స్నానము సేసి, విష్ణువు నర్చించి, తులసీమాలలను విష్ణువున కర్పించుము. అట్లొనర్తువేని, నీకర్మ లెల్లఁ దొలఁగును" అనెను. ౧౮. అది విని, కుమారుఁడు "కార్తికవ్రతం బని యొకటి కలదా! నేను దాని నాచరింప" నని తండ్రితోఁ దిరస్కరించి పలికెను.

త్వా కోపతామ్రాక్షః శశాప సుత మంజసా, మూషకో భవ దుర్బుద్ధే అరణ్యే ద్రుమకోటరే. ౧౯. అయాచత విశాపఞ్చ పశ్చాత్తాపేన భూమిప, దురాచారస్య మే తాత కథం ముక్తి ర్భవిష్యతి. ౨౦. స చాహ కార్తికం ధర్మం యదా శ్రోష్యసి పుత్రక, ముక్తి స్తే భవితా నూనం తస్య పుణ్యప్రభావతః. ౨౧. ఇత్యుక్త్వా విరతే శీఘ్రం సుతః పితరి సోఽప్యథ, తత్క్షణా న్మూషకో భూత్వా గజారణ్యే ద్రుమే నృప. ౨౨ సుఫలే సర్వజీవానా మాశ్రయే చ సుఖప్రదే, 'ఏవ మంతరితే కాలే తత్రాగా త్కౌశికో మునిః. ౨౩. శిష్యేభ్యః కార్తికస్నానం కృత్వా తన్మూలమాశ్రితః, పురాణపఠనం తత్ర మాహాత్మ్యం కార్తికస్య చ. ౨౪. చకార భక్తిభావేన తన్మూలే నరపుంగవ, తదా కశ్చిద్దురాచారో వ్యాధ శ్చాపధర శ్చరః ౨౫.

---

౧౯. తండ్రి కోపముచేఁ గన్నులెఱ్ఱన గావించి కుమారునిఁ గాంచి ఓరీ యొక యరణ్యమున నొక ప్రానితొఱ్ఱయందు మూషకమై పుట్టుదువు గాక యని కొడుకును శపించెను. ౨౦—౨౧. అంత కుమారుఁడు పశ్చాత్తాపంబునొంది 'తండ్రీ నాకు శాపవిముక్తి నొసఁగుము' అని తండ్రినడుగఁగా "నీ వెప్పుడు కార్తికమాహాత్మ్యమును విందువో అప్పుడు నీకు శాపవిముక్తి కాఁగల" దని చెప్పెను. ౨౨—౨౩. తండ్రి యిట్లు చెప్పఁగానే అతఁడు మేటిఫలములు గలదియు, సకలజంతువుల కాశ్రయమైనదియు, సుఖము నొసఁగునదియు నైన గజారణ్యమను నొకయడవియం దొక చెట్టు తొఱ్ఱయం దెలుకయై వసించెను. ౨౪—౨౫. ఓవిదేహరాజా! కొంతకాలము గడవఁగా విశ్వామిత్రమునీంద్రుఁ డావనంబునకు శిష్యులతోడ నేతెంచి కార్తికస్నానముచేసి శిష్యులకు కార్తికమాహాత్మ్యమును బోధింపుచు, అవృక్షమున విష్ణుపు

మృగయాం సంచరన్నాగా త్ప్రాణిహింసాపరాయణః, విప్రా
హంతుం సముద్యుక్తో దయాహీనోఽఘమూర్తిమాన్. ౨౬.
తేషాం దర్శనసమ్భూతా సంజ్ఞా సర్వార్థసాధినీ, తా నువాచ
తతః ప్రీతః కిమిదంకర్మ చోత్తమమ్.౨౭.తేనైవ ముక్తోరాజర్షి
ర్విశ్వామిత్ర స్త మబ్రవీత్, విశ్వామిత్రః—శృణు వ్యాధ
ప్రవక్ష్యామి బుద్ధి స్తే విమలోదయా.౨౮.ధర్మః కార్తికమాసస్య
నరాణాం కీర్తివర్ధనః, కార్తికే మాసి యో మోహాత్ స్నానం
దానాదికం చరేత్. ౨౯. స సర్వపాపనిర్ముక్తో యాతి విష్ణోః
పరం పదం, భగవద్భక్తిభావేన కార్తికే మాసి మానవః.
౩౦. ధర్మం సమాచరే త్సద్యో జీవన్ముక్తోన సంశయః, వ్యాధః
ప్రత్యుక్త మాకర్ణ్య ధర్మం చ ఋషిణాం నృప. ౩౧.మూషక స్త

---

నారాధించి, పురాణపఠనము చేయుచుండెను. ౨౬. ఆసమయంబున దయ
లేనివాఁడు పాపరూపుఁడు ప్రాణిహింసయే చేయువాఁడునగు నొకబోయవాఁ
డు వేఁటాడుచు, నాబ్రాహ్మణులఁ జంపఁగోరి యావనంబునకు వచ్చెను. ౨౭.
వారిని జూడఁగానే వానికి సకలకార్యముల సాధించు పూర్వజ్ఞానము గలిగెను.
అంత నాబోయ సంతసమంది వారిం జూచి యేమి యీయుత్తమకార్యమని
వారి నడిగెను. వాఁ డట్లడుగఁగా విశ్వామిత్రుఁ డాబోయనితో నిట్లనియె.
౩౦. ఓరీ! వ్యాధుఁడా! వినుము. నీకిప్పుడే జ్ఞానోదయ మయ్యెను. కార్తిక
మాసవ్రతంబు మానవులకు కీర్తి నొసఁగును. కార్తికమాసమున నెవఁ డేని
తెలియమిచే నైనను స్నానము, దానము మొదలగువానిని చేయునో,వాఁడు
సకలపాపములనుండి విడువఁ బడి వైకుంఠము నొందును. భక్తితోఁ గార్తిక
వ్రతంబు నాచరించువాఁడు జీవితుఁడయ్యు ముక్తుఁడగును. దీనికి సందియము
లేదు. ౩౨. ఇట్లు విశ్వామిత్రుఁడు బోయనికిఁ జెప్పిన మాటలను ఆమూష

త్ర తచ్ఛ్రుత్వా ముక్తదేహ స్తతోఽగమత్, విశ్వామిత్రస్తు తం దృష్ట్వా స బభూ వాతివిస్మితః. ౩౨. నివేద్య సకలం కర్మ విప్రసూను రుదారధీః, సద్య స్సందర్శయం స్తత్ర వ్యాధా ధాయై తత్ఫలం నృప.౩౩. అనుజ్ఞాతోఽయయా శీఘ్రం విప్రసూను స్స్వమాశ్రమం, వ్యాధోఽపి సకలం తస్మా చ్ఛ్రుత్వాఽవాప శుభాం గతిమ్. ౩౪. ఇచ్ఛతే యది యో లోకే గతి మత్యంత దుర్లభాం, కార్తికస్య చ మాహాత్మ్యం శ్రవణంచాభ్యసేత్సుధీః. ౩౫. పుణ్యం తేనాధికం ప్రాప్య ప్రయాతి పరమాంగతిమ్, తస్మా త్సర్వప్రయత్నేన కార్తికే ధర్మ మాచరేత్. ౩౬. ఇదం సత్య మిదం సత్యం ధాత్రా వై సుశ్రుతం మయా, పురాణేషు మతిం

---

కంబు విని, యప్పుడు తనదేహముఁ బాసి, యథాప్రకారము బ్రాహ్మణజన్మంబు నొందెను. విశ్వామిత్రమునియు నాతనిఁ జూచి మిగుల నచ్చెరువందెను. ౩౩—౩౪. బుద్ధిమంతుఁ డగు నాబ్రాహ్మణసుతుఁడు విశ్వామిత్రునకుఁ దన వృత్తాంతమును దెలిపి, యచ్చటనే యాబోయనికిఁ గార్తికమాహాత్మ్యముఁ దెలిపి, విశ్వామిత్రమునీంద్రుని యానతి వడసి, తనయాశ్రమమునకుఁ బోయెను. బోయయు నామునీంద్రునివలనఁ గార్తికమాహాత్మ్యము నెఱిఁగి, యుత్తమగతి నొందెను. ౩౫—౩౭. లోకంబున నుత్తమగతి నొందఁగోరువాఁడు కార్తికమాసమాహాత్మ్యము వినవలయును. దానఁ బుణ్యము నొందును. కావున నెక్కువ ప్రయత్నముతో కార్తికవ్రతంబు నాచరింపవలయును. ఇది నిక్కము. ఇది నిక్కము. నేను దీనిని బ్రహ్మవలన వింటిని. ఓవిదేహ నృపాలా! పురాణములందు నమ్మకమునుంచుము. నీవును పుణ్యగతినొందుదువు.

రాజన్ కురు సమ్యక్ప్రయత్నతః. 32. యాస్యసి త్వం పుణ్య గతిం నాత్ర కార్యా విచారణా.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
పంచమోఽధ్యాయః.

---

# షష్ఠోఽధ్యాయః.

వసిష్ఠః—యః కార్తికే మాసి రాజన్ స్నానం పంచామృతేన చ, కస్తూరీగంధతోయేన విష్ణో రమితతేజసః. ౧. యః కుర్యా ద్భక్తిభావేన మాస మేకం నిరంతరం, సోఽశ్వమేధాయుతఫలం ప్రాప్య యాతిశుభాంగతిమ్ ౨ యే సాయాహ్నే హరేరగ్రే కార్తిక్యా మవనీపతే, దీపదానం ప్రకుర్వంతి తద్విష్ణోః పరమం పదమ్. 3. కార్తికే మాసి సంప్రాప్తే దీప

---

దీనికి విచారంబు వలదు. అని వసిష్ఠమునీంద్రుఁడు జనకమహారాజున కెఱింగించెను.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి
ఐదవయధ్యాయము.

---

ఆఱవ యధ్యాయము.

౧—3. జనకనృపాలా! కార్తికమాసమునఁబూర్తిగా నెవఁడు భక్తితో మిక్కిలి ప్రకాశమానుఁడయిన శ్రీమహావిష్ణువునకు పంచామృతముతోను కస్తూరిగంధముఁగలిసిన జలముతోను నభిషేకము గావించునో వాఁడు వేయి యశ్వమేధయాగముల ఫలమునుబొంది యుత్తమగతి నొందును. 3. కార్తిక

దానం కరోతి యః, సుజ్ఞానం ప్రాప్య విమలం విష్ణో ర్లోక మవాప్నుయాత్. ౪. తూలం సంశోధ్య విధినా వర్తిం కృత్వా ప్రయత్నతః, శాలిపిష్టేన తత్పాత్రం గోధూమే నాథవా నృప. ౫. కార్తిక్యాం కారయే ద్భక్త్యా ఘృతవర్తిసమన్వితమ్, ఘృతపూరితతత్పాత్రం వహ్నిజ్వాలానియోజితమ్. ౬. విప్రాయ వేదవిదుషే పూజ్య భక్త్యా ప్రదాపయేత్, ఏవం క్రమేణ రాజేంద్ర మాసమేకం నిరంతరమ్. ౭. మాసాంతే రజతం పాత్రం వర్తిం కృత్వా సువర్ణకం, శాలిపిష్టస్య మధ్యస్థం పూజ్యాయ చ నివేదయేత్. ౮. బ్రాహ్మణా న్భోజయేత్పశ్చాత్ స్వాయ మేవ తతఃపరం, మంత్రేణానేన రాజేంద్ర కుర్యాద్దాన మిదం శుభమ్. ౯. సర్వజ్ఞానప్రదం దీపం సర్వసంపత్సుఖావహం, దీపదానం ప్రదాస్యామి శాంతి రస్తు సదా మమ ౧౦.ఏ

---

మాసంబున బ్రతిదినమును సాయంకాలమున విష్ణుమ్రోల నేఁడు దీపము పెట్టునో, అతఁడు తఱుగని విష్ణుసాయుజ్యము నొందును. ౪. కార్తికమాసంబున నెవఁడు దీపదానము చేయునో, అతఁడు త్తమజ్ఞానమునొంది, విష్ణుసాయుజ్యము నొందును. ౫—౧౦. కార్తికమాసంబునఁ బ్రతిదినము ప్రత్తిచక్కఁగాఁదీసి, వత్తిచేసికొని బియ్యపుఁబిండితోనైనను గోధుమపిండితోనైనను ప్రమిదలు చేసి, యందు నేతిని బోసి వత్తివేసి దీపము వెలిఁగించి యాపాత్రమును వేదవేత్తయైన బ్రాహ్మణునికి దానము చేయవలయును.౧౧.విదేహనృపాలా! ఇట్లు నెలయంతయుఁ జేసి నెలకడను వెండితో నొక ప్రమిద చేయించి యందు బంగారువత్తిని వేయించి పిండితో కుదురుచేసి దానినడుమ నీప్రమిదను వత్తిని నుంచి దీపముతో నొక యోగ్యుఁడైన బ్రాహ్మణున కొసఁగ వలయును. ఆవల బ్రాహ్మణులకు భోజనంబుఁ బెట్టవలయును. అట్లు బ్రాహ్మణులకు దీపదానము చేయునప్పుడు "సకలవిధంబున జ్ఞానంబు నొసఁగు నదియు, సకల

వంయః కురుతే రాజన్ నారీ వా పురుషోఽపి వా, కార్తికే మాసి రాజేంద్ర సోఽక్షయ్యం ఫలమశ్నుతే. ౧౧. దీపదో లభతే విద్యాం దీపదో లభతే శ్రుతం, దీపదో లభతే చాయుః దీపదో లభతే దివమ్.౧౨ జ్ఞానాజ్ఞానకృతంపాపంమనోవాక్కాయకర్మభిః, కార్తికే దీపదానేన విలయం యాతి తత్క్షణాత్. ౧౩. శృణు రాజన్ ప్రవక్ష్యామి పురావృత్తం మనోహరం, పురా ద్రావిడదేశే తు అంగనా కాచిదప్యభూత్.౧౪.సుతబంధువిహీనా సా సదా భిక్షాన్నజీవినీ, న సంస్కృతాన్నమల్పం చ భుక్త్వా పర్యుషితాశనా. ౧౫. పరపాకరతా నిత్యం నిత్యం కుట్టనపేషణీ, క్రయవిక్రయణీ రాజన్ అర్జితా భుక్తశేషతః. ౧౬. న

---

సంపదలు నొసఁగునదియు నైన దీపదానంబు సేయుచున్నాను. నాకు క్షేమము గలుగును గాక" అని యర్థ మిచ్చు మంత్రముఁ జెప్పవలయును. ౧౦. విదేహనృపాలా! పురుషుఁడేని స్త్రీయేని యెవఁడీవిధంబున నీకార్తికమాసంబు పూర్తిగాఁ జేయునో అతఁడు తఱుగని మోక్షము నొందును. ౧౧—౧౨. దీపదానము చేయువాఁడు విద్యనొందును, దీపదానము చేయువాఁడు వేదముల నెఱుఁగును, దీపదానము చేయువాఁడు దీర్ఘాయుస్సు నొందును, దీపదానము చేయువాఁడు స్వర్గము నొందును, మానసమునను వాక్కుల చేతను చేతులతోను తెలిసియో తెలియకయో చేసిన పాపము కార్తికమాసమున దీపము దానము వలనఁ దొలఁగిపోవును. ౧౩—౧౪. జనకనృపాలా! ఒక్క పురాతనమైన యితిహాసముసెప్పెద నాలకింపుము. తొల్లి ద్రవిడదేశమున బిడ్డలు చుట్టములులేనిదై భిక్షాన్నముచే జీవించునొకయతివయుండెను. అది యొక్కనాఁడేనివంటవార్పు లొనర్చి భోజనము చేయక యెవ్వరేని వేసిన చలిదియన్నముగుడుచుచుఁ గాలము పుచ్చుచుండెను. అది యెల్లప్పు డొరులకు వంటవార్పులుచేయునది. ఎల్లప్పు డొరులకు నలుగుపిండ్లు నూరి యిచ్చును. క్రయ విక్రయముల చేఁ

ధ్యాతం విష్ణుపాదాబ్జం న శ్రుతా హరిసత్కథా, న గతా పుణ్యతీర్థాని నోపోష్యం విష్ణువాసరే. ౧౭. ద్రవ్యం నానావిధం భూప సంచితం బహుళంతయా, న చోపకారంనో దానంనకృతం స్వాత్మభోజనమ్. ౧౮. ఇత్థ మజ్ఞానసంపన్నా మాహ కశ్చిద్ద్విజోత్తమః, దైవయోగా త్సమాయాతః శ్రీరంగం ద్రష్టు మిచ్ఛయా. ౧౯. సవిప్రవర్యస్తాం దృష్ట్వా పాపబుద్ధి ముపాశ్రితాం, అథాహ కృపయా రాజ న్సర్వభూతదయానిధిః. ౨౦ వక్ష్యామి సాంప్రతం మూఢే మద్వాక్య మవధారయ, దుఃఖాదుఃఖమయో దేహః త్వఙ్మాంసాస్థిసమన్వితః. ౨౧. దుఃఖాగారోఽప్యయం మూఢే భూతైః పంచభిరన్వితః, దేహావసానే తే యాంతి పంచభూతాఃపృథక్పృథక్. ౨౨. యథైవ గేహవలభౌ నాశం యాంత్యుదబిందవః, జలబుద్బుదవద్దేహో నాశ మా

---

జీవించుచుఁ దాను దినఁగా మిగిలినది యమ్మిసొమ్ము సంపాదించుచునుండెను. విష్ణువుయొక్క పాదారవిందములను నొక్కనాఁడేని ధ్యానించి యెఱుఁగదు. విష్ణుకథ విన్నది కాదు. పుణ్యస్థలములకు యాత్ర సేయదు. ఏకాదశినాఁడైన నుపవాసముండినది కాదు. ఎటులో యొకవిధంబున ద్రవ్యము సంపాదించినది కాని యొరుల కుపకారంబు సేయదు. దానము సేయదు. తానును గుడువదు. ఇట్లు ఆయలివ కడులోభియై యుండెను.

౧౯—౨౦. ఇట్లాయలివ యజ్ఞానభరితురాలై యుండఁగా, శ్రీరంగమునకుఁ బోవుచున్న యొకదయానిధియగు బ్రాహ్మణుఁ డాయలివయదృష్టవశంబున పాపాత్మురాలగు దానిం గాంచి యిట్లనియె. ౨౧—౨౯. ఓసీ మూఢురాలా! నామాట లాలకింపుము. చర్మము, మాంసము, ఎముకలు వీనితో నిండిన యీదేహము సుఖదుఃఖములతో నిండినది. ఈదేహ మిదుముల కుఁ బుట్టినిల్లు. పంచభూతములతోఁ గూడిన యీశరీరము ప్రాణము తొలఁగి

యాతి నిశ్చితమ్. ౨౩. అనిత్యం దేహ మాశ్రిత్య నిత్యత్వం మన్యసే హ్యది, తస్మా దంతస్థితం మోహం త్యజ మూఢే విచారతః ౨౪. పతంగోఽగ్నిం సమాగత్య పతత్యేవ స్వయం యథా, స్మర సత్యాత్మకం దేవం సర్వభూతదయానిధిమ్. ౨౫. ధ్యానం కురు మహావిష్ణోః పాదపంకజముత్తమం, కామం క్రోధం భయం లోభం దేహం ద్రవ్యాభిలాషణం. ౨౬. త్యజ విష్ణుపదద్వంద్వం భజ భక్త్యా హ్యనన్యయా, కురుష్వ కార్తికస్నానం భక్తిభావేన కేశవే. ౨౭. యథా దానం తథా కార్యం కార్తికే చాల్ప మేవ చ, దీపదానం ప్రయత్నేన బ్రాహ్మణాయ మహాత్మనే. ౨౮. తేన నశ్యంతి పాపాని జన్మాంతరకృతాన్యపి, మా కురుష్వాత్ర సందేహం మహాపాపవిముక్తయే. ౨౯. ఇ త్యుక్త్వా స యయౌ ధీమా నైంద్రీం విప్రవర స్తదా,

---

నంతనే, యింటిచూరియందుఁ బడిన నీటిబిందువులు నలువైపులకు జారిపోవులాగున, నామాభూతంబు లాయాభూతములతోఁ జేరి పోవును. నీటిబుడగవలె దేహము నశించును. నీవనిత్యమగు దేహమును సతమని నమ్మియున్నావు. అది యవివేకము. ఓమూఢురాలా! యాయవివేకమును బాయుము. మిడుతయగ్నియందుఁ బడి నశించిన చొప్పున, నీదేహ మెన్నటికైనను నశించునదే. నిత్యస్వరూపుఁడైన, సకలభూతదయాపరుఁడగు భగవంతునిఁ దలంపుము. శ్రీమహావిష్ణువుయొక్క పాదారవిందములను ధ్యానింపుము. కామ, క్రోధ, లోభములను, దేహాభిమానమును, ద్రవ్యాభిలాషను మానుము. వేఱొండు తలంపు తలంపని భక్తితో విష్ణుపాదయుగంబును మ్రొక్కుము. కేశవునియందు భక్తితో కార్తికమాసంబున స్నానమును, మహావిద్వాంసుఁడగు బ్రాహ్మణునకు దీపదానంబును జేయవలయును. అట్లొనర్చినయెడల, జన్మాంతరమునఁ జేసిన సకలపాపములును గూడ నశించుచున్నవి.

ఇతి తేనోదితం శ్రుత్వా విస్మితా రాజసత్తమ. ౩౦. పశ్చాత్తాప మనుప్రాప్య సాఽకరోత్కార్తికవ్రతం, పతంగోదయవేళాయాం కార్తికస్నాన మంభసి. ౩౧. హరేః పూజాం దీపదానం పురాణశ్రవణం తథా, మాసాంతే విప్రముఖ్యేభ్యో భోజనం సా ప్రయచ్ఛతి. ౩౨. కార్తికే తు సదా రాజన్ మాసస్నానం కరోతి సా, తేన శీతజ్వరోత్పత్తి ర్జాయతే కుక్షిరోగతః. ౩౩. తప్యమానా దివారాత్రం దుఃఖాద్బాష్పాకులేక్షణా, మమార బంధుహీనా సా స్వర్గలోకంగతా ముదా. తస్మాత్కార్తికమాసే తు దీపదానం విశిష్యతే, జ్ఞానాజ్ఞానకృతం పాపం కార్తికేదీపదానతః. ౩౪. నశ్యతేనాత్ర సందేహ శ్శంకరేణోదితం పురా, ఇదం రహస్య మాఖ్యానం కథితం తవభూపతే.

---

౩౦—౩౫. అని యిట్లాబ్రాహ్మణుఁడు పలికి తూర్పుదిక్కునకుఁ బయనమై పోయెను. ఆకాంతయు విప్రునిపలుకులు విని తనపాపకృత్యములకుఁ బశ్చాత్తాపపడి యావిప్రుఁడు చెప్పిన చొప్పున కార్తికవ్రతంబు నాచరించెను. సూర్యోదయముననే కార్తికమాసమున స్నానముచేసి విష్ణువుఁ బూజించి దీపదానంబు గావించి, పురాణమును బ్రాహ్మణునివలన విని యానెల కడపట బ్రాహ్మణోత్తములకు సంతర్పణంబుఁ గావించెను. ఆకాంత కార్తికమాసమంతయుఁ జన్నీట స్నానమాచరించెను. కానఁ గడుపున నొప్పియు చలిజ్వరమును వచ్చి రేయింబవళ్లాయతివను బాధించెను. 'గాని యావల నెవ్వరును దిక్కులేక మృతినొందియు స్వర్గలోకంబు నొందెను. కావునఁ గార్తిక మాసంబున దీపదానము ప్రశస్తమని చెప్పఁబడినది. దీపదానమువలన జ్ఞానముచేఁగాని యజ్ఞానముచేఁగాని చేసిన సకలపాపంబులు తొలఁగిపోవును. ఇందు సందియము లేదు. తొల్లి పరమేశ్వరుఁ డీవ్రతమహిమంబు నెఱింగించెను. నృపాలా!

౩౬. యచ్ఛ్రుత్వా ముచ్యతే జంతు ర్జన్మసంసారబంధనాత్.
ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
షష్ఠోఽధ్యాయః.

---

# సప్తమోఽధ్యాయః.

వసిష్ఠః—పునః కార్తికమాహాత్మ్యం ప్రవక్ష్యామి సమాసతః, తచ్ఛృణుష్వ నరశ్రేష్ఠ ప్రసన్నేనాంతరాత్మనా. ౧. యః కార్తికేఽర్చయే ద్భక్త్యా కమలైః కమలేక్షణం, తస్య గేహే వసేన్నిత్యం కమలా నాత్ర సంశయః. ౨ దేవేశం భక్తియో

---

యీరహస్యవ్రతంబును నీకెఱిఁగించితిని. దీనివలన సంసారబంధంబు తొలఁగిపోవును. అని వసిష్ఠమునీంద్రుఁడు జనకమహారాజున కెఱిఁగించెను.

ఇది శ్రీ స్కాందపురాణాంతర్గతంబగు కార్తికమాహాత్మ్యమందలి
ఆఱవయధ్యాయము.

---

## ఏడవ యధ్యాయము.

౧. మఱల వసిష్ఠమునీంద్రుఁడు జనకమహారాజుతో నిట్లనెను. రాజేంద్రా! కార్తికమాహాత్మ్యమును సంగ్రహముగా మఱలఁ జెప్పెదను. దానిని నిర్మలమనస్సుతో నాలకింపుము. ౨. ఎవఁడు కార్తికమాసంబునఁ గమలలోచనుఁడగు విష్ణువును కమలములతోఁ బూజించునో వానియింట లక్ష్మీదేవి యెల్లప్పుడు వసించును. దీనికి సందియములేదు. 3. దేవదేవుఁడయిన శ్రీమన్నారాయణునిఁ గార్తికమాసమునఁ దులసితోను, జాజిపుష్పములతోను మానవుఁడుపూజించునేని వానికిఁబునర్జన్మము గలుగదు. ౪. సర్వవ్యాపియు సర్వేశ్వరుఁడు నయిన విష్ణువు నేమానవుఁడు కార్తికమున బిల్వదళములతో నర్చన

గేన తులసీజాతిపుష్పకైః, అర్చయే ద్యది మాసేఽస్మిన్ స చ భూయో న జాయతే. ౩. కార్తికే బిల్వపత్రేన విష్ణు వ్యాపక మీశ్వరం, యః పూజయే న్నరశ్రేష్ఠ స తు భూయో న జాయతే. ౪. ఫలదానం కార్తికే యః కుర్యా త్సద్భక్తి యుక్తితః, పాపాని విలయం యాంతి తమాంసీ వారుణోద యే. ౫. యో ధాత్రీ ఫలమూలే తు ధృత్వా విష్ణుం ప్రపూజ యేత్, యమ స్తం నేక్షితుంశక్తః నాత్ర కార్యా విచారణా. ౬. సాలగ్రామార్చనం రాజ న్నూర్జే మాసి ప్రయత్నతః, తులసీ దళై రర్చయేచ్చ య స్స ధన్యో న సంశయః. ౭. యో వనే భోజనం కుర్యా ద్విప్రై స్సార్థం నృపోత్తమ, కార్తికే తేన నశ్యంతి మహాపాతకకోటయః. ౮. ధాత్రీవృక్షసమీపేతు సాల గ్రామార్చనం నరః, యః కుర్యా ద్రాజశార్దూల కార్తికే బ్రాహ్మణై స్సహ ౯ స వైకుంఠపురం ప్రాప్య విష్ణువన్మోదతే

---

చేయునో అతఁడు జన్మరహితమైన ముక్తి నొందును. ౫. కార్తికమున నేమానవుఁడు భక్తితోఁగూడ ఫలంబుల దానంబు సేయునో వానిపాపములరు ణోదయంబునఁ జీఁకటివోలె చెల్లాచెదరగును. ౬. కార్తికంబున నెవ్వఁడు విష్ణువును భక్తితో నుసిరికచెట్టునడుగున నుంచి పూజించునో వానిని యముఁడు తలయెత్తి చూడనైనను జాలఁడు. దీనికి సందియములేదు. ౭. కార్తి కమున నెవఁడు సాలగ్రామములను తులసీదళములతో నర్చించునో, వాఁడు ధన్యుఁడు. దీన సందియము లేదు. ౮. ఎవఁడు కార్తికమాసమున భక్తితో బ్రాహ్మణులతో వనభోజనంబు సేయునో వానికోట్లకొలఁది పాపములు సైతము నశింపఁగలవు.

౯౫. కార్తికమాసంబున,ఏమానవుఁ డుసిరికచెట్టుక్రింద సాలగ్రామార్చ నంబుగావించి, బ్రాహ్మణులతోడ భోజనంబుగావించునో, అతఁడు వైకుంఠము

చిరం, యః కార్తికే మాసి భక్త్యా తోరణం చూతపల్లవైః.
౧౦. దామోదరాగ్రే యః కుర్యా త్స యాతి పరమాం గతిం,
కదళీస్తంభపూజాం చ యః కుర్యా త్కార్తికే హరేః. ౧౧.
పుష్పైర్వా మంటపం విష్ణో స్స వైకుంఠే చిరం వసేత్, కార్తి
కాయ్యాం కేశవ స్యాగ్రే నమస్కుర్వంతి యే సకృత్. ౧౨.
సర్వపాపవినిర్ముక్తా అశ్వమేధఫలం స్మృతం, కార్తికే విష్ణు
సాన్నిధ్యే జపహోమసురార్చనం. ౧౩. యః కుర్యా ద్యాతి
వైకుంఠం పితృభిస్సహ భూమిప, కార్తికే వస్త్రదానం చ యః
కుర్యాత్ స్నానశీతళే. ౧౪ సోఽశ్వమేధాయుతానాం చ ఫలం
ప్రాప్నో త్యసంశయః, యః కార్తికే మాసి విష్ణోః శిఖరే ధ్వజ
మర్పయేత్. ౧౫. తేన నశ్యంతి పాపాని వాయునా పాంసవో
యథా, కార్తిక్యా మతసీపుష్పైరర్పయే దచ్యుతం నరః. ౧౬.

---

నొంది విష్ణువు మాడ్కి ఆనందముతో నుండును. ౧౦౹. కార్తికమాసంబున భక్తి తోడ భగవంతుని మ్రోలను మామిడియిగుళ్లతో తోరణంబుగట్టి, సాలగ్రామములను పూజించువాఁడు ఉత్తమగతి నొందును. ౧౧౹. మఱియు నీకార్తికమాసంబున విష్ణుమంటపముమ్రోల నరఁటి స్తంభములను, గట్టికాని పువ్వులతో నలంకరించి కాని సాలగ్రామముల నర్చనచేయునట్టిమానవుఁడు ఉత్తమలోకంబు నొందును. ౧౨౹. కార్తికమాసంబునఁ గేశవుని నొక్కమాఱేని నమస్కరించినవారి యన్నిపాపములు తొలఁగును. మఱియు వారికిఅశ్వమేధయాగముచేసిన ఫలముగలుగును. ౧౩౹. కార్తికమాసంబున భగవంతునిమ్రోల జపము, హోమము, దేవతార్చనము చేయువాఁడు తనపితృదేవతలతోడ వైకుంఠమునొందును. ౧౪౹. కార్తికమాసమునందలిఎక్కువగుటకుఁబ్రారంభించునుగాన, ఆమాసమున వస్త్రదానము జేయువా రశ్వమేధయాగములు పెక్కులొనర్చిన ఫలంబు నొందుదురు. ౧౫౹. కార్తికమాసమున విష్ణుదేవాలయశిఖర

సితాసితైర్వా రాజేంద్ర యజ్ఞాయుతఫలం భవేత్, బృందావ నాగ్రే కార్తిక్యాం గోమయేనోపలిప్యచ. ౧౭. స్వస్తికై శ్శంఖ పద్మాద్యైర్యా కుర్యాత్సా హరేః ప్రియా, నందాదీపం తు కార్తిక్యా మర్పయే ద్విష్ణుమందిరే. ౧౮. తత్ఫలస్య చ మర్యాదా బ్రహ్మణాపిన శక్యతే, నశ్యేదేతద్యదా రాజన్ వ్రతభ్రష్టోఽభి జాయతే. ౧౯. తిలవ్రీహిసమాయుక్తంయునిపుష్పైస్సమన్వితం, నందాదీపం విధానేన కార్తిక్యాం విష్ణవేఽర్పయేత్. ౨౦ యః కార్తిక్యా మర్కపుష్పై రర్చయే ద్గిరిజాపతిం, స లబ్ధ్వా పూర్ణమాయుష్యం పశ్చాన్మోక్ష మవాప్నుయాత్ ౨౧. రాజన్ యః కార్తికే మాసి కేశవాలయమంటపం, అలం కరోతి యో భక్త్యా స యాతి హరిమందిరమ్ ౨౨. మల్లికా కుసుమై ర్దేవం మాధవం కార్తికేఽర్చయేత్, తేన నశ్యంతి

---

మున ధ్వజము గట్టువారి పాపములు గాలికి దుమ్ము ఎగిరిపోవుచందమున నెగిరి పోవును. ౧౬. ఓ రాజేంద్రా! కార్తికమున తెల్లనివైనను, నల్లనివైనను అగసి పూవులతో విష్ణుని పూజ సేయుమానవుఁడు పదివేలయజ్ఞములనొనర్చినంతఫలము నొందును. ఏయతివ కార్తికమాసమున తులసికోటముందట గోమయముతో నలికి శంఖము, పద్మము, స్వస్తికము మున్నగు ముగ్గులు పెట్టునో, ఆయతివ విష్ణువునకు భక్తురాలగును. ౧౮. ప్రతిచతుర్దశినాఁడు విష్ణువుమ్రోల దీపారాధనము చేయుటవలన ఫలం బింత యని వచింప బ్రహ్మకైన శక్యంబు గాదు. కార్తిక చతుర్దశినాఁడు ప్రమిదెయందు కొన్ని నువ్వుగింజలు వేసి, అగసిపువ్వు లుంచి విష్ణ్వాలయమందు దీపము వెలిఁగించి విష్ణువునకు దీపారాధన మొనరింపవలయును. ౨౧. కార్తికపౌర్ణమినాఁడు జిల్లేడుపూవులతో శివారాధన మొనర్చువాఁడు దీర్ఘాయుష్కుఁడై యంత కాలమున శివసాయుజ్యము నొందును.

పాపాని తమః సూర్యోదయే యథా. ౨౩. తులసీకాష్ఠ గంధం తు సాలగ్రామస్య యోఽర్పయేత్, సర్వపాపవినిర్ముక్తః యాతి విష్ణోః పరం పదమ్ ౨౪. యః కుర్యా త్కార్తికే విష్ణోః నర్తనం నర్తకీ తథా, జన్మాంతరార్జితం పాపం నాశం యాతి న సంశయః. ౨౫. కార్తికే మాసి రాజేంద్ర కేశవాల యమండనం, యః కుర్యా త్సోఽపి వైకుంఠే విష్ణుసాయుజ్య మాప్నుయాత్. ౨౬. కార్తికే చాన్నదానం చ యః కుర్యా ద్భక్తిమాన్నరః, తస్యాఘం నశ్యతి క్షిప్రం పవమానాద్యథా ఘనః. ౨౭. తిలదానం నదీస్నానం భోజన బ్రహ్మసత్రకే, కార్తికే చాన్నదానం చ ధర్మ్యమేత చ్చతుష్టయమ్. ౨౮. న కుర్యా ద్యశ్చ కార్తిక్యాం స్నానదానం నరాధమః, శ్వాన యోనిశతం గత్వా చండాలత్వ మతఃపరమ్ ౨౯. నారీ వా పు

---

కార్తికమున మల్లెపూవులతో మాధవు నర్చించుటచే, సూర్యోదయముచేఁ జీఁకటి చెల్లాచెదరగునట్లు సకల పాపములు నశించును. ౨౩. తులసికాష్ఠము నుండి తీసిన గంధమును విష్ణువున కర్పించువాఁడు పాపము లన్నిటినుండి విడువడి విష్ణుపదము నొందును. ౨౪. కార్తికంబున విష్ణువుమ్రోల నర్తకునిం బోలె నాట్యంబు సల్పువాఁడు జన్మాంతరార్జితమైన పాపములనుండి సైతము విముక్తి నొందును. ౨౫. ఓరాజేంద్రా! కార్తికమున విష్ణుదేవాలయ మ్మును రమ్యముగా నలంకరించువాఁడు వైకుంఠమున విష్ణుసాయుజ్యము నొం దును. ౨౬. కార్తికమున నన్నదానముచే గాలిచే మబ్బు చెదరునట్లు సకల పాపములు చెదరిపోవును. ౨౭. తిలదానము నదీస్నానము బ్రహ్మసత్రయాగ మున భోజనము కార్తికమున నన్నదానము ఈనాలుగును సమానము లని పెద్దలందురు. ౨౮. కార్తికపౌర్ణమినాఁడు స్నానము, దానముచేయని నరా ధముఁడు నూఱుశ్వానజన్మములెత్తి యావల చండాలుండై పుట్టును. ౨౯.

రుషో వాఽపినకుర్యాత్కార్తికవ్రతమ్, రాసభీం యోని మాయాతి శ్వానయోనిశతం తథా. ౩౦. కదంబపుష్పైః కార్తిక్యా మర్చయే ద్భక్తవత్సలం, స సూర్యమండలం భిత్వా స్వర్గలోకే వసే చ్చిరమ్. ౩౧. కేతక్యా కార్తికే మాసి యః పూజయతి భక్తితః, స సప్తజన్మ భవే ద్విప్రో వేదవేదాంగ పారగః. ౩౨. సహస్రపత్రై రర్కై విష్ణుపూజాం వై కార్తికే నృప, స మిత్రపదవీం ప్రాప్య దీర్ఘాయుష్య మవాప్నుయాత్. ౩౩. అతసీపుష్పమాలాం యో హ్యలంకృత్య తథా స్వయం, స్కంధే ధృత్వాఽర్చయే ద్విష్ణుం స చ స్వర్ణాధిపో భవేత్. ౩౪ స్త్రీయో మాల్యేన వా విష్ణుం పూజయే త్తులసీదళైః, స సర్వపాతకా న్ముక్తో యాతి విష్ణోః పరం పదమ్. ౩౫. కార్తికే భానువారే తు స్నానకర్మ సమాచ

కార్తికవ్రతమాచరింపని పురుషుఁడైనను స్త్రీయైనను నూఱుజన్మంబులవఱకు శ్వానయోనియందైనను, గర్దభయోనియందైనను జన్మించును. ౩౦. కార్తికపున్నమనాఁడు కడపపువ్వులతో భక్తవత్సలుఁడగు శ్రీమన్నారాయణునిఁ బూజించుపుణ్యాత్ముఁడు సూర్యమండలము భేదించికొనిపోయి, స్వర్గలోకమున సుఖంబుండును. ౩౧. కార్తికమాసమున మొగలిపూవులతో విష్ణువు నారాధించుమానవుఁ డేడుజన్మములవఱకు వేదవేదాంగపారంగతుఁడయిన బ్రాహ్మణుఁడైయుండును. ౩౨-౩౩. కార్తికమున వేయిదళములుగల కమలములతో విష్ణువు నారాధించుమానవుఁడు సూర్యలోకమునొంది, దీర్ఘాయుష్మంతుఁడైయుండును. ౩౪. అగసిపూలదండలతో విష్ణువు నలంకరించి, యట్టి విష్ణుప్రతిమను భుజమునఁ దాల్చి పూజించువాఁడు స్వర్ణాధిపుఁడగును. ౩౫. స్త్రీలుగాని పురుషులుగాని పుష్పమాలలతోఁగాని, తులసీదళంబులతోఁగాని విష్ణువును బూజించి, సకలపాతకములనుండి విడువడి విష్ణుపదము

రేత్, మాసస్నానేన యత్పుణ్యం తత్పుణ్యం లభతే నృప. ౩౬. ఆద్యేఽంతిమే మధ్యమే చ దినే యస్స్నాన మాచరేత్, మాసస్నానఫలం తేన లభతే నాత్ర సంశయః. ౩౭. అథ వా మాసమాహాత్మ్యం యః శృణో త్యఘనాశనం, మాస మేకం నృపశ్రేష్ఠ స ముక్తస్సర్వపాతకైః. ౩౮. కార్తికే మాసి యో దీపాన్ దృష్ట్వా మోదతి యః పుమాన్, తేన పాపాని నశ్యంతి నాత్ర కార్యా విచారణా. ౩౯. సహాయం కురుతే విష్ణోః పూజార్థం యః ప్రయత్నతః, కర్మణా మనసా వాచా స స్వర్గఫల మశ్నుతే. ౪౦. కార్తికే మాసి యో భక్త్యా హ్యర్చయే దచ్యుతం నరః, గంధపుష్పైః సుధూపాద్యైః యాతి తత్పద మవ్యయమ్. ౪౧. కార్తికే కేశవస్యాగ్రే

---

నొందును. ౩౬. కార్తికమాసమున నాఁటివారమునకైనను స్నాన మాచరింపఁ వలయును. అట్లొనర్చిన మాత్రాన, నెలయంతయు స్నానమొనర్చినఁ గలుగు పుణ్యము గలుగును. ౩౭. కార్తికమున మొదటిదినమునను, మధ్యదినమునను, కడపటిదినమునను స్నానమాచరించిన నామాసమంతయు స్నానమాచరించిన వానిఫలము నొందును. ౩౮.

అట్లు కాదేని తుట్టతుదకు కార్తికమాసమంతయు నామాసమాహాత్మ్యము విన్నయెడల నాతని సకలపాపములు తొలఁగిపోవును. ౩౯. మఱి కార్తికమున దేవాలయమున విష్ణ్వాలయమున దీపముల వరుసలను గావించు మానవుని సకలపాపములు నశించును. దీనికెట్టిసంశయమును లేదు. ౪౦. కార్తికమాసంబున విష్ణుపూజకై మనోవాక్కాయకర్మములచేఁ దోడ్పాటుచేయువాఁడు స్వర్గవాసఫలము నొందును. దీనికి సందియము లేదు. ౪౧. కార్తికమాసమున గంధపుష్పధూపదీపములు మొదలగు నలంకారములతో విష్ణువును భక్తిపురస్సరముగా నారాధించు మానవుఁడు శాశ్వతమగు విష్ణుపదము నొందును. కార్తిక

ధేయం జపం న సమాచరేత్, స జంబుకో భవే ద్భూమౌ సప్తజన్మ స్వసంయతః. ౪౨. యే ప్రదోషే పురాణం తు కార్తికే కేశవాగ్రతః, కుర్వంతి నరశార్దూల తే యాంతి హరిమందిరమ్. ౪౩. కార్తికే మాసి సాయాహ్నే స్తోత్రపాఠపరో నరః, స స్వర్గలోక మాసాద్య ధ్రువలోక మతగ పరమ్.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,

సప్తమోఽధ్యాయః.

---

## అష్టమోఽధ్యాయః.

రాజోవాచ:—మచ్చిత్తేఽధికసందేహో వర్తతే బ్రహ్మ

---

మాసమున విష్ణువెాల జపతపంబు లాచరింపని మానవుండునియతుండుకాఁడు. నాఁటిజన్మములదనుక నక్కయై పుట్టును. ౪౨. ఏమానవులు కార్తికమాసమున విష్ణువుమ్రోలఁ బ్రదోషకాలంబునఁ బురాణకాలక్షేపము చేయుదురో వారు హరిమందిరము చేరుదురు. ౪౩. కార్తికమాసమున సాయంకాలమునందు స్తోత్రపాఠములఁ బారాయణము జేయువాఁడు స్వర్గలోకము నొంది యూపల శాశ్వతముక్తి నొందును.

ఇది శ్రీ స్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి ఏడవ యధ్యాయము.

---

ఎనిమిదవ యధ్యాయము.

ధర్మాత్ముఁడగు జనకుఁ డిట్లనియె. ఓమహాత్ముండగు బ్రహ్మానందసా! నామనంబున గొప్ప సందియము గలదు. ఆసందియము తొలఁగు నిమిత్తమై

నందన, తస్మాత్త్వా యాద్య మే బ్రూహి త ద్వక్ష్యామి తవ ప్రభో.౧ త్వత్తో మయా శ్రుతం విప్ర సూక్ష్మధర్మస్య లక్షణం, తథావిధం పాతకం చ నిందితం విబుధాదిభిః. ౨. బహుపాప రతానాం చ వర్ణసంకరకారిణామ్, ఆచారరహితానాం చ దుర్జనానాం మహామతే. 3. ప్రాయశ్చిత్తైస్తు పూయంతే త్రయీవిద్యాదిసంభవైః, కృత్వా గురూణి పాపాని మానవా దుష్టబుద్ధయః. ౪. ధర్మలేశేన తే సర్వే కథం యాంతి హరేః పదం, బహూని పాపాని గురూణి వివిధాని చ ౫. ప్రాయశ్చిత్తవిహీనాని కృత్వా యాంతి కథం హరిం, జ్ఞాత్వా సర్వా ణ్యనంతాని పాతకాని నరః క్వచిత్. ౬. దిష్ట్యోపలబ్ధ ధర్మేణ కథం యాంతి హరేః పదం, మహావజ్రనగం కించి న్నఖాగ్రేణ నుదో యథా. ౭. క శ్చిచ్ఛిన్నీకురుతే విప్ర న కదాచి

---

యొక ప్రశ్న చేసెద. నాసందియము దీర్పుఁడు. ౧. ఓమహాత్మా! తమవలన సూక్ష్మధర్మమునకు లక్షణము తెలిసికొంటిని. పెక్కుపాపములం దాసక్తులై, వర్ణసంకరము లొనర్చుచు నాచారములేని దురాత్ములగు పాపు లొనర్చు బుధదూషితములయినట్టి పాతకములు వేదశాస్త్రములందు విధింపఁబడిన ప్రాయశ్చిత్తములచేఁ దొలఁగుచున్నవి యని తమరు సెలవియ్యఁగా వింటిని. 3౪. దుష్టబుద్ధులగు మానవులు మహాపాపము లొనర్చి, యించుకంత పుణ్య మొనర్చుటచే నెట్లు విష్ణుపదంబు నొందుదురు? ౪౫. ఓద్విజోత్తమా! ప్రాయశ్చిత్తములు సైతములేని పెక్కేఁడు తెగలగు గొప్పపాతకములు పెక్కులు సేసి, మానవులెట్లు విష్ణుపదము నొందుదురు? ౫౫. మానవులు మితిలేని మహాపాతకము లొనర్చి, దైవవశమున నొనర్చిన యొక్క పుణ్యవశముచే నెట్లు విష్ణుపదము నొందఁగలరు?. ౬౫. మహావజ్రపర్వతము గోటికొనతో నెవఁ డెగురవేయఁ గలఁడు? అట్టె పాపము లె ట్లల్పపుణ్యకార్యముచే సమసిపోవును?. ౭౫. ఒకఁ డింటి

ర్తథాప్యయం, స్వయం గృహాంతరే స్థిత్వా హ్యగ్నిం దత్త్వా భ్యనుజ్ఞవత్. ౮. జ్వలంత మగ్ని మజ్ఞోఽపి నాశమేచ్ఛల శోదకాత్, మహానదీప్రవాహే తు స్వయం గత్వా తతః పునః. ౯. తృణసంగ్రహణం కృత్వా తదాధారో భవేన్న చ, మహాదుర్గం సమారుహ్య తచ్ఛృంగాత్పతితో నరః. ౧౦. తదంతరాళలతికాం గ్రాహ్యకేన భవేత్సుఖం, గురుం దుష్కృతమాశ్రిత్య హ్యల్పేన సుకృతేన చ. ౧౧. స కథం చ విముచ్యేత పాతకే నాప్యసంభవం, ఇదం మమ సమాచక్ష్వ శ్రోతౄణాం విస్మయావహమ్. ౧౨. కార్తిక్యాం మాఘ వైశాఖే ధర్మసూక్ష్మం త్వయోదితం, బహూని పాతకాన్యేవ హ్యుదితాని త్వయా మునే. ౧౩. తత్సర్వం విలయం కుర్యాత్ యోఽల్పేనైవ చసాంప్రతం. శ్రీసూతః:—ఇతి భూపవచ శ్శ్రుత్వా

---

లోనుండి తానున్న యింటికి నిప్పుపెట్ట ననుజ్ఞ యొసఁగునా? మండుచున్న యగ్నిని నాచమనపునీటితోఁ జల్లార్పఁ జూచు మూఢుఁ డెక్కడనైన గలఁడా?. ౮౹. ఒకఁడు నది వెల్లువలోఁ గొట్టుకొనిపోవుచు గట్టునందలి పచ్చికయాధారముగొని గట్టెక్కఁగలుగునా?. ౯౹. ఒకఁడు కొండకొన కెక్కియటనుండి దొఱలి నడుమ నొకతీఁగ పట్టుకొని, క్రిందఁ బడకుండునా? ౧౦౹. అట్లే ఒకఁడు గొప్పపాపము లొనర్చి స్వల్పపుణ్యకార్యముచే నెట్లు పాపములనుండి విముక్తుఁడగును? ఇదియంతయు జరుగని పని. ౧౧౹. ఓమునీంద్రా! వినువారి కింపు పుట్టించు నీవిషయమును నా కెఱింగింపుము. కార్తికమునను మాఘవైశాఖములందును ధర్మసూక్ష్మములు కొన్ని యెఱిఁగించితివి. ౧౨౹. పెక్కుపాతకములు సైతము అల్పపుణ్యముచే లయమునొందునని తాము వాక్రుచ్చిన యంశమును నా కెఱిఁగింపుఁడు. అని జనకమహారాజడుగఁగా, వసిష్ఠమునీంద్రుఁ డుల్లంబున సంతసము నొంది మోమునఁ జిఱునగవు

మందస్మేరముఖాంబుజః. ౧౪. ఇద మాహ ప్రహృష్టాత్మా రాజానం విస్మయాన్వితమ్. వసిష్ఠః—శృణు రాజన్ ప్రవక్ష్యామి సాధు సాధువిమర్శనమ్. ౧౫. మయా హ్యాలోకితం సర్వం వేదశాస్త్రవిచారణం, తత్ర ధర్మా హ్యసంఖ్యాతా బహుసూక్ష్మతరా నృప. ౧౬. దృశ్యంతేఽహం ప్రవక్ష్యామి త్వం మా కుర్వత్ర సంశయం, గుణత్రయాన్వితా ధర్మాః రాజన్ శాస్త్రే ష్వవస్థితాః. ౧౭. సత్త్వం రజ స్తమ ఇతి గుణాః ప్రకృతిసంభవాః, యో ధర్మ స్సత్త్వ మాలంబ్యాత్తం సూక్ష్మం కవయో విదుః ౧౮. ప్రాయశ్చిత్తా న్యశేషాణి తపః కర్మాన్వితాని వై, రజోన్వితాని రాజేంద్ర భూయో జన్మప్రదాని చ. ౧౯. ఇదం కృతాకృతఫలం యద్ధర్మం ప్రోచ్యతే బుధైః, తద్ధర్మం తామసం ప్రాహు ర్నిష్ఫలం పృథివీపతే.

---

దోఁప నిట్లనియె. ౧౪౫. ఓరాజా! నీప్రశ్నము కడు రమ్యమైయున్నది. నీవడిగినసందియము మేలయినది. ఏనును పెక్కువేదశాస్త్రపురాణములు పరికించితిని. అచ్చటను లెక్కకు మీఱిన వెన్నియో ధర్మసూక్ష్మములుగలవు. వాని నెల్ల నీ కెఱిఁగించెద. నీకు సందియము వలదు. ౧౬౫. నృపాలా! శాస్త్రములందుసత్త్వరజస్తమోగుణాన్వితములగు పెక్కుధర్మములుంగలవు. ౧౭౫. సత్త్వరజస్తమములనెడి గుణములు గలవు. ఇయ్యవి స్వభావమువలనఁ గలిగినవి. సత్త్వగుణము నాధారముగాఁ జేసికొన్న ధర్మము సూక్ష్మధర్మ మనఁబడును. రాజేంద్రా! మరికొన్నితపస్సు కర్మము వీనిరూపములైనప్రాయశ్చిత్తములు. ఇవి రజోగుణముతోఁగూడి పునర్జన్మహేతువులైయుండును. ఇట్టివి రాజసములనఁబడును. కొన్నిధర్మములు ఫలములిచ్చినను ఇచ్చును. లేకున్నను లేకుండును. అట్టిధర్మము, తామసంబు. అది ఫలరహితమయినది. ఓరాజా, కావున నట్టిధర్మము

౨౦. తస్మాత్సాత్త్వికధర్మం తు తే సూక్ష్మం కథితం మయా, లేశం వా జాయతే రాజన్ సమృద్ధిః కాలయోగతః. ౨౧. అదేశకాలే యద్దానం అపాత్రే ప్రతిపాదితం, విధిహీన మమంత్రం చ ధర్మం త త్తామసం విదుః. ౨౨. కాలదేశం స విజ్ఞాయ ధర్మం యః కురుతే నృప, త దక్షయఫలం ప్రోక్తం ముక్తిహేతు ర్న సంశయః. ౨౩. యదాధికం వా స్తోకం వా కాలం విజ్ఞాయ మానవః, విచారితార్థం కుర్వీత గహనా కర్మపద్ధతిః. ౨౪. లభంతే తేన సౌఖ్యాని దుర్లభాని మహీపతే, జ్ఞానే నాప్యథవాఽజ్ఞానా త్కాలే దేశే చ దైవతః. ౨౫. కరోతి ఫలమక్షయ్యం జాయతే నాస్తి సంశయః, కాష్ఠభారాన్ సమాదాయ సన్నివేశ్య నగోపమాన్. ౨౬ తత్ర గుంజాఫలం

---

చేయఁదగదు. ౨౦. కనుకనే సూక్ష్మమగు సాత్త్వికధర్మము నెఱింగించితిని. కాలబలమువలన నించుకంతధర్మమే యెక్కువ సంపదనొసఁగఁ గలదు. ౨౧. యోగ్యముగాని దేశకాలములందయోగ్యున కొసఁగబడిన దానము విధిరహితమై, మంత్రములేనిదై యుండును. అది తామసధర్మమనఁబడును. ౨౨. కాలదేశములఁ గనిపెట్టి, యెవఁడు ధర్మము చేయునో, అది యక్షయఫలము నొసఁగునది మోక్షమునకుఁ గారణము. దీనికి ఏసందియమును లేదు. ౨౩. కనుక గొప్పదో చిన్నదో కాలముపరికించి ధర్మమును నాచరింపవలయును. కర్మప్రకారము తెలియనలవి కానిది. అది యిట్టిదని యెవరికి నెఱుఁగ వశముగాదు. ౨౪. దేశకాల పరిజ్ఞానముతోఁ జేయుం ధర్మముచేదుర్లభంబులైన సౌఖ్యములు గలుగు. కనుక జ్ఞానముతో నొండె, అజ్ఞానముతో నొండె దేశకాలములంబట్టి దైవానుకూల్యముచేఁ జేయుపుణ్యము తఱుగనిఫలము నొసఁగును. దీనికి సందియము లేదు. ఒకఁడు కొండంత పెద్దకట్టెలమోపును పేర్చి, దానియందొక గురివెంద పరిమాణముగలనిప్పును పెట్టినచో నాకాష్ఠరాశి యంతయును నించు కంతతడ

మాత్ర మగ్నిం నిక్షిప్య తార్ణ దహేత్, గృహే సంతమస వ్యాప్తే దీపే నాల్పేన యా ద్యుతిః. ౨౭. తమిస్రం వినిహంత్యాశు ధర్మోఽల్పో వాఽథవా నృప, యథా కర్దమనీరే తు స్నాత్వా భూయోఽతినిర్మలే. ౨౮. జలే స్నానేన రాజేంద్ర నిర్మలో జాయతే తథా, అల్పం వా యేన కేనాపి హ్యజ్ఞానేనాథవా సకృత్. ౨౯. నామసంకీర్తనా ద్విష్ణోః దహ్యతే బహుపాతకాః, విష్ణుసంకీర్తనం రాజన్ కీర్తయేత్ జ్ఞానమోహితః. ౩౦. క్షయ త్యఘం మహ దపి వేణుగుల్మ మివానలః, పురా కశ్చి ద్దురాచారో విప్రసూను రజామిళః. ౩౧. దాసీపతిః క్రూరకర్మా దాసీసంసర్గలాలసః, కన్యాకుబ్జే సత్యనిష్ఠో నామ్నా వై స బహుశ్రుతః. ౩౨. తస్య భార్యా ధర్మవతీ సాధ్వీ పతిపరాయణా, తస్య చాంతరితే కాలే సంజాతోఽ

---

వులో బూదియగును. ఒకయింట కాఱుచీఁకటి గ్రమ్మియుండ, చిన్న దీపము ముట్టింపఁగానే యాచీఁకటి చెదరిపోవును. మఱియు బురదనీటితో నిండినగుంటలో జాలరులు మునిఁగియుం, నిర్మలోదకముతో స్నానము చేసినంతనే యాముఱికియంతయు నొకక్షణమునఁ దొలఁగిపోవును. అచందముననే దేశకాలపాత్రముల నెఱింగి చేసిన ధర్మ మించుకంతయైనను సకలపాపములఁ దొలఁగించును. ౨౯. ఓరాజేంద్రా! విష్ణునామసంకీర్తనము వలన సకలపాపములు తొలఁగిపోవును. కావున అజ్ఞానముతోఁ గూడిన వాఁడు విష్ణునామసంకీర్తనమును జేయవలయును. అయ్యది గొప్ప వెదురు పొదను నిప్పుగాల్చు చందమున నట్లు సకలపాపములను బూదిచేయును. ౩౦—౩౧. తొల్లి కన్యాకుబ్జదేశమున బహుశ్రుతుఁడను పేరు గల సత్యవ్రత నిష్ఠుఁడయిన బ్రాహ్మణోత్తముఁడు గలఁడు. అతనికి ధర్మవతియను పేరుగల పతివ్రతయగు భార్యగలదు. వారికి వృద్ధాప్యమున, నజామిళుఁడను నొక

జామిళ స్తదా. ౩౩ పూర్వకర్మానురోధేన సోఽభవ త్పాపిష్ఠ
యౌవనః, కస్యచిద్ద్విజముఖ్యస్య దుర్మార్గస్య చ భూమిప. ౩౪.
గృహదాసీపతి శ్చాసీ త్పూర్వకర్మానుబంధతః, మాతరం పిత
రం హిత్వా మదనావేశమోహితః. ౩౫. తయా సమం
స తన్వంగ్యా పానభోజనభక్షణైః, కామశాస్త్రకలాపై శ్చ
పరిరంభణచుంబనైః ౩౬. అజామిళ స్తయా దాస్యా
రేమే కామవిమోహితః, సర్వకర్మాణి సంత్యజ్య వేదశా
స్త్రోదితాని చ. ౩౭. చక్రు ర్నిష్కాసయాం తత్ర తం తదా
బాంధవాః పరే, పరిత్యజ్య తతో లజ్జాం విప్రసూను స్స పాప
ధీః. ౩౮. తస్మి న్నే వాంత్యజభువం ప్రాప్య తత్సద్మ చాశ్రితః,
పశుపక్షిమృగాదీనాంహత్వా తన్మాంసజీవనః ౩౯. శ్వవాగురిక
సంయుక్తో వనే హింసాపరాయణః, దాస్యా సమం చచారా
సౌ వనే దుష్టమృగాకులే. ౪౦. కదాచిత్పాలవృక్షే సా మధు

---

పుత్త్రుఁడు పుట్టెను. వాఁడు పూర్వకర్మప్రారబ్ధవశంబున దాసీసంసర్గలోలుఁడై యుండి, యొకయింటిపనికత్తెను చెట్టవట్టెను. వాఁడట్లు గృహదాసీపతియైఁ తల్లిదండ్రులంబాసి, మదనమోహితుఁడై, యాదాసితో మజ్జనభోజనాదులు సల్పుచు, కామశాస్త్ర విచారములచేఁ గాలంబు పుచ్చుచు, వేదోక్తములగు ననుష్ఠానములను బాసి, యెల్లప్పు డాయబలంగూడి విహరించుచుండెను. **౩౭.** అప్పుడు చుట్టాలందఱు వానిని తఱిమిరి. తర్వాత నాబ్రాహ్మణపుత్త్రుఁడు లజ్జ విడిచి యాదాసితోఁగూడ నూలవాడ చేరి, మాంసాహారములం దాసక్తుఁడై పశుపక్షిమృగములఁ జంపి వానిమాంసమును దినుచు నెల్లప్పుడు వేఁటకువలయు సాధనములఁ గైకొని వేఁటాడుచు దుష్టమృగంబులు నిండినయడవిని దానును దాసియుం దిరుగుచుండెను. ఒకప్పు డాదాసి మద్దిచెట్టున తేనెపెట్టెను దేఁగోరి యాచెట్టునెక్కి చెయిజారి క్రిందఁబడి ప్రాణంబు విడిచెను. ౪౧౫. అంత

దృష్ట్వాఽరుహత్ నృప, భగ్నశాఖం పతద్భూమౌ మరణం స
ముపాగతా. ౪౧. అజామిళ స్తతో దృష్ట్వా రాజన్ ప్రాణ
ధనేశ్వరీం, స పుర స్థాస్య బహుధా విలలాపాకులేంద్రియః.
౪౨. గిరిగర్తే మహారాజన్ తాం విసృజ్య గృహం గతః, తత
స్తస్యా స్సుతా తన్వీ సురూపా ప్రాప్తయౌవనా. ౪౩. తాం
దృష్ట్వా స చ పాపాత్మా తయా రేమే చిరం నృప, తస్మాత్సా
సుషువే రాజన్ పుత్రాన్ కాలే చ వై నృప. ౪౪. క్షీణా
యుషో గతా స్సర్వే కనిష్ఠ శ్చావశేషితః, నారాయణాభి
ధానం చ చక్రే హ్యుక్తో౽త్ర వర్ణకైః. ౪౫. తిష్ఠన్ గచ్ఛన్
పిబన్ భుంజన్ పర్యటన్ ప్రస్వదన్ సదా, పుత్రపాశేన సంబద్ధో
తన్నామగ్రహణాతురః. ౪౬. తతః కాలే సమాయాతే మరణే
సముపస్థితే, తన్నేతు మాగతా రాజన్ యమదూతా

---

నాయజామిళుఁడు తనప్రియురాలి మరణమునకై కడువగచి యెట్టకేలకు నింటికిమఱలెను. అట్లింటికి వచ్చి, రూపయౌవనశాలియై యున్నయాదాసి యొక్కకూఁతును జూచిమోహించి దానితోఁడంగూడి విహరించుచుండెను. దానికిఁ బెక్కురు బిడ్డలు పుట్టిరికాని యందఱల్పాయుష్కులై మృతినొందిరి. కాని కడగొట్టువాఁడు మాత్రము జీవించి యుండెను. తనబంధువు లెల్లరు పురికొల్ప వానికి నారాయణుఁడని పేరిడెను. ఆయ్యజామిళుఁడుగృహంబున నేయుండుచుబయటఁ, జనుచు మద్యాదులు త్రాగుచుఁగూడుగుడుచునప్పుడు, వనంబునఁదిరుగునప్పుడువానిఁగూడఁ దీసికొనిపోవుచు వానినిఁగౌఁగిలించుచుఁ బుత్రవాత్సల్యముచే నెల్లప్పుడు వానిపే రుచ్చరించుచు నుండెను. ౪౭.

అంతట నంత్యకాలము సమీపింప వానిని దోడ్కొనిపోవుటకై యెఱ్ఱమీసములు గలవారలై, పాశాదులగు నాయుధములు దాల్చి, చూపఱకు దిగులు పుట్టించుచు యమదూత లేగుదెంచిరి. ౪౭౮. అపుడు

భయంకరాః. ౪౭. రక్తశ్మశ్రుముఖాలోష్టదండహస్తాసిపాణయః, తాన్ దృష్ట్వా భయసంత్రస్త మాత్మానం నేతు మాగతాన్. ౪౮. ఉవాచ వాక్య మేతచ్చ పుత్రస్నేహపరిప్లుతః, దూరే క్రీడనకాసక్తం పుత్రం నారాయణాహ్వయం. ౪౯. ప్రాపితేన స్వరేణోచ్చై రాజుహావ వ్యాకులేంద్రియః, శ్రుత్వా తన్మ్రియమాణస్య వదనా ద్విష్ణుకీర్తనం. ౫౦. తే విచింత్య తతో దూరం జాతకంపా స్థితా నృప, తదా జగ్ము ర్విమానస్థా విష్ణుదూతాః సుతేజసః. ౫౧. యమప్రేష్యా న్విష్ణుదూతా వారయామాసు రోజసా, అస్మాకం వశగోఽయం చ ఊచుస్తే యమకింకరాన్. ౫౨ తే సర్వే విష్ణువద్రాజన్ పద్మపత్రాయతేక్షణాః, పీతాంబరధరా ముఖ్యా స్సర్వే పుష్కరమాలినః. ౫౩. కిరీటినః కుండలినో నానాస్రగ్వస్త్రభూషణాః,

---

అజామిళుఁడు తన్నుఁగొనిపోవనే తెంచినయమభటులనుగాంచి, మిక్కిలి వెఱచి, పుత్రునందలి వాత్సల్యముచేత దవ్వున నాటాడుచున్ననారాయణుఁ డను తన కొడుకును "నాయనా! నన్నెవ్వరోగొట్టవచ్చుచున్నారు. చూచితివా" యని నారాయణునిఁ బిగ్గఱగాఁ బిలిచెను. ౪౯. అట్లు మరణవేదన నొందుచు బిగ్గఱగా నారాయణా యని హరినామము సంకీర్తనచేసినయా యజామిళునిఁ జెనక వెఱచి యమదూతలు దవ్వుదవ్వననే నిలిచిరి. అప్పుడు వెలుఁగుగల విష్ణుదూతలు విమానంబుల నెక్కివచ్చి యట నిలిచి యున్నయమభటులం గాంచి, నిలుఁడు నిలుఁడు. ఇతఁడు మాయధీనుఁడు. వీనిని మీరు ముట్టకుఁ డని వారించిరి. ౫౩.

ఆవిష్ణుభక్తు లెల్లరు తామరఱేకులంబోని వెడదకన్నులుగలవారై పీతాంబరధరులును, తామరపూవులసరులఁ దాల్చినవారునై కిరీటములను శిరములందు ధరియించి నానావిధంబులగు వస్త్రాభరణములను ధరించి రూపంబు

చతుర్భుజా శ్చారురూపా శ్శంఖచక్రభుజశ్రియః. ౧౪. దేశం
సుమిశ్రితాలోకాన్ కుర్వాంత స్స్వేన తేజసా, దృష్ట్వా చవిష్ణు
దూతాం స్తే యామా వాక్యం సమబ్రువన్. ౧౫. యూయం
హి ఉపదేవా వా కిన్నరా స్సిద్ధచారణాః, ఇతి తేషాం వచ
శ్శ్రుత్వా తా ననాదృత్య పుష్పకే. ౧౬. అజామిళం సన్నివే
శ్య గంతుకామా వచోఽబ్రువన్.

ఇతి శ్రీ స్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
అష్టమోఽధ్యాయః.

---

# నవమోఽధ్యాయః.

విష్ణుదూతాః:—భవతాం స్వామినా కింకిం వదధ్వం కథి

---

తోనొప్పారుచు చక్కని నాలుగుచేతులు గలిగి శంఖచక్రములచేఁ దమభుజ
లక్ష్మి నలరింపుచుఁ దమకాంతిచే లోకంబు లెల్ల వెలుఁగఁజేయుచు నుండిరి.
అంత యమదూతలు విష్ణుదూతలం గాంచి మీరెవ్వరు? ఉపదేవతలా? కిన్న
రులా? సిద్ధచారణులా? అని యడిగిరి. అంత విష్ణుదూతలు ఆయమదూతల
మాటల సరకుగొనక వారిమాటలకు బదులుసెప్పక యజామిళుని విమానం
బునఁ గూర్చుండఁబెట్టికొని, పయనమై యమకింకరులతో నిట్లనిరి.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి
యెనిమిదవ యధ్యాయము.

---

## తొమ్మిదవయధ్యాయము.

విష్ణుదూతలు యమదూతలతో నిట్లనిరి. ఓయమకింకరులారా! మీరే
లిక మీకేమని యానతిచ్చెను? యమదండన కెవ్వఁ డర్హుఁడు? పుణ్యములను

తం యతః, కోఽర్హోఽత్ర యమదండస్య కేఽధర్మాః పుణ్యపాతకాః. ౧. నూన మస్మాక మగ్రే తు బ్రూత సర్వం యమానుగాః, ఇతి తై రుదితం శ్రుత్వా ఊచు స్తే యమకింకరాః. ౨. యమ దూతాః—శృణుధ్వ మవధానేన విష్ణుదూతా స్సునిర్మలాః, పతంగః పావకో వ్యోమ వాయు ర్గావో నిశాపతిః. 3. సంధ్యాహనీ దిశః కాల ఇతి దేహస్య సాక్షిణః, ఏతై రధర్మో విజ్ఞాత స్థానం దండస్య యుజ్యతే ౪. యో వేదమార్గరహితః శ్రుతిస్మృత్యాదిదూషకః, నిందక స్సాధువృత్తానాం స మే దండ్యో న సంశయః. ౫ విప్రం చ గురు మస్వస్థం పాదాద్యై ర్యది తాడయేత్, యో మాతాపితరౌ ద్వేష్టి స దండ్యో నాత్ర సంశయః. ౬. యో నిత్య మనృతం వక్తి ప్రాణి

జెఱచు పాతకంబు లెయ్యవి? ముందుగా మామాటలకు నన్నింటికి మీరు ప్రత్యుత్తర మొసఁగవలయును. అని విష్ణుదూత లడుగఁగా, యమభటు లిట్లనిరి- పుణ్యాత్ములరగు విష్ణుదూతలారా! మాపలుకులు సావధానులరై వినుండు. మాప్రభుఁ డిట్లని యానతిచ్చెను. సూర్యుఁడు అగ్ని ఆకాశము వాయువు గోవు చంద్రుఁడు సంధ్యలు పగలు దిక్కు కాలము ఇవి మానవునికి సాక్షులు. ఇవి మానవుని సర్వకృత్యముల నెఱుఁగుచుండును. ఇవి యెల్ల నతనియధర్మకృత్యములను నెఱుఁగుచుండును. కావున ఈ మానవుఁడు దండన కర్హుఁడు. ఎవఁడు వేదమార్గమునుండి భ్రష్టుఁడో, శ్రుతిస్మృతులదూషించువాఁడో, సద్వృత్తిగలవారి నిందసేయువాఁడో వాఁడు నాచే దండింపఁదగినవాఁడు. దీనికి సందియము వలదు. వేదవేదాంగముల నెఱిఁగి షట్కర్మములను నాచరించుబ్రాహ్మణుని, స్వస్థుఁడు కాకయున్న గురువును కాలు మొదలగు వానితోఁ దన్నినవారిని, తల్లిదండ్రులను ద్వేషించువారిని నేను కఠినముగా శాసింతును. ౬. ఎల్లప్పుడు కల్లలాడువానిని, ప్రాణిహింస చేయువానిని, కులాచారముల మానినవా

హింసాపరాయణః, కులాచారపరిభ్రష్ట స్స యాతి యమ మందిరమ్ ౭ దత్తాపహారకో దంభో దయాశాంతివివర్జితః,యః పాపకర్మనిరత స్స యాతి యమమందిరమ్. ౮. పరదారాభి గమనం స భుఙ్క్తే యమయాతనాం, యోఽసాక్షికం వదే ద్ద్రవ్యలోభే నాత్యంతదుష్టధీః. ౯. అహం తు దానశూరేతి స భుఙ్క్తే యమయాతనాం, మిత్రద్రోహీ కృతఘ్నశ్చ స భు ఙ్క్తే యమయాతనామ్. ౧౦. వివాహవిఘ్నం యః కుర్యా త్స భుఙ్క్తే యమశాసనం, యో వా పరేషా మైశ్వర్యం దృష్ట్వాఽసూయేత దుష్టధీః. ౧౧. పరేషా మర్భకానాం చ స గచ్ఛే ద్యమయాతనాం, కన్యాద్రవ్యేణ యో జీవే త్తథా వార్ధుషికేణ చ. ౧౨. తటాకకూపకుల్యానాం విఘ్న మాచ రతే యది, తథా చ విఘ్నకర్తా చ పాతకీ చ న సంశయః.౧౩

---

నిని దీవ్రముగాదండింతును. అనియముఁడనెను. కాన వారు యమపురికేగఁ దగినవారు. ౭. ఇచ్చితీసికొన్నవాఁడు, లేనిపనులు చేయునట్లునటించువాఁడు దయ యోర్పులేనివాఁడు, పాపకర్మలందాసక్తుఁడు వీరు యమమందిరమున కేగవలసినవారు. పరదారాభిగమనము చేయువాఁడు యమపురియందుబాధల ననుభవించును. ఎవ్వఁడు ధనలోభముచేఁ దప్పు సాక్ష్యము చెప్పునో, నాకంటె దాతయొక్కఁడు లేఁడని యెవఁడు తనలోఁ దలఁచునో వాఁడు యమ బాధను బొందును. మిత్రద్రోహి, సెనరులేనివాఁడు యమదండన కర్హులు. ఎవఁడు కానున్నపెండ్లికి విఘ్నము చేయునో, ఎవఁడు పరులకల్మికులుకునో, ఎవఁ డొరులబిడ్డలఁ జూచి యసూయపడునో అతఁడు యమసదన మున కేగును. కన్యావిక్రయముచే నెవఁడు జీవనము చేయునో, వడ్డీవ్యాపా రముచే నెవఁడు జీవనము చేయునో, వాఁడు యమపురికేగును. తటాకములు, బావులు, కాలువలు వీని కెవ్వఁడు విఘ్నమాచరించునో, ఎవఁడు సత్కార్య

యః పిత్రాన్న సముద్దిశ్య శ్రాద్ధం మోహేన వా నరః, నిత్య కర్మపరిత్యాగీ స భుఙ్క్తే యమశాసనం. ౧౪. పరపాకాపరి త్యాగీ పరపాకరత స్తథా, పితృశేషాన్నభోక్తా చ స భుఙ్క్తే యమయాతనామ్. ౧౫. నాదదత్వీతి యో బ్రూయాత్ న దద్యా ద్బ్రాహ్మణేషు చ, శరణాగతహంతా చ స భుఙ్క్తే యమయాతనామ్. ౧౬. స్నానసంధ్యాపరిత్యాగీ నిత్యం బ్రాహ్మణనిందకః, బ్రహ్మఘ్న శ్చాశ్వగోఘ్న శ్చ స యాతి యమమందిరమ్. ౧౭. ఏవమాదీని పాపాని యమే నోక్తాని వైష్ణవాః, యే కుర్వంతి యమే లోకే తేఽనుభూయంతి యాతనామ్. ౧౮. అయం విప్రాన్వయే జాతో దాసీపతి రజా మిళః, అనే నార్జితపాపానాం సంఖ్యా నాస్తి న సంశయః. ౧౯. జన్మప్రభృతి జన్మాంతం పాప మేవ ముపార్జితం, అయం

ములకు విఘ్నమాచరించునో, అతఁడును యమలోకంబునకు నేగును. ౧౩. ఎవఁడు లోభముచే పితృశ్రాద్ధమును వదలునో, ఎవఁడు నిత్యకర్మములను సైతము పరిత్యజించునో, వాఁడును యమసదనమున కేగును. ౧౪. పరులపాకము వదలనివాఁడును పరులకై కూలి కన్నము వండువాఁడును, పితృశేషాన్నమును భుజించువాఁడును యమబాధ నొందును. ఒరుల కియ్యవల దని చెప్పువాఁడును, బ్రాహ్మణులకు దానము చేయనివాఁడును, శరణాగతులను జంపువాఁడును, యమబాధ నొందును. ౧౬. స్నానము సంధ్యావందనము వదలినవాఁడును, ఎల్లప్పుడు బ్రాహ్మణనింద సేయువాఁడును, బ్రహ్మహత్యచేసినవాఁడును, గుఱ్ఱములు, గోవులు వీనిని జంపువాఁడును యమమందిరమున కేగును. ఇట్టి యమప్రోక్తము లగు పాపముల నెవ్వ రాచరింతురో, వారు యమునిలోకంబున కేగుదురు. ఈయజామిళుఁడు విప్రవంశోద్భవుండు దాసిమగఁడు ఇతఁ డొనర్చిన పాపములకు మేరయే లేదు. పుట్టినదిమొద

వై విష్ణులోకస్య కథ మర్హాతి దుష్టధీః. ౨౦. ఇతి తేషాం వచ శ్శ్రుత్వా విష్ణుదూతా శ్శుచిస్మితాః, మేఘగంభీరయా వాచా ఊచుః స్మేరముఖాంబుజాః. ౨౧. విష్ణుదూతాః—అహో ఆశ్చర్య మేతద్ధి యద్యూయం మూఢచేతసః, శృణ్వంతు ధర్మమర్యాదాం సావధానేన చేతసా. ౨౨. యో దుస్సంగ పరిత్యాగీ సత్సంగతి ముపాశ్రయేత్, బ్రహ్మజ్ఞానరతో నిత్యం న దండ్య స్స యమేన వై. ౨౩. స్నానసంధ్యాదినిరతో జప హోమపరాయణః, సర్వభూతదయాయుక్తో న స యాతి యమాలయమ్. ౨౪. బ్రహ్మ ణ్యాధాయ కర్మాణి సత్యవా గనసూయకః, జపాగ్నిహోత్రే యః కుర్యాత్ న సయాతి యమాలయమ్. ౨౫. యోఽన్నదానరతో నిత్యం వారిదానం ప్రయ

---

చచ్చునంత దనుక నితఁడు పాపమే యుపార్జించెను. ఇట్టిపాపుఁడు విష్ణులోకమున కెట్లు పోఁజాలినవాఁడు. ౨౦. అని యమదూతలు పలికిన పలుకులు విని, విష్ణువు దూతలు చిఱునగవు మోముదమ్మిని దోఁప మేఘగర్జన మాడ్కి గంభీరమైన పలుకులతో నిట్లనిరి. ౨౧. ఓమూఢచేతస్కులారా! యేమి మీ కీవిషయము తెలియలేదా? మీరు ప్రపంచజ్ఞానమే లేనివారుగాఁ దోఁచెడి. సావధానమనస్కులరై వినుఁడు. ౨౨. దుష్టసంగమును బాసి, సత్పురుషుల నాశ్రయించినవాఁడు యమదండనలకు లోపడఁడు. స్నానసంధ్యాజపములం దాసక్తి గలవాఁడై అగ్నిహోత్రము వేల్చుచు సకలభూతదయాపరుఁడై యుండువాఁడు యమాలయమునకుఁబోఁడు. ౨౩—౨౪. పరబ్రహ్మమందు మన సుంచి, సత్యవాక్కు గలవాఁడై అసూయ మాని జపతపస్సులు చేయుచు నుండువాఁడు యమబాధల నొందఁడు. అన్నదానమునం దాసక్తుఁడు, నిరతము ఉదకదానము చేయువాఁడు, గోదానము, వృషభ

త్న తః, గోదానం చ వృషోత్సర్గం యః కుర్యాన్న స పాతకీ. ౨౬. విద్యాదానం బాలకేభ్యో యః కుర్యాద్భక్తిమాన్నరః, పరోపకారనిరతో న స యాతి యమాలయం. ౨౭. యే విష్ణుమర్చయేద్భక్త్యా తస్యాంగే జపముత్తమమ్, వివాహోపనయానాం కర్తా న సయాతి యమాలయమ్. ౨౮. యేఽనాథమంటపం మార్గే వాసనిర్మాణ మేవ వా, అనాథప్రేతసంస్కారా న్న స యాతి యమాలయమ్. ౨౯. సాలగ్రామార్చనం నిత్యం తత్తీర్థం యః పిబేన్నరః, తస్య దండప్రణామం చ యః కుర్యాన్న స పాతకీ. ౩౦. తులసీమణిమాలాం తు గళే ధృత్వాఽర్చయేద్ధరిం, సాలగ్రామశిలావాసం న స యాతి యమాలయమ్. ౩౧. యేషాం గృహే హి తులసీ వర్తతే హరిసత్కథా, గీతపాఠపరా యే చ న తే యాంతి యమాలయమ్. ౩౨.

---

దానము చేయువాఁడును వీరు పాపములు పాసినవారలు. ౨౫—౨౬. ఎవఁడు బాలురకు విద్యాదానంబు చేయునో, ఎవఁడు భక్తితోఁ బరోపకారము చేయువాఁడో వాఁడును యమాలయమును బొందఁడు. ౨౭. ఎవరు విష్ణువును భక్తితో నర్చనచేయుదురో, ఎవరు విష్ణుసన్నిధానమున నుత్తమ జపము చేయుదురో, ఎవరు భగవత్ప్రీతికై వివాహోపనయనములను జరిపింతురో, వారు యమాలయపుదాపునకుఁ బోరు. ఎవఁడు మార్గములందు బీదలకై శరణాలయములను, సత్రములను గట్టింతురో దిక్కులేని ప్రేతములకు సంస్కారములను జేయుదురో, వారు జమునిప్రోలు చూడరు.

ప్రతిదినంబునను సాలగ్రామంబులను బూజించి సాలగ్రామతీర్థమును పుచ్చుకొని యాసాలగ్రామమునకు నమస్కరించుమానవుఁడు పాతకముఁబొందఁడు. ౩౦. ప్రతిదినము తులసిపూసలను కంఠమున వేసికొని సాలగ్రామవాసి యైన

నిత్యం భాగవతం యస్య లిఖితం పుస్తకం గృహే, తిష్ఠతే చార్చయేద్వాపి న స యాతి యమాలయమ్. 33. తులా సంస్థే దినకరే మకరస్థే చ భాస్కరే, మేషసంక్రమగే భానౌ స్నానశీలా న యాం త్యథ. 34. రుద్రాక్షమాలికాం ధృత్వా కృతం యేన జపం శుభం, దానహోమపరో నిత్యం న స యాతి యమాలయమ్. 35. అచ్యుతానంతగోవింద కృష్ణనారాయణావ్యయ, ఇతి యో వదతే నిత్యం న స యాతియమాలయమ్. 36. యః కర్ణికాయాం మ్రియతే మరణే హరి ముచ్చరన్, సర్వపాపరతో వాపి న స యాతి యమాలయమ్. 37.

---

మహావిష్ణువు నర్చించువాఁడు యమసదనము పోఁడు. ఎవరియింట తులసి యున్నదో, ఎవరియింట హరికథా కాలక్షేపము జరుగునో, ఎవరు సదా గీతాపారాయణము చేయుదురో, వారు యమపురంబుచాయఁ బోరు. ఎవరియింట భాగవత మున్నదో, ఎవ రింటనుండు భాగవతమును పారాయణ చేయుదురో, దానిని పూజచేయుదురో, వారు యమపురికిఁ బోరు. 33. సూర్యుఁడు తులలో నుండు నపుడును మకరమున నుండునప్పుడును, మేషమున నున్నప్పుడును స్నానము చేయువారు క్రిందిలోకములకుఁ బోరు. 34. రుద్రాక్షమాలను ధరించి జపము చేయువారును దానపరులును ఎప్పటికిని యమాలయమునకుఁ బోనేరరు. అచ్యుత అనంత గోవింద కృష్ణ నారాయణ అవ్యయ అని యెవరు ప్రతిదినము విష్ణువును బూజింతురో వా రధమలోకంబునొందరు. ఎవఁడు మణికర్ణికానదీతీరమున హరినామస్మరణచేయుచు మృతి నొందునో వాఁడు సర్వపాపముల నొనర్చినవాఁ డయ్యును జమునిప్రోలికిఁ జనఁడు. 35.

బంగారు దొంగలించినవాఁడు సురాపానము చేసినవాఁడు మిత్రు నిం జంపినవాఁడు బ్రహ్మహత్యచేసినవాఁడు గురుతల్పమును గోరినవాఁడు, స్త్రీలను

స్తేయ స్సురాపో మిత్రఘ్నో బ్రహ్మహా గురుతల్పగః, స్త్రీరాజ
గురుగోహంతా యేచ పాతకినోఽపరే. ౩౮. నామవ్యాహా
రణం విష్ణోర్హరణేఽప్యఘనిష్కృతిః, అజ్ఞానా దథవా జ్ఞానా
దుత్తమశ్లోకనామ యత్. ౩౯. సంకీర్తనాదఘహరం పుంసాం
దుష్కృతినా మపి, సాంకేత్యాత్ పారిహాస్యాద్వా స్తోకం బో
ధన మేవ వా. ౪౦. వైకుంఠనామగ్రహణే హ్యశేషాఘహరం
విదుః, పతితస్స్ఖలితో భగ్న స్స దుష్ట స్తప్తజాహతః. ౪౧.
హరి రిత్యవశే నాహ పుమా న్నార్హతి యాతనాం, యశ్చిత్తే
సర్వపాపఘ్ను హరినామాన్యశేషతః. ౪౨. పాపాని జన్మాంతర
సంచితాని యేనైవ త న్నిష్కృతివర్జితాని, పూయంతి నామ
గ్రహణేన విష్ణో ర్మనుష్యలోకే దివి వా న సంశయః. ౪౩.
గురూణాం చ లఘూనాం చ పాపానాం నాశ ఏవ చ, యద్య
సౌ భగవన్నామ మ్రియమాణ స్సమగ్రహీత్. ౪౪. తేన

---

రాజును గురువును జంపినవాఁడు, తక్కుంగల పాతకముల నొనరించినవారును వీరందఱును మరణకాలమున భగవన్నామస్మరణము చేసినంతనే వారిపాపము లుడొలఁగును. తెలిసి కాని తెలియక కాని భగవన్నామస్మరణము చేయుట మహాపాపముల నొనర్చినవారికైనను పాపహరము. ౩౯. పేరునకుఁగాని హేళనమునకుఁగాని ఇతరుల, కుపదేశించుటకు మాత్రముగాని మహావిష్ణువు నామము నుచ్చరించినయెడల సకలపాపములు తొలఁగునని పెద్ద లందురు. ౪౦౧. భ్రష్టుఁడైనను, చపలుఁడైనను, వ్రతోల్లంఘనుఁ డయినను హరియని యబుద్ధిపూర్వకముగా చెప్పినను నరకము నొంద నర్హుఁడు గాఁడు. మఱియు నెవఁడు సర్వపాపములఁబోఁగొట్టు హరినామముల నన్నిటిని బలుకునో వాఁడు నరకబాధ నొందఁడు. ౪౨. జన్మాంతరసంపాదితములైనవియుం బ్రాయశ్చిత్తములచే

పాపాని నశ్యంతి యథాగ్నౌ ప్రతీప్తతూలవత్, ఇత్యుక్త్వాతాః యమభటాః విష్ణుదూతా స్సుతేజసః. ౪౫. హైమపుష్పక మధ్యస్థ మజామిళ మతంద్రితాః, ఆహృత్య జగ్ము ర్వైకుంఠం తదాహోజామిళో౽నృప. ౪౬. వవందే శిరసాదేవం కిన్న రాదర్శ నోత్సుకః, అథాజామిళ ఆకర్ణ్య దూతానాం యమకృష్ణయోః. ౪౭. ధన్యో౽స్మ్యనుగృహీతో౽స్మి యుష్మ త్సందర్శనా దహం, అహో మే పరమం కష్టం యదభూ దచిదాత్మనః. ౪౮. ధిఙ్మాం విగర్హితం సద్భిః దుష్కృతం కిల కజ్జలమ్, హిత్వా బాలాం సతీం యో౽హం సురాపా మసతీ మిమామ్. ౪౯. వృద్ధావనా

---

తను నివారణగానివియునగు సకలపాపములును దేవలోకవాసులకైనను,మర్త్య లోకవాసులకైనను విష్ణువుయొక్క నామముల సంకీర్తనచేయుటచేఁ దొలఁగి పోవును. ఈయజామీళుఁడు మరణము నొందుచు భగవంతుని నామము నుచ్చరించెను గాన నీతఁ డొనర్చినచిన్నగొప్పపాపములెల్లఁ దొలఁగును. దీనికి సందియములేదు. కనుక అగ్నిహోత్రమునందు వేసినదూదివలె సకలపాపము లును బూదియగును.

ఎక్కువవెలుఁగుతో వెలుఁగుచున్న విష్ణుదూతలు యమభటులతో నిట్లు పలికి, యజామీళుని పసిడిమయు మగు విమానముపైఁ గూర్చుండఁ బెట్టి, మిక్కిలి జాగరూకతతో వైకుంఠమునకుఁ దోడ్కొనిపోయిరి. అపు డజామీ ళుఁడు కిన్నరులఁజూడఁ దమకపడి, భగవంతుని తనశిరంబుతో మ్రొక్కి, య మదూతలయు, విష్ణుదూతలయు సంవాదమును విని, "ఓమహాత్ములారా! తమ దర్శనంబున నేను ధన్యుఁడనైతిని. మీయనుగ్రము నొందితి. మహాపాపుఁ డనైన నేను మీయనుగ్రహమువలన సకలపాపములనుండి తొలఁగితిని. ఏను సజ్జనదూష్యమైనది, పాపముల నొసఁగునదియుఁ నైన మహానికృష్ట మగు పని యెంతో యొనర్చితిని. ఏను హీనగుణుఁడను. తొల్లింటిజన్మమున నేఁజేసిన

థా పితరౌ నాన్యగౌ ధూతపాపినౌ, అహోమయాఽధునాత్య
క్త్వా వనభిజ్ఞేన నీచవత్. ౫౦. సోఽహం వ్యక్తం పతిష్యామి
నరకే భృశదారుణే, ధర్మఘ్నాః కామినో యత్ర విందంతి య
మయాతనామ్. ౫౧. కి మిదం స్వప్న ఆహోస్విత్ మయా
దృష్టమిహాద్భుతం, క్వవాఽద్యయాతా యామ్యాస్తే కృష్ణ
ఘోరాసిపాణయః. ౫౨. పురా మయా కృతే నైవ భావ్యం
పుణ్యేన కర్మణా, అన్యథా మ్రియమాణస్య న స్మృతి ర్వృషలీ
పతేః. ౫౩. వైకుంఠనామగ్రహణం జిహ్వా వక్తు మిహార్హతి,
క్వచాహం కితవః పాపో బ్రహ్మఘ్నో నిరపత్రపః. ౫౪. క్వచ
నారాయణేత్యేవ భగవన్నామ మంగళమ్, ఇత్యుక్త్వా భగవ

---

పాపంబు లెల్లఁ దొలఁగినవి. ఏను పతివ్రతయు,ప్రాయంపుదియునైన ప్రియుం
రాలిని వదలి, మద్యపానలోలురాలును, చెడిపెయు నగు నీయధమురాలిని
స్వీకరించితిని. మూఢుఁడనైన నేను ముసలివాండ్రును, వేఱుదిక్కులేనివాఁ
రును, వేఱెవ్వరికడ నుండనివారును, పాపరహితులు నైన తల్లిదండ్రులను
విడిచి కొట్టితిని. ధర్మహానిచేయువారును కాముకులునైనవారు పోవునట్టికడు
దారుణమైన ఘోరనరకమునఁ బడవలసినవాఁడనే. ఇప్పుడు నేఁ గన్నది కల
యో? లేక నే నొక యద్భుతమును జూచితినో ఓకృష్ణా! ఘోరఖడ్గధారు
లగు యమకింకరు లెచ్చటఁ బోయిరి?

తొంటిజన్మంబున నేనుబుణ్యకార్యములను జేసియుండవలయును. అట్లు
కాకున్నచో బోయతఁగూడియున్న నాకుఁ వైకుంఠనాథుండగు శ్రీమన్నా
రాయణమూర్తియొక్క నామోచ్చారణమునకు మనసు రాకయేయుండును.
బ్రహ్మహత్య నొనర్చినవాఁడును, మంచిచెడ్డలు విచారింపని సిగ్గిడినినైన నే
నెక్కడ? నారాయణ యను మోక్షప్రద మగు భగవన్నామ మెక్కడ?
నాపూర్వపుణ్యవిశేషమే యీనామోచ్చారణకు హేతు వయ్యెను. అని

ద్భక్తి మాలం బ్యాత్త్వాన మాత్మని. ౫౫. తత స్సంయుజ్య పదవీం లేభే యన్నామకీర్తనాత్, నారాయణేతి యన్నామ జగదచ్యుత రక్షణమ్. ౫౬. యాతి విష్ణోః పదం రాజన్ నిర్ధూతాశేషకిల్బిషః.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
నవమోఽధ్యాయః.

---

## దశమోఽధ్యాయః.

విదేహః—కోఽసా వజామిళః పూర్వం దుష్కృతం కేన సంచితం,కథం తూష్ణీం గతా యామ్యాః కిమూచుస్స్వామి

---

పలికి, భగవంతునియందు భక్తి పూని, పరమాత్మను మనంబున ధ్యానించుచు విష్ణుసాయుజ్యము నొందెను. నారాయణనామోచ్చారణము జగంబున కెల్ల శాశ్వతరక్షకమయినది. కావున నాభగవన్నామోచ్చారణము చేయువాఁడు సకలపాపములనుండి తొలఁగినవాఁడై పరమపదము నొందును. ౫౬.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి
తొమ్మిదవ యధ్యాయము.

---

### పదవ యధ్యాయము.

విదేహదేశాధిపుఁడగు జనకమహారాజు వసిష్ఠమహామునిం గాంచి మునీంద్రా! యీ యజామిళుం డెవఁడు? వీఁ డేల పాపంబు నొనరించెను?

సంసది. ౧. వసిష్ఠః—ఏవం ప్రచోదితా యామ్యాః ద్రుతం గత్వా యమాంతికం, యమరాజాయ తత్సర్వ మాచచక్షు రరిందమ. ౨. పాపిష్ఠం చ దురాచారం నిందితం కర్మ చాశ్రితం, తం విష్ణుదూతా వై జగ్ముః వైకుంఠం విష్ణుమందిరమ్. ౩. వయం తత్కార్యకరణే శక్తిహీనాః పునఃపునః, తచ్ఛ్రుత్వా కోపతామ్రాక్షః జ్ఞానచక్షు ర్దదర్శ సః. ౪. మ్రియమాణస్య దుర్బుద్ధే ర్విష్ణునామప్రభావతః, విష్ణుదూతా స్త మాదాయ యయు ర్వైకుంఠమందిరమ్. ౫ హరినామామృతం చైవ మృతికాలే హ్యజామిళః, స సర్వపాపనిర్ముక్తో విష్ణులోకం గతో౽ధునా. ౬ హరిర్హరతి పాపాని దుష్టచిత్తై రపి స్మృతః, అనిచ్ఛయాఽపి సంస్పృష్టో దహత్యేవహి పావకః. ౭. యస్మిన్నరే

---

యమభటు లూరక యెట్లు పోయిరి? యమసభకుఁ బోయి వారేమి పల్కిరి? అనవుడు వసిష్ఠమునీంద్రుఁ డిట్లనియె. ఓశత్రుసూదనా! విష్ణుభటు లట్లు పలుకఁగా యమభటులు యమసన్నిధికి వేగ నేగి వృత్తాంత మెల్ల నెఱిఁగించిరి. ఓమహాప్రభూ! మిక్కిలి పాపాత్ముఁడును, దురాచారుఁడును, నిందిత కర్మలను జేయువాఁడు నైన యాయజామిళుని విష్ణుదూతలు విష్ణువునికి యగు వైకుంఠమునకుఁగొనిపోయిరి. ౩. మేమాపని చేయఁజాలనివారమై మరలితిమి. అని యమభటులు సెప్పఁగా యముఁడు కోపముచే గన్ను లెఱ్ఱగావించియు, జ్ఞానదృష్టిచే నీవృత్తాంతము నెఱింగెను. దురాత్ముఁ డగు వీఁడు మరణకాలమున విష్ణునామము నుచ్చరించుటంజేసి విష్ణుదూత లతనిని వైకుంఠముఁ గొనిపోయిరి. అజామిళుఁడు మరణసమయమున హరినామసంకీర్తనము నమృతముఁ గ్రోలుటచే సకలపాపములనుండి విముక్తుఁడై విష్ణులోకంబు నొందెను. పాపాత్ము లయినను దన్ను స్మరించినంతట విష్ణువు వారిపాపంబులఁ బోకార్చి, తనసాన్నిధ్యమునఁ జేర్చుకొనెను. నోరుదప్పి భగవన్నామమునుచ్చరించి

ద్భక్తిభావేన నారాయణ మనామయం, జీవన్ముక్తః స విజ్ఞేయః పశ్చాత్కైవల్య మశ్నుతే. ౮. ఇత్యాలోచ్య యత స్తూష్ణీ మాసీ ద్వైవస్వతో యమః, అసా వజామిళః పూర్వం విప్ర స్సౌరాష్ట్రకే నృప.౯.శివాగారార్చకో నిత్యం శివద్రవ్యాపహారకః, శస్త్రపాణి ర్దురాచార స్స్నానహీన స్తథాఽశుచిః. ౧౦. న మంత్రో న విధి ర్జ్ఞంభుం యోఽర్చయ త్యన్యమానసః, మృడ స్యాభిముఖే పాదౌ ప్రసార్యాస్తే స దుర్మదః. ౧౧. వయస్యై రన్వితో రాజన్ బహుభాషీ దురాగ్రహః, రూపయౌవనసంపన్నో నానాలంకారభూషితః ౧౨. తస్య కాచిద్ద్విజసతీ సురూపా ప్రాప్తయౌవనా, పతి స్తస్యా హి దుఃఖేన దారిద్ర్యేణాతిపీడితః. ౧౩. అన్యాన్నం చైవ మాకాంక్షన్

---

నను, నగ్నిహోత్రునిమాడ్కి సర్వపాపములను నవి బూదిచేయును. ౭.

ఎవఁడు భక్తితో నిత్యుఁడయిన శ్రీమన్నారాయణమూర్తిని ధ్యానించునో అతఁడుజీవన్ముక్తుఁ డనఁబడును.అతఁడు కడపటశాశ్వత మగు మోక్షము నొందును. అని యాలోచించి యేమియుఁననక యముఁడూరకుండెను. జనక మహారాజా! అజామిళుని పూర్వవృత్తాంత మెఱింగించెద నాలింపుము తొంటి కాలమున నీయజామిళుఁడు సౌరాష్ట్రదేశమునందలి విప్రుండు. శివాలయపు పూజారి. ఇతఁడు శివాలయమందలి వస్తువుల నెల్ల దొంగిలించువాఁడు. శస్త్రము చేఁబూని యాచారములుమాని, స్నానము మాని యపరిశుద్ధుఁడై యుండువాఁడు. స్వామినిపూజ సేయుఁనప్పుడొక మంత్రమును జెప్పఁడు, పూజావిధియు నెఱుఁగఁడు. దేవుని కెదుటఁ గాళ్లు చాచుకొనికూర్చుండును. చెలికాండ్రతోఁ గూడి పెక్కులుమాటలాడుచు దురాగ్రహముగలవాఁడై యుండును. మఱియు నతఁడు ప్రాయఃపుకొడెకాఁడై సకలభూషణాలంకృతుఁడై యుండును. అతనికిఁ జక్కనిదియుఁ బ్రాయపుదియుఁనైన యొకవిప్రునివనిత ప్రేయసియై

పర్యటన్ పత్తనాదిషు, ఘోషగ్రామాది సర్వేషు యాచనాం వృత్తి మాశ్రితః. ౧౪. కదా చిత్క్షుధయా త్రస్తో భారవాహో గృహం గతః, ఉవాచ భార్యాం శీఘ్రేణ కురు పాకం తు మంగళే. ౧౫. బాధతే మాం క్షుధా సుభ్రు తచ్ఛాంతిం కురు వారిణా, ఇతి తస్య వచ శ్శ్రుత్వా చలీకృత్యాతిదుర్మదా ౧౬. కించి న్నోవాచ తం విప్రం గృహకర్మరతా శనైః, చిత్తం విటజనే సమ్య గావేశ్యాతీవ దుర్మదా. ౧౭. తాం కర్కశాం తదా దృష్ట్వా యష్టి మాదాయ తాడయన్, సా పునః పతిమావిశ్య దృఢం ముష్ట్యాఽహన త్పునః. ౧౮. తేన స్వభవనం హిత్వా యయౌ గ్రామాంతరం ద్విజః, భిక్షాన్నభోజనం కృత్వా చింతయ న్మనసా నృప. ౧౯ సా సాయ మశనం కృత్వా

---

యుండెను. ఒకనాఁ డాయతివయొక్క భర్త దారిద్ర్యభారముచే నొచ్చినవాఁడై యొరుల యన్నంబును గోరక, పత్తనము మొదలగు చోట్లను గ్రామములు పల్లెలు గొల్లపల్లెలు మొదలగు ప్రదేశములందును బిచ్చమెత్తి, యొకప్పు డాఁకలికోర్వలేక, యుపాదానపుమూటను మోయుచు నింటికివచ్చి ఓసి! వేగముగ వంటసేయుము, ఆఁకలి నన్ను మిక్కిలి బాధించెడి. ఇప్పుడు గ్రుక్కెఁడినీళ్లొసఁగి నాదప్పిదీర్పుము. అని యడిగెను. ౧౪-౫. ఆపాయిత తనమనమును బరపురుషుని యందే యుంచి, మిక్కిలి గర్వించినదై, యింటిపనులందున్న తొందరంబట్టి యేమియుఁ బలుకదయ్యె. అప్పు డాబ్రాహ్మణుఁడు కఠినురాలగు నాకాంతను గాంచి కఱ్ఱతోఁ బాదెను. అట్లతఁడు తన్ను గొట్టఁగనే, యామె కోపము నొంది తనభర్తను పిడికిట గ్రుద్దెను. ౧౮. ఆ బ్రాహ్మణుఁ డట్లు భార్యచే మోదులువడి గృహము వదలి పొరుగూరి కేగి, భిక్షాన్నమును భుజించి భగవంతుని ధ్యానింపుచుఁ గాలము పుచ్చెను. ఆ బ్రాహ్మణి సాయంకాలమునన్నే భోజనము గావించి, మేటికోక ధరించి, సకలభూషణాలంకృ

హ్యాలంకృత్య సువాససా, తత స్తాంబూల మాదాయ రజకాలయ మాగమత్. ౨౦. రజకం రూపసంపన్నం రహస్యోవాచ సా నిశి, కిమత్రాగమనం మూఢే గృహేఽస్మిన్ కారణం వినా. ౨౧. బ్రాహ్మణీ బ్రహ్మకులజా కర్మణా నిందితా వయం, ఏవం వివదమానాం తు దృష్ట్వా తద్ధర్మచారిణీం. ౨౨ కోపరక్తాంతనాసశ్చ సంరక్తాంబరలోచనః, గృహీత్వా ముసలం శీఘ్రం తాడయామాస కౌశలాత్. ౨౩. సా ఽవమానతయా తం చ హిత్వా రాజపథం గతా, తత్రేమం దేవలం దృష్ట్వా తస్య సా పాణి మగ్రహీత్. ౨౪. పశ్చా దాగత్య వేగేన తేన సా వ్యరమ న్నిశి, రాత్రి శేషం తతో నీత్వా బ్రాహ్మణీ. వ్యభిచారిణీ. ౨౫. పశ్చాత్తాపం గతా రాజన్ ప్రభాతే పతి మాగమత్, పతిం సంబోధయామాస వాక్యై స్సాధు కృపోదయైః. ౨౬. తయా సహ గృహం భూయో గత్వాఽవాత్సీ

---

తయై, విడెము చేతం గొని, యొకచాకివానియింటికిం బోయి, రూపరియగు మడివేలును గాంచి, యాతనితో నేకతంబున నుండం గోరెను. అప్పు డాధావకుండు "ఓమూఢురాలా! యీనిశివేళ మాయింటి కేల కారణము లేక వచ్చితివి? నీవు బ్రాహ్మణవంశమున జన్మించినదానవు. మేమోకర్మచే నిందితులము" అని యిట్లుపలికి, కోపముచేం గన్నులెఱ్ఱపాఱ, గనుంగొలుకుల నిప్పులు రాల్చుచు తనతో వాదులాడుచున్న యాపాఱుతను రోంకలితో బాది వెడలనడిచెను. అంత నాబ్రాహ్మణి యవమానముచే నాతనిం బాసి, రాజమార్గమునకు వచ్చి, యచ్చట నీపూజారిని గాంచి, యతనిని జేపట్టి, వేగమే యాతనిని వెంబడించి వచ్చి, యాతనితో నారేయి సుఖించెను. ఆవల చెడిపెయగు నాపాఱుత యారేయి యట్లు గడపి, మఱునటియుదయము లేచి, పశ్చాత్తాప మొంది భర్తకడ కేగుదెంచి, జాలిపుట్టించుపలు

ద్యథాసుఖం, ఏవ మంతరితే కాలే శివాగారార్చకో నృప. ౨౭
గతాసు రభవ ద్రాజన్ నిరయే యాతనామయే, భుక్త్వా తత్ర క్రమా త్పాపం రౌరవాదిషు భూపతే. ౨౮. స పున ర్భువ మభ్యేత్య సత్యనిష్ఠసుతోఽభవత్, కార్తికే కృత్తికాయోగే స కుర్యా త్స్వామిదర్శనమ్. ౨౯. స ప్తజన్మగతం పాపం హంతి హ్యత్ర ద్విజన్మనః, పశ్చా ద్భూమింగతో రాజన్ యన్నామస్మరణా ద్ధరేః. ౩౦. ఏషా విప్రసతీ పాపా కాలధర్మా త్క్షయం గతా, నరకే యాతనాం భుక్త్వా పున ర్భూమి ముపాగతా. ౩౧. చండాలయోనౌ సంజాతా కన్యాకుబ్జే నరేశ్వర, చండాలః కాలశుధ్యర్థం గత్వా విప్ర మపృచ్ఛత. ౩౨. స జగా దాంత్యజం రాజన్ పితృగండం భవి

---

కులతో మన్నింపు వేఁడ, నా బ్రాహ్మణుఁడు మఱలి వచ్చి యాభార్యతో సుఖంబుండెను. ఇట్లు కొంతకాలము గడవఁగా నాశివపూజారి మృతి నొంది రౌరవాదినరకము లెల్ల ననుభవించి, మఱల సత్యనిష్ఠునిపుత్త్రుఁడుగ జన్మించెను.

కార్తికమాసంబునఁ గృత్తికానక్షత్రయోగంబున భగవద్దర్శనంబు చేసినయెడల, ఏడుజన్మములలో చేసిన పాపము సైతము తొలఁగును. కనుక నీతఁడు హరినామస్మరణము చేసినందున నితనికి సకలపాపములు తొలఁగెను. ఈబ్రాహ్మణపత్నియు మృతి నొంది నరకబాధల ననుభవించి మఱలభూమిని జనన మంది కన్యాకుబ్జదేశమున చండాలజాతియందుఁ బుట్టెను. అపు డాపిల్ల తండ్రి యొకబ్రాహ్మణునికడ కేగి, దానిజాతకమును గూర్చిన ఫల మడిగెను. అంతనావిప్రుఁడు "ఈశిశువు పితృగండమున జన్మించినది. దీని నిలువెడలఁ గొట్టుము" అని నుడివెను. అంత నాచండాలుఁ డింటికి వేగ నేగుదెంచియా శిశువును దవ్వున బాఱవేసెను. అపు డొక బ్రాహ్మణుఁడు దాను పుత్రహీనుఁ

ష్యతి, శ్రుత్వేత్థం త్వరితో భాగ్యాత్ శిశుం నిష్కాస్య దూరతః. 33. రాజన్ తత్ర ద్విజః కశ్చిత్ పుత్రహీనో దదర్శ తం, శిశుం బాల్యే త్వనాథత్వా ద్రోదమానం సమగ్రహీత్. 34. దత్తోపమాతృహస్తే చ శూద్ర్యా సమ్యక్ప్రపోషితః, విధిం గతాయాం స్తద్దాస్యాః విప్రోఽయ మభవ త్పతిః 35. ఏతత్తే కథితం సర్వం రాజన్ జన్మాంతరార్జితం, యాని పాపాని రాజేంద్ర జన్మాంతరకృతాని వై, ప్రాయశ్చిత్తా న్యశేషాణి విష్ణుధ్యానం వినా నృప. 36. జిహ్వా నవక్తి యది మాధవనామధేయం చేత శ్చ న స్మరతి మాధవపాదపద్మమ్, శ్రోత్రం కథాం న చ శృణోతి హరే ర్నరేంద్ర పాపాని తస్య విలయం తు కథం ప్రయాంతి. 37. న చ పాపచయం తస్య విలయంయాతినైవచ. 38. అనన్యచేతా స్సతతం యే స్మరంతి జనార్దనం, లభంతే

డయినందున మార్గమధ్యమున ననాథయైపడి దిక్కులేక యేడ్చుచున్నయీ శిశువును గాంచి యొకదాదిచే నొసంగి పెంప నాజ్ఞ యొసఁగెను. అట్లు దాది పోషణచేఁ బెరిగి పెద్దదై యుంపతియైన యీ మాతంగకన్యను ఈద్విజుఁడు పరిగ్రహించెను. ఓరాజేంద్రా! యిదియే యజామిళునిపూర్వజన్మవృత్తాంతము నీకెఱింగించితి. 37. ఓరాజేంద్రా! జన్మాంతరములం దొనర్చిన సకలపాపములకును హరినామస్మరణమునకంటె మించినప్రాయశ్చిత్తము లేవియు లేవు. నాలుక మాధవుని నామము నుచ్చరింప దేని, మనస్సు మాధవుని పాదపద్మములను దలంపదేని చెవులు విష్ణునికథను వినదేని అతని పాపము లెట్లు నశింపఁగలవు? అతని పాపములరాసులు నశింపనే నశింపవు. 38.

ఎవరు వేఱొండువిషయంబున మనంబుంపక జనార్దనునే స్మరింతురో వారుతప్పకముక్తినొందుదురు. దీనికిసందియము లేదు. ఆహరిస్మరణమువలనగొప్ప పాతకమైనను, స్వల్పపాతకమైనను తప్పక, నశింపఁగలదు. కార్తికమాసము

తేన నిర్వాణం నాత్ర కార్యా విచారణా. ౩౯. తస్మాద్గురుం వా లేశం వా నిహానిష్యతిపాతకం, కార్తికే మాసి యత్ప్రోక్తో ధర్మ స్సూన్తో మయా ౽నఘ. ౪౦. పాపానాం దహనే శక్తి రస్తి రాజ న్న సంశయః, తస్మా త్కార్తికమాసే తు యో ధర్మం న సమాచరేత్. ౪౧. స యాతి నరకం రాజ న్నాత్ర కార్యా విచారణా, ఇదం యః పుణ్యమాఖ్యానం శృణో త్యఘవినాశనమ్. ౪౨. స సర్వపాపనిర్ముక్తో యాతి వైకుంఠమందిరం, య ఇదం పుణ్య మాఖ్యానం శ్రావయేద్వా సమాహితః. ౪౩. తేన పాపాని నశ్యంతి విష్ణునా సహ మోదతే.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
దశమోఽధ్యాయః.

---

నందలి ధర్మములేవియేవియెఱింగించితినో వానికెల్ల పాపానోదనశక్తి గలదు. కావునఁ గార్తికమాసధర్మముల నెవఁ డాచరింపఁడో, వాఁడు తప్పక నరక మొందును. దీనికి సందియము లేదు. ఈపవిత్రమైన పాపహారమైన యాఖ్యానమును (కథను) ఎవఁడు వినునో, వాఁడు సకలపాపవినిర్ముక్తుండయి వైకుంఠ మేగును. దీనికి సందియము లేదు. ఎవరీయుపాఖ్యానమును వినువారికి విని పింతురో, వారికి సకలపాపములు తొలఁగును. ఆతఁడు వైకుంఠమున విష్ణువు తోఁగూడి యానందించుచుండును.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి
పదవయధ్యాయము.

# ఏకాదశోఽధ్యాయః.

వసిష్ఠః — భూయః శృణుష్వ రాజేంద్ర పుణ్యం కార్తిక సంభవమ్, కార్తిక్యాం మతసీపుష్పైరర్చయే ద్యో జనార్దనం. ౧. తస్య పాపాని నశ్యంతి చాంద్రాయణఫలం లభేత్, యో దూర్వాగ్రైః కుశాగ్రైశ్చ పూజయేత్కార్తికేఽచ్యుతమ్. ౨ సర్వపాపవినిర్ముక్తో యాతి తత్పదమవ్యయమ్, యోఽర్చయే దచ్యుతం భక్త్యా కార్తికే రాజసత్తమ. ౩. వస్త్రైర్విచిత్రవర్ణైశ్చ స లభే త్ఫలముత్తమం, కార్తికే మాసి యస్స్నాత్వా దీపమాలాభి రర్చయేత్. ౪. యః శ్రావయే త్పురాణం చ యః కుర్యాచ్ఛ్రవణం తథా, సర్వపాపవినిర్ముక్తస్త

---

## పదునొకండవయధ్యాయము.

వసిష్ఠమునీంద్రుఁడు వెండియు జనకనృపాలునితో నిట్లనియె:— కార్తికమాసంబున నెవఁడు జనార్దనుని నగసిపూవులతోఁ బూజించునో, యతనిపాపము లెల్ల నశించును. మఱియు నతఁడు చాంద్రాయణవ్రతఫలము నొందును. ఎవఁడు గఱికెపోచలతోను దర్భలకొనలతోను నచ్యుతునిఁ బూజించునో, యాతఁడు సర్వపాపములనుండి విడువఁబడినవాఁడై పరమపదమును బొందును. ఎవఁడు భక్తితో మహావిష్ణువును వివిధవర్ణములు గలబట్టలతోఁ బూజించునో యతఁ డుత్తమఫలము నొందును. ౩. కార్తికమాసంబున నెవఁడు స్నానమాచరించి దీపతోరణములతో నర్చించునో, ఎవఁడు పురాణము వినిపించునో ఎవఁడు పురాణమును వినునో, వారు పాపము లన్నిటి

త్పదం యాతి భూమిప. ౫. అత్రైవోదాహరంతీమ మితిహాసం పురాతనం, పాపఘ్నం మహదాశ్చర్య మాయురారోగ్యవర్ధనమ్. ౬. కశ్చిత్కలింగదేశస్థో బ్రాహ్మణో మందరాహ్వయః, స్నానసంధ్యావిహీనస్సన్ పరేషాం భృత్యతాం గతః. ౭. తస్య భార్యా సుశీలా చ పాతివ్రత్యపరాయణా, సర్వలక్షణసంపన్నా నారీణా ముత్తమా వధూః. ౮ నాసూయాం కురుతే క్వాపి పతినా రాజసత్తమ, స తథా జీవనోపాయం జానీతే న కదాచన. ౯. ఖడ్గపాణిశ్చ కాంతారే చౌర్యవిత్త ముపాశ్రయన్, పాంథానాం బాధతే నిత్యం హృత్వా వస్త్రాని వై నృప. ౧౦. గత్వాఽన్యదేశం బలవాన్ క్రీత్వా వస్త్రాని సర్వశః, తేనోపజీవనం కుర్వన్ కుటుంబభర

---

నుండి విముక్తులై తత్పదంబు నొందుదురు. ౪. ఈవిషయముననే యీక్రింది యితిహాసము నుదాహరణముగాఁ గైకొందురు. ఇయ్యది పాతకములఁబోకార్చునది. మిక్కిలి యాశ్చర్యకరంబును ఆయురారోగ్యములను బెంపొందించునదియునై యున్నది. ౫. తొల్లి కళింగదేశమున మందరుఁడను నొకబ్రాహ్మణుఁడుండెను. అతఁడు స్నానసంధ్యాద్యనుష్ఠానములను బాసి, యొరులకు సేవకుఁడై యుండెను. ఆతనిభార్య యగు సుశీల యనునది సకలశుభలక్షణములతో నొప్పినదై పతిభక్తిచే వెలుఁగుచు, స్త్రీల కెల్ల మిన్నయై వెలింగెను. ఒకప్పుడైనను భర్తపై నసూయపడదు. ఆమెభర్తయగు బ్రాహ్మణునికి జీవనోపాయము కూడఁ దెలియదాయెను. ౯.

కావున వాఁడు కత్తిని చేఁ బూని యడవికిఁ బోయి, దారులడ్డగించి, బాటసారులఁ గొట్టి వారిధనములను ముచ్చిలుచును ఇతరదేశముల కేగి యచ్చట వస్తువులను గొని, కుటుంబభరణ మొనర్చుచుండెను. అంత నొకనాఁ డతఁడు ఖడ్గపాణియై యడవి కేగి, యచ్చట దారిఁ

ణాతురః.౧౧.పాంథం కంచి ద్ద్విజం దృష్ట్వా ఖడ్గపాణి స్స కా
ననే, తమభ్యేత్యాశు సంగృహ్య వటే బధ్వాఽహారద్ధనమ్.
౧౨. తం దృష్ట్వా లుబ్ధకః క్రూర శ్శూర శ్చాపధర శ్శఠః,
స్వయం జగ్రాహ తత్సర్వం తౌ హత్వా దుష్టధీర్నృప. ౧౩.
వ్యాఘ్ర స్తదా గుహాంతస్థో ఽప్యాజగామ గుహా ద్బహిః,
తద్గంధ మాఘ్రాయాగత్య వ్యాధం దృష్ట్వాఽగ్రహీ న్నృప.
౧౪. సోఽపి ఖడ్గేన తం వ్యాఘ్ర మహన త్క్రోధసంయుతః,
అన్యోన్యఘాతదోషేణ కాలస్యాయతనం గతౌ. ౧౫. తా
వేకకాలే హ్యేకత్ర ద్వౌ విప్రౌ వ్యాఘ్రలుబ్ధకౌ, జగ్ము ర్మ
రణ మేకత్ర కాలసూత్రం తతః పరమ్. ౧౬ తత్రైవ కూపే
క్రిమివిష్టసంకులే మహాభయధ్వాంతసుతప్తరక్తకే, నిమజ్జ

బోవుచున్న యొక బ్రాహ్మణునిఁ గాంచి, యతనిఁ జేరం జని యతని నొక మఱ్ఱిచెట్టునకుఁ గట్టి యతనిధనము నపహరించెను. అంత నొకనాఁ డివి చూచుచుండిన క్రూరుఁ డగు శూరుం డయిన బోయఁడు ఖడ్గపాణియై యా బ్రాహ్మణుని కెదురుపోయి యాబ్రాహ్మణుల నిర్వురఁ జంపి యాధనంబెల్లం గొనెను. అప్పుడు గుహలో నిద్రించుచుండిన పులి యొకటి గుహవెలుపటికి వచ్చి యాబోయను గొట్టి ధనము గైకొనఁ జూచెను. అప్పుడు బోయ కోపము చెలరేఁగ ఖడ్గముతో నావ్యాఘ్రమును నేసెను. ఇట్లొండొరులు కొట్టుకొని కాలునిపురంబు చేరిరి. ఇవ్విధంబున బ్రాహ్మణు లిద్ద ఱొక్కవైపునను, పులిబోయ లిరువు రొక్కవైపునను బడియుండిరి. వా రొక పర్యాయమే మరణ మొంది, యావల కాలసూత్ర మనునరకమును బొంది, యచ్చట నానావిధనరకబాధ లనుభవించుచుండిరి. అచ్చటి యమభటులు మిక్కుటమైన పాపంబుతోఁ గూడి, దుఃఖాగ్నితప్తులై యున్న యావిప్రులను మహాభీతికరమైన కాఱుచీకటితోఁ గూడి, కళకళ క్రాఁగు

యామాస రథాపరం తాః దుఃఖాన్వితాః పాపభరేణ భూపతే ౧౭. సా విప్రపత్నీ సకలైశ్చ ధర్మైరాచారనిష్ఠా హరిభక్తిసంస్థా, సత్సంగసల్లాప ముపాశ్రితా జనైస్సదా పతిధ్యానపరా నరేశ్వర. ౧౮. అస్యా గృహం యతిః కశ్చి దాగతో దైవయోగతః, విష్ణుమేవ స్మరన్నుచ్చైః ప్రనృత్యన్ పులకాంకితః. ౧౯. విష్ణుభక్త్యమృతం పీత్వా విష్ణుం సర్వత్ర చింతకః, రోమాంచితతనుర్భూప ఆనందాశ్రు వికులేక్షణః. ౨౦. తం దృష్ట్వా సా చ తేభ్యోఽన్నం దత్వోవాచ యతిం చ సా, భవదాగమనం మహ్యం దుర్లభం గృహమేధినాం. ౨౧. గృహీ నాస్త్యత్ర గేహేఽస్మిన్ ఏకాకీ తత్పరాయణా, ఏవముక్తస్తయా యోగీ శ్యామాం తు ప్రియవాదినీమ్. ౨౨.

---

చున్నరక్తముతో నిండి క్రిమికీటములతో గూడి యమేధ్యభరితమైయున్న కూపంబునఁ బడఁద్రోసిరి. ౧౭. ఆబ్రాహ్మణునిభార్యయు సదాచారపరాయణురాలై స్వధర్మముల నెల్ల నియమముతో ననుష్ఠింపుచు విష్ణుభక్తిపరాయణురాలై, సజ్జనులతో మాటాడుచు వారిమూలమున సకలధర్మముల నెఱుఁగుచుఁ బతిభక్తి వీఁడక యుండెను. ఇట్లుండ నొకనాఁ డొకసన్న్యాసి యామెయదృష్టవశంబున నెల్లప్పుడు విష్ణువునే భజింపుచు, విష్ణుభక్తిచే మేనఁ బులక లెత్త నతని నామస్మరణపూర్వకముగా నృత్యము సల్పుచు, విష్ణుభక్తి యనునమృతముఁ గ్రోలి యన్నింట విష్ణువునే ధ్యానింపుచుఁ గన్నుల నానందబాష్పములు గురియుచు నాబ్రాహ్మణియింటి కేగుదెంచెను. అట్లు వచ్చిన యతినిఁ గాంచి, యాపాఱుత యతని నెదుర్కొని యర్ఘ్యపాద్యము లొసఁగి భిక్ష యిడి, యతని నిట్లు ప్రశ్నచేసెను. ఓస్వామీ! తమరాక మాబోఁటి గృహస్థులకు నరుదుగదా. గృహాధిపతి లేఁడు. నేనొకతెనే యాతనిని ధ్యానించుచు నొంటరిగా నున్నదాన ననియెను. అని యిట్లాబ్రాహ్మణి పలుకఁగా, నా

శృణు భద్రే ప్రవక్ష్యామి ముహూర్తమివ మందిరే, దినాంతే విష్ణుపురతః పురాణపఠనం మయా. ౨౩. కార్యం తదర్థం దీపస్య వర్తిం కృత్వా దదస్వమే, ఆనేష్యామ్యహ మేవాత్ర తైలం తద్భక్తికారకః. ౨౪. ఇదానీం కార్తికే మాసి పౌర్ణమీ వర్తతే శుభా, ఇతి తస్య వచః శ్రుత్వా జాతహర్షాన్వితా నృప. ౨౫. గృహసమ్మార్జనం సమ్యగ్గోమయేనోపలిప్య చ, రంగవల్ల్యా స్వస్తికాద్యైరలంకృత్య తతః పరమ్. ౨౬. తూలం సంశోధ్య విధివద్వర్తిద్వయమరిందమ, తేనానీతేన తైలేన దీపం సా విష్ణవేఽర్పయత్. ౨౭. దీపపాత్రం తథా వర్తిం స్వయం దత్వాఽపి హర్షితః, ప్రజ్వాల్య పావకం భక్త్యా జ్వాలాం చ సమయోజయేత్. ౨౮. తత్ప్రకాశస్థలే యోగీ సమభ్యర్చ్య జనార్దనం, పురాణపఠనం తత్ర చకారాత్మ

---

యోగి ప్రియములు పలుకు నా జవరాలితో నిట్లనియె. ఓ చిన్నదానా! సాయంకాలమున విష్ణువుమ్రోల పురాణము చదువవలయును. నేను తైలము గొనివచ్చెదను. వత్తియొక్కటి చేసి యిమ్ము. నేడు కార్తిక పౌర్ణమి. నేఁడు దీపదానము మున్నగువానిం జేయువారిపుణ్య మపారము. ౨౪.

ఓనృపాలా! యాబ్రాహ్మణి యాయోగియొక్కమాటలువిని మనమున నుప్పొంగి యిల్లు సమ్మార్జనచేసి ఆవుపేడతోనలికి, స్వస్తికము సర్వతోభద్రము మున్నగు ముగ్గులు పెట్టి ప్రత్తి చక్కపెట్టి రెండువత్తులు వేసి యాసన్యాసి తెచ్చిన తైలముతో విష్ణువునకు దీపారాధన గావించెను. దీపపుఁ బ్రమిదెను వత్తిని నొసఁగి తాను హర్షము నొందినదై దీపము వెలిఁగించి జ్వాలచేసెను. ఆప్రకాశమానమైన స్థలమున నాయోగి విష్ణువును బూజించి ఆత్మపరిశుద్ధికై పురాణము చదువుచుండెను. తర్వాత నాసతి యింటింటికిఁబోయి పురాణము

విశుద్ధయే. ౨౯. గృహం గృహం తతో గత్వా జనానా
హూయ సా సతీ, పురాణశ్రవణార్థం తు శుశ్రావ చ జనై
స్స్వయమ్. ౩౦. అనన్యబుద్ధ్యా రాజేంద్ర స్వయ మేవ యథా
గతా, పశ్చాదంతరితే కాలే కాలధర్మేణ సా నృప. ౩౧. మ
మార విష్ణుధ్యానేన జ్ఞానేనాత్యంతనిర్మలా, తదా జగ్ము ర్విష్ణు
దూతా శ్శంఖచక్రాంబుజశ్రియః. ౩౨. చతుర్భుజారవిందా
క్షాః పీతాంబరధరాశ్శుభాః, మనోహారేణ దివ్యేన విమానే
నార్కవర్చసా. ౩౩. నానాపుష్పఫలై స్తద్వ దమరోద్యాన
సంభవైః, ప్రవాళముక్తామణిభిర్విచిత్రై ర్వస్తుభూషణైః.
౩౪. అలంకృత్య విమానాగ్ర్యం తన్మధ్యే తాన్నివేశ్య చ,
విష్ణుభక్తై ర్వినీతైశ్చ కరతాళైశ్చ నర్తనైః. ౩౫. జయ

---

వినుటకై యందఱు జనులను బిలిచివచ్చెను. వచ్చినవారితోఁగూడ తానును వేఱొండుతలంపు పెట్టక పురాణమును వినెను. తర్వాత నాయతి వచ్చిన మార్గమున వేఱొకగ్రామమునకుఁబోయెను. పదంపడిఁ గొంతకాలమునకు నా బ్రాహ్మణి భగవంతునిధ్యానముచేతను,తత్త్వజ్ఞానముచేతను బాపరహితయై మృతి నొందెను. ౩౨.అప్పుడు విష్ణుదూతలు నాలుగుచేతులును తమ్ములంబోలుకన్నులు గలిగి పీతాంబరధారులై యొప్పారు శంఖచక్రగదాధారులై కమలములం బోలు మేనిఛాయ వెలుంగ మనోహరమై సూర్యునివలెఁ దేజరిల్లు దివ్యవిమాన మున నెక్కి వచ్చి నందనోద్యానమునఁ బుట్టిన నానావిధపుష్పములతోను ముత్యాలు పవడములు రత్నములతోను వింతవింతభూషణములతోనునమూల్య వస్తువులతోను నలంకరించి యావిమానమధ్యమున వారిని గూర్చుండఁ బెట్టి వినయభరితులగు విష్ణుభక్తులు గొలువఁ గరతాళములతోను, నర్తన ములతోను జయజయధ్వనులు చెలరేగ, పలువురు గొనియాడ వైకుంఠ మునకుఁ బోయిరి. ౩౫. అప్పుడు ఆబ్రాహ్మణి విమానమునఁ బోవుచు

శబ్దైస్సూచయమానా యయుర్వైకుంఠమందిరం, తదా తద్గమనే సీలా దృష్ట్వా తన్నిరయాలయమ్. ౩౬. విష్ణుదూతానువాచేదం విస్మితేనాంతరాత్మనా, తిష్ఠంతు నిమిషం దేవా నరకే తు నిపాతితః. ౩౭. అత్రాంధకూపే పతితః పతిర్మే మృతిమాగతః, త్రిభిస్స్వయం నిపత్యాథో వదధ్వం మమ వైష్ణవాః. ౩౮. విష్ణుదూతాః—పతిస్తవార్చితో మూఢః పరేషాం దాసకర్మభిః, చచార చోరవృత్తం చ పరవిత్తైకజీవనః. ౩౯. వేదమార్గం పరిత్యజ్యాశుద్ధమార్గే వ్యవస్థితః, తేన కర్మవిపాకేన నిరయం యాతి మంగళే. ౪౦. ద్వితీయోఽయం ద్విజస్సుభ్రు మిత్రఘ్నశ్చాతిపాతకః, బాల్యాద్దారభ్య తన్మిత్రం ప్రాణాదప్యధికం శుభే. ౪౧. తం హత్వా తద్ధనం హృత్వా దేశాంతరముపాగమత్, పతిస్తవాశుభాచారః

---

నరకలోకమునుజూచి మనసున నచ్చెరు వందుచు నావిష్ణుదూతలతో నిట్లనెను. ౩౬½.

ఓవిష్ణుదూతలారా! యొకనిమును మాఁగుఁడు. నాప్రాణనాథుఁడు మృతి నొంది, మఱిముగ్గురితోడ నంధకూపంబునఁ బడియున్నాఁడు. దీనికిఁ గారణము నాకెఱింగింపుఁడు అని బ్రాహ్మణి యడిగిన, విష్ణుదూత లిట్లనిరి. ఓపూజ్యురాలా! మూఢుఁడైన నీభర్త పరులకు దాసుఁడై దాసకృత్యము లొనర్చుటచేతను దొంగతనముచేతను పొరుగువారి ద్రవ్యమువలన జీవించుటచేతను బ్రదుకుచు వైదికాచారములను వదలి అపరిశుద్ధమార్గమున నున్నవాఁడై యున్నందున నరకలోకంబును బొందెను. సొగసుకనుబొమ్మలదానా! ఈరెండవ బ్రాహ్మణుండు మిత్రునిఁ జంపినవాఁడు. బాల్యమునుండి తనకుఁ బ్రాణములకంటె మిత్రుఁడై యున్నవానిని జంపి, వానిధనం బపహరించి దేశాంతరమున కేగెను. చెడునడత గల నీభర్త యాధనంబు నప

తద్ధనం స్వయమాహరత్. ౪౨. మార్గే మధ్యాహ్న
సమయే కాననే కమలేక్షణే, తా హత్వా లుబ్ధక స్తత్ర
సోఽపి వ్యాఘ్రేణ దంశితః. ౪౩. శార్దూల మసినా భూ
యో మృతౌ తౌ వ్యాఘ్రలుబ్ధకౌ, నిరయాలయవాసీ చ లు
బ్ధకో బ్రహ్మహత్యయా. ౪౪. వ్యాఘ్రోఽయం చ పురా పాపీ
బ్రాహ్మణో ద్రావిడ శ్శుచిః, ద్వాదశ్యాం తైలభోక్తాఽసీ
ద్భక్ష్యాభక్ష్యవిచారవాన్. ౪౫. తేన కర్మవిపాకేన నిరయా
లయ మాశ్రితం, తైరేవ ముదితా తన్వీ పున స్తా నాహ
భూపతే. ౪౬. కేన పుణ్యేన తేషాం తు కథం ముక్తి ర్భవి

---

హరించెను. కమలనేత్రా ! దారినడుచు మిట్టమధ్యాహ్నమున నొకబోయ నీభర్తను జంపి యాద్రవ్యము నపహరించెను. ఆవేటకానిని పులి యొకటి మోదెను. వేటకాఁడు పులిని మఱలఁ దన్నెను. ఇట్టులు వేటకాఁడు వ్యాఘ్రము మొండోరులు వేదనచేఁ దన్నుకొని మృతినొందినవి. బోయవాఁడు బ్రహ్మహత్యచే నరకమున నున్నవాఁడు. ఈపులియుఁ దొంటిజన్మమున ద్రవిడ దేశమునందలి సదాచారుఁ డగు విప్రుఁడు, భక్ష్యము లివి, అభక్ష్యము లివి యని తెలియక తైలపక్వము లగు నాహారవస్తులను భుజించుటచేత నరకలోకంబుఁ జేరెను. అని యిట్లు విష్ణుదూతలు పలుకఁగా, నామె వారలతో వెండియు నిట్లనెను. వారికే పుణ్యవిశేషముచే ముక్తి గలదు? నాకెఱిఁగింపు మని యడిగెను. ఓరాజేంద్రా! విష్ణుదూత లామెతో నిట్లనిరి. ఓ నగుమోముదానా! కార్తికమాసమున నీవు పురాణశ్రవణముచే సంపాదించిన ఫలమును నీ మగనికిని ఆయతికి వత్తిని, ప్రమిదెను నొసఁగినందుచేఁ గలిగిన ఫలమును వ్యాఘ్రమునకు వేఁటకానికిని, దుర్బుద్ధి యగుమిత్రఘ్నునికి పురాణశ్రవణమునకై యందఱను బిలిచినఫలమును నొసఁగుము. ఆఫలముచే వారందఱు ముక్తి నొందుదురు. దీనికి సందియము వలవదు అని పలికిరి. అంత

ష్యతి, తదూచు రిత్థం రాజేంద్ర కార్తికే చరితం త్వయా. ౪౭. ఫలం దదస్వ పౌరాణశ్రవణస్య శుభాననే, పత్యుః కార్తికమాసస్య తేన ముక్తిర్భవిష్యతి. ౪౮. తత్పురాణస్య యద్వార్తిం తత్పాత్రే యత్సమర్పితం, మృగలుబ్ధకయోస్సామ్యం ధర్మం దేహి శుభాననే. ౪౯. మిత్రఘ్నస్యాపి దుర్బుద్ధేర్ద్విజస్య కుటిలాలకే, యదాహూతం జనానాం చ పురాణశ్రవణోత్సుకా. ౫౦. తత్ఫలం దేహి విప్రస్య కృతఘ్నస్య శుభేక్షణే, తేన తేన ప్రభావేన ముక్తిం యాతి న సంశయః. ౫౧. ఇతి తేషాం వచశ్శృత్వా విస్మయాకులితేక్షణా, దత్తం దత్తం తయా రాజన్ దానం యన్ముక్తికారణం. ౫౨. తదా తే నారకాన్ముక్తా విమానమధిరుహ్య చ, యయుర్విష్ణుపదం సర్వే శంసంతస్తాం నరాధిప. ౫౩. శనైస్తేజ్ఞానగమ్యస్య ముక్తిం యాంతి పరం పదం, తస్మాత్కార్తికమాసే తు పురాణశ్రవణం యది.౫౪. కురు తే రాజశార్దూల స యాతి హరిమందిరమ్,యఇదం దివ్య మాఖ్యానం శృణోతి శ్రద్ధయాఽన్వి

---

నాయతివ యచ్చెరువంది, తాను ముక్తికై యొనర్చిన యేయేపుణ్యకార్యము గలదో; యట్టితత్కార్యఫలములను వారికి నొసంగెను. ఆపుణ్యదానమున నరకమున నున్నవారచటినుండి ముక్తులై విమానమెక్కి, యామెను శ్లాఘింపుచు వైకుంఠమున కేగిరి. ౫౩.

వారెల్లరు జ్ఞానగమ్యుఁడయిన విష్ణువుయొక్కపదమునొందిరి. కావునఁ గార్తికమాసమునఁ బురాణశ్రవణము చేయువాఁడు వైకుంఠమునొందును. ఎవఁడీదివ్యమైన యాఖ్యానమును వినుచున్నాఁడో వానిచే కర్మత్రయము చే

తః. ౹౹. కర్మత్రయార్జితం పాపం తత్క్షణాదేవ నశ్యతి.
ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే
ఏకాదశోఽధ్యాయః.

---

## ద్వాదశోఽధ్యాయః.

వసిష్ఠః—కార్తిక్యా మిందువారస్య మాహాత్మ్యం శృణు భూపతే, తస్మాచ్ఛతగుణం తస్మిన్ వ్రతం సౌరిత్రయోదశీ ౧. సహస్రగుణితం తస్మాత్కార్తికే మాసి పౌర్ణిమా, తయా లక్షగుణం ప్రోక్తం మాసస్య ప్రతిపద్దినమ్. ౨. తస్మాత్కోటిగుణాం రాజన్ అంతిమైకాదశీం విదుః, తస్మాదనంతగుణితం కార్తికే ద్వాదశీదినమ్. ౩. అంతిమైకాదశీం మోహాదుపో

---

నార్జితమయిన సకలపాపములు తత్క్షణమే నశించును.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి
పదునొకండవ యధ్యాయము.

---

## పండ్రెండవ యధ్యాయము.

వసిష్ఠుఁడు జనకమహారాజుతో నిట్లనెను. నృపాలా! కార్తికసోమవారమహిమను విస్తరించెద నాలకింపుము. కార్తికమాసమున శనిత్రయోదశీ సోమవారమునకంటె నూఱింతలెక్కువ. కార్తికపూర్ణిమ దానికంటె నూఱింతలు హెచ్చు. దానికంటె కార్తికప్రతిపత్తు (పాడ్యమి) నూఱింతలు హెచ్చు. ఆకార్తికపాడ్యమికంటె బహుళైకాదశి కోటింతలు హెచ్చని యందురు. దానికంటె కార్తికద్వాదశి విస్తారమైనఫలమునొసఁగునది. కావున

ష్య యది మందిరే, గీతవాద్యపురాణై శ్చ కుర్యా జ్జాగరణం నరః. ౪ స సర్వపాపనిర్ముక్తో విష్ణులోకే వసేచ్చిరం, తథా పర దినే ప్రాప్తే పారణం బ్రాహ్మణై స్సహ. ౫. యః కార్తికే మాసి రాజన్ స సాయుజ్యం లభే ద్ధరేః, కార్తికే యశ్చ ద్వాదశ్యాం అన్నదానం మహాత్మనే. ౬. యః కుర్యా ద్రా జశార్దూల సర్వసంపద్వివర్ధతే, గంగాతీరే రవిగ్రస్తే కోటి బ్రాహ్మణభోజనాత్. ౭. యత్ఫలం లభతే జంతుః తత్ఫలం ద్వాదశీం విదుః, ఉపరాగసహస్రాణి వ్యతీపాతాయుతాని చ. ౮. అమాలక్షం తు ద్వాదశ్యాః కళాం నార్హంతి షోడశీమ్, అనేకతిథయ స్సంతి సదా సత్పుణ్యవాహకాః. ౯. తాసా మ నంతగుణితా ద్వాదశీ విష్ణువల్లభా, కార్తికే శుక్లపక్షే తు ద్వాదశీ హరిబోధినీ. ౧౦. తస్యా మేకస్య విప్రస్యా ప్యన్న దానం కరోతి యః, స సర్వసౌఖ్యం లభతే పశ్చా ద్విష్ణుపురే

---

బహుళైకాదశినాఁడు మానవుఁ డింట మోహముచేత నైన నుపవసించి గీతవాద్యపురాణపఠనాదులతో జాగరణము చేసెనేని, అతఁడు సకలపాప ములనుండి విడుదల నొంది, వైకుంఠమునఁ జిరకాలము వసించును. ఆమఱు దినమున నెవ్వఁడు బ్రాహ్మణులతోఁ బారణ గావించునో, వానికి సకలసంప దలు వృద్ధి నొందును. విష్ణుసాయుజ్యమును బొందును. గంగాతీరమున సూర్యగ్రహణమునాఁడు కోటిబ్రాహ్మణసంతర్పణవలన వచ్చునట్టి పుణ్యము కార్తికద్వాదశిపారణవలనఁ గలుగును. వేయిగ్రహణములు, పదివేలవ్యతీ పాతలు, లక్షఅమావాస్యలును ద్వాదశియొక్క పదునాఱవపాలున కీడు కావు. ఎక్కువపుణ్యము నొసఁగుతిథు లెన్నియో గలవు గాని విష్ణుప్రియ మైన ద్వాదశి దానికంటె నెన్నియో మడుఁగులు హెచ్చయినది. కార్తిక శుక్లపక్షద్వాదశి విష్ణువు నిద్ర లేచునది. దానియం దొక్కబ్రాహ్మణునికైనను

నృప. ౧౧. కార్తికే మాసి ద్వాదశ్యాం దధ్యన్నం దాన ము
త్తమం, యః కుర్యా త్సోఽపి ధర్మేభ్యో హ్యాధికం ఫల మ
శ్నుతే. ౧౨ నారీ వా పురుషో వాపి కార్తిక్యాం ద్వాదశీ
దినే, స్వర్ణశృంగాం రౌప్యఖురాం సవత్సాం సుపయస్వినీం.
౧౩. గా మభ్యర్చ్య విధానేన దానం యః కురుతేఽనఘ,
యావంతి రోమ్ణాం సంఖ్యా స్యా త్తావ త్స్వర్గాధిపోభవేత్.
౧౪. ద్వాదశ్యాం కార్తికే మాసి వస్త్రదానం కరోతి యః,
భక్త్యా ప్రయత్నతో రాజన్ పాపైః పూర్వార్జితై రపి. ౧౫.
విముచ్య విష్ణుభవనం యాతి నా స్త్యత్ర సంశయః, ద్వాద
శ్యాం కార్తికే మాసి పౌర్ణమ్యాం ప్రతిపద్దినే. ౧౬. యో
దీపదానం కురుతే సకాంస్యం చ ఘృతాదికం, కోటిజన్మా
ర్జితం పాపం తత్క్షణేన వినశ్యతి. ౧౭. ఫలం యజ్ఞోపవీతం చ

---

నన్నదానము నెవఁ డొనర్చునో, అతఁడు దేహాంతమున విష్ణులోకంబున సకలసుఖంబులను బడయును. కార్తికద్వాదశినాఁడు దధ్యన్నదానము చేయువాఁడు సకలధర్మములకంటె నెక్కువపుణ్యము నొందును. ౧౨.

స్త్రీయైనను పురుషుఁడైనను కార్తికద్వాదశినాఁడు పసిఁడికొమ్ములు గలది, వెండిగిట్టలు గలది, పాలిచ్చునదియగు నావును దూడతోఁ బూజించి దాన మొనర్చునేని, ఆగోవునందలి రోమము లెన్నియున్నవో, అన్నియేండ్లు స్వర్గమున కధిపతియై యుండఁగలఁడు. కార్తికద్వాదశినాఁ డెవ్వఁడు వస్త్రదానము భక్తితోఁ జేయునో, అతఁడు జన్మాంతరపాపములనుండి విముక్తినొంది, విష్ణులోకమునొందును. దీనికి సంశయము లేదు. కార్తికమున ద్వాదశిపౌర్ణిమ ప్రతిపత్తిథులయందును కాంస్యపాత్రమున నేయిపోసి దీపదానము చేసిన యెడల మానవుని కోటిజన్మలలో సంపాదించిన గొప్పపాపము లెల్లఁ దొలఁగి పోవును. మఱియు నెవరు యజ్ఞోపవీతమునుంచి ఫలసహితదక్షిణతాంబూల

సతాంబూలం సుదక్షిణమ్, ద్వాదశ్యాం యే ప్రకుర్వన్తి తత్ఫలం శృణు భూమిప ౧౮. భుక్త్వేహ విపులాన్ భోగాన్ స్వర్గేఽప్యంతే తు దుర్లభాన్, పశ్చాద్విష్ణుపురం ప్రాప్య మోదతే విష్ణువచ్చిరమ్. ౧౯. సువర్ణతులసీదానం ద్వాదశ్యాం కార్తికే నృప, సాలగ్రామం సమభ్యర్చ్య శ్రోత్రియాయ కుటుంబినే. ౨౦. దానం యః కురుతే భక్త్యా తస్య పుణ్యఫలం శృణు, చతుస్సాగరపర్యంతం భూదానా ద్యత్ఫలం విదుః. ౨౧. తత్ఫలం సమవాప్నోతి ద్వాదశ్యాం కార్తికస్య చ, అత్రైవోదాహరంతీమమితిహాసం పురాతనమ్ ౨౨. శృణ్వతః సర్వపాపఘ్నం తత్సమాసేన మే శృణు, వైశ్యః కశ్చిద్దురాచారః గోదావర్యాస్తటే శుభే. ౨౩. స్వయం చాపి న భుంజీత దానం వా నాణుమాత్రకమ్, నోపకారం కృతం

---

మును ద్వాదశినాఁ డొసఁగుదురో వారికిఁ గలుగు పుణ్యమును వివరించెదను వినుము. ౧౮. అతఁ డిహమునను స్వర్గమునను విస్తారభోగముల ననుభవించి యంతమునఁ వైకుంఠమున విష్ణువలె సంతోషపడుచున్నాఁడు. ౧౯. కార్తిక ద్వాదశినాఁడు సాలగ్రామమును బంగారుతులసితోఁ బూజించి వేదాధ్యయనసంపన్నుఁ డగు బ్రాహ్మణునకు ఆబంగారుతులసిని దానము చేయుట వలనఁ గలుగు పుణ్యఫలము నెఱింగించెద వినుము. నాలుగు సముద్రముల వఱకునుండు భూమి నొసఁగుటచే నెంత పుణ్యము గలుగునో, యంతపుణ్యము కార్తికద్వాదశియందు సువర్ణతులసిదానమువలనఁ గలుగును. ౧-౨౧. ఈవిషయముననే సర్వపాపహరమైన యితిహాసం బొకండు గలదు. వినుము. పవిత్రమైన గోదావరీనదీతీరంబున దురాచారుఁ డగు వైశ్యుఁ డొకఁ డుండెను. అతఁడు తాను గుడువఁడు. ఒరులకును బెట్టఁడు. అతఁ డొకనికిని నుపకారము చేసి యెఱుఁగఁడు. ఎల్లప్పుడు పరనింద సేయువాఁడు. పరద్రవ్యము

యేన యస్య కస్యాపి దేహినః. ౨౪. పరనిందాపరో నిత్యం పరద్రవ్యేషు లాలసః, స కశ్చి ద్ద్విజముఖ్యస్య ఋణం దత్వాఽధికం ధనమ్ ౨౫. తద్గృహీతుం సమాయాతో విప్రం గ్రామాంతరే స్థితం, సమపృచ్ఛత్తదా వైశ్యో ఋణం దేహీతి భూసురమ్. ౨౬. స విప్రవర్య స్తచ్ఛ్రుత్వా విచార్యోవాచ తం నృప, ద్రవ్యం దాస్యామి మాసాంతే యేన కేనైవ కర్మణా. ౨౭. అత స్తిష్ఠ త్వా ఋణం సర్వం గృహీత్వా గంతు మర్హసి, యో జీవతి ఋణీ నిత్యం నిరయం కల్ప మశ్నుతే. ౨౮. పశ్చాత్తస్య సుతో భూత్వా తత్సర్వం ప్రతి దాస్యతి, ఏవముక్తే ద్విజే వైశ్యః కోపా దారక్తలోచనః. ౨౯. మూఢాద్య దేహి మే ద్రవ్యం నోచే త్ఖడ్గేన తాడయే, ఆకృష్య కేశా నాదాయ దుష్టాత్మా పాపధీ రయమ్. 30. తేనాశు

---

లను దొంగలించువాఁడు. అతఁ డొక బ్రాహ్మణునికి అప్పిచ్చి యధికధనమును గైకొనుటకై యొక్కనాఁడు గ్రామాంతరమున నున్న యతనికడ కేతెంచెను. అట్లేగుదెంచి యాబ్రాహ్మణునిఁ దన కియ్యవలసిన ద్రవ్యమును జెల్లింపు మని యడిగెను. ఆబ్రాహ్మణుఁ డా మాట విని యోజించి వైశ్యునితో నిట్లనెను. ఏలాగుననో నీద్రవ్యమును నొకనెలలోపల నొసంగెదను. అంతవఱకు వేచి యుండి నీఋణమును గైకొని పొమ్ము అనెను. ఎవఁ డప్పులతో నుండునో వాఁడుకల్పమువఱకునరకము నొందును. అదిగాక, దేహాంతమున నతనికిఁగొడుకై పుట్టి వానిఋణమెల్లఁ దీర్చును అనెను. ౨౯౹. ఇట్లు విప్రుఁడు పలుకఁగా వైశ్యుఁడు కోపముచేఁ గన్ను లెఱ్ఱచేసి "ఓరి మూఢుఁడా! నాసొమ్ము నిప్పుడే యిమ్ము. లేనిచో ని న్నిప్పుడే కత్తితోఁగొట్టెద" నని చెప్పి యాపాపబుద్ధిగల దురాత్ముఁడగువైశ్యుఁడు బ్రాహ్మణుని జుట్టుపట్టి లాగి క్రిందఁబడఁద్రోసి వేదాం

పతితం భూమౌ విప్రం పాదాదతాడయత్, కోపావేశేనపా
పాత్మా విప్రం వేదాంతపారగమ్. ౩౧. ఖడ్గే నైవాహనత్తూ
ర్ణం హరి స్తు హరితో యథా, మమార తేన ఘాతేన బ్రా
హ్మణో బంధువత్సలః. ౩౨ స దుద్రావ తతో వేగా ద్భయా
ద్రాజ్ఞో మహీపతే, పున ర్గృహం ప్రవిశ్యాసౌ బ్రహ్మఘ్నో ని
రపత్రపః. ౩౩. ఆయురంతరితే కాలే మరణం సముపాగతః,
ఆయయు ర్యమదూతా శ్చ చండహస్తా భయంకరాః. ౩౪.
కరాళవదనా రాజన్ కృష్ణరాత్రిసమప్రభాః, పాశై రాబధ్య
తం వైశ్యం యయు ర్యమనికేతనమ్. ౩౫. తస్మిం స్తే రౌరవే
ఘోరే విససర్జు ర్యమాజ్ఞయా, తస్య సూనుర్మహీపాల ధర్మవీ
రేతి విశ్రుతః ౩౬. పిత్రార్జితధనం భూరి సదా ధర్మపరాయణః,
కూపోద్యానతటాకాదిసేతుబంధనకారకః. ౩౭. వివాహోప

---

తపారగుఁడైనయాబ్రాహ్మణునిఁ గోపావేశమునఁ గాలితోఁదన్నెను. అంతియ
కాక సూర్యుఁడశ్వములును మునికోలతోఁగొట్టినట్లుగా ఖడ్గముతోఁ గొట్టెను.
ఆదెబ్బకాబంధువత్సలుఁడయిన బ్రాహ్మణుఁడు మృతినొందెను. ఓనృపేంద్రా!
యాబ్రహ్మహత్యచేసిన వైశ్యుఁడు సిగ్గరియై యేవగింపు మాని రాజభయంబుచే
వడిగ మఱలగృహంబుసొచ్చి యేమి యెఱుఁగనట్లుండి కొంతకాలమునకుమృతి
నొందెను. అంతటఁ దీక్ష్ణములగు ఖడ్గములం బూని భయంకరాకారులును,భీకర
వక్త్రులును, నల్లనిరేయి వంటి యాకారములు గలవారునునైన యమదూతలు
ఆవైశ్యునిఁ ద్రాళ్లతోఁ గట్టి యమపురి కీడ్చుకొనిపోయిరి. ౩౬. అంతట
యమునియానతిచొప్పున నావైశ్యుని ఘోరమగు రౌరవనరకంబునఁ బాఱ
ద్రోచిరి.అతనికుమారుఁడు ధర్మవీరుఁ డని ఖ్యాతిగాంచినవాఁడు సదా ధర్మము
లందే యాసక్తుఁడై తండ్రి యార్జించినధనంబు నెల్ల బావులు, చెఱువులు,

నయే కర్తా యజ్ఞకేష్వతిలాలసః, అన్నదానపరో నిత్య మాతురాణాం ద్విజన్మనామ్. ౩౭. సర్వేషా మపి వర్ణానాం క్షుధార్తానాం మహీపతే, తస్య చాంతరితే కాలే గృహీతః పుణ్యయోగతః. ౩౯. నారదః పర్యటన్ స్థానా ద్ధర్మరాజాలయా చ్ఛుచిః, వీణానుతంత్రీః ధ్వనయన్ స గాయ న్విష్ణుకీర్తనమ్. ౪౦. వణిగ్విప్రార్చనే కాలే ప్రనృత్యన్ పులకాంచితః, గోవింద నారాయణ కృష్ణ విష్ణో అనంత వైకుంఠనివాసమూర్తే, శ్రీవత్స విశ్వంభర దేవదేవ సమస్తదేవేశ నమో నమస్తే. ౪౧. నృత్యంత మేవం గృహ మాగతం వణిక్ సమస్తసంతోష పయోధిమగ్నః, ననామ పాదౌ మునయే మహాత్మనే హ్యానందబాష్పోన్నయన స్స దండవత్. ౪౨. తం పాదపద్మావనతం దయాళు ర్మునిస్తదా తం పరిరభ్య హర్షితః, స ప్రాహ వైశ్యః

తోటలు మొదలగు ధర్మకార్యములందు వ్యయపఱచుచు వివాహోపనయనములు చేయించుచు, యజ్ఞములందు మిక్కిలి యాస్థ గలవాఁడయి, యెల్లపుడును నొచ్చినవారికిని, ద్విజులకును, ఆఁకలిగొన్నవారి కన్నివర్ణములవారికిని నన్నదానంబు సేయుచు నుండెను. ౩౯౪. ఇట్లు కొంతకాలము గడవఁగా, నా వైశ్యునిపుణ్యపాకంబునఁ బుణ్యుఁడగు నారదమునీంద్రుఁడు వీణెను చేఁబూని, యా వైశ్యుఁడు బ్రాహ్మణుల నర్చించుకాలమునకు మేన గగ్గుర్పాటొదవ, "గోవింద, నారాయణ, కృష్ణా, విష్ణో, అనంతస్వరూపా, వైకుంఠవాసా, శ్రీవత్సాంకా, విశ్వంభర, దేవదేవా, సకలదేవాధీశా, నీకుఁ బల్మఱు నమస్కారము" అని విష్ణుకీర్తనంబులు పాడుచు యమునిలోకమునుండి యేతెంచెను. అంత నా వైశ్యుఁ డానందసాగరమగ్నుఁడై, యానందబాష్పములు కన్నులనుండి జలజల రాల నామహాత్ముఁ డగు నారదమునీంద్రునికి దండ మీయువలె మ్రొక్కెను. ౪౩. అట్లు తనపాదపద్మములకు మ్రొక్కిన యా

పురతః కృతాంజలిః తం విష్ణు మర్ఘ్యాదిభి రర్చ్య తం నృప. ౪౩. భవదాగమనం మహ్యాం మునే హ్యాత్యంతదుర్లభమ్. యదార్జితం మయా పూర్వం ధర్మపాకముపాగతం ౪౪. య న్మయాఽచరితం త్వద్య ఫలితం తవ దర్శనాత్, సేవాం విధా స్యే విప్రేంద్ర ప్రాప్తయే ప్రణవేన చ. ౪౫. ఇతి తస్య వచ శ్శ్రుత్వా మందస్మేరముఖాంబుజః, ఉవాచ ధర్మవీరం తం నారదో భగవా న్మునిః. ౪౬. నారదః—ధర్మవీరాద్య మే వాక్యం సావధానమనా శ్శృణు. ౪౭. కార్తికస్య తు మాస స్య ద్వాదశీ హరివల్లభా, స్నానదానాదికం తస్య సదాఽనం తఫలం విదుః. ౪౮. ఆఢ్యకో వా దరిద్రో వా యతి ర్వానస్థ ఏవ వా, బ్రాహ్మణః క్షత్రియో వాఽపి వైశ్యశ్శూద్రోఽపి వా సతీ. ౪౯. సాలగ్రామశిలాదానం యే కుర్వంతి ప్రయత్న

---

వైశ్యుని నారదుఁడు కౌఁగిలించెను. అంతట నావైశ్యుఁ డమ్మునీంద్రుని నర్ఘ్యో పాద్యాదివిధులఁ బూజించి యతనితో నిట్లనియె. ౪౪. ఓమునీంద్రా! తమ రాక మాబోంట్లకు కడుదుర్లభము. నేను జన్మాంతరములం దొనర్చిన పుణ్యము ఫలించినది. తమ దర్శనంబు చే నొనర్చినందున నాపుణ్యము లెల్ల సార్థకంబు లయ్యె. ఓవిప్రేంద్రా! నీకు సేవ యొనర్చెదను. ఓంకారములోఁ జేర్చెదను. అని యాధర్మవీరుఁడు పలికిన పలుకులు విని చిఱునగవు మోముఁదమ్మియందు వెల్లివిరియ నారదుఁడు ధర్మవీరునితో నిట్లనెను. ఓధర్మవీరా! నామాటలు సావధానముగా నాలకింపుము. కార్తికద్వాదశి హరివల్లభ యైనది. ఆనాఁ డొనర్చు స్నానదానములు మొదలగునవి సదా విస్తారఫలము నొసఁగు నందురు. భాగ్యవంతుఁడేని, దరిద్రుఁడేని, యతియేని, వానప్రస్థుఁడేని, బ్రాహ్మ ణుఁడేని, క్షత్రియుఁ డేని, వైశ్యశూద్రులేని, సతి యేని, సూర్యుఁడు తులా రాశియం దుండఁగా, ద్వాదశి నాఁ డాదివారమున సాలగ్రామదానము

తః, తులాసంస్థే దినకరే ద్వాదశ్యాం మార్కికే దినే. ౫౦.
తేన పాపాని నశ్యంతి జన్మాంతరకృతాని చ, ధర్మరాజాలయే
వైశ్యః పితా తవ మృతిం గతః ౫౧. రౌరవాఖ్యే మహా
ఘోరే పచ్యతే నరకాగ్నినా, తస్య పాపవిశుద్ధ్యర్థం ద్వాద
శ్యాం కార్తికస్య చ. ౫౨. సాలగ్రామశిలాదానం కురు త్వం
మా విలంబితం, మునే స్తస్య వచ శ్శ్రుత్వా వైశ్యః ప్రాహ
మునిం నృప. ౫౩. గోభూతిలహిరణ్యాదిదానానాం యత్ఫలం
మునే, నాసీత్తత్ఫలతో ముక్తి శ్శిలాదానేన కిం భవేత్. ౫౪.
శిలాదానం వృథామన్యే న భోజ్యం న చభక్షణం, నాతః కార్యం
మయా విప్ర శిలాదానం చ నీచవత్. ౫౫. బహుధా బోధ్య
తం వైశ్యం మునిరంతరధీయత, న కుర్యా ద్యది మూఢా
త్మా బోధితో బ్రహ్మసూనునా. ౫౬. సోఽపి కాలాంతరేఽ
తీతే గతాసురభవ న్నృప, మహద్వచన మజ్ఞేన హ్యతిక్రమ

---

చేయుమువేని, వారి సకలపాపములు నశించును. నీతండ్రి మృతినొంది, యమపురియందు రౌరవ మను మహాఘోరనరకమునందుఁ బడి నరకాగ్నిచేఁ దపింపఁ జేయఁబడుచున్నాఁడు. అతని పాపములు నశించునిమిత్తము నీవు బాగు సేయక కార్తికద్వాదశినాఁడు సాలగ్రామదానము చేయుము అని చెప్పఁగా, నరపాలా! వైశ్యుఁడు నారదమునీంద్రునిపలుకులు విని యతనితో నిట్లనెను. గోవులు, భూమి, తిలలు, హిరణ్యము, (బంగారు) మున్నగుదానములకు నే ఫలము గలదో, ఆఫలముకంటె మించినఫలము శిలాదానముచేఁ గలుగునా యేమి? సాలగ్రామశిలాదానము వృథ యని నే నెంచెదను. ఇది యేమి భోజ్యముగాదు. భక్షణము గాదు. కావున నేను నీచునిమాడ్కి శిలాదానంబు సేయను. అని వైశ్యకుమారుఁడు పలికినను, నారదుఁ డనేకవిధముల నీతిని బోధించియు, నామూఢాత్ముఁడగు వైశ్యునిపుత్రుఁడు చేయనందున నమ్మునీంద్రుఁ

ణాదోషతః. ౫౭. సాలగ్రామశిలాదాన మనాదృత్య మహీం పతే, తేన దోషేణ సంజాతో వ్యాఘ్రయోనౌ త్రిజన్మసు. ౫౮. త్రివారం మర్కటత్వం చ పంచవారం వృషస్య చ, దశవారం పునః స్త్రీత్వం గతభర్తృత్వ మంజసా. ౫౯. జన్మ న్యైకాదశీ రాజన్ యాచకస్య సుతాఽభవత్, తాం దృష్ట్వా విప్రశార్దూల స్సురూపాం ప్రాప్తయౌవనామ్. ౬౦. సమాన కులగోత్రాయ వివాహ మకరో త్పితా, తతో జామాతరం హిత్వా నవోఢాం జననీ పితా. ౬౧. ఆయయుర్బాంధవా స్సర్వే దుఃఖా దాకులతన్ధియా, యాచకోఽపి విచార్యేదం దివ్యదృష్ట్యా తయా కృతమ్. ౬౨. పూర్వజన్మని రాజేంద్ర సుకృతం దుష్కృతం ద్విజ, విజ్ఞాయాహాథ సర్వేభ్యో బంధుభ్యో రాజసత్తమ. ౬౩. తస్యాః పాపవిశుద్ధ్యర్థం పితాతం ముక్తి

---

ధంతర్ధానము నొందెను. కొంతకాలము గడవఁగా నతఁడు మృతి నొందెను. ఆమూఢుఁ డగు వైశ్యపుత్త్రుఁడు నారదవాక్యతిరస్కారమువలనను సాలగ్రామదానము చేయనందువలనను మూడుజన్మములు పులిగాను తర్వాత మూడుజన్మములు కోఁతిగాను ఆవల నైదుజన్మములు ఎద్దుగను, మఱిపదిజన్మములు స్త్రీగను బుట్టి విధవాత్వము నొందుచు పదునొకండవ జన్మమున నొక యాచకునికూఁతురుగజన్మించెను. తర్వాత నాబ్రాహ్మణుఁడు యౌవనవతియగు చక్కనైన తనకూఁతును సమానకులగోత్రములు గల యొకబ్రాహ్మణునికి నొసఁగి వివాహము చేసెను. అంతలో నావరుఁడు వివాహమధ్యముననే మృతినొందెను. తల్లిదండ్రులును వివాహమునకు వచ్చిన బంధువులును దుఃఖముచేఁ గలవరపాటు నొందిరి. అప్పు డాబ్రాహ్మణుఁడు దివ్యదృష్టిచేఁ బూర్వజన్మములం దొనర్చిన పాపకృత్యముల నెఱింగి దానిబంధువుల కెల్ల నెఱింగించి, యాకన్యకకు ముక్తిప్రదమును, జన్మాంతరములందలి సకలపాపముల సమూహ

కారణం, జన్మాంతరార్జితాఘౌఘనాశహేతుం సుఖప్రదమ్. ౬౪. సాలగ్రామశిలాదానం కార్తిక్యా మిందువాసరే, విప్రం వేదాంతనిరతం సమభ్యర్చ్య విధానతః. ౬౫. పుణ్యం పాపవిశుద్ధ్యర్థం దాపయామాస భూసురః, పతి రుజ్జీవిత స్తేనసుఖేన భువి దంపతీ ౬౬. స్థిత్వా కాలే సమాయాతే దివం గత్వాఽనుభూయ చ, స పునర్భువ మభ్యేత్య సుత స్సుతపసోఽభవత్. ౬౭. పూర్వార్జితేన పుణ్యేన, తస్య జ్ఞానోదయోఽభవత్, వర్షేవర్షే చ సుకృతం కార్తిక్యాం ద్వాదశీదినే. ౬౮. సాలగ్రామశిలాదానే తేన ముక్తి మవాప సః, రౌరవే దుఃఖితస్యాపి ముక్తి రాసీ చ్చ తత్పితుః. ౬౯. తస్మా ద్రాజేంద్ర యత్నేన కార్తికే కమలాపతేః, సాలగ్రామశిలాదానం తుష్ట్యర్థం నాత్ర సంశయః. ౭౦. కోటిజన్మసు యత్పాపం సంచితం పాపిభి స్సదా, తత్పాపనాశహేతు ర్వై కార్తికే హరిబోధినీ. ౭౧.

---

మును బోకార్చు నదియు, సుఖప్రదమును నైన సాలగ్రామదానము చేయకొంచి, కార్తికసోమవారమునాఁడు వేదవేదాంతపారగుఁ డగు బ్రాహ్మణుని విధివిధానంబునఁ బూజించి తనకూఁతు పాపక్షయము నిమిత్తమై సాలగ్రామదానంబుఁ జేయించెను. ఆసాలగ్రామదానంబుచే నాయలివభర్తసజీవుఁడయ్యెను. తర్వాతఁ గొంతకాలమునకు నాకన్య కాలధర్మమునొంది, దివమున కేగి, మఱల సుతపసుఁ డగు నొకనికి పుత్త్రుఁడై జన్మించి జన్మాంతరమం దొనర్చిన పుణ్యముచే జ్ఞానము నొంది, ప్రతికార్తికసోమవారమునను, ద్వాదశినాఁడును సాలగ్రామదానముచేయుటచేత ముక్తినొందెను. రౌరవనరకమున దుఃఖితుఁడైయున్న యాతనితండ్రికి విముక్తి గలిగెను. ఓరాజేంద్రా! విష్ణుప్రీతికై సాలగ్రామదానంబు చేయవలయును. ౭౧. కోటిజన్మములందు సంపాదించిన పాపము నయిన కార్తికమాసమున సాలగ్రామదానంబుచేఁ బోఁగొట్టుకొన

సర్వపాపప్రశమనం ప్రాయశ్చిత్తం జగత్త్రయే, సాలగ్రామ శిలాదానా త్పరం నా స్తి న సంశయః. ౭౨.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే, ద్వాదశోఽధ్యాయః.

---

# త్రయోదశోఽధ్యాయః.

వసిష్ఠః. అథేదానీం ప్రవక్ష్యేఽహం ధర్మాన్ కార్తిక సంభవాన్, ప్రశస్తాత్మా సవై భూప తథా చావశ్యకాం చ్ఛృణు. ౧. సంసారభయభీతస్య పాపభీరో ర్నరస్య చ, కార్తికే మాసి యత్ప్రోక్తం మత్పిత్రా విధినా పురా. ౨.

---

నగును. ఓరాజేంద్రా! సాలగ్రామదానము ముజ్జగంబులందును సకలపాపములఁ బోఁగొట్టునట్టి ప్రాయశ్చిత్తమై వెలయుచున్నది. సాలగ్రామదానముకంటె మించినది వేఱొక్కటి లేదు. ఇది నిస్సంశయమని వసిష్ఠమునీంద్రుఁడు జనకమహారాజున కెఱింగించెను.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి పండ్రెండవ యధ్యాయము.

---

## పదుమూఁడవ అధ్యాయము.

వసిష్ఠుఁడు జనకనృపాలునితో నిట్లనియె:—నృపాలా! కార్తికమాస ధర్మములను తక్కుంగల ముఖ్యధర్మములను జెప్పెదను. నీవు సావధానుఁడవై యాలకింపుము. సంసారభయమునకు వెఱచినవానికిని పాపములకు వెఱచిన వానికిని మాతండ్రి యగు బ్రహ్మ కార్తికమాసమున నేసేయధర్మముల నెఱిఁ

సత్యం బ్రవీమి కర్తవ్యా నో చే త్తాపో భవే న్నృప, కన్యాదానం తులాస్నానం శిష్టపుత్రోపనాయనమ్. 3. విద్యా వస్త్రాన్నదానాని ఊర్జత స్తాని భూపతే, విత్తహీనస్య విప్రస్య సూనో శ్చా ప్యుపనాయనమ్. ర. సదక్షిణం ససంభారం ఊర్జే దత్వా నరోఽనఘ, తస్య పాపాని నశ్యంతి కృతాని బహుళా న్యపి.౫. జపేనై కేన గాయత్ర్యా ద్రవ్యదాతుః ఫలం శృణు, అగమ్యాగమనాదీని హత్యాదీని సహస్రశః. ౬. తథాఽన్యా న్యుగ్రపాపాని భస్మసా ద్యాంతి భూమిప, గాయత్రీం జప్య దేవస్య పూజా స్వాధ్యాయనార్పణమ్. ౭. ఏతేషామధికం పుణ్యం మయా వక్తుం న శక్యతే, తటాకాయుతనిర్మాణం అశ్వత్థారోపణం శతమ్. ౮. కోటయః కూపవాపీనాం క్రమా న్నందనపాలనాత్, బ్రహ్మప్రతిష్ఠాపుణ్యస్య కలాం నార్హంతి

---

గించెనో దానినెల్ల తెలియంగించెదను. అధర్మము లెల్లఁ దప్పక యాచరింపఁదగినవి ఆట్లాచరింపనిచోఁ దప్పక విషాదంబు గలుగఁగలదు. కార్తికమున కన్యా దానము, తులాస్నానము, శిష్టపుత్రునికి నుపనయనము చేయించుటయు, విద్యాదానము, వస్త్రదానము, అన్నదానమును శ్రేష్ఠములు. దరిద్రుఁ డయిన విప్రసూనునికి నుపనయనముకైన సకలవస్తువుల నొసఁగి దక్షిణల నిచ్చినట్టి మానవుని సకలపాపములును నశించును. గాయత్ర్యుపదేశము నిమిత్తము ద్రవ్యము నొసఁగువానికిఁ గలుగుపుణ్యమును విస్తరించెద నాలకింపుము. ఓ నృపాలా! అగమ్యాగమనాదిపాపములును, బ్రాహ్మణహత్యాదులును, మఱి యనేకము లగు నుగ్రపాపములును భస్మమై పోవఁగలవు. గాయత్రీజపము చేయుట, దేవపూజ యొనర్చుట, వేదాధ్యయనము చేయుట వీనివలనఁ గల్గు పుణ్య మింత యని వచింప నలవికానిది. పదివేలకోనేళ్లు గట్టించుట, నూఱు రావిచెట్లు నాటించుట, బావులు, నడబావులు కోట్లకొలఁది త్రవ్వించుట నందనవనము పాలించుట వీనివలన గాయత్ర్యుపదేశము చేయించుటవలని పుణ్యము రానేరదు.

షోడశీమ్. ౯. మాఘ్యాం వై మాధవే మాసి చోత్తమం మౌంజిబంధనం, కారయిష్యంతి తే రాజన్ దానం దత్వా తు కార్తికే. ౧౦. సాధుభ్యశ్శ్రోత్రియేభ్యశ్చ బ్రాహ్మణేభ్యో యథావిధి, తథా తేషాం సుతానాం చ ప్రకుర్యాన్మౌంజిబంధనమ్. ౧౧. తేనానంతఫలం ప్రాహుర్మునయో ధర్మవిత్తమాః, తథా తేషాం విధానం చ కార్తికే మాసి ధర్మవిత్ ౧౨ కుర్యాత్తస్య ఫలం వక్తుం కశ్శక్తో దివి వా భువి, సోఽపి తీర్థానుగమనం దేవబ్రాహ్మణతర్పణమ్. ౧౩. యః కర్మ కురుతే వాఽపి ద్రవ్యదాతుః ఫలం లభేత్, మౌంజీవివాహమేకస్య యః కుర్యాన్మేదినీపతే. ౧౪. దత్వాఽర్థం కార్తికే మాసి తదనంతఫలం స్మృతం, కన్యాదానం తు కార్తిక్యాం యః కుర్యాద్భక్తితోఽనఘ. ౧౫. స్వయం పాపైర్వినిర్ముక్తః పితౄణాం బ్రహ్మణః పదం, అత్రై

మాఘమాసమునను, వైశాఖమాసమునను, కార్తికమునను నుత్తమమగు ఉపనయనదానమును వేదవేత్తలగు సాధుబ్రాహ్మణులపుత్రులకు శాస్త్రప్రకారముగా నెవరు చేయుదురో, వారికి విస్తారఫలంబు గలుగు నని ధర్మవేత్తలగు మునులు పలుకుదురు. కార్తికమాసమున నట్టిసాధుబ్రాహ్మణులకు నుపనయనము చేయించుటవలనఁ గలుగు పుణ్య మింత యని చెప్పుటకు స్వర్గ భూలోకములలో నెవఁడు జాలఁడు. ౧౨౹. ఉపనయనదానము తీర్థయాత్రసల్పుట దేవబ్రాహ్మణులను దనివినొందించుట వీనివలనఁ గలుగుఫలము నొసఁగును. ఓ మేదినీశ్వరా, కార్తికమాసమున నుపనయనదానము, కన్యాదానము మేర లేనిఫలము నొసఁగును. కార్తికమాసమున నెవఁడు ద్రవ్య మొసఁగి భక్తితో కన్యాదానము చేయించునో యాతఁడు సకలపాపములనుండి విముక్తుఁడై పితృదేవతలయొక్క స్థానమును బ్రహ్మపదమును నొందును. ఓ రాజేంద్రా, ఋూవిషయమైన యొకయితిహాసము గలదు. దానిని నీకుఁ జెప్పెదను. నీవు,

వోఽదాహరంతీమం పురావృత్తం మహీపతే. ౧౬. తచ్ఛృణుష్వ బ్రవీమ్యేవం భక్త్యా మైథిల సాదరం, ద్వాపరే బాహుజః కశ్చి ద్దురాత్మా వంగదేశగః. ౧౭. సోఽపి నామ్నా సువీరేతి బహుశౌర్యపరాక్రమః, రాజ్ఞ స్తస్య మహీపాల భార్యా బాలమృగేక్షణా. ౧౮. సోఽపి కాలా త్తు ధాయాదైర్నిర్జితో వనమావిశత్, అర్ధాంగ్యాభార్యయా సాకం విచరన్ గహనే వనే. ౧౯. దుఃఖేన మహతా యుక్తో నిర్ధనశ్చ మహీపతిః, తత్ర సా గుర్విణీ తస్య భార్యా వన్యఫలాశనా ౨౦. నిర్మమే నర్మదాతీరే పర్ణశాలాం మహీపతిః, తతః కాలే ప్రసూతా సా కన్యకాం తత్ర సుందరీ. ౨౧. సంరక్షయ త్తతో రాజా పూర్వపాప మనుస్మరన్, వృద్ధింగతా రాజకన్యా సుకృతేన పురాకృతా. ౨౨. రూపలావణ్యసంపన్నా నయనోత్సవ

---

భక్తితోఁ గూడి, సావధానుఁడవై వినుము. ౧౬½. ద్వాపరయుగంబున వంగదేశమున సువీరుఁ డను పేరుగలదురాత్ముఁడయిన క్షత్రియుఁ డొకఁడుండెను. ఆతఁడు బహుబలపరాక్రమములుగలవాఁడు. ఆతనికిఁ జిఱుతజింకకన్నులవంటి కన్నులు గలభార్య యుండెను. ఆతఁడు విధివశంబున దాయాదులమూలమున రాజ్యముఁ గోల్పోయి యరణ్యముఁ బ్రవేశించెను. ౧౮½. అట్లు సువీరుఁడు వనంబు సొచ్చి, యర్ధాంగి యగుభార్యతోఁ గూడి ధనహీనుఁ డగుటంజేసి మహాదుఃఖవంతుఁడై చొరరానియరణ్యమునఁ దిరుగుచుండెను. ఆతరుణమున నారాజుభార్య గర్భిణియై యాకలములు దినుచు శ్రమపడుచుండెను. ఆసువీరుఁడును నర్మదానదీతీరంబున నొక యాకుటింటిని (పర్ణశాలను) నిర్మించెను. రాజపత్నియు నచ్చటఁ గన్యను గనెను. ఆరాజు తనతొంటిపాపమును దలఁచుచు నాకన్యను బెంచుచుండెను. ఆకన్యయు ముందటిస్వపుణ్యముచే రూపలావణ్యశాలినియై చూపఱకుఁ గన్నులపండువుగ వృద్ధినొందెను. బాలచంద్రునిమాడ్కిఁ దేజరిల్లు చక్కనిదగు సెనిమిదేండ్ల

కారిణీ, అష్టవర్షాం మనోరమ్యాం దృష్ట్వా కశ్చిన్మునే స్సుతః. ౨౩. వివాహార్థం మతిం చక్రే సువీరం సమయాచత, తతోవాచ తదా సోఽపి దరిద్రోఽహం మునేస్సుతః! ౨౪. ద్రవ్యం దేహి యథోద్దిష్టం ఉద్వాహం యది కాంక్షసే, ఇతి భూపవచశ్శ్రుత్వా కన్యకాసక్తమానసః. ౨౫. మునిసూనురువాచేదం రాజానం మిథిలేశ్వర, దాస్యామి ద్రవిణం భూరి రాజన్ గేహం తపోబలాత్. ౨౬. తేన తే రాజసౌఖ్యాని భవిష్యంతి న సంశయః, ఇతి శ్రుత్వా వనే రాజా ఓమిత్యాహ ముదాన్వితః ౨౭. తప శ్చచార తత్తీరే మునిసూను రుదారధీః, యత్ర రాజన్ బలాద్ద్రవ్యం సమాకర్షి హ్యాతంద్రితం. ౨౮. తత్సర్వ మర్థం నృపతేః ప్రదదే మునిపు

---

గలరాజపుత్రికను జూచి మునిపుత్రుం డొక్కఁడు దానిఁ బరిణయమాడ గోరి తన కాకన్య నిమ్మని యాకన్యయొక్క తండ్రి నడిగెను. ౨౩-౫. ఆనృపాలుఁడును "మునిపుత్రా! నేను ధనహీనుఁడను. నీవు నాకూఁతుం బెండ్లాడఁ దలఁతు వేని, నాఁ గోరుధనము నిమ్ము" అని రాజు చెప్పినమాటను విని మునిపుత్రుఁడును "రాజా! నాతపోమహిమవలన నీ కొకరమ్యగృహము నొసంగెద. నీ కాగృహవాసమువలన సకలసౌఖ్యములు గలుగఁగలవు. ఇది నిస్సంశయము" అనఁగానే రాజుముదముతో వల్లెయని యొప్పుకొనెను. అంత మహాజ్ఞానియగు నమ్మునిపుత్రుఁడు నర్మదానదీతీరంబున, దప మొనరించి, యారాజుండుచోట సకలసంపదలఁ గలుగఁ జేసి యాసంపదల నెల్ల నారాజున కొసఁగెను. ౨౬-౮. ఆమునిపుత్రుఁ డొసఁగిన ధనరత్నములను గ్రహించి రాజు సంతసమునఁ గోరికనుబడసినవాఁడై, యామునిపుత్రునకుఁ గన్య నిచ్చి శాస్త్రవిధిచొప్పున వివాహము చేసెను, క్రొత్తపెండ్లికూఁతురగు రాజపుత్రియు ముని

త్రకః, గృహీత్వార్థం వసూన్ రాజా హర్షాల్లబ్ధమనోరథః. ౨౯. వివాహ మకరోత్కన్యాం మునే స్తాపసజన్మనః, స్వగృహ్యోక్తవిధానేన కన్యా ముద్వాహయ ద్వనే. ౩౦. నవోఢాసాఽపి తత్పార్శ్వం జగామ మనుజేశ్వర, కన్యాద్రవ్యేణ నిత్యం వై హ్యభూత్స్వోదరపోషకః. ౩౧. పున స్సువీరభార్యా సా ప్రజజ్ఞే కన్యకాం తథా, ద్వితీయాం తనుజాం దృష్ట్వా పునర్లబ్ధాం ముదాన్వితః. ౩౨. ఇతఃపరం యథేష్టం మే ద్రవ్యం భూరి భవిష్యతి, ఏవం విచింతయానే తు పుణ్యేనమహతా నృప. ౩౩. ఆజగామ యతిః కశ్చి త్స్నానార్థం నర్మదాం ప్రతి, పర్ణశాలాం కణే భూపం సభార్య మవలోకయత్. ౩౪ త మువాచ కృపాసింధు ర్యతిః కౌండిన్యగోత్రజః, కిమర్థ మత్ర కాంతారే కో భవా న్వద సాంప్రతమ్. ౩౫. ఏవం బ్రువంత మాహేదం భూపాలః కరుణానిధిం, రాజాఽహం వంగదేశీయ స్సువీర ఇతి విశ్రుతః. ౩౬. రాజ్య మంతే చ దాయాదై ర్నిర్జితోఽస్మి

---

పుత్రుని వెంబడించెను. ఆ రాజును కూఁతు నమ్మిన ద్రవ్యముచే సంసారముపోషించుకొనుచుండెను. ౩౧. మఱల సువీర్యునిభార్య గర్భవతియై మఱొకకూఁతును గనెను. ఆనృపాలుఁడును రెండవది కూఁతురుగఁ బుట్టినతోడనే, దీని నెవరికేని నొసఁగి ఓలి గైకొనెదను. దాన నాకు విస్తారధనము సమకూరును. అని యిట్లు నృపాలుఁడు యోజించుచుండ, వానిపుణ్యవిశేషమున నొకయతి స్నానముకై నర్మదానదికడ కేతెంచి, యానదీతీరమునఁ బర్ణశాలయందు భార్యాసమేతుఁడయి యున్న రాజును గాంచెను. దయాసముద్రుఁడగు కౌండిన్యగోత్రజుఁడయిన యాయతి "ఓరాజా, నీ వేల యీయడవిని భార్యతోడ వసించెదవు? నీ వెవఁడవు? నాకెఱిఁగింపుము" అనవుడు 'నారాజు దయాళువగు మునీంద్రునితో నిట్లనియె. ఓమునీంద్రా, నేను వంగదేశమువాఁడ నగు

వనం గతః, న దారిద్ర్యసమం దుఃఖం న శోకః పుత్రమారణా
త్. ౩౭ నచ వ్యథానుగమ నే నవియోగః ప్రియాపహాత్, తస్మా
త్తే నైవ దుఃఖేన వనవాసం కృతం మయా. ౩౮. శాకమూల
ఫలాద్యై శ్చ కృతాహారోఽస్మి కాననే, కాంతారేఽస్మిన్
తతో జాతా పర్ణాగారే తు కన్యకా ౩౯. తాం ప్రాప్తయౌ
వనాం దృష్ట్వా కస్మై విప్రసుతాయ చ, యస్మా ద్భూరి ధనం
విప్ర గృహీతం యన్మయాఽనఘ. ౪౦. నివసామి సుఖం త్వ
స్మిన్ కి మన్య చ్ఛ్రోతు మిచ్ఛసి, ఇతి భూపవచః శ్రుత్వా
పున రాహ యతి స్తదా. ౪౧. మూఢవ త్కురు షే రాజన్
మహాపాతకసంచయం, కన్యాద్రవ్యేణ యో జీవే దసిపత్రం స
గచ్ఛతి. ౪౨. దేవాన్ ఋషీ న్పితౄ న్వాపి కన్యాద్రవ్యేణ

---

రాజును. నన్ను సువీరుఁ డందురు. నారాజ్యమును దాయాదులు నాచికొని న న్నడవులపాలు సేసిరి. లోకంబున లేమిడి కీడగు దుఃఖమును, పుత్రనాశమునకంటె మించిన వగపును, ప్రియావిరహమునకంటె మించిన వియోగమును లేదు కావున రాజ్యముపోయిన దుఃఖముచే నిట నదీతీరమున వనవాసము చేయుచు, శాకమూలఫలాదులతో జీవయాత్ర సలుపుచున్నాఁడను. ఈయడవియందు నాకొక కూఁతు రీపర్ణశాలయందు పుట్టినది. ఆకన్యకు యౌవనమురాఁగా, దానినొకమునిసుతునకొసఁగి, విస్తారమైనయోలిఁ గైకొని, యిప్పుడు సుఖముగ జీవించెద. ఇఁకను నేమి తాము నావలన వినఁగోరెదరని యడిగెను. ౪౦౫.

అని రాజుమాటలు విని యతి వెండియు నతనితో నిట్లనియె. ఓరాజా! మూఢునివలె నేల పాపపురాశి మూటఁగట్టెదవు? ఎవఁడు కన్యావిక్రయము వలని ద్రవ్యముతో జీవించునో, వాఁ డసిపత్ర మను నరకమును బొందును. ఎవఁడు కన్యవలని ధనముచే దేవర్షి పితరులను తనివి నొందింపఁ జూచునో,

తర్పయేత్, శాపం దాస్యతి తే సర్వే జన్మజన్మన్యపుత్రతామ్.
౪౩. యః కన్యాద్రవ్యకలుషాం గృహీత్వా వృత్తి మాశ్రయే
త్, సోఽశ్నియా త్సర్వపాపాని రౌరవం నరకం వ్రజేత్. ౪౪
సర్వేషా మేవ పాపానాం ప్రాయశ్చిత్తం విదు ర్బుధాః, కన్యా
విక్రయశీలస్య ప్రాయశ్చిత్తం న చోదితమ్. ౪౫. కార్తికే
శుక్లపక్షే తు ద్వితీయాం కన్యకాం తవ, కన్యాదానం కురుష్వ
త్వం సహిరణ్యోదకేన చ. ౪౬ విజ్ఞాయ తేజోయుక్తాయశుభ
శీలాయ ధర్మిణే, కన్యాదానం తు యః కుర్యా త్కార్తిక్యాం
చ శుభే దినే. ౪౭. గంగాదిసర్వతీర్థేషు స్నానదానేన యత్ఫ
లం, అశ్వమేధాదిభిర్యాగై రుక్తదక్షిణసంయుతైః. ౪౮.
యత్ఫలం జాయతే రాజ౯ తత్ఫలం సోఽపి గచ్ఛతి, ఇత్యేవం
గదితం శ్రుత్వా రాజరాజకులేశ్వర. ౪౯. యతిం ధర్మార్థ
తత్వజ్ఞం బాహుజః కృపణోఽబ్రవీత్, కుతో లోకః కుతో ధర్మః

---

వానికా దేవఋషిపితరులు జన్మజన్మమునను సంతానములేమిని నొసంగుదురు.
ఎవఁడు కన్యావిక్రయధనముచే మలినమైనవృత్తిని జీవింప నాశ్రయింపఁ
జూచునో, అతఁడు రౌరవాదిసకలపాపములను బొందును. ౪౪. లోకంబున
బుధులు సకలపాపములకుఁ బ్రాయశ్చిత్తంబులను నెఱుఁగుదురుగాని కన్యా
విక్రయశీలునికిఁ బ్రాయశ్చిత్త మెక్కడను విధింపఁబడ దయ్యెను. కార్తిక
శుక్లపక్షమున నీరెండవకూఁతును హిరణ్యజలపూర్వకముగా ప్రకాశవంతుఁ
డును, తేజస్సుగలవాఁడును, ధర్మశీలుఁడునైనబ్రాహ్మణునికిఁ దానముచేయుము.
కార్తికమాసమున శుభదినమునందు నెవఁడు కన్యకాదానంబు చేయునో
వానికి గంగాదిపుణ్యనదులందు స్నానముచేత నెంతపుణ్యము గలుగునో
పరిపూర్ణదక్షిణలుగల యశ్వమేధాదియాగము లొనరించుటచేత నెంత
పుణ్యముగలుగునో యంతపుణ్యము కన్యాదానమువలన గలుగును. ఇట్లు పలి
కిన యతినిగాంచి దీనుఁడగు నృపాలుఁ డిట్లనియె. ౪౯. ఓవిప్రుఁడా! లోక

కుతో దానం కుతః ఫలమ్. ౫౦. సుఖభోగై ర్వినా విప్ర దే
హేఽస్మిన్ సుఖకాంక్షిణి, పుత్రదారాదయ స్సర్వే వాసోఽలం
కరణాని చ. ౫౧ గృహక్షేత్రాణి సర్వాణి దేహాద్యా ధర్మ
సాధనం, ద్వితీయాం మే దుహితరం యో ద్రవ్యం భూరి
దాస్యతి. ౫౨. తస్య దాస్యే న సందేహో విప్ర గచ్ఛ యథా
సుఖం, తతో యయౌ నర్మదాయాం స్నానార్థం నృపపుంగ
వ. ౫౩. నృపస్యాస్యాగతే కాలే కాంతారే మరణం గతః,
ఆయయు ర్యమదూతా శ్చ పాశై రాబధ్య పాపినమ్. ౫౪.
యమానుగా దక్షిణాశాం తతో జగ్ము ర్యథాగతం, తత్ర
తం సమ్యగాలోక్య యమ స్తామ్రారుణేక్షణః. ౫౫. నర
కేషు విచిత్రేషు బబాధ రవినందనః, యథాఽసిపత్రే ఘోరే చ

---

మెక్కడిది? ధర్మమెక్కడిది? దానమెందుకు? దానఫలమెందుకు? ఓవిప్రా! సుఖములఁ గోరునట్టి యీదేహమునకు సుఖభోగములు లేకుండుటవలన నేమి యుపయోగము? పుత్రదారలు, వస్త్రభూషణములు, ఇండ్లు వాకిండ్లు, మాడి మాన్యములు దేహమునకు వలసిన ధర్మములకు సాధనములే కాని వేఱు కావు. కావున నాద్వితీయపుత్రికను గూడ విస్తారద్రవ్యము నొసఁగు వానికే యొసఁగెదను. ఓయతీ! నీవు నాకీవిషయము లుపదేశింప నక్కఱ లేదు. నీయిచ్చ చొప్పునఁ జనుము అని రాజు పలికెను. యతియు స్నానార్థమై నర్మదానదీతీరమునకుఁ బోయెను. ౫౩. తర్వాతఁ గొంతకాలమునకు రాజునకు మరణకాలము వచ్చి మృతి నొందెను. అంత యమదూతలు వచ్చి పాపియగు నీరాజును పెడరెక్కలు విఱిచికట్టి దక్షిణదిక్కునకు యమసన్నిధికిఁ గొనిపోయిరి. ౫౪. యముఁడును వానిని నిలువెల్ల నీక్షించి కన్నులెఱ్ఱనచేసి, వానిని, నరకబాధలలోఁ బెట్టెను. ఘోరమైన యసిపత్రమునందు పితరులతోఁ గూడఁ ద్రోసెను. ఆసువీరునివంశమువాఁడగు శ్రుత

పితృభి స్స హి పాతయేత్. ౫౬. సువీరస్యాన్వయే కశ్చి చ్ఛ్రుతకీర్తి ర్మహీపతిః, సర్వధర్మాంశ్చకారాసౌ తథా క్రతుశతాని చ. ౫౭. ప్రచకార స్వకం రాజ్యం ధర్మేణ మిథిలేశ్వర, పశ్చాత్స్వర్గం సమాసాద్య సేవ్యమాన స్సురేశ్వరైః. ౫౮. సువీరః కర్మశేషేణ పితృభి ర్నరకం గతః, తత్ర వ్యచింతయద్దుఃఖా ద్యాతనా హేతు మాత్మనః. ౫౯. పూర్వపుణ్యప్రభావేన యమం ప్రాహాతినిర్భయః, వాక్యం మే శృణు సర్వజ్ఞ ధర్మరాజ మహామతే. ౬౦. పాపలేశవిహీనస్య కిమియం దుర్గతి ర్మమ, సర్వధర్మా వృథా యాంతి ప్రోక్తాః పూర్వమహర్షిభిః. ౬౧. దివం విహాయ నరకాగమనం చ న సాంప్రతం, ఇతి శ్రుత్వా యమః ప్రాహ శ్రుతకీర్తిం మహామునిమ్. ౬౨. అస్తి కశ్చి ద్దురాచారో వంశజశ్చ తవాద్యవై, సోఽపి

---

కీర్తి యను మహీపాలుఁడు సకలధర్మములను నూఱుజన్నములను గావించెను. స్వరాజ్యమును నీతితోఁ బాలించెను. ఆవలస్వర్గము నొంది వేల్పులచేఁ గొల్వఁబడుచు నుండెను. ౫౮. సువీరునివంశస్థుఁ డగు శ్రుతకీర్తి తనకర్మశేషము చేతఁ బితరులతోడ నరకమును బొంది, యచ్చటఁ గష్టపడుచు నరక బాధలకుఁ గారణముఁ గూర్చి చింతించెను. తర్వాతఁ బూర్వపుణ్యమహిమ చేతఁ గడు భీతి లేనివాఁడై యమునితో నిట్లనెను. ఓసర్వజ్ఞా, మహాబుద్ధీ, ధర్మరాజా, పాప మించుకేనియుఁ లేని నా కేల యీనరకప్రాప్తి గలిగెను? తొల్లింటి మహర్షులు పల్కిన సకలధర్మములు వృథ యగుచున్నవి. నాకు స్వర్గమును బాసి, నరకంబున వచ్చుట యుక్తము గా దనెను. ఆమాటలు విని యముఁడు మహారాజగు శ్రుతకీర్తితో నిట్లనెను. ౬౩. ఓనృపాలా! మీవంశస్థులలో నొకఁ డగు దురాచారుఁడయినసువీరుఁ డనువాఁడు కన్యావిక్రయముచే దొరకిన ధనముచేఁ దనజీవితము గడపెను. ఆదురా

నామ్నా సువీరేతి కన్యా ద్రవ్యేణ జీవితః. ౬౩. తేన పాపేన పితరః పుణ్యలోకం గతా అపి, దివశ్చ్యుతా భవంతీహ దుష్టయోనిషు భూతలే. ౬౪. ద్వితీయా తనుజా తస్య వర్తతే మాతృసన్నిధౌ, పర్ణాగారే నృపశ్రేష్ఠ నర్మదాయా స్తటే వనే. ౬౫. మత్ప్రసాదా ద్ధ్రువం గచ్ఛ దేహేనానేన చానఘ, తత్ర తిష్ఠంతి మునయ స్తేషా మేత న్నివేదయ ౬౬. కన్యాం తాం శ్రుతశీలాయ కార్తికే మాసి భక్తితః, కన్యాదానం కురుష్వ త్వం సహిరణ్యోదకేన చ. ౬౭. సర్వాభరణసంపన్నాం యః కన్యాం కార్తికేఽనఘ, ప్రయచ్ఛతి. విధానేన సోఽపి లోకేశ్వరో భవేత్. ౬౮. యది కన్యా న జాయేత

---

చారముచే నాతనిపితరులు స్వర్గలోకమునొందియుం, నటనుండి యిటకుభ్రష్టులై భూతలంబున దుష్టయోనులందుఁ బుట్టుదురు. ౬౪. ఆతని రెండవకుమార్తె నర్మదాతీరంబున తల్లికడఁ బెరుగుచున్నది. నాయనుగ్రహమున నీదేహము తోనే భూలోకంబునకుఁ బొమ్ము. అచ్చట ననేకమహర్షు లున్నారు. వారి కీసంగతి నెఱిఁగింపుము. ఆకన్యను వేదాధ్యయనసంపన్నుఁడైన యొకబ్రాహ్మణునికి సాలంకృతకన్యాదానము చేయుము. ఎవఁడు సర్వభూషణాలంకృతయైన కన్యను కార్తికమాసమునఁ గన్యాదానము చేయునో, అతఁడు లోకంబులకెల్ల నధిపతి యగును. ఒకనికిఁ గన్యపుట్టదేని దానివిలువ యొసఁగవలెను. ఆవును ఎద్దును కన్యాదానముయొక్క విలువయందురు. ఆవును ఎద్దును గూడ దానముచేసినయెడల, కన్యాదానము చేసిన ఫలము గలుగును. నీవు బ్రాహ్మణులకుఁ గన్యాదానమూల్యమును యథావిధిగా నొసఁగుము. ఈ కన్యాదానముచేఁ బితరులెల్ల సంతసింతురు. శ్రుతకీర్తి యట్లే యని పలికి గృహమునకు వచ్చి నర్మదానదీతీరమున నున్న యారాజకుమార్తెను స్వర్ణభూషణాలంకృతను గావించి, కార్తికమాసమున యథావిధిగ బెండ్లిఁ జేయించెను. అపుణ్యప్రభావ

మూల్యం వా యః ప్రయచ్ఛతి, దాతు ర్గోమిథునం మూల్యం కన్యాదానం తదుచ్యతే. ౧౯. కన్యాదానఫలం తస్య భవిష్యతి న సంశయః, కురు త్వం ద్రాక్చ విప్రేభ్యః కన్యామూల్యం విధానతః. ౨౦. ప్రీణంతి పితర స్సర్వే ధర్మేణానేన సంతతం, శ్రుతకీర్తి స్తథే త్యుక్త్వా యమం గత్వా గృహం గతః. ౨౧. నర్మదాతీరసంస్థాం చ కన్యాం కనకభూషణాం, కన్యాదానం తు కార్తిక్యాం చకారాసౌ నృపోత్తమః. ౨౨. కార్తికే శుక్లపక్షే తు విధినేశ్వరతుష్టయే, తేనపుణ్యప్రభావేన సువీరో యమపాశతః ౨౩. విముక్తస్స్వర్గ మాసాద్య సుఖేన పరిమోదతే, తథైవ దశవిప్రేభ్యః కన్యామూల్యం దదావసౌ. ౨౪. ప్రయాంతి పితరస్సర్వే పుణ్యలోకం మహీపతే, పాపాని యాని చాగ్ర్యాణి విలయం యాంతి తత్క్షణాత్. ౨౫. తత స్స్వర్గ గతో రాజా శ్రుతకీర్తి ర్యథాగతం, య స్తస్మాత్కార్తికే మాసి కన్యాదానం కరిష్యతి. ౨౬. హత్యాదిపాతకై స్సర్వై ర్విముక్తో నాత్ర సంశయః, వాణ్యా వా సులభం యేఽపి వివా

---

మువలన యమపాశమునుండి విముక్తుఁడై స్వర్గమునొంది సంతోషముతో నుండెను. అట్లే శ్రుతకీర్తికన్యాదానమూల్యమును పదుగురు బ్రాహ్మణులకు నొసఁగెను. అతని పితరులందఱు తత్క్షణమే పుణ్యలోకము నొందిరి. అక్షణమే వారిపాపములెల్ల నశించెను. తర్వాత శ్రుతకీర్తి నృపాలుఁడు వచ్చిన దారింబట్టి స్వర్గలోకంబునొందెను. ౨౫.

కావున నెవఁడు కార్తికమాసమున కన్యాదానముచేయునో యతఁడు బ్రహ్మహత్యాది సకలపాపములనుండి విముక్తుఁ డగును. ఎవరు వివాహము నిమిత్తము వాక్సాహాయ్యము నైనను జేయుదురో, వారికిఁ గలుగు పుణ్యా

హార్థం నరేశ్వర. సహాయం యే ప్రకుర్వంతి తేషాం పుణ్య మనంతకం, యః కార్తిక్యా వ్రతే నిష్ఠో విధినా తత్సమాచ రేత్. ౨౮.స యాతి విష్ణుసాయుజ్యం సత్యం సత్యం మయోదితం, నాచరేద్యది వా మూఢో రౌరవం తు సమశ్నుతే. ౨౯.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
త్రయోదశోఽధ్యాయః.

---

# చతుర్దశోఽధ్యాయః.

వసిష్ఠః.—పౌర్ణమ్యాం కార్తికేమాసి వృషోత్సర్గం కరోతి యః, తస్య పాపాని నశ్యంతి జన్మాంతరకృతాని చ. ౧. యః కార్తికే వృషోత్సర్గం పౌర్ణమ్యాం పితృతుష్టయే, సంకుర్యా

---

మపారమైనది. ఎవఁడు కార్తిక వ్రతనిష్ఠగలవాఁడై యావ్రతమును దప్పక నెఱవేర్చునో, అతఁడు విష్ణుసాయుజ్యమును దప్పక పొందఁగలఁడు. అట్లు కార్తికవ్రతమును జక్కఁగా నాచరింపఁడేని రౌరవ మను నరకముఁ బొందును.

ఇది శ్రీ స్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి
పదుమూఁడవ యధ్యాయము.

---

## పదునాలుగవ యధ్యాయము.

వసిష్ఠమునీంద్రుఁడు జనకమహారాజుతో నిట్లనియె:—కార్తికమాసమున పున్నమనాఁ డెవఁడు వృషోత్సర్గమును జేయునో, అతనిజన్మాంతరకృతములైన పాపములు నశించును. ఎవఁడు కార్తికపౌర్ణమినాఁడు పితృదేవతల్లఁ

ద్విధినా రాజన్ తస్య పుణ్యఫలం శృణు. ౨. గయాశ్రాద్ధం కృతం తేన కోటివారం న సంశయః, పుణ్యదం మానుషే లోకే దుర్లభం కార్తికవ్రతమ్. 3. యః కో వాఽస్మత్కులే జాతః పౌర్ణమాస్యాం తు కార్తికే, ఉత్సృజేద్వృషభం నీలం తేన తృప్తా వయం త్వితి. ౪. కాంక్షంతి నృపశార్దూల పుణ్యలోకస్థితా అపి, పౌర్ణమ్యాం కార్తికే మాసి ఆఢ్యో వాఽప్యధమోఽపి వా. ౫. నోత్సృజేద్వృషభం లోభాత్స యాత్యంధం తమో యమాత్, పిండదానా ద్గయాశ్రాద్ధా త్ప్రిత్యబ్దాత్ ప్రతివత్సరం. ౬ పుణ్యతీర్థానుగమనా త్తర్పణా చ్చ మహాలయాత్, కార్తికే పౌర్ణమాస్యాం తు వృషోత్సర్గం

---

ప్రీతికై శాస్త్రవిధిచొప్పున వృషోత్సర్జనమును (ఎద్దు నచ్చు వేసి విడుచుట) జేయునో వానికిఁ గలుగు పుణ్యము నెఱిఁగించెదను వినుము. అతఁడు కోటి పర్యాయములు గయాశ్రాద్ధము చేసినంతఫలము గలుగును. మానవలోకంబున కార్తికవ్రతమువలన దుర్లభమైనదియు, పుణ్య మొసఁగునదియు నగునది వేఱొక్కటి లేదు. ఓరాజేంద్రా! పితృదేవతలు తాము పుణ్యలోకంబులందున్నప్పటికి, మనకులమునఁ బుట్టిన యెవఁ డేనిఁ గార్తికపౌర్ణమాసియందు నీలవర్ణముగల వృషభమునచ్చువేసి విడుచునేని, దాన మనము దృప్తినొందుదమని కోరుచుందురు. కార్తికమాసమున ధనికుఁడేని, దరిద్రుఁడేనిలోభముచే వృషోత్సర్జనము చేయఁడేని వాఁడు యమునియానతిం జేసి యంధతమస్సనెడి నరకమును బొందును. ౫౬. ఏటేటను బిండదానమువలనను, గయాశ్రాద్ధము వలనను, ప్రత్యాబ్దికశ్రాద్ధము వలనను, పుణ్యస్థలములకు యాత్ర సేయుటవలనను, అమావాస్యాదులయందుఁ దర్పణమువలనను, మహాలయశ్రాద్ధమువలనను నెంత పుణ్యము గలుగునో యంతకంటె నెక్కువగలది, కార్తికపౌర్ణమినాఁడు వృషోత్సర్గమువలనఁ గలుగును. అట్టివృషోత్సర్గమునకంటె మించిన యుత్తమ

వినా గతిః. ౭. గయాశ్రాద్ధం వృషోత్సర్గం సమ మాహుర్మనీషిణః, ప్రశస్త ఊర్జే పౌర్ణమాస్యాం వృషోత్సర్గ స్సుఖప్రదః. ౮. యః కుర్యా త్కార్తికే మాసి సర్వధర్మాధికం ఫలమ్, ఋణత్రయాద్విముచ్యేత కిమన్యైర్బహుభాషణైః. ౯. యో ధాత్రీఫలదానం తు పౌర్ణమాస్యాం చ సదక్షిణం, కురుతే నృపశార్దూల సార్వభౌమో భవేద్ధ్రువమ్. ౧౦. యః కుర్యాద్దీపదానం చ పౌర్ణమాస్యాం కార్తికేఽనఘ, సర్వపాపవినిర్ముక్తః తతో యాతి పరాం గతిమ్. ౧౧. కర్మణా మనసా వాచా పాపం య స్సమ్య గాచరేత్, తస్య పాపాని నశ్యంతి పౌర్ణమాస్యాం దీపదానతః ౧౨. లింగదానం పౌర్ణమాస్యాం కార్తికాస్యాం శివతుష్టయే, ఇహ సమ్యక్ఫలం ప్రాప్య సార్వభౌమో భవేద్ధ్రువమ్ ౧౩. పాపఘ్నం పుణ్యదం ప్రాహుర్లింగదానం

---

గతి లేదు. గయాశ్రాద్ధమును వృషోత్సర్జనమును (ఎద్దు నచ్చువేయుటయు) సమము లని పెద్ద లందురు. కార్తిక మాసమందలి పున్నమనాఁడు వృషోత్సర్జనము నొనర్చినవానికి సర్వధర్మములు చేయుటకంటె మించినఫలము గలుగును. వేయిమాటలేల? మఱి యితఁడు దేవర్షి పితౄఋణములనుండి విడుదలనొందును. మఱియుఁ గార్తిక పౌర్ణమినాఁడు ఎవఁడు దక్షిణాసమేతముగా నుసిరిక కాయలు దాన మొసఁగునో, ఓరాజేంద్రా! అతఁడు తప్పక సర్వభూమండలాధిపతి కాఁగలఁడు. కార్తికపూర్ణిమనాఁడు దీపదానంబు సేయువానికి సర్వపాపములు తొలఁగిపోవుటేకాక యతఁ డుత్తమగతినిబొందును. ౧౧. కార్తిక పౌర్ణమినాఁడు దీపదానమువలన త్రివిధములగు పాపము లెల్ల నశించును. కార్తికపౌర్ణిమనాఁడు పరమేశ్వరుని ప్రీతికై శివలింగదానము చేయువాఁ డైహికసుఖముల నెల్ల ననుభవించి యావల జన్మాంతరమున సార్వభౌముఁ డగును. కార్తికమాసమున లింగదానము మోక్షప్రద మని పెద్ద లందురు.

మనీషిణః, లింగదాన మనాదృత్య యః కుర్యాత్కార్తికవ్ర
తమ్ ౧౪. వజ్రలేపోభవేత్తస్య పాపరాశిర్న సంశయః, అనం
తఫలదం ప్రోక్తం దుర్లభం కార్తికవ్రతమ్ ౧౫.పరాన్నంపితృ
శేషంచ నిషిద్ధస్య చ రక్షణం,శ్రాద్ధాన్నం తిలదానం చ కార్తి
కేపంచ వర్జయేత్. ౧౬. గణాన్నం వృషలస్యాన్నం దేవలాన్న
మసంస్కృతం, వ్రాత్యాన్నం విధవాన్నం చ కార్తికేష ద్వివర్జ
యేత్. ౧౭. అమాయాం పౌర్ణమాస్యాం చ ప్రత్యబ్దే భాను
వాసరే, సోమసూర్యోపరాగే చ ఊర్జే న నిశి భోజనం. ౧౮.
ఏకాదశ్యామహోరాత్రం వ్యతీపాతే చ వైధృతౌ, నిషిద్ధదివసే
రాజన్ గృహీ యః కార్తికవ్రతీ. ౧౯. విష్ణోర్దినస్య య

---

అట్టిశివలింగదానము సేయక కార్తికవ్రతము నెవ్వఁ డనుష్ఠించునో వాని పాపము లెల్ల వజ్రపుపూత పూసినట్లు కఠిన మగును. దీనికి సందియము లేదు. కార్తికవ్రతము దుర్లభ మనియు, విస్తారఫల మొసఁగునది యనియుఁ జెప్పఁబడినది. ౧౫,౬. పొరుగిండ్లలో భుజించుట, పితృశేషమును భుజించుట, నిషిద్ధమైనదాని రక్షించుట, శ్రాద్ధమందు నిమంత్రితుఁడయి భుజించుట, తిలలు గైకొనుట వీనినైదింటిని కార్తికవ్రతము చేయుటయందు వదలవలయును. మఱియు సంఘాన్నమును, శూద్రులయన్నమును, పూజారులయిండ్లయందలి యన్నమును, దేవపూజాదులులేని యన్నమును, ఉపనయనాదిసంస్కారములేని వాని యన్నమును, విధవ వండినయన్నమును కార్తికమాసమున విడువవలయును. కార్తికమాసమున అమావాస్యా పూర్ణిమలయందును, ప్రత్యాబ్దిక శ్రాద్ధముననను, ఆదివారమునను, సూర్యచంద్రగ్రహణ కాలములందును రాత్రిభోజనము చేయరాదు. ఏకాదశినాఁడు రేయింబగల్లును, నిషిద్ధదినములందును వ్యతీపాత వైధృతి యోగములయందును, ఏకాదశికి ముందటి

త్నే న పూర్వోత్తరదినద్వయే, మాసచక్రవ్రతాధీనో నకుర్యా
న్నిశి భోజనం. ౨౦. నిషిద్ధదివసే ప్రోక్తం ఛాయానక్తం మ
హర్షిభిః, నక్తవ్రతఫలం తేన న నక్తం నిశి భోజనమ్. ౨౧.
సర్వపుణ్యప్రదే రాజన్ కార్తికే మాసి యః పుమాన్, నిషిద్ధ
దివసే చాన్నం భోజనం కురుతే యది. ౨౨. తస్య పాపస్య
విస్తారం కథం తే ప్రబ్రవీ మ్యహం, తస్మా ద్విచార్య యత్నేన
కార్తికవ్రత మాచరేత్. ౨౩. తైలాభ్యంగం దివాస్వాపం
తథావై కాంస్యభోజనం, హఠాన్నిద్రాంగృహేస్నానం నిషి
ద్ధే నిశి భోజనమ్. ౨౪. వేదశాస్త్రవినిందాం చ కార్తికే సప్త
వర్జయేత్, ఉష్ణోదకేన కర్తవ్యం స్నానం యత్రైవ కార్తికే.

---

వెనుకటిదినములయందును (అనఁగా దశమీద్వాదశులయందును) కార్తిక
వ్రతము చేయుగృహస్థుఁడు మాసవ్రతము చేయువాఁడును రాత్రికాలమున
భుజింపరాదు. భోజననిషేధము సేసినదినములందు ఛాయానక్తము(=సూర్యా
స్తమయమునకు ముందే భోజనము) మహర్షులచే విధింపఁబడినది. దానిచేనక్త
వ్రతఫలంబు గలుగును. కాన నక్తమును (రాత్రిభోజనము) సేయఁదగదు.
౨౧. నృపాలా, సర్వపుణ్యముల నొసఁగు కార్తికవ్రతము నాచరించునప్పుడు
ఎవఁడు నిషిద్ధదివసమునందు భోజనము చేయునో, వానికిఁ గలుగుపాపా
తిశయ మింత యని నే నెట్లు చెప్పఁగలను? కావున నివి యెల్ల విచారించి,
యత్నముతోఁ గార్తికవ్రతమును జేయవలయును. 'కార్తికమాసంబున తైల
ముతోఁ దలంటుకొనుట, పగటిపూట నిద్ర, కంచుపళ్లెరమున భుజించుట,
నిర్బంధపూర్వక నిద్ర, ఇంటిలో స్నానము చేయుట, రాత్రిభుజించుట వేద
శాస్త్రనింద వీనిని వదలవలయును. ౨౪. కార్తికమున నుష్ణోదకములో స్నానము
చేయరాదు. దేహపటుత్వము గలిగియుండి యెవఁడేని యుష్ణోదకముతో

౨౫. స్నానం త త్సురయా ప్రోక్తం నిశ్చితం బ్రహ్మణా పురా, పటు ర్భూత్వా గృహే స్నానం యః కుర్యా ద్దుష్టవారిణా. ౨౬. నదీస్నానం తు కర్తవ్యం తులాసంస్థే దివాకరే, కార్తికే మాసి రాజేంద్ర ఉత్తమం తం ప్రచక్షతే. ౨౭ తటాకకూపకుల్యానాం జలే వా స్నాన మాచరేత్, వినా గంగాం వినా గోదాం వినా తద్వ త్సరిద్వరామ్. ౨౮. తటాకకూపకుల్యానాం సుగంగా మభివాదయేత్, సంప్రాప్య కార్తికంమాసం స్నానం యో న సమాచరేత్. ౨౯. స గచ్ఛే న్నరకం ఘోరం చండాలీం యోని మాప్నుయాత్, గంగాదిసర్వనద్యశ్చ స్మృత్వా స్నానం సమాచరేత్. ౩౦. తతోఽభివాదనం కుర్యాత్సూర్యమండలగం హరిం, కృత్వా విష్ణుకథాం దివ్యాం విప్రైస్సార్థం గృహం ప్రజేత్. ౩౧. దినాంతే సర్వకర్మాణి

---

స్నానము చేసెనా, వాఁడు సురతో(=కల్లుతో) స్నానము చేసినంత పాపము నొందును. ౨౫.

కార్తికమాసంబున సూర్యుఁడు తులారాశియందుండఁగా నదీస్నానము చేయవలయును. అది యుత్తమమని పెద్దలు చెప్పుదురు. కోనేర్లు, బావులు, కాలువలు వీనినీటిలోనైనను స్నానము చేయవలయును. గంగా, గోదావరీ, కావేరీనదులు. లేనిచోట చెఱువులు, కోనేర్లు, కాలువలువీనినీటిని గంగాది పుణ్యనదులనుగా భావించి యందు స్నానమాచరింపవలయును. కార్తికమాసమున నద్యాదులందు స్నాన మొనరింపనివాఁడు రౌరవాదిఘోర నరకములను బొంది చండాలయోనియందుఁ బుట్టును. కావున గంగానది మున్నగుపుణ్యనదులు లేనిచోట నానదులను స్మరించియైనను స్నానము చేయవలయును. ౩౦. అట్లు స్నాన మొనర్చి సూర్యమండలమధ్యమున నున్న విష్ణువును నమస్కరించి దివ్యవిష్ణుకథలను జెప్పుకొని బ్రాహ్మణులతోడ నింటికి రావ

సమాప్య విధినా నృప, పాదౌ ప్రక్షాళ్య చాచమ్య పూజా స్థానం ప్రవేశయేత్. ౩౨. పూజయే దీశ్వరం తత్ర షోడశై రుపచారకైః, పీఠస్థం పూజయే చ్ఛంభుం కల్పోక్తవిధినాఽనఘ. ౩౩. పంచామృతవిధానేన ఫలతోయైః కుశోదకైః, స్నాపయే త్పుణ్యసూక్తైశ్చ భక్త్యా గౌరీపతిం ప్రభుమ్. ౩౪. తతశ్చావాహయే ద్దేవం శంకరం పరమేశ్వరం, వృషధ్వజాయ స్నానం చ పాద్యం గౌరీప్రియాయ చ. ౩౫. అర్ఘ్యం లోకేశ్వరాయేతి రుద్రాయాచమనీయకం, స్నానం గంగాధరాయేతి వస్త్ర మాకాశాంబరాయ చ ౩౬ జగన్నాథాయోపవీతం గంధం కపాలధారిణే, అక్షతా నీశ్వరాయేతి పుష్పం పూర్ణగుణాత్మనే. ౩౭. ధూమ్రాక్షాయేతి వై ధూపం తేజోరూపా

---

లయును. తర్వాత సాయంకాలమున సంధ్యావందనాదులగు ననుష్ఠానములను విధిప్రకారము ముగించి, పాదములు గడిగికొని యాచమన మొనర్చి పూజా గృహముచేరి, యచ్చట నీశ్వరుని కల్పోక్తప్రకారమున షోడశోపచార పూజలుగావింపవలయును. మొదట నీశ్వరునినావాహనముచేసి, యాసనార్ఘ్య పాద్యాచమనీయముల నొసంగి, పంచామృతములతోను, ఫలరసములతోను, దర్భోదకములతోను నమకచమకాదిసూక్తపూర్వకముగ స్నానము చేయింపవలయును. మొదట 'శంకరాయావాహనం' అని శంకరునావాహనము చేసి 'పరమేశ్వరాయాసనం' అని యాసనము నొసఁగి, 'గౌరీప్రియాయ పాద్యం' అనిపాద్యమును, 'లోకేశ్వరాయార్ఘ్యం' అని యర్ఘ్యమును, 'రుద్రాయాచమనీయమ్' అని యాచనీయమునునొసఁగి, 'గంగాధరాయస్నానమ్' అనిస్నానము చేయించి, 'ఆకాశాంబరాయవస్త్రమ్' అని వస్త్రమును,' జగన్నాథాయఉపవీతమ్' అని యజ్ఞోపవీతమును, 'కపాలధారిణే గంధాన్' అని గంధమును, 'ఈశ్వరాయాక్షతాన్' అని యక్షతలను, "పూర్ణగుణాత్మనే పుష్పం" అని పుష్పములను, "ధూమ్రాక్షాయ ధూపం" అని ధూపమును, "తేజోరూపాయదీపం"

య దీపకమ్, లోకరక్షాయ నైవేద్యం తాంబూలం లోకసా
క్షిణే. ౩౭. ప్రదక్షిణం భవా యేతి నమస్కారం కపాలినే,
ఏతై ర్నో నామభి ర్భక్త్యా పూజయే ద్గిరిజాపతిమ్. ౩౮. శం
భో ర్నామసహస్రేణ మాస మేకం నిరంతరం, పూజాంతే చా
ర్పయే దర్ఘ్యం మాసనక్తవ్రతే నృప. ౪౦. పార్వతీకాంత దే
వేశ పద్మజార్చ్యాంఘ్రిపంకజ, అర్ఘ్యం గృహాణ దైత్యారే
దత్తం చేద ముమాపతే. ౪౧. అర్చయే చ్ఛంకరం భక్త్యా
య స్స ధన్యో న సంశయః, తథా విత్తానుసారేణ దీపమాలా
ర్పణం నృప. ౪౨. దత్వా దానం తు విప్రేభ్యో విత్తశాఠ్యం
న కారయేత్, ఏవం విప్రవరై స్సార్ధం నక్తం యః కార్తికవ్రతీ.

---

అని దీపమును, "లోకరక్షాయ నైవేద్యం" అని నైవేద్యమును, "లోకసాక్షిణే తాంబూలం" అని తాంబూలమును, భవాయ ప్రదక్షిణం" అని ప్రదక్షిణమును, "కపాలినే నమస్కారః" అని నమస్కారమును, ఇవ్విధంబున భక్తితో నీశునిఁ బార్వతీపతిని నర్చింపవలయును. కార్తికమాసమంతయు శివసహస్రనామపూజ సేయవలయును. మాసనక్తవ్రతమునందుఁ బూజయైనతర్వాత "శ్లో. పార్వతీకాంత దేవేశ పద్మజార్చ్యాంఘ్రిపంకజ, అర్ఘ్యం గృహాణ దైత్యారే దత్తం చేదముమాపతే" అని యర్ఘ్యము నొసఁగవలయును. ఎవఁ డీవిధంబున నీశ్వరుని కార్తికమాస మంతయు నర్చించునో, యాతఁడు పుణ్యముల నెల్ల సంపాదించినవాఁడు. దీనికి సంశయము లేదు. మఱియు ప్రత్యహమును సాయంకాలమున నీశ్వరసన్నిధానంబున దీపమాలలను నుంచవలయును. ద్రవ్యలోభము నెంచక, యథాశక్తిగ బ్రాహ్మణులకు దక్షిణతాంబూలముల నొసఁగవలయును. ౪౫. ఇవ్విధంబునఁ గార్తికవ్రతము నెవ్వఁడు

౭౩. కురుతే నృపశార్దూల తస్య పుణ్యఫలం శృణు, అగ్నిష్టోమ
సహస్రాణి వాజపేయశతాని చ. ౭౪. అశ్వమేధసహస్రాణాం
ఫలం ప్రాప్నో త్యసంశయః, మాసనక్తం చ యః కుర్యా ది
త్యేవం విధినాఽనఘ ౭౫. పాపమూలోద్ఘాటనం చ త మా
హు ర్నారదాదయః, మాసనక్తం మహత్పుణ్యం సర్వపాప
విభేదనమ్. ౭౬. సర్వపుణ్యప్రదం నృణాం కార్తికే నాత్రసంశ
యః, యః కార్తికే చతుర్దశ్యాం పితౄ నుద్దిశ్య భక్తితః. ౭౭.
బ్రాహ్మణం భోజయే దేకం ప్రీణంతి పితరోఽఖిలాః, యః కా
ర్తికే సితే పక్షే చతుర్దశ్యాం నరేశ్వరః. ౭౮. ఔరసః పితృ
భక్తో యః తిలైస్సంతర్పయే జ్జలే, ప్రీణంతి పితర స్సర్వే పితృ
లోకం గతా అపి. ౭౯. యః కుర్యా త్ఫలదానం తు చతుర్ద

---

భక్తితో నాచరించి, నక్తవ్రతము నవలంబించునో, ఓనృపాలేంద్రా, యతనికిఁ గలుగు పుణ్యఫలమును వినుము. ఆనక్తవ్రతము నాచరించినవాఁడు వేలకొలఁది యశ్వమేధయాగములను వేలకొలఁది యగ్నిష్టోమములను వేలకొలఁది వాజపేయములను జేసినంత ఫలము నొందును. దీనికి సందియము లేదు. ఈప్రకారముగా నెవఁడు కార్తికమాసం బంతయుం నక్తవ్రతమాచరించునో అతని సకలపాపములు మొదలంట నశించు నని నారదాదిమహర్షులు పలికియున్నారు. మాసవ్రతము మానవులకు సకలపాపములఁబోఁగొట్టి సకలమహాపుణ్యముల నొసఁగునది. దీనికి సందియము లేదు. ఎవఁడు కార్తిక చతుర్దశినాఁడు పితృదేవతల నుద్దేశించి, భక్తితో బ్రాహ్మణుని నొక్కనినేని భోజనంబునిడునో వానిపితరులెల్లఁ దనివి నొందుదురు. ఓనృపాలా! కార్తిక శుద్ధ చతుర్దశినాఁడు పితృభక్తిగలపుత్రుఁడు పితరులనుద్దేశించి, తిలములతో దర్పణ మొనర్చెనేని పితృలోకముననున్న వానిపితరు లందరు తనివి నొందుదురు.మఱియునాచతుర్దశి

శ్యాం తు కార్తికే, న తస్య సంతతే ర్హాని ర్జాయతే నాత్ర సంశయః. ౫౦. యః కుర్యా త్తిలదానం తు చతుర్దశ్యాం తు కార్తికే, ఉపోష్య శంకరం పూజ్య స కైలాసేశ్వరో భవేత్ ౫౧. సర్వపాపప్రశమనం పుణ్యదం కార్తికవ్రతం, యః కుర్యా త్సోఽపి పాపేభ్యో విముక్తోఽమృత మశ్నుతే. ౫౨. ఇదం పవిత్రం పరమం అధ్యాయం యః శృణో త్యతః, ప్రాయశ్చిత్తం పరం ప్రాహుః పాపానాం నాత్ర సంశయః ౫౩. న కరో తీహ కార్తిక్యాం వ్రతం యో మనుజాధమః, సర్వయోనిం సమాసాద్య శతవారం తథాఽనఘ, పశ్చా జ్జంబుకయోనౌ తు ద్విశతం జన్మకుత్సితమ్. ౫౪. త్రిశతం చ వరాహే తు శ్వానయోనౌ చతుశ్శతం, తథాపంచశతం జన్మ మార్జాలేషు పునఃపునః. ౫౫. షట్ఛతం త్వాఖుయోనౌ తు సంజాత స్థిస్తవాక్ భవేత్, ప్రా

నాఁడెవ్వఁడేని ఫలదానంబు సేసిన ఆతనిసంతతి యెన్నటికిని విచ్ఛేదమునొందదు. ఈవిషయమున సందియ మేదియులేదు. ఎవఁడేని కార్తికచతుర్దశినాఁడుపవాసము చేసి శంకరు నారాధించి తిలదానము చేసినయెడల, వాఁడు సాక్షాత్కైలాసపతియే యగును. సకలపాపములను బోఁగొట్టునది, పుణ్యము నొసఁగునది యగు కార్తికవ్రతము నెవఁ డాచరించునో, అతఁడు పాపములన్నింటి నుండి తొలఁగి మోక్షము నొందును. పరమపవిత్రమగు ఈయధ్యాయమును విన్నవానికిఁ బాపము లెల్ల నిస్సంశయముగా నశించును. ఏమనుజాధముఁడు కార్తికవ్రతము నాచరింపఁడో వాఁడు నూఱుజన్మములు అన్నినీచయోనుల యందుఁ బుట్టి యావల రెండువందల నక్క జన్మంబులను, మూడువందల వరాహజన్మములను, నాలుగువందల కుక్కజన్మములను, ఐదువందల పిల్లిజన్మములను, ఆఱువందల యెలుకజన్మములను బుట్టును. ప్రారబ్ధపుణ్యఫలమును జెప్పెద నాలకింపుము. కార్తికవ్రత మాచరించువానికి బదునైదు జన్మములు ముందే

రబ్ధపుణ్యం తే వక్ష్యే సాంప్రతం శృణు సాదరమ్. ౫౬. మనుష్యస్య
పురా పంచ దశజన్మని దూరతః, కార్తికవ్రతశీలస్య జాయ
తే దర్శనం శుభమ్. ౫౭. తేన పుణ్యప్రభావేన ఆత్మార్థం వర్తి
సంగ్రహాః, జ్వాలావర్తిస్తదైకేన సంయోగ స్సమజాయత.
౫౮. ద్వాదశ్యాం కార్తికే మాసి ఉచ్చై రుజ్జ్వాలయేత్తదా,
అస్మిన్ దేవగృహే విష్ణోః అగ్రతః పుణ్యయోగతః. ౫౯.
అంజసా తు తనుం హిత్వా తతో దివ్యవపు ర్భవేత్, ఇతీదం
కథితం సమ్య క్పూర్వజన్మని చేష్టితమ్. ౬౦. అశక్తః కార్తికే
మాసి ద్వాదశ్యాం యో ముదాన్వితః, స గచ్ఛే ద్వైష్ణవం
ధామ పరదీపప్రబోధనాత్. ౬౧. ఏవం మునే ర్వచశ్శ్రు
త్వా పరిక్రమ్య ప్రణమ్య చ, ఆజ్ఞాపితో యయౌ శీఘ్రం న
దీం పాపప్రణాశినీమ్. ౬౨ త్రయోదశ్యాం చతుర్దశ్యాం పౌ
ర్ణమాస్యాం దినత్రయే, స్నాత్వా తత్ర సరస్వత్యాం కార్తికే
మాసి భూపతే. ౬౩. తత్ర తేనైవ పుణ్యేన జ్ఞానసిద్ధి మవాప్య

---

ఆ పుణ్యప్రభావముచేఁ దన నిమిత్తము వత్తులను జేర్చుకొనును. మఱుజన్మమున జ్వాలావర్తుల సంయోగము కలుగును. కార్తికద్వాదశినాఁ డీతనిపుణ్యగేహమున విష్ణువుమ్రోల గొప్పజ్వాలగలుగును. అంత నతఁడు జన్మాంతమున దేహముఁబాసి దివ్యశరీరధారియై విష్ణులోకము నొందును. ఇదియే పూర్వజన్మములందలి వ్యాపారమని చెప్పితిని. కార్తికమాసమంతయు వ్రతము ననుష్ఠింపఁజాలనివాఁడు ద్వాదశినాఁ డేని వ్రతము నాచరించు నేని, అతఁడుత్తమదీపమును వెలిఁగించుటవలన విష్ణులోకము నొందును. అని యిట్లొక మునీంద్రుఁడు పలుకఁగా వినుచున్న యొకఁడు మునికిఁ బ్రదక్షిణనమస్కారములు గావించి, పాపములఁ బోకార్చు సరస్వతీనదికిఁ బోయి, కార్తికమాసమున త్రయోదశీ చతుర్దశీ పౌర్ణిమలందు, (మూఁడు దినములందును)

చ, ప్రతివర్షం చరా రాసౌ ధర్మ్యం కార్తికసంభవమ్.
౬౮. తేన పుణ్యప్రభావేన విష్ణుసాయుజ్య మాప్నుయాత్.
తస్మా ద్యః కార్తికేమాసి సితేపక్షే నరేశ్వర.౬౯. ద్వాదశ్యాం
యే ప్రకుర్వంతి స్నానదానాదితర్పణం, దీపమాలార్పణం
పూజాం యః కుర్యా త్స హరిప్రియః. ౭౦. సర్వపాపవినిర్ము
క్తః పశ్చా న్నిర్వాణ మృచ్ఛతి.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
చతుర్దశోఽధ్యాయః.

---

# పంచదశోఽధ్యాయః.

వసిష్ఠః.—రాజన్ కార్తికమాహాత్మ్యం పవిత్రం పాప

---

నట స్నానము నాచరించి యాపుణ్యముచేతనే జ్ఞానము నొంది, యేటేటను కార్తిక వ్రతము నాచరించి యాపుణ్యప్రభావముచేత విష్ణుసాయుజ్యము నొందెను. కావున నృపాలా! విష్ణుభక్తుఁడగు నెవఁడు కార్తికమాసమున శుక్లపక్షద్వాదశినాఁడు స్నాన దాన తర్పణములను దీపమాలార్పణమును గావించునో, అట్టివాఁడు సకలపాపములనుండి విముక్తుఁడై వైకుంఠము నొందును. అని వసిష్ఠమునీంద్రుఁడు జనకనృపాలునితోఁ జెప్పెను.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి
పదునాలుగవ యధ్యాయము.

---

## పదునైదవ యధ్యాయము.

వసిష్ఠమునీంద్రుఁడు జనకనృపాలునితో రెండవయు నిట్లనియె:—ఓ నృపాలా! పవిత్రమైనది, సర్వపాపములఁ బోఁగొట్టునది యగు కార్తికమాస

నాశనం, సర్వపుణ్యప్రదం భూయో వక్ష్యామి శృణు భక్తి
తః. ౧. కార్తికే విష్ణువేఽగ్రే తు యః కుర్యాన్నర్తనం నరః,
పాపాని వినిహంత్యాశు స విష్ణోరాలయే వసేత్. ౨. దీపమా
లార్పణం విష్ణోః ద్వాదశ్యాం కార్తికస్య చ, యః కుర్యాత్సోఽపి
వైకుంఠం ప్రాప్య తత్ర ప్రమోదతే. ౩. కార్తిక్యాం చ సితేపక్షే
సాయాహ్నే కేశవార్చనం, యః కరిష్యతి రాజేంద్ర స హి స్వర్గా
ధిపో భవేత్. ౪. యః కుర్యాన్నిత్యయాత్రాం చ కార్తికే
విష్ణుమందిరే, పదేపదేఽశ్వమేధస్య ఫలం ప్రాప్నోత్యసంశయః.
౫. విష్ణోరాయతనం ప్రాప్య విష్ణుం యశ్చావలోకయేత్,
స వైకుంఠపురం గత్వా విష్ణుసాలోక్యమేష్యతి. ౬. కా
ర్తిక్యాం విష్ణుభవనం యో న గచ్ఛేన్నరాధమః, స గచ్ఛే
ద్రౌరవం ఘోరం కాలసూత్రం భయంకరమ్. ౭. కార్తిక్యాం

---

మాహాత్మ్యము సెప్పెద. భక్తితో నాలింపుము. నృపాలా! కార్తికమాసం
బున విష్ణువుమ్రోల నెవ్వఁడు నృత్యంబు సేయునో, అతఁడు సకలపాపనిర్ముక్తుఁ
డయి వైకుంఠము నొందును. ౨. కార్తికద్వాదశినాఁడు ఎవఁడు దీపమాలలను
విష్ణువుమ్రోల వెలిఁగించునో, యతఁడు వైకుంఠము నొంది యానందము
నొందును. ౩. కార్తికశుక్లపక్షమున సాయంకాలమున విష్ణువు నెవఁడర్చించునో
యతఁడు స్వర్గాధిపుఁడగు నింద్రుఁడే యగును. ౪. కార్తికమాసమున నెవఁడు
విష్ణుదేవళమునకు నిత్యయాత్ర చేయునో, అతఁడొక్కొక్కయడుగునకు నశ్వ
మేధయాగఫలము నొందును. కార్తికమాసంబున విష్ణ్వాలయమున కేగి, యెవఁడు
విష్ణుదర్శనము చేయునో, యాతఁడు వైకుంఠము నొంది, విష్ణుసాలోక్యము
నొందును. కార్తికమాసంబున దేవాలయమున కేగి స్వామిదర్శనము చేయని
మానవాధముఁడు కాలసూత్ర మనెడి భయంకరమయిన రౌరవనరక
మును దప్పక పొందును. కార్తికశుద్ధద్వాదశి హరిబోధిని యనఁబడును. ఆ

చ సితే పక్షే ద్వాదశీ హరిబోధినీ, తస్యాం య ద్య త్కృతం
కర్మ అక్షయం జాయతే నృణామ్. ౮. భక్త్యా యః కార్తికే
మాసి అర్చయే దచ్యుతం నరః, గంధపుష్పాక్షతై స్సమ్య
గ్ధూపదీపై ర్మనోహరైః. ౯. భక్ష్యాద్యాజ్యై శ్చ నైవేద్యైః
ద్వాదశ్యాం కార్తికస్య చ, యః కరోతి మహీపాల ద్విజై
స్సార్థ మతంద్రితః. ౧౦. తస్య పుణ్యస్య విస్తారం న జానామి
కథంచన, ద్వాదశ్యాం కార్తికే మాసి విష్ణో ర్వా శంకరస్య
వా. ౧౧. యః కుర్యా ద్దీపలక్షం తు యథా విత్తానుసారతః,
సర్వపాపవినిర్ముక్తో విమాన మధిరుహ్య చ. ౧౨. సంస్తూయ
మాన స్త్రిదశైః విష్ణులోకం స గచ్ఛతి, దీపార్పణే హ్యశ
క్తశ్చేత్ మాస మేకం నిరంతరమ్. ౧౩. దినత్రయేషు వా
కార్యం కార్తికే రాజసత్తమ, ద్వాదశ్యాం పౌర్ణమాస్యాం
చ చతుర్దశ్యాం మహామతే. ౧౪. యో దీప మర్పయే ద్భక్త్యా

---

దినమున భగవంతుఁడు నిద్ర మేల్కొనును. ఆదినమునఁ జేయునట్టి పుణ్యకార్యములెల్ల నక్షయములగును. కార్తికమాసమున నేమానవుఁడు విష్ణుమూర్తిని గంధపుష్పాక్షతలతోను, మనోహరములగు ధూపదీపనైవేద్యతాంబూలాదులతోను బ్రాహ్మణపురస్కృతుఁడై యేమఱుపాటులేక పూజించునో, అతఁడుండునట్టి పుణ్యాతిశయ మింతయని వచింప నాతరముకాదు. ఏమానవుఁడు తన ద్రవ్యానుసారముగా లక్షవర్తులను విష్ణువుమ్రోలఁ గాని, శంకరుని మ్రోలఁగాని వెలిఁగించునో, అతఁడు సకలపాపములనుండి విడువఁబడి విమాన మెక్కి వేల్పులచేఁ గొనియాడఁబడుచు విష్ణులోకంబు నొందును. ౧౨-౧౪. నెలయంతయు దీపమాలలు వెలిఁగింప శక్తిలేనివాఁడు కార్తికమాసమున ద్వాదశీచతుర్దశీపూర్ణిమలయందైనను దీపముల వెలిఁగింపవలయును.

రాజ న్గోదోహనావధి, తత స్తేనైవ పుణ్యేన పూతో భవతి నిశ్చితమ్ ౧౭. కార్తిక్యా మథవారాజ న్పరదీపప్రబోధనం, భక్త్యా యః కురుతే విష్ణో స్సోఽపి పాపా ద్విముచ్యతే. ౧౮. నశ్యమానం తు యో దీపం కార్తికే యత్ప్రబోధనం, దారుణా న్యాని పాపాని తస్య నశ్యంతి తత్ క్షణాత్. ౧౯. అత్రేతిహాసం వక్ష్యామి పుణ్యదం కల్మషాపహం, పురా సరస్వతీతీరే రమ్యద్రుమలతాయుతే. ౧౮. విష్ణో ర్జీర్ణాలయం తత్ర ఆసీ దాకల్పకావధి, ఆజగామ యతిః కశ్చిత్ స్నానార్థం కార్తికే శుభే. ౧౯. తత్ర స్నాత్వా చ తత్తీరే విష్ణో రాయతనం యయౌ, స నామ్నా కర్మనిష్ఠేతి సర్వభూతదయాపరః. ౨౦. తత్రైకాంతస్థలే యోగే తపః కర్తుం మనో దధే,

ఎవఁడు సాయంకాలమున పాలు పిండునంతకాలము విష్ణ్వాలయమున భక్తితో దీపముల వెలిఁగించునో, అతఁ డాపుణ్యముచేతనే నిశ్చితముగా పరిశుద్ధుఁ డగును. అట్లుకాక, యెవఁడు విష్ణువునాలయమున నొరులు వెలిఁగించిన దీపంబులను తైలముపోసి వత్తులు వేసి, యాఱిపోకుండఁ జేయునో, యాతఁడు పాపవినిర్ముక్తుఁడగును. ఎవఁడు దేవాలయంబున నాఱిపోవనున్న దీపము నాఱిపోనీయక చమురుపోసి యెగసన్రోయునో, యాతనియొక్క సకలపాపములు తత్క్షణమే నశించును. ౧౯. ఈవిషయమందు పావనంబును, పాపనాశకము నగు నొక యితిహాసంబును జెప్పెదను ఆలింపుము. తొల్లి మనోహరములగు వృక్షలతాగుల్మములతో నిండిన సరస్వతీనదీతీరమునఁ బాడుపడిన యొకదేవాలయము చాలకాలమునుండి యుండెను. అచ్చటికిఁ గర్మనిష్ఠుఁ డనుపేరు గల సకలభూతదయాపరుఁడగు యోగి కార్తికమాసమున స్నానము నిమిత్తము వచ్చెను. అట్లు వచ్చి స్నానమునాచరించి యేకాంతస్థలమునఁ దపంబు సేయ మనంబునఁ దలఁపోసెను. అంతట నాయోగి విష్ణ్వాల

సమ్యక్సంమార్జ్య యోగీశః విష్ణో రాయతనం తదా. ౨౧.
తతో విదూరం గ్రామం తు గత్వా తైలం సమానయత్,
దీపపాత్రం తథావర్తిం స కుర్యా ద్ధరిమందిరే. ౨౨.
దీపద్వాదశకం రాజ న్నర్పయే ద్భక్తితోఽనఘం, సమాధిస్థో
బభూ వాసౌ ముని స్తత్ర మహామతిః. ౨౩. తేనేత్థం క్రియ
మాణే తు కార్తికే మాసి భూమిప, కార్తిక్యాం చ సితే
పక్షే సాయాహ్నే ద్వాదశీదినే. ౨౪. ఆగత్య విచచారాఖు
ఆత్మపోషణలంపటః, విష్ణుం ప్రదక్షిణీకృత్య శనైర్దీపా న్స
మాగమత్. ౨౫. రిక్తపాత్రం సమాలోక్య కేవలం వర్తిసం
యుతం, తత స్తత్రైక పాత్రస్థం వర్తిం సజ్వలితం నృప. ౨౬.
దృష్ట్వా చ తత్తథా చాన్యపాత్రస్థం పృథివీపతే, వర్తిముజ్జ్వ
లితాం దృష్ట్వా చఖా దాఖు ర్గృహే ర్గృహే. ౨౭. సజ్వాలా ప్ర
థమావర్తి ర్ద్వితీయేన నియోజితా, జ్వాలాఘాతే కృతే శీఘ్ర

---

యమునఁ జక్కఁగా సమ్మార్జన గావించి, దాపున నున్న యొకగ్రామ
మున కేగి తైలము దెచ్చెను. అతఁడు దీపపుఁ బ్రమిదను వత్తులు
సంపాదించి పండ్రెండు దీపములను వెలిఁగించి భక్తితో విష్ణున కర్పించి
యచట నొకవైపునఁ గూర్చుండి తపంబు సేయుచుండెను. అతఁ
డీప్రకారము చేసి సమాధియందుండఁగా నచటి కొక యెలుక కార్తిక
శుద్ధద్వాదశిసాయంకాలమున నేగుదెంచి విష్ణువునకుఁ బ్రదక్షిణంబు గావించి,
మెల్లమెల్ల నాదీపంబులఁ జూడసాగి యొకప్రమిదెయందు తైలము
లేక వత్తిమాత్రముండుటఁ గాంచి యచ్చటనే చమురుతోఁగూడ నుండు
చున్న మఱొకప్రమిదను గాంచి, తైలముండునట్టి పాత్రమున నావత్తిని
దెచ్చి చేర్చెను. అట్లు, చేర్చి యచ్చట నాహారము భుజించి యామాలయమున
నే కాలము దీర్ఘంగా మృతినొంది పూర్వపుణ్యప్రభావమునం జేసి దివ్యరూ

ముజ్జ్వలా చ నరాధిప. ౨౮. తజ్జ్వాలయోష్ణ నైవేద్యం న శశాక వ్యసర్జయత్. ౨౯. వర్తిః ప్రజ్వలితస్తత్ర విష్ణోరగ్రే తు కార్తికే, తత్ర కాలే సమాయాతే మూషకస్తు హరేర్గృహే. ౩౦. తస్మిన్నేవ దినే రాత్రౌ పూర్వపుణ్యప్రభావతః, మమార మూషకస్తత్ర దివ్యరూపో బభూవ హ. ౩౧. యతిః పశ్చాత్సమాధిస్థ ఉన్మీలితదృశోఽభవత్, ఉద్భూతపురుషం యోగీ విచరంతమదృశ్యత. ౩౨. కో భవానితి పప్రచ్ఛ కస్మాదత్రాగతం త్వయా, ఇత్థం మునేర్వచశ్శ్రుత్వా వ్యాజహార పునర్వచః. ౩౩. మూషకోఽహం మునిశ్రేష్ఠ నిత్యం తృణకణాశనః, వివరాంతే చిరంకాలమస్మిన్ దేవాలయేఽనఘ. ౩౪. మూషకస్య మమేదానీం ముక్తిరాసీత్సుదుర్లభా, న జానే కేన పుణ్యేన సర్వం త్వం వేత్సి తత్త్వతః ౩౫. కోఽహం పురా కిం చరితం దుష్కృతం పూర్వజన్మని, దుర్యోనిః కేన దోషేణ మయా ప్రాప్త మిహాధునా. ౩౬. వక్తుమర్హసి తత్సర్వం సర్వజ్ఞస్త్వం మహామునే, దాసోఽస్మి తవ శిష్యో

---

పుఁడగు పుణ్యపురుషుఁడాయెను. ౩౧. యతియు సమాధినుండి లేచి, కన్నులు దెఱచి యెదుట నిలిచిన దివ్యపురుషునిఁ గాంచెను. అట్లు చూచి యతి యాతనిని "నీ వెవఁడవు? ఎందులకిచ్చటి కేతెంచితివి" యని యడిగెను. అంత నాతఁడు మునీంద్రునిమాట విని యిట్లనియె. మునీంద్రా! నేను మూషికమును. తడవులంబట్టి యీ దేవాలయమున నొకకలుఁగులో నుంటిని. మూషికత్వము పోయి నా కీ దివ్యదేహము గలిగెను. తొల్లి నేనెవఁడను? ఏపుణ్యముచే నాకీమూషికదేహము పోయి యీదివ్యశరీరము గలిగెనో నాకుఁ దెలియదు. నేను తొల్లిటిజన్మమున నేమి పాపము చేసితినో యెఱుఁగను. ఓ మహాత్మా, యది యెల్ల నీ వెఱుఁగుదువు, నీకు నేనుదాసుఁడ నైతిని. శిష్యుఁడ

ఽస్మి కృపాపాత్రోఽస్మి మానద ౩౭. జ్ఞానచక్షుర్విచార్యాఽథ విస్మితేనాంతరాత్మనా, ఏవం వదంతముద్భూతపురుషం పునరబ్రవీత్. ౩౮. ఋషిః— బ్రాహ్మణ స్త్వం పురా కశ్చిత్ జైమినేర్గోత్రసంభవః, బాహ్లీక స్త్వం హి విఖ్యాతః కుటుంబభరణాతురః. ౩౯. స్నానసంధ్యాపరిత్యక్తో నిత్యం బ్రాహ్మణనిందకః, నిత్యం కృషిపరః క్రూరో ధనార్థీ జ్ఞానవర్జితః. ౪౦. దేవపూజాపరిత్యక్తో నిత్యం శ్రాద్ధాన్నజీవనః, అహోరాత్రం తథా భుక్తం నిషిద్ధదివసేఽనిశమ్ ౪౧. పిశాచేభ్యశ్చ కాకేభ్యో భుక్తమన్నం త్వయా పురా, వేదశాస్త్రోదితో మార్గః తత్పురా నిందిత స్త్వయా. ౪౨. స్నానసంధ్యాపరాణాం చ తపస్స్వార్గవర్తినాం, వినిందితం విశేషేణ త్వయా హాస్యపురస్సరమ్. ౪౩. రూపవత్యాశ్చ కాంతాయాస్సహాయార్థమహర్నిశం, శూద్రీం

నైతిని. మీదయకుఁ బాత్రుఁడ నైతిని అని యిట్లు దివ్యపురుషుఁ డడుగఁగా యతి జ్ఞానదృష్టిచే నంతయు నెఱిఁగి యాశ్చర్యభరితమైనమనముతోఁ గూడి యాతనితో నిట్లనియె. ఓరీ! నీవు పూర్వజన్మమున జైమినిగోత్రసంభవుఁడగు బ్రాహ్మణుఁడవు. నీవు బాహ్లీకదేశమునందుఁ బుట్టినవాఁడవు. నీవు కుటుంబపోషణమం దాసక్తుఁడవై స్నానసంధ్యాద్యనుష్ఠానములను వీడి, బ్రాహ్మణులను దూషించుచు, ఎల్లప్పుడు సేద్యము చేయుచుఁ గ్రూరుఁడవై, ధనార్జనమునం దాసక్తి గలవాఁడవై జ్ఞానము లేక దేవపూజ సలుపక విడువక శ్రాద్ధాన్నముఁ గుడుచుచు నిషిద్ధదినములందు సైతము రేయింబవళ్లు భుజింపుచు, పిశాచములకు, కాకులకు వేసిన బలిని గూడ భుజించితివి. వేదశాస్త్రవిహితమార్గములను సైతము నిందించితివి. స్నానసంధ్యాదులం దాసక్తి గలవారిని, తపస్సమాధియం దుండువారిని జూచి, నీవు పరిహాసములు చేసితివి. అంతియకాక, రూపరి యగు కాంతకై గృహకృత్యములు నెఱవేర్ప

త్వం గృహకృత్యేషు నియోజ్య చ నిరాత్మనా. ౨౨. సదా సంభాషణస్పర్శహాస్యపోషణసంయుతః, శూద్రదాస్యాః ప్రదాయాన్నమపత్యేభ్యస్తథైవ హి. ౨౩. విక్రీత్వా కన్యకాం కస్మై పాదజేభ్యః ప్రయత్నతః, దధిక్షీరం తథా తక్రం త్వయా క్రీతం తథా ఘృతమ్. ౨౪. ఇత్థం త్వయా ధనం భూరి సంచితం పూర్వజన్మని, తద్ద్రవ్యం భువి నిక్షిప్య మృతోఽసి మరణాగమే. ౨౫. కర్మణా తేన నరకమనుభూయ పునర్భువి, జాతస్తత్కారణాదాఖుర్వసన్ త్వం విష్ణుమందిరే. ౨౬. దేవద్రవ్యం ముదా త్వం హి అదన్ సర్వార్థనిందకః, దినే దినే తు దీపస్థతైలహారీ తు పాపధీః. ౨౭. తథాఽపి రాత్రౌ కార్తిక్యాం పర

---

నొక దానిని నియమించి, యెల్లపుడు దానితో ముచ్చటలు, కౌఁగిలింతలు, హాస్యములు, పోషణము మున్నగునవి యానుచు, శూద్రపనికత్తెకును, దాని బిడ్డలకును నన్నము పెట్టుచుఁ గన్యకను శూద్రులలో నొకనికి విక్రయించి, శూద్రులకడనుండి పాలు, పెరుగు, మజ్జిగ, నెయ్యి కొంటివి. ఇత్తెఱంగున నీవు పూర్వజన్మమున విస్తారధనంబును సంపాదించి, యాధనమును నేలఁ బాతి, మరణ మొందితివి. ఆకర్మమునంజేసి నరక మనుభవించి, మఱల భూలోకంబున నెలుకవై జన్మించి విష్ణ్వాలయమున వసించి దేవద్రవ్యమును సంతసంబుతోఁ దినుచు సకలవస్తువులఁ జెఱచి ప్రతిదినమున దుష్టబుద్ధివై పాత్రలోనితైలము నపహరించితివి. అయినను కార్తిక మాసపురాత్రియందు నొరులు పెట్టినదీపము చల్లారకుండునట్లు చేసితివి. కావున నీవు మూషికరూపంబు వదలి దివ్యరూపుఁడవయితివి. ఇఁకమీఁద నీవు భక్తియుక్తుఁడవై వైకుంఠమున శాశ్వతముగా నుండఁగలవు. అని యతి దివ్యరూపుఁడయిన

దీపప్రబోధనం, కృతం తేనైవ పుణ్యేన దివ్యరూపో బభూవ హ. ౫౦. ఇతఃపరం భక్తియుక్తో వైకుంఠే వసతే ధ్రువమ్.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే, పంచదశోఽధ్యాయః.

---

## షోడశోఽధ్యాయః.

వసిష్ఠః—అవ్రతేన నయేద్యస్తు మాసం దామోదర ప్రియం, సగచ్ఛేన్నరకం ఘోరం పునరావృత్తివర్జితమ్. ౧. తాంబూలదానం కార్తిక్యాం మాసమేకం నిరంతరం, యః కుర్యాద్రాజశార్దూల స చ సామ్రాజ్యమశ్నుతే. ౨. ప్రతిపద్దిన మారభ్య కార్తికస్య నరేశ్వర, ఏకైకేన తు యద్దీపం యః కుర్యా

---

మహాపురుషునికి బోధించెను. ఇట్లని వసిష్ఠమునీంద్రుఁడు జనకమహారాజునకు బోధించెను.

ఇది శ్రీస్కాందపురాణంబునందలి కార్తికమాహాత్మ్యమునఁ బదునైదవ యధ్యాయము.

---

### పదునాఱవయధ్యాయము.

వసిష్ఠమునీంద్రుఁడు జనకమహారాజుతో వెండియు నిట్లనియె:—

ఏమానవుఁడు విష్ణువునకుఁ బ్రియమైన కార్తికమాసమును నెట్టివ్రతంబులు లేక కడపునో, వాఁడు పునర్జన్మములేని ఘోరనరకమును బొందును. ఓరాజేంద్రా, కార్తికమాస మంతయు నెవఁడు తాంబూలదానము చేయునో, అతఁడు సామ్రాజ్యపదవి నొందును. కార్తికమాసమునఁ బ్రతిపత్తు మొదలుకొని ఒక్కొక్కదీపంబును విష్ణువునకై యుంచుచునేని, అతనిపాపము లెల్లఁ

ద్విష్ణువేఽర్పణమ్. ౩. తస్య పాపాని నశ్యంతి స గచ్ఛే ద్విష్ణు
మందిరం, కార్తిక్యాం భాను ముద్దిశ్య పౌర్ణమాస్యాం స్నాన
తత్పరః ౪. సంతానకాంక్షీ రాజేంద్ర స్నానం దానం సమా
చరేత్, నారికేళఫలం దానం విష్ణో రగ్రే తు కార్తికే. ౫. సద
క్షిణం సతాంబూలం యః కుర్యా ద్రాజసత్తమ, న తస్య సం
తతే ర్హాని ర్న రోగో న చ దుర్మతిః. ౬. విష్ణో ర్దేవాలయాగ్రే
తు కార్తిక్యాం పౌర్ణమీదినే, య స్స్తంభదీపం కురుతే స వై
కుంఠపతి ర్భవేత్. ౭. విష్ణోరగ్రే తు కార్తిక్యాం స్తంభదీపార్ప
ణం నరః, తస్య పుణ్యస్య విస్తారం మయా వక్తుం న శక్యతే.౮.
కార్తికే మాసి పౌర్ణమాస్యాం స్తంభదీపావలోకనం, తస్య పా
పాని నశ్యంతి తమో దినకరోదయే. ౯. శాలిప్రీహితిలోపేతం
స్తంభదీపం ప్రచక్షతే, స్తంభదీపవిహీనో యః కార్తికే మాసి

---

దొలఁగును. అతఁడు విష్ణులోకంబు చేరును. కార్తికమాసంబున నాదివారము
నాఁడు సూర్యునుద్దేశించి స్నానమాచరించు నేని, సంతానకాంక్షతో స్నాన
దానములు చేయునేని, వానిమనోరథం బీడేరఁగలదు. కార్తికమాసం
బున విష్ణువుమ్రోల దక్షిణతాంబూలములతోఁ గూడ నారికేళ ఫలమును
(టెంకాయను) దానముచేయునేని, వానిసంతతి యెప్పటికిఁ దరుగదు.
రోగములు రావు. చెడుబుద్ధులు పట్టుపడవు. కార్తికపౌర్ణమినాఁడు
ఎవఁడు విష్ణుదేవాలయముమ్రోల స్తంభముపై దీపము నుంచునో, వానికిఁ
గలుగుపుణ్య మింత యని చెప్ప నలవి కాదు. వాఁడు సాక్షాద్వైకుం
ఠాధిపతియే యగును. ౭-౮. ఎవఁడు కార్తికమాసమున స్తంభదీపము
నవలోకనంబు చేయునో, వాని పాపములు సూర్యోదయమందుఁ
జీకటివోలెఁ దొలఁగిపోవును. శాలిధాన్యము తిలలలోఁ గూడినదియే
స్తంభదీప మని చెప్పఁబడును. స్తంభదీపము నెవఁడు కార్తిక మాసంబున

భూమిప. ౧౦. నరకాన్న నివర్తంతే నాత్ర కార్యా విచారణా, శిలామయం వా దారుం వా స్తంభం కృత్వా హరేః పురః. ౧౧. సంస్థాప్య స్తంభదీపం తు యః కుర్యాత్స హరిప్రియః, వక్ష్యామ్యత్ర పురావృత్తం తత్సమాసేన తే శృణు. ౧౨. మతంగస్యాశ్రమే పుణ్యే నానాద్రుమలతాయుతే, విష్ణో రాయతనం తస్మిన్ ఆసీత్తత్పరితో వనమ్. ౧౩. మునయస్తు సమాజగ్ముః కార్తికవ్రతకోవిదాః, సపర్యాం కర్తుమౌత్సుక్యాత్తత్ర విష్ణోర్గృహే హరిమ్. ౧౪. షోడశైరుపచారైశ్చ దినేషు త్రిదశేషు చ, పూజాం చక్రుర్విష్ణుగేహే కార్తికే కమలాపతేః.౧౫. నిర్మముర్దీపమాలాం చ ద్వారిద్వారి హరేః పురః, అత్యంత భక్తిసంపన్నాః విష్ణుభక్త్యా శుచివ్రతాః. ౧౬. తేషు కశ్చిన్మునిస్తత్ర ప్రాహేదం పృథివీపతే, శృణుధ్వమృషయస్సర్వే

---

నుంచఁడో వానిపితరులు నరకమునుండి మరలరు. దీనికి సందియము లేదు. రాతి స్తంభముగాని, కొయ్యస్తంభము గాని దేవాలయమున విష్ణువుమ్రోల నిలిపి, అందు స్తంభదీపము నుంచునో, అతఁడు విష్ణువునకుఁ బ్రియుఁడు. ఈవిషయమై యొక యితిహాసము గలదు. దానిం జెప్పెద నాలకింపుము.

నానావిధవృక్షషండసమలంకృతమయిన మతంగాశ్రమమునం దొక విష్ణ్వాలయమొకటి గలదు. కార్తిక వ్రతము నెఱింగిన మునులందఱు విష్ణ్వాలయంబున విష్ణువునకుఁ బూజలొనర్చుటకై యచటికేగుదెంచిరి. అట్లువచ్చి యామునులందఱు దేవాలయంబున కమలాపతి యగు విష్ణువునకు షోడశోపచారపూజలు సలిపిరి. మిగులభక్తితోఁ గూడిన యాశుచివ్రతు లగు మునులందఱు విష్ణ్వాలయమున నొక్కొక్కద్వారమునను దీపమాలల నర్పించిరి. నృపాలా! వారిలో నొక్కమునీంద్రుఁడు తక్కినమునులం గాంచి యిట్లనియె.

కార్తికే తు శివాగ్రతః. ౧౭. స్తంభదీపం తు యః కుర్యాత్స
గచ్ఛేద్వైష్ణవం పదం, స్తంభదీపం కరిష్యామో వయం విష్ణు
పదే శివమ్. ౧౮. దినేఽస్మిన్కార్తికే మాసి పౌర్ణమాస్యాం
విశేషతః,సాయాహ్నే వాసుదేవస్య స్తంభదీపో హరేః ప్రియః.
౧౯. ప్రకృష్టఫలదం ప్రోక్తం స్తంభదీపం తు కార్తికే, విష్ణో
ర్దేవాలయేఽగ్రే చ స్తంభం యః కారయిష్యతి. ౨౦. పౌర్ణ
మాస్యాం కార్తికే మాసి తస్మిన్ దీపో హరేః ప్రియః, తస్య
పాపాని నశ్యంతి పశ్చాద్విష్ణుపదం వ్రజేత్. ౨౧ ఇత్యా
కర్ణ్య మునేస్సర్వే తథేత్యుక్త్వా ముదాన్వితాః, స్తంభదీపా
ర్పణం కర్తు ముద్యోగం చక్రిరేఽనఘ. ౨౨. విష్ణోర్నికే
తనస్యాగ్రే వనే తస్మిన్నరేశ్వర, అకుర్వన్నవిదూరే తు విష్ణో
రాయతనాగ్రతః. ౨౩. సాధు శాఖావిహీనం తే స్థాణుం తత్ర

---

ఓమునులారా! మీరందఱు వినుఁడు. కార్తికమాసంబున శివునిమ్రోల నెవఁడు స్తంభదీపము నుంచునో యతఁడు వైకుంఠము నొందును. మనమందఱము గూడి విష్ణునిమ్రోల స్తంభదీపమును నుంచుదము. కార్తికమాసమున పౌర్ణమి సాయంకాలమున విష్ణువునకు స్తంభదీపము నుంచుట విష్ణునికి మిక్కిలి ప్రీతికరమైనది.

విష్ణుదేవాలయంబున నెవఁడు స్తంభదీపము నుంచునో అతఁడు హరికిఁ బ్రియుండు. ఆదీపమునుంచినవాని పాపములెల్లఁ దొలఁగిపోఁగా నతఁడు విష్ణుపదంబునొందును. అని ముని చెప్పిన పలుకు లెల్లరు విని యాదేవళమునందు స్తంభముపై దీపంబు నుంపఁ బ్రయత్నించిరి. ౨౨. ఓనరేశ్వరా! యావనంబున విష్ణువు నాలయంబుమ్రోలఁ గడుదాపుననే కొమ్మలు లేని యొక మోడును నాటిరి. కార్తికవ్రతము నెఱింగిన యామును లందఱు నుత్సాహభరితులై విష్ణువును ధ్యానించుచు శాలిధాన్యము, తిలలతోఁగూడినదై, నేతిపాత్రతోఁ

మహీపతే, తస్మిన్ హర్షాన్వితాస్సర్వే కార్తికవ్రతకోవిదాః. ౨౪. విష్ణుధ్యానం ప్రకుర్వంతః స్తంభదీపం సమర్పయన్, శాలి వ్రీహిగణోపేతం ఘృతపాత్రసమన్వితమ్. ౨౫. ప్రసన్నహృదయాస్సర్వే స్తంభదీపం సమర్పయన్, పునర్దేవాలయం ప్రాప్తాః రాజన్విష్ణుకథేచ్ఛవః. ౨౬. కథాయాం కథ్యమానాయాం తదా దేవాలయాద్బహిః, అభూచ్చటచటాశబ్దస్సర్వభూతభయంకరః. ౨౭. సశాంతదీపశ్శతథా బిభిదే శుష్కపాదపః, స ఇత్థం స్థూలదారూర్ధ్వం హ్యమూలాగ్రం మహీపతే. ౨౮. పశ్యతామేవ భూతానాం పపాత ధరణీతలే, వినిర్యయౌ తత స్తస్మాత్పురుషః పూర్వదేహధృత్. ౨౯. అథ జగ్ముర్మునిగణాః కథాం హిత్వా హరేర్గృహాత్, బభూవుర్విస్మితాస్సర్వే హాహాకారరవాన్వితాః. ౩౦. తస్మాదుద్భూతపురుషం దృష్ట్వా వాక్యమథాబ్రువన్, కో భవాన్ కేన దోషేణ స్థాణురుద్భూతాత్వా

---

గూడిన దీపము నా స్తంభముపై నుంచిరి. ౨౫. మఱల వా రందఱు విష్ణుకథల వినఁగోరి, దేవాలయములోపలఁ గథ చెప్పుచుండఁగా వారు లోనికిఁ జనిరి. అప్పుడు దేవాలయము వెలుపట సకలజంతువులకు దిగులు పుట్టించు చటచట యను నొకభీకరధ్వని గలిగెను. అప్పు డా స్తంభముపై నుంచిన దీపమాఱిపోయి యాయెండుచెట్టు ముక్కలుముక్కలయ్యెను. అచ్చటివారందఱు చూచుచుండఁగానే యా మోడు పటాలున క్రిందఁబడెను. ఆ మోడునుండి యొకపురుషుఁడు ముందటిదేహముతో కనుపడెను. అక్కడ విష్ణుకథలు వినుచున్న మునిసమూహమంతయుం వెలుపటికి వచ్చి యచ్చెరువంది హాహా యని చప్పుడు చేయుచు నతనితో నిట్లనిరి. ఓరీ! నీవెవఁడవు? నీ వేదోషమున నిట్లయితివి! బాగుచేయక వాస్తవము తెలియఁగింపుము అనిరి. ఓన్రుపాలా!

చిరం వనే ౩౧. తద్వదస్వ యథాన్యాయం నాత్ర కార్యం విలం
బితం, ఇతి తేషాం వచ శ్శ్రుత్వా జాతహర్షాన్వితో నృప. ౩౨
ననామ దండవద్భూమౌ కృతాంజలిపుటోఽబ్రవీత్,విప్రోఽహం
విప్రశార్దూలా విత్తపో రాజ్యపాలకః. ౩౩.కోశ రాజ్యాశ్వమా
తంగరథపాదాదిసంయుతః, సమస్తభూతిసంపన్నో నిర్దయోదుష్ట
మానసః ౩౪.నాధీతం వేదశాస్త్రం చ న శ్రుతా హరిసత్కథా,
న చ తీర్థానుగమనం న దానం చాణుమాత్రకమ్. ౩౫.న సత్క
ర్మ కృతం విప్రా మయా దుర్బుద్ధినా పురా, ఉపవిష్టోఽస్మ్యహం
నిత్యం ఉన్నతాసనవిష్టరే. ౩౬. వేదాఢ్యాః పుణ్యపురుషాః
సదాచారా దయాళవః, సదాశ్రయరతాశ్శుద్ధాః మత్సమీపే
నిరంతరమ్. ౩౭. నీచాసనే చోపవిష్టా మత్ప్రసాదార్థకాంక్షిణః,

---

యతఁడు వారిమాటలను విని సంతోషముతోఁ గూడి మేన గగుర్పాటొదవ వారికి సాష్టాంగముగ నమస్కరించి వారితో నిట్లనెను.

ఓబ్రాహ్మణోత్తములారా! నేను బ్రాహ్మణుఁడను. నేను ద్రవ్యముఁ గాపాడుచు,రాజ్యమును సంరక్షించుచు రథగజతురగపదాతిబలంబుతోఁ గూడి సకలైశ్వర్యసంపన్నుఁడనై దయమాలి, చెడుతలంపు గలిగి యుంటిని. నేను వేదాధ్యయనము సేయనైతిని. హరికథ విన్నవాఁడను గాను. తీర్థయాత్రలు నెఱుఁగను. ఇంచుకేనియుం దానము చేసి యెఱుఁగను. ఓవిప్రపుంగవులారా, మోసమునందే తలంపు గలవాఁడనై, యించుకంత యేని సత్కార్యము చేయనైతిని. ఊరక యున్నతాసనంబుపైఁ గూర్చుండి కాలముపుచ్చితిని. వేదాధ్యయనపరులును, పుణ్యాత్ములును, సదాచారసంపన్నులును, దయగలవారును, సదాశ్రయమునం దాసక్తులును, నిష్కపటులును నైన బ్రాహ్మణోత్తములు నాకడ కేగుదెంచి, నాదయఁగోరి నీచాసనములందుఁ గూర్చుండువారు. నేను వారి కెదురుగాఁ గాళ్లు చాఁచుకొని కూర్చుండువాఁడను.

తేషా మభిముఖో పాదౌ ప్రసార్యైవ సముత్సుకః. ౩౮. ప్రత్యుత్థానాభివాదౌ చ న తేభ్యశ్చ కృతౌ మయా, న దత్తం పుణ్యకాలేషు తేషాం దానమనుత్తమమ్. ౩౯. ఆచరేద్యది మే దానందానం ద్రవ్యవివర్జితం, శ్రుతిశీలసమాపన్నాన్విహాసన్నిందితాఽస్మి తాః. ౪౦. దాస్యామీత్యనృతం వచ్మి న తేభ్యో దీయతే క్వచిత్, నిత్యం విప్రవరేభ్యశ్చ ద్రవ్యం తత్కార్యసిద్ధయే. ౪౧. గృహీత్వైవ తతః కార్యం విధేయానతథా మయా, ఏవం దినాన్యతీతాని మయా దుర్బుద్ధినా పురా. ౪౨. తేన కర్మవిపాకేన సర్వకర్మవిభేదినా, తతః కాలే మృతస్సోఽహం నరకే భుక్తయాతనః ౪౩. ద్విపంచాశత్సహస్రాణి జన్మాని శ్వానయోనిషు, జన్మాసీ దథ కాకానాం అయుతం జన్మవై పునః. ౪౪. సరటేత్వయుతం జన్మ విష్ఠాక్రిమిజనిస్తథా, కోటివారంభూరుహత్వం స్థాణుత్వం చ తథాఽనఘ. ౪౫. ఇత్థం పాపగతస్యాపిముక్తిరాసీ

పెద్దలు వచ్చినప్పుడు వారికెదురొక్కని వారిని సత్కరించినవాఁడను గాను. సంక్రాంతి మొదలగుపుణ్యకాలములందుఁగూడ వారికి దానమునిచ్చినవాఁడఁగాను. వారు నాకు ద్రవ్యములేనిదానము నేదియైనఁ జేసిరేని వేదము, ఆచారము గలిగిన వారిని నేను పరిహసించువాఁడను. వారికి నేను దాన మిచ్చెదనందును. కాని యిచ్చినవాఁడను కాను. వారికేదియైన నావలనఁ గార్యము గావలసినచో, నేను ద్రవ్యముఁ గైకొనియే వారిపనులు చక్కఁ బెట్టితిని. ఇత్తెఱంగున దుర్బుద్ధితో దినంబులెల్లఁ గడపి యాకర్మవిపాకముచే మృతుండనై నరకమున బాధ లనుభవించి యావల లెక్కలేని జన్మలు కుక్కగను, అట్లే పెనవేలు జన్మములుఁ గాకిగను పుట్టి, పెక్కువేలు జన్మలు క్రిమికీటములుగ జన్మించి యావల వృక్షములుగను, మోదులుగను పుట్టితిని. ౪౫.

త్సుదుర్లభా, ముక్తేస్తు కారణం నాహం వేద్మి భూతదయాప
రాః. ౪౬. దర్శనా ద్భవతా మద్య జాతిస్మరణకారణం, యుష్మాక
మిత్థం కథితం పాపం మే పూర్వజన్మని. ౪౭. ఇత్యుక్త్వాఽఽ
సీత్తత స్తూష్ణీ ముద్భూతపురుషో నృప, శ్రుత్వైవం మునయ
స్తత్ర ప్రోచుస్సర్వే పృథక్పృథక్. ౪౮. సత్యం కార్తికమా
సస్య ఫలం ప్రత్యక్షముక్తిదం, కాష్ఠపాషాణవార్క్షాదే ర్ముక్తి
రాయా త్సుదుర్లభా. ౪౯. తత్రాఽపి పౌర్ణమీ పుణ్యా సర్వ
పాపప్రణాశనీ, సాధుసాధు తథా తస్యాం స్తంభదీపం సుఖప్ర
దమ్. ౫౦. పౌర్ణమ్యాం కార్తికే మాసి విష్ణో ర్దేవాలయాగ్ర
తః, పరైర్నియోజితా ద్దీపాత్స్వాయం శుష్కతరూఽరి. ౫౧.
స్థాణుర్వా కార్తికే మాసి విష్ణో ర్దీపమవాహయేత్, తేన త
త్పాపహానిస్స్యాత్ విష్ణునా చ కృపాళునా. ౫౨. ఏవం వివద

ఇట్లు పాపముల నందినను నా కిపుడు కడు దుర్లభమైన ముక్తి కలిగినది. భూతదయ గల యోభూసురోత్తములారా, నాముక్తికిఁ గారణ మెఱుఁగను. తమదర్శనమువలన జాతిస్మరణము గలిగినది. నేను పూర్వజన్మములందుఁ జేసిన పాపముల నెఱింగించితిరనిచెప్పి యాయుద్భూతపురుషుఁ డూరకుండెను. మును లీ పలుకులు విని, వెవ్వేఱుగ నతనితో నిట్లనిరి. ఓద్విజేంద్రా! కార్తిక మాసఫలము ప్రత్యక్ష ముక్తి నొసఁగును. కాష్ఠములకు, రాళ్లకు, కొయ్యలకు, మోడులకుఁగూడ సులువుగా ముక్తిదొఱకును. అందును కార్తికపౌర్ణమి సర్వ పాపములఁ బోఁగొట్టునది. ఆకార్తికపౌర్ణమినాఁడు స్తంభదీపము మోక్ష ప్రదము. ఆనాఁడు విష్ణుదేవాలయమున్మ్రోల స్తంభదీపము ఎండుచెట్టుపై నొరులచే నుంపఁబడినందున నామోడునకు ముక్తి కలిగినది. స్థాణువైనను కార్తిక మాసమున విష్ణుప్రీతికై స్తంభదీపమును మోయవలయును. దానంజేసిదయాళుండగు విష్ణువువలన వాని పాపములెల్ల నశించును. నృపాలా! ఇట్లుమునులందఱు.

మానానాం వచశ్శ్రుత్వా పున ర్నృప, స తూవాచ పునశ్చా
య ముద్ఘాతపురుషోఽనఘః. ౫౩. ముక్తిస్తు దుర్లభతరా కేన
మే జాయతేఽధికా, కేన వా కర్మబద్ధ స్స్యాత్కేన వాపి వి
ముచ్యతే. ౫౪. కేన దేహేంద్రియాణి తాని తాని చ దే
హినాం, జ్ఞానం కథం భవే త్పుంసాం దివ్యనిర్వాణసాధనమ్
౫౫. పదర్థ మేత త్సకలం మునయో జ్ఞానకోవిదాః, ఇత్యేవ
ముదితా స్తేన తేఽపి చాంగీరసం మునిమ్. ౫౬. ఆజ్ఞాపయా
మాసు రతః సర్వజ్ఞస్స మునిస్తదా, ముని స్తా నవలోక్యాథ
తమాహాంగీరసో మునిః. ౫౭.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
షోడశోఽధ్యాయః.

---

మాటలాడుచుండ, వారిపలుకులు విని యాపురుషుఁ డిట్లనియె. ఓ మునీంద్రు లారా, కడుదుర్లభమైనముక్తి నాకేకారణమునఁ గలిగెను? దేహికి నేక తంబున కర్మబంధము గలుగును. ఏకారణమునంజేసి దేహి కర్మబంధమునుండి విడువబడును. ఏకారణముచే దేహులయొక్క యాయాయింద్రియాదులు గలుగును. దేహులకు మోక్షసాధనమైన జ్ఞాన మేవిధంబునఁ గలుగును. ఇది యెల్ల నాకెఱింగింపుఁడని యాయుద్ఘాతపురుషుఁ డమ్మునీంద్రుల నడిగెను. ఆమునీంద్రు లంద ఱతనిప్రశ్నకు సమాధానము చెప్పుటకై యాంగీరస మహామునిని బురికొల్పిరి. సర్వజ్ఞుఁడగు నమ్మునీంద్రుఁడు వారి నందఱను గాంచి యాబ్రాహ్మణునిఁ జూచి యిట్లనెను.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి
పదునాఱవ యధ్యాయము.

# సప్తదశోఽధ్యాయః.

ఆంగీరసః—కర్మబంధశ్చ ముక్తిశ్చ కార్యం కారణమేవ చ, స్థూలం సూక్ష్మం తథా ద్వంద్వసంబంధో దేహ ఉచ్యతే. ౧. వాక్యాత్ ప్రవృత్తమేతత్తే ప్రవక్ష్యామి మహామతే, పార్వత్యై కథితం విప్ర శ్వేతాద్రౌ శంకరేణ వై. ౨. తదహం తే ప్రబ్రవీమి సమాధానమనాశ్శృణు, అత్ర బ్రూమః సమాధానం కోఽన్యో జీవస్త్వమేవ హి. ౩. స్వయం పృచ్ఛసి మాం కోఽహం బ్రహ్మైవాస్మి న సంశయః, ఉద్ఘాతపురుషః—వాదార్థ మేవంజానామి నాద్యాపి భగవన్ స్ఫుటమ్.౪.

---

## పదునేడవ యధ్యాయము.

ఆంగీరసుఁడు మునీంద్రులను నుద్ఘాతపురుషునిఁ గాంచి యిట్లనియె. కర్మబంధము, ముక్తి, కార్యకారణభావము (జడము, చిత్తు), స్థూలసూక్ష్మస్వరూపము, శీతము, ఉష్ణము, సుఖము, దుఃఖము మొదలగు ద్వంద్వముల సంబంధము దేహ మనఁబడును. మాటల ప్రస్తావమునవచ్చిన యీవిషయమును మహామతీ, నీకెఱిఁగించెద నాలకింపుము. ఈవిషయము తొల్లి కైలాసమున శంకరుఁడు పార్వతికి నెఱిఁగించెను. దానిని నీ కెఱిఁగించెద. సావధానమనస్కుఁడవై వినుము. జీవుఁ డెవఁడు? నీవే కదా? నీవు 'నే నెవ్వండ' నని యడుగుచున్నావు. నేను బ్రహ్మమునే కాని వేఱుగాను. దీని కేసందియము లేదు అని యెఱుఁగవా? అంతట నుద్ఘాతపురుషుఁ డాంగీరసునితో నిట్లనెను. ఓమహాత్మా, వాదార్థ మిట్లు పలికితిని గాని, నాకిప్పటికిని స్ఫుటముగా విషయము తెలియదు. "అహం బ్రహ్మ" అను వాక్యమున కర్థము నె ట్లెఱుఁగఁ

అహం బ్రహ్మేతి వాక్యార్థం ప్రతిపద్యే కథం వద, హేతుః పదార్థబోధో హి వాక్యార్థావగతే రపి ౫. అంతఃకరణ తద్వృత్తిసాక్షీ చైతన్యవిగ్రహః, ఆనందరూప స్సత్య స్సన్ కి న్నాత్మానం ప్రపద్యసే. ౬. సత్యానందస్వరూపం ధీసాక్షిణం జ్ఞానవిగ్రహం, చింతయాత్మతయా నిత్యం త్యక్త్వా దేహాదికాం ధియమ్. ౭. రూపాదిమాన్యతః పిండ స్తతో నాత్మా ఘటాదివత్, వియదాదిమహాభూతవికారిత్వాచ్చ కుంభవత్. ౮. ఏవ మింద్రియదృ గ్నాహం ఇంద్రియాణీతి నిశ్చిను, మనో బుద్ధి స్తథా ప్రాణో నాహ మిత్యవధారయ. ౯. దేహేంద్రియాదయో భావాః హానిదాః క్షయభాగినః, యస్య సన్నిధి మాత్రేణ సోఽహ మి త్యవధారయ. ౧౦. అనాపన్నవికార

---

గలను ? నాకు వివరించి చెప్పుము. అని యడిగిన నాంగీరసుఁ డిట్లనియె. వాక్యార్థజ్ఞానమునకు పదార్థజ్ఞానము కారణము గదా. అనఁగా పదపదమునకు నర్థము తెలిసినయెడల, వాక్యమున కంతకు నర్థము తెలియును. నీ వంతఃకరణమునకును, దానివృత్తికినిసాక్షివై, చైతన్యస్వరూపుఁడవయి, ఆనందరూపుఁడయి నిత్యుఁడై యుండియు నీ వేల దన్నుఁదా నెఱుఁగ కున్నావు. నీవు జడరూప మయిన దేహము నే ననెడిబుద్ధిని వదలి, సత్యానందస్వరూపుఁడయి బుద్ధిసాక్షివై జ్ఞానస్వరూపుఁ డయిన పరమాత్మను నే నని తలంపుము. శరీరము ఘటాదులవలె రూపాదులు గలది. కనుక నది పరమాత్మ కానేరదు. ఇట్లె యాకాశాదులవలె మార్పు నొందునది కావున శరీర మాత్మ కాదు. ఇట్లె యింద్రియాదులు నేను కానని నిశ్చయింపుము. అట్లె మనస్సు, బుద్ధి, ప్రాణవాయువు, ఇవియెల్ల నేను కా నని యెంచుము. దేహము, ఇంద్రియములు మొదలగు పదార్థములు హాని నొసఁగునవి, నాశము నొందునది. కావున నివి యెల్ల స్వతంత్రముగాఁ బరమాత్మ కానేరవు. పరమాత్మ సన్నిధానముచేతను దేహాదులను నే నని భావింపుము.

స్స న్నయస్యాంతవ దేవ యః, బుధ్యా దిశాలయే త్ప్రత్యక్
సోఽహ మి త్యవధారయ. ౧౧. అజన్మాత్మవ దాభాతి
యత్సాన్నిధ్యా జ్జడా ద్యపి, దేహేంద్రియమనఃప్రాణా స్సో
ఽహ మి త్యవధారయ. ౧౨. స్వప్నజాగరితే సుప్తభావే
భావో లయం తథా, యో వేత్త్యవిక్రియః సాక్షీ సోఽహ
మి త్యవధారయ. ౧౩. ఘటావభాసకో దీపో ఘటాదన్యో
యథేష్యతే, దేహావభాసకో దేహీ తథాఽహం బోధవిగ్ర
హః. ౧౪. పుత్రమిత్రాదయో భావా యస్య తే చ ప్రియాప్రి
యే, ద్రష్టా సర్వప్రియతమః సోఽహ మిత్యవధారయ. ౧౫.
పర ప్రేమాస్పదతయా అనుభూత మహం సదా, భూయో

---

పుట్టుట పెరుగుట, ఉండుట మొదలగు నాఱువిధము లగుమాఱుపాట్లు లేనివాఁడయి,యెవఁడు సూదంటురాతివలె నంతయు గ్రహించుచున్నాఁడో, బుద్ధిని, దిక్కులను ప్రత్యగాత్మరూపుఁడై లయించునో అతఁడు నే నని యవధరింపుము. ఏవస్తుసన్నిధానబలమున జడమును దేహేంద్రియమనః ప్రాణములును జననము లేని యాత్మవలెఁ దోఁచునో, అట్టి పరమాత్మ నే నని నిశ్చయింపుము. జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలయందును పదార్థములు లయము నందినప్పుడు ఎవఁడు వికారరహితుఁడై (మార్పులనొందనివాఁడై) సాక్షిభూతుఁడై చూచుచుండునో,అతఁడు నేనని తలంపుము.ఘటమును ప్రకాశింపఁ జేయు దీపమెట్లు ఘటమునకంటె భిన్నముగాఁ దోఁచునో, అట్లె దేహమును ప్రకాశింపఁ జేయుదేహి దేహమునకంటె వేఱయినజ్ఞానస్వరూపుఁడగు పరమాత్మ. అట్టి పరమాత్మ నే నని తలంపుము. పుత్రమిత్రాదివస్తువులు ప్రియాప్రియములును నెవనికి సమానములో అంతటికిని మిక్కిలి యిష్టుఁడై సర్వసాక్షియై యెవఁడు వెలుఁగునో, అతఁడే నే నని నిశ్చయింపుము. పరమప్రేమాస్పదము లగుటచేత ననిపలుమాఱుచూచి వానిని నేనంతటి ననుభవించితినని

దృష్టాని నిత్యం తు సోఽహ మి త్యవధారయ. ౧౬. య
స్సాక్షిలక్షణో బోధ స్త్వంపదార్థ స్స ఉచ్యతే, సాక్షిత్వ
మపి బోధత్వ మవికారితయాఽఽత్మనః. ౧౭. దేహేంద్రియ
మనఃప్రాణాహంకృతిభ్యో విలక్షణః, ప్రోషితశ్చాపి షడ్భావ
వికార స్త్వంపదాదిభిః. ౧౮. త్వమర్థమేవం నిశ్చిత్య తదర్థం
చింతయేత్పునః, అతద్వ్యావృత్తిరూపేణ సాక్షాద్విధిముఖేన
చ. ౧౯. నిరస్తాశేషసంసారదోషస్థూలాదిలక్షణః, అదృశ్య
త్వాదిగుణకః పరాకృతతమోఽమలః ౨౦. నిరస్తాతిశయానంద
స్సత్యప్రజ్ఞానలక్షణః, సత్తాస్వలక్షణః పూర్ణః పరమాత్మేతి
గీయతే. ౨౧. సర్వజ్ఞత్వం పరేశత్వం తథా సంపూర్ణశక్తితా,
వేదైస్సమర్థ్యతే యశ్చ సోఽహ మిత్యవధారయ ౨౨.

---

కలఁచునో, అతఁడే నేనని నిశ్చయింపుము. ఎవఁడు సాక్షిలక్షణుఁడు, బోధ
స్వరూపుఁడో అతఁడే త్వంపదార్థమైనవాఁ డనఁబడును. దేహము, ఇంద్రియ
ములు, మనస్సు, ప్రాణము, అహంకారము వీనికంటె విలక్షణుఁడు. త్వంపదా
నులచేతఁ గూడ షడ్భావవికారములు లేవు. ఇట్లు త్వంపదార్థమును నిశ్చ
యించి, తర్వాత తత్పదార్థమును విచారింపవలయును. తద్వ్యావృత్తము
గానిరూపముతోను (=దానికంటె భిన్నముగాని రూపంబుతోను), ప్రత్యక్ష
శ్రుతిచేతను, సంసారదోషము, స్థూలము మున్నగు లక్షణములు లేనిదియు
అదృశ్యత్వము మున్నగు లక్షణములు గలదియు, అజ్ఞాన మను నంధకారము
లేనిదియు, నిర్మలమును, తనకంటె మించిన యానందము లేనిది, సత్యజ్ఞాన
లక్షణమైనది, నిత్యమైనది, సర్వపరిపూర్ణమైనది యగు స్వరూపము పరమాత్మ
యనఁబడును. ౨౧.

సర్వజ్ఞత్వము, సర్వేశ్వరత్వము, సంపూర్ణశక్తిత్వము నెవనికి వేదము
లందుఁ బ్రతిపాదింపఁబడుచున్నవో, అతఁడు నేనని యవధరింపుము. ఏవస్తు

యజ్జ్ఞానా త్సర్వవిజ్ఞానం శ్రుతిషు ప్రతిపాదితం, మృదాద్యనేక దృష్టాంతైః తద్బ్రహ్మే త్యవధారయ. ౨౩. జీవాత్మనా ప్రవేశశ్చ నియంతృత్వం చ తాన్ ప్రతి, శ్రూయతే యస్య దేవేషు తద్బ్రహ్మేత్యవధారయ. ౨౪. కర్మణాం ఫలదాతృత్వం య స్యైవ శ్రూయతే శ్రుతౌ, జీవానాం హేతుకర్తృత్వం తద్బ్రహ్మేత్యవధారయ. ౨౫. తత్త్వంపదార్థౌ నిర్ణీతౌ వాక్యార్థశ్చింత్యతేఽధునా, తాదాత్మ్య మత్ర వాక్యార్థ స్తయో రేవ యథార్థయోః. ౨౬. ప్రత్యగ్బోధో య ఆభాతి సోఽద్వయోఽఽనందలక్షణః, అద్వయానందరూపశ్చ ప్రత్యగ్బోధైకలక్షణః. ౨౭. ఇత్థ మన్యోన్యతాదాత్మ్యప్రతిపత్తి ర్య

వును గూర్చిన జ్ఞానముచే సర్వజ్ఞానము కలుగునని వేదములందుఁ బ్రతిపాదింపఁబడినదో, మృదాదిదృష్టాంతములచే నేని తెలియఁదగునో అది పరబ్రహ్మయని యెఱుఁగుము. జీవస్వరూపమున దేనియొక్క ప్రవేశము అంతట నిర్ణయింపఁబడునో, అన్నింటికిని నియంత యని వేదములం దెవఁడు ప్రతిపాదింపఁబడుచున్నాఁడో, యతఁడే పరబ్రహ్మ యని నిర్ణయింపుము. ఎవఁడు కర్మఫలదాత యని వేదములు పలుకుచున్నవో, ఎవఁడు జీవుల కెల్లఁ గారణమని శ్రుతులు ఘోషింపుచున్నవో, అతఁడే బ్రహ్మ యని యెఱుఁగుము. ౨౫. తత్త్వంపదములయర్థము నిర్ణయింపఁబడినవి. ఇఁక వాక్యార్థ మిపుడు విచారింపఁబడుచున్నది. సత్యము లైన యాతత్త్వంపదార్థములయొక్క తాదాత్మ్యమే (అది యిది యొకటి యనుటయే) వాక్యార్థము. ౨౬. రెండవది లేనిది యై యానందలక్షణమైన యేపరమాత్మ ప్రత్యక్స్వరూపుఁడుగఁ బ్రకాశించునో, అద్వయచిత్స్వరూపుఁడై జీవబోధస్వరూపుఁడై యేపరమాత్మ వెలుఁగుచున్నాఁడో ఇట్లు జీవాత్మపరమాత్మలకు రెండింటికిని తాదాత్మ్య

దా భవేత్, అబ్రహ్మత్వం త్వమర్థస్య వ్యావర్త్య చ య
ద్వైవ హి. ౨౮. తత్త్వ మస్యాదివాక్యం చ తాదాత్మ్యప్రతి
పాదనే, లక్ష్యౌ తత్త్వంపదార్థౌ వా ఉపాదానప్రవర్తనే. ౨౯.
హిత్వా తే శబలే వాక్యే వాక్యార్థప్రతిబోధనే, సుఖార్థే తే
వినాభూతే ప్రతీతి ర్లక్షణోచ్యతే. ౩౦. తత్త్వమస్యాదివాక్యేషు
లక్షణాభాగలక్షణా, సోఽయమిత్యాదివాక్యస్య పదయో
రివ నో పురా. ౩౧ అహంబ్రహ్మేతివాక్యార్థబోధో యావద్దృఢీ
భవేత్, శమాదిసహిత స్తావ దభ్యసే చ్ఛ్రవణాదికమ్. ౩౨.
శ్రుత్యాఽఽచార్యప్రసాదేన దృఢో బోధో యదా భవేత్,
నిరస్తాశేషసంసారనిదానః పురుష స్తదా. ౩౩. కించిత్కాల
మనారబ్ధం కర్మ విత్తస్య సంక్షయే, నిరస్తాతిశయానంద వైష్ణ

---

జ్ఞానము (అది యిది యభిన్న మను జ్ఞానము) ఎప్పుడు కలుగునో, యెప్పుడు త్వంపదార్థమునకు బ్రహ్మాభిన్నతను నివారించి, తాదాత్మ్యము నిర్ణయించు విషయమున తత్త్వమస్యాది వాక్యార్థము ఉపాదానకారణత్వ ప్రతిపాదన విషయమున తత్ త్వంపదార్థములు లక్ష్యములుగా నున్నవో అపుడు అభిన్న వాక్యములు వాక్యార్థబోధనమునం దవినాభూతములై ప్రతీతిలక్షణ చెప్పఁబడుచున్నది.

తత్త్వమస్యాదివాక్యములందలిలక్షణ భాగలక్షణ యనఁబడును. అతఁడ యితఁ డనువాక్యమునందలి పదములకు వలెనే మనకు అహం బ్రహ్మాస్మి యను వాక్యార్థ మెంతవఱకు దృఢమగునో అంతదనుక శమదమాదిగుణసంపద గలిగి శ్రవణము మొదలగునవి చేయవలయును. 3. అట్టు లాచార్యులకడ శ్రవణమువలన బోధ మెప్పుడు దృఢ మగునో, అప్పుడు పురుషుఁడు సంసారకారణములఁ బాఱఁదోలినవాఁ డగును. విత్తనాశముఖందు కొంతకాల మన నుభూతమైన కర్మ యితరానందముల నెల్ల మించినదై, పునరావృత్తిరహిత

వం పరమం పదమ్ ३४. పునరావృత్తిరహితం కైవల్యం ప్రతిపద్యతే, తస్మాదాత్మవివేకార్థ మాదౌ కర్మ సమాచరేత్. ३५. వినా యచ్ఛ్రవణేనైవ కర్మ కర్తుం న రోచతే, పుమాన్ గురుం ప్రసాద్యైవ శ్రుత్వా తస్మాత్ప్రయత్నతః. ३६. తతో విచ్ఛిన్నవృత్తాంతః కృతే కర్మణ్యథావిధి, తత్కర్మఫలమత్యంతం తత్తుష్ట్యై విష్ణవేఽనఘ ३७. కర్మణా సుకృతేనైవ ప్రాప్య జన్మాన్యనేకశః, తతో మోక్షమవాప్నోతి యోగయుక్తో విశేషతః. ३८. విముక్తకర్మబంధోఽభూ ర్నాత్ర కార్యా విచారణా, ఇత్థం యత్నేన సంపృష్టమబ్రవీదంగిరోమునిః. ३९. భూయోఽపి సముపాచేత్థం మహాసంతోషధీర్నృప.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
సప్తదశోఽధ్యాయః.

---

మైనయైక్యమును బొందును. కనుక ఆత్మజ్ఞానముకై సత్కర్మ యొనరింపవలయును. శ్రవణ మనునది లేక యెవఁడును కర్మ చేయఁ దలఁపఁడు. కావున పురుషుఁడు గురుశుశ్రూషచేసి, యతనివలన సంసార మనిత్య మని యెఱిఁగియది యెల్ల నిషేధశ్రుతిచే విడనాడి, యథావిధిగ కర్మను నెరవేర్చిన తర్వాత, భిన్నసంశయుఁడై, యాపరబ్రహ్మతుష్టికై కర్మఫలంబులను సమర్పణచేసి, యాసుకృతకర్మచేత ననేకజన్మము లెత్తి యోగయుక్తుఁడై మోక్షము నొందును. నీకుఁ గర్మ బంధ మెడలిపోయినది. నీవీవిషయమునఁ జింత మానుము. అని యాంగీరసుఁ డా బ్రాహ్మణునకుఁ జెప్పెను. అంత నా బ్రాహ్మణుఁడు మహాసంతోషము నొందినవాఁడై వెండియు నతనితో నిట్లనియె.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గతకార్తికమాహాత్మ్యమందలి
పదునేడవ యధ్యాయము.

# అష్టాదశోఽధ్యాయః.

ఉద్ఘాతపురుషః—మునే స్వనుగృహీతోఽస్మి త్వత్తోఽఽహం తు మహామతే, లబ్ధజ్ఞానోఽస్మి విప్రేంద్ర ప్రసాదాత్తవ దర్శనాత్. ౧. పితా భ్రాతా గురుస్త్వం హి శిష్యోఽహం తవ సువ్రత,మమాపి దుర్భగస్యాథ స్థాణుభూతస్య సాంప్రతమ్. ౨. క్వ చ దుష్కృతపాపోఽహం క్వ చేయం సద్గతి ర్మమ, క్వ చాహం కార్తికః పుణ్యః క్వచాహం దుష్కృతాలయః. ౩. క్వచ తేషాం దర్శనం చ క్వచాయం విష్ణుసన్నిధిః, సుకృతస్య ఫలం విప్ర సత్యం ప్రారబ్ధకర్మణః. ౪. పునర్బోధయ మాం ప్రీత్యా కృపా చే దస్తి తే మయి, కథం కర్మాణి మనుజైః క్రియంతే విధినా మునే. ౫. కథం తేషాం ఫలం తద్వత్కథం

---

పదునెనిమిదవ యధ్యాయము.

ఉద్ఘాతపురుషుఁ డాంగీరసమునితో నిట్లనియె. ఓమునీంద్రా! నీచే ననుగ్రహింపఁబడితిని. నీయనుగ్రహమునం జేసియుం, నీదర్శనంబునం జేసియు జ్ఞానము వడసితిని. నీవు నాకుఁ దండ్రివి, సోదరుఁడవు. ఏను నీకు శిష్యుడను.; దురదృష్టవంతుఁడనై మోడయి యుండిననాకు మీయనుగ్రహముచేతఁ బాపవిముక్తి గలిగె. పాపాత్ముఁడ నైననే నేడ? నాకీసద్గతి యేడ? పుణ్యప్రదమైన కార్తికమాస మేడ? పుణ్యాత్ముల దర్శన మేడ? ఈవిష్ణుసన్నిధాన మేడ? తొల్లిప్రారబ్ధమగు పుణ్యకర్మమున కిదిఫలము. నాయందు దయగలదేని, నాకు నీతి నుపదేశింపుము. మనుజు లెట్లు విధిచే కర్మల నాచరింతురు? ఆకర్మలకు ఫల మెట్లు? ఫలములఁ దెలియుట యెట్లు? కాల మన నేది? కర్మలన నేవి? దేనిఁ గూర్చి వీని నలవఱచుకొనవలయును? ఓమునీంద్రా! నేను తమవలన

తదుపదేశనం, కః కాలః కాని కర్మాణి కిముద్దిశ్య సమభ్యసేత్. ౬. పునస్సమ్యక్సమాచక్ష్వ శ్రోతు మిచ్ఛామ్యహం శుభం, త్వద్వాగ్వజ్రాయుధోత్పాతాత్పాపశైలః పపాత హ. ౭. పునః కర్మాణి మాం బోద్ధు మర్హసి త్వం మహీపతే, అంగీరసః—సాధుసాధు త్వయా పృష్టం యన్మామాద్భుతమానస. ౮. సర్వలోకహితార్థం తు యత్త్వయోక్త మిదం శుభం, శృణుష్వ సావధానేన యత్పృష్టం తద్బ్రవీమ్యహం. ౯. అనిత్యం దేహ మాసాద్య విస్మృత్యాత్మాన మక్షధీః, న ద్వంద్వమాత్మనః క్వాపి సర్వదేహస్య జాయతే. ౧౦. తస్మాత్సందేహభాజీ యః క్రమాత్కర్మప్రవర్తకః, తత్కర్మణా జ్ఞానసిద్ధి ర్జ్ఞానా దాత్మప్రకాశనమ్. ౧౧. స్నానాదిసర్వకర్మాణి త్వయి విద్యోతితాని చ, భక్త్యా సమాచరే త్కర్మ దేహీ సమ్యగ్వి

---

హితంబు వినఁ గోరెదను. వెండియు నాకు లెస్సగ నెఱింగింపుము. నీమాట లనెడి వజ్రాయుధముపాటున నాపాతకము లనెడిపర్వతము బ్రద్దలైనది. మఱల నాకుఁ గర్మలను గూర్చి యెఱింగింపుము అని యుద్భూతపురుషుఁ డంగీరసుని నడిగెను. అంగీరసుఁ డిట్లనియె. ఓయాశ్చర్యమానవా! నీవు లెస్సగా నడిగితివి. నీవడిగినది సర్వలోకహితకరమైనది. నీ వడిగినది చెప్పెదను. సావధానుఁడవై వినుము. జీవుఁడు అనిత్యమైన దేహము నొంది తన్నుఁ దా మఱచి యింద్రియాశ గలవాఁడై యున్నాఁడు. శీతోష్ణాదిద్వంద్వములు సకలదేహములకే కాని యాత్మ కెన్నఁడును లేవు. కావున సందేహావస్థ నొందినవాఁ డెవఁడో, అతఁడు క్రమమున సత్కర్మ లాచరింపఁ దొడఁగును. ౧౨.

అట్టిసత్కర్మాచరణముచే జ్ఞానము సిద్ధించును. అజ్ఞానమువలన నాత్మజ్ఞానము గలుగును. స్నానాది సర్వకర్మలును నీయందు భాసిల్లుచున్నవి. దేహి యగువాఁడు విధిచొప్పున లెస్సగఁ గర్మల నాచరింపవలయును.

ధానతః. ౧౨. వర్ణాశ్రమవిభాగాదీన్నాతిక్రామ న్యథావిధి, తేషాం యత్కర్మ విహితం జ్ఞాత్వా పశ్చాత్సమాచరేత్. ౧౩. స్నానేన రహితం కర్మ హస్తిభుక్తకపిత్థవత్, ప్రాతస్స్నానం ద్విజాతీనాం శస్తం చ శ్రుతిచోదితమ్. ౧౪. ప్రాతస్స్నానే హ్యశక్తశ్చేత్పుణ్యం మాసత్రయోత్తమం, తులాసంస్థే దినకరే కార్తిక్యాం తు మహామతే. ౧౫. మకరస్థే రవౌ మాఘే వైశాఖే మేషగే రవౌ, మాసత్రయేషు పుణ్యేషు ప్రాతఃస్నానం దినేదినే. ౧౬. యః కుర్యాత్స హరేర్లోకం ప్రయాతి పరమాం గతిం, కాలస్తు ప్రాతరేవాస్య తథా మాసత్రయం శుభమ్. ౧౭. చాతుర్మాస్యాదిపుణ్యేషు కాలేషు విహితం చరేత్, సోమసూర్యోపరాగేషు తథైవాన్యదినేషు చ. ౧౮. కా

---

వారు వారు తమతమ వర్ణాశ్రమవిభాగము మున్నగువానిని మీఱక, యెవరెవరికి నేది విహితమో యట్టికర్మలను తెలిసికొని వానిని దప్పక యాచరింపవలయును. స్నానరహితమైన కర్మ యేనుఁగుమ్రింగిన వెలగపండువంటిది. దానివలె లేకపోవునది. కావున స్నానము తప్పక యాచరింపవలయును. ద్విజులకుఁ బ్రాతస్స్నానము శ్రేష్ఠమైనది. వేదవిహితమైనది. ప్రత్యహము ప్రాతస్స్నానమునందు మానవుఁ డశక్తుఁడేని, కనీసము మూఁడు నెలలయినను చేయవలయును. అవి యేవన, కార్తికమాసమున సూర్యుఁడు, తులారాశియం దున్నప్పుడు, మాఘమాసమున సూర్యుఁడు మకరరాశియం దున్నప్పుడు వైశాఖమాసమున సూర్యుఁడు మేషరాశియం దున్నప్పుడును ఈమూఁడు నెలలును ప్రాతస్స్నానము పుణ్యప్రదము. కావున నెవఁ డీమూఁడు నెలలు ప్రతిదినమునను బ్రాతస్స్నానమును జేయునో, అతఁడు త్తమగతియగు హరిలోకము నొందును. మూఁడు నెలలందును బ్రాతఃకాలమే వీనికి స్నానమునకు నుత్తమకాలము. చాతుర్మాస్యాదులగుపుణ్యదినములందును, సూర్యచంద్రగ్రహణదినములందును,

లాంతరే విజానీయాత్ కాలే్య కర్మ ఫలప్రదమ్, స్నానం సంధ్యాజపౌ హోమ స్తథా సూర్యాభివాదనమ్. ౧౯. అవశ్య స్తత్ ద్విజాతీనాం యస్స్నానం న సమాచరేత్, స యాతి రౌరవం ఘోరం కర్మభ్రష్టోఽభిజాయతే. ౨౦. తస్మాత్కార్తికమాసస్య యఃకాలః పురుషార్థదః, న కార్తికసమో మాసః న కాలః కార్తికాత్సమః. ౨౧. న వేదసదృశం శాస్త్రం న తీర్థం గంగయా సమం, న కులేన సమం బ్రాహ్మ్యాత్ న సుఖం భార్యయా సమం. ౨౨. న ధర్మేణ సమం మిత్రం న జ్యోతిశ్చక్షుషా సమం, న కార్తికసమో మాసో న దేవః కేశవాత్పరః, ౨౩. యః కుర్యాత్కార్తికే మాసి ధర్మాన్కర్మవిదుత్తమః. క్రతుకోటిఫలం ప్రాహు స్స విష్ణో రాలయే వసేత్. ౨౪.

---

తక్కుంగలపుణ్యదినములందును వేఱుకాలములందుఁ జేసిన కర్మ పుణ్యప్రదము. తక్కిన కాలములందుఁ బ్రాతఃకాలముననే స్నానము, సంధ్యావందనము, జపము, హోమము, సూర్యనమస్కారము ఇవి యెల్ల నావశ్యకములు. ద్విజాతులలో నెవఁడు ప్రాతస్స్నానము చేయఁడో, అతఁడు కర్మభ్రష్టుఁడై రౌరవమనునరకమను బొందును.

కావున కార్తికమాసమున నన్నికాలములును పుణ్యముల నొసంగునవి. కార్తికమాసముతో సమ మగు మాసమును, దానితో సమ మగుకాలమును బ్రాహ్మణత్వముతో సమ మగు జాతియుం, వేదముతో సమమగు శాస్త్రము గంగతో సమమగు తీర్థమును, భార్యతో సమమగు సుఖకరమైనదియు, ధర్మముతో సమమగు చెలికాఁడును, కంటితో సమమగు వెలుఁగును, కార్తికముతో సమ మగు మాసమును, కేశవునితో సమ మగు దైవమును లేవు. కర్మవేత్తలలో నుత్తముఁ డయిన యెవఁడు స్నానాదిపుణ్యకర్మలను కార్తికమాసమున నాచరించునో, వానికి నూఱుజన్మములు చేసినంతఫలము గలుగును.

ఉద్ఘాతపురుషః—చాతుర్మాస్య మితి ప్రోక్తం యత్త్వయా పూర్వకాశ్చ యే, కేన ప్రకాశితం పూర్వం కి ముద్దిశ్య సమాచరేత్. ౨౫ కిం ఫలం కా గతి శ్చైదద్య తత్సర్వం వక్తుమర్హసి. ఆంగిరసః—బంధు ర్భవా న్మనుష్యాణాం యత్పృష్టం తత్సుఖప్రదమ్. ౨౬. తత్సర్వం తేఽభిధాస్యామి సావధానమనా శ్శృణు, ఆషాఢే పూర్వపక్షస్య దశమ్యాం చ జనార్దనః. ౨౭. శేతే స సుప్తివ్యాజేన శ్రియా సాకం పయోనిధౌ, కార్తికే శుక్లపక్షే స్యాద్ద్వాదశీ హరిబోధినీ. ౨౮. చాతుర్మాస్య మితి ప్రోక్తం విష్ణుసుప్తిసుఖప్రదం, సత్యం ధ్యాయతి తన్మధ్యే స వైయాతి పదం విభోః. ౨౯. విష్ణుసుప్తి

---

ఆతఁడు విష్ణ్వాలయమున నుండును. ౨౪. అని యాంగీరసుఁడు పలుకఁగా, ఉద్ఘాతపురుషుఁడు మఱల నతనిని జూచి, ''మునీంద్రా! చాతుర్మాస్య మని చెప్పితివి గదా, అవి కాక మఱికొన్ని ముందుఁ జెప్పితివిగదా. ఆచాతుర్మాస్య వ్రత మెవనిచేఁ బ్రకటింపఁబడినది? ఏదేవత నుద్దేశించి వ్రతము నాచరింపవలయును? ఆవ్రతమున కేమి ఫలము? నా కిప్పుడు గతి యేమి? అది యెల్ల నా కెఱింగింపుము. అన విని యాంగీరసుఁ డనెను. ఓద్విజేంద్రా, నీవు మానవులకుఁ జుట్టమవు. నీవు దేని నడిగితివో యది యందఱకు సుఖప్రదము. అది యెల్ల నీ కెఱింగించెద సావధానచిత్తుఁడవై యాలకింపుము. ఆషాఢ శుక్లదశమినాఁడు జనార్దనుఁడు నిద్రావ్యాజముతో లక్ష్మీదేవితోడ క్షీర సముద్రమునశయనించుచున్నాఁడు. కార్తికశుక్లద్వాదశినాఁడువిష్ణువు మఱల మేల్కాంచుచున్నాఁడు. కావుననాద్వాదశికిహరిబోధిని యని పేరు. చాతుర్మాస్యమును నాలుగునెలలును విష్ణువునకును నిద్రాసుఖము నొసఁగునవి కావున నాచాతుర్మాస్యలయందు సత్యస్వరూపుఁ డగు విష్ణువు నారాధించువారు పరమపదము నొందుదురు. విష్ణువునకు నిద్రాసుఖప్రదమగు ఆనాలుగునెలలయందును

ప్రదే యస్మిన్ పుణ్యే మాసచతుష్టయే, యద్యదాచరతే య
స్తు తత్సర్వం సఫలం భవేత్. 30. కారణం చాత్ర వక్ష్యామి
పురా మే హరిణోదితం, పురా కృతయుగే పుణ్యే వైకుంఠే
విష్ణుమందిరే. 31. సేవ్యమానస్సురగణైః కిన్నరోరగఖేచరైః,
వామాంకస్థితయా లక్ష్మ్యా సార్ధం పంచముఖాసనే. 32. ఉప
విష్టస్సేవ్యమానస్స్వభృత్యైస్స్వగణైర్హరిః, ఇతి స్థితే హ
రౌ తత్ర నారదో భగవాన్ ప్రియః 33. ఆజగామ హరేర్లో
కం కోటిసూర్యప్రభాన్వితం, తత్ర సింహాసనాసీనం చతుర్బా
హుం మనోరమమ్. 34 సాధు పద్మపలాశాక్షం నారద స్స
వ్యలోకయత్, ననామ పాదయోస్తస్య జాతహర్షాన్వితో
మునిః. 35. హరిర్దేవఋషిం దృష్ట్వా నారదం సార్ధవాసినం,
విహసన్ వాక్యమాహేదన్నజానన్నివ కేశవః. 36. భగ

---

ఏయేపుణ్యకార్యమును మానవుఁ డాచరించునో, యది సార్థకమగును. దీనికిఁ గారణము చెప్పెదను వినుము. తొల్లియిది నాకు హరిచేఁ జెప్పఁబడినది. తొల్లి కృతయుగంబున పవిత్రమైన వైకుంఠమును విష్ణుపురంబున విష్ణువు వేల్పుల మూఁకలును, కిన్నరపన్నగగంధర్వులును పరివేష్టింప లక్ష్మీదేవి యెడమతొడపైఁ గూర్చుండి యుండ, స్వభృత్యగణం బెల్లఁ దన్నుఁ గొల్చుచుండ, విష్ణుని, సన్నిధికి వచ్చుటకై భగవంతుఁ డగు నారదమునీంద్రుఁడు కోటిసూర్యుల మాడ్కిఁ దేజరిల్లు వైకుంఠమున కేతెంచెను. అచ్చట సింహాసనమునఁ గూర్చుండియున్న తమ్మిరేకులఁబోలు కన్నులు గల చతుర్బాహుసమన్వితుఁ డయిన విష్ణునిఁగాంచి, మునీంద్రుఁ డెక్కువసంతసముతోఁ గూడినవాఁడై యావెన్నుని పాదములకు మ్రొక్కెను. విష్ణుసార్థముతోనున్న నారదమహర్షిని గాంచి, చిఱునగవు మోమునఁ దోప నేమియుం నెఱుఁగనివానిచందమున ని ట్లనెను. విప్రేంద్రా, నీవు సంచరించినచోటుల నన్నిటఁ గుశలమా? నారదా, ఋషుల

వాక్.—కుశలం తవ విప్రేంద్ర యత్ర యత్ర గమిష్యసి, ఋషీణాం సర్వధర్మాణి కిం ను సాధూని నారద. ౩౭. సర్వోపద్రవహీనాని నిహితాని మనీషిణాం, మానవాః సర్వధర్మేషు నియుక్తాస్తే పృథక్పృథక్. ౩౮. తత్సర్వం వద దేవర్షే సదస్యస్మిన్మునీశ్వర, ఆంగీరసః—ఇత్థం హరేర్ముకుందస్య వచశ్శ్రుత్వా స నారదః. ౩౯. హరిమాహ ప్రసన్నాత్మా విహసన్ విశ్వమంగళమ్. నారదః—హరే దృష్టం మయాభూమావాయై ర్వేముక్తః త్రయీపథః. ౪౦. భగవన్ మునయో వాఽపి కేచి న్మానవసంగతాః, సువిస్మృతోదితం కర్మముక్తాః స్యుః కేన తే ప్రభో. ౪౧. అభక్ష్యభక్షణరతాః కేచిత్త్యక్తవ్రతాః పరే, కేచిదాచారసంపన్నాః తథాఽహంకారవర్జితాః ౪౨. కేచిత్సన్మార్గనిరతాః కేచిన్నిందాపరాయణాః, తస్మాత్తాన్ పా

---

సకలధర్మములు లెస్సగా నున్నవా? జ్ఞానులకార్యము లెల్ల నుపద్రవములు లేక యున్నవా? మానవు లందఱు తమతమధర్మములందుఁ బూనికి గలిగియున్నారా? ఓ దేవర్షీ, మునీశ్వరా! యీసదస్సునందు నాకెల్ల నెఱింగింపుము. అని యిట్లు ముకుందుఁ డడుగఁగా నారదుఁడు తేటమనస్సుగలవాఁడై మోమున చిఱునవ్వు మెఱయఁ బ్రపంచమున కెల్ల మేలొదవించుమహావిష్ణువుతో నిట్లనియె. ఓభగవంతుఁడా, వేదమార్గములఁ బరిత్యజించినవారిని గాంచితిని. మహాత్మా, కొందఱు మునులు మానవులతోఁ గలసి, తమ కేర్పడియుండు కర్మలను బాసియున్నారు. వారి కెట్లు మోక్షము గలుగును? కొందఱు అభక్ష్యభక్షణమునం దాసక్తులై, వ్రతములను బాసియున్నారు. కొందఱు సదాచారసంపన్నులై యహంకారములు మాని యున్నారు. కొందఱు సన్మార్గవర్తులు. కొందఱు పరనిందాసక్తులు. కావున వారి నెల్లరను, ఋషుల నందఱను సంరక్షింపుము.

లయస్వ త్వం భగవన్నృషిమండలమ్. ౪౩. కురు శిక్షా
ముపాయేన దేవదేవ సుకర్మణా, శ్రుత్వా దేవఋషే ర్వాక్యం
భగవాన్భక్తవత్సలః. ౪౪. పాలక స్సర్వలోకానామేక ఏవ
జనార్దనః, హరిః ఖగేంద్ర మారుహ్య సలక్ష్మ్యా భువ మాగ
మత్. ౪౫. యత్ర సాహస్రసంఖ్యాక మ్మునీనాం మండలం
విభుః, వృద్ధబ్రాహ్మణరూపేణ సంచర న్సర్వమేదినీమ్. ౪౬.
సర్వజంతుహృదిస్థోఽపి మాయానాటకవిగ్రహః, యత్రయత్ర
సుపుణ్యేషు క్షేత్రతీర్థగిరిష్వపి. ౪౭. విపినేష్వపిపుణ్యేషు ఆశ్ర
మేషు విశేషతః,దృష్ట్వా కేచిద్ద్విజవరా మానవాభక్తితత్పరాః.
౪౮. ఆతిథ్యం చక్రిరే కేచిత్కేచిత్తం జహసుః ప్రజాః, న
నమంతి తథా కేచిత్కేచి న్మానవశం గతాః. ౪౯. కేచి ద్గర్వవశం
ప్రాప్తాః కామాంధా స్తత్ర కేచన, కేచిత్తత్తత్క్రియాలో

---

ఓ దేవదేవా! యేదో యుపాయముచే వీరికి మేలుగావింపుము అని దేవర్షి యగు నారదుఁడు చెప్పిన పలుకులు విని, భక్తవత్సలుఁడును, లోకములకెల్ల ముఖ్యరక్షకుండు నైన భగవంతుఁడగు నారాయణుఁడు లక్ష్మీసమేతుఁడై గరుడవాహనారూఢుఁడై భూలోకంబున కేతెంచెను. అట్లవతరించి వేలకొలఁది ఋషులుండు ప్రదేశమునకు వృద్ధబ్రాహ్మణరూపముతో సంచరించుచు, సకలజంతువుల మనంబుల నున్నను, మాయానాటక శరీరధారియై పుణ్యస్థలములందును, పవిత్రములగు తీర్థములందును పర్వతములందును, పుణ్యప్రదములయిన యరణ్యములందును, ముఖ్యముగ దపంబు సేయు మునులుండు నాశ్రమంబులందును సంచరించె. అప్పుడు కొందఱు బ్రాహ్మణోత్తములు భక్తితో వృద్ధబ్రాహ్మణున కతిథిపూజలు సేసిరి. మరికొందఱు అతనిని జూచి నవ్విరి. కొందఱు నమస్కారముగూడఁ జేయరైరి. మఱికొందఱు గౌరవముతో నుండిరి. కొందఱు గర్వవతు లయిరి. కొందఱు కామాంధులై కన్ను

కాః కేచిదేకవ్రతాః పరే. ౫౦. కేచిత్తత్ర నిషిద్ధేషు దినే ష్వన్నపరాయణాః, హరివాసరవిభ్రష్టాః తథాఽభోజ్యేష్వపి ప్రియాః. ౫౧. కేచిదాచారసంపన్నాః కేచి దాత్మని సాలసాః, తాన్ దృష్ట్వా భగవాన్ విష్ణుర్ద్విజరూపీ జనార్దనః.౫౨. ఉపాయం చింతయన్నాగాత్స పున ర్మునిమండలం, నైమిశం సుమహారణ్యంపుణ్యంమునివరప్రియమ్.౫౩. హిత్వాద్విజవరం రూపం పూర్వవత్ఖగవాహనః, కౌస్తుభాభరణ శ్శ్రీమచ్ఛంఖ చక్రవిరాజితః.౫౪. సాకంస్వభక్తనికరై స్సభార్యో జగదీశ్వరః, ఏవం జగన్మయం దృష్ట్వా జ్ఞానసిద్ధాదయోఽమలాః. ౫౫. స శిష్యాస్ససుతాః పుణ్యాస్సర్వేవిస్మితమానసాః, విష్ణుం వైకుంఠ నిలయం స్వాశ్రమేష్వాగతం హరిమ్ ౫౬. అతసీపుష్పసం కాశం విద్యుద్వర్ణపటావృతం, కోటిసూర్యప్రభాభాసం స్ఫుర

---

మిన్ను దెలియరైరి. కొందఱు తమతమ కార్యములు చూచుటయందే శ్రద్ధగలిగి యుండిరి. కొందఱు నిత్యవ్రతులై యుండిరి. కొందఱు నిషిద్ధదివసంబులందును ఆహారమును భుజింప నాసక్తిగలిగియుండిరి. హరివాసరమన్నమాట మరచి యుండిరి. మఱికొందఱు భుజింపరానిపదార్థములుదినమరఁగియుండిరి. కొందఱు సదాచార నిరతులయిరి. కొందఱు మనసున నుత్సాహముమాని సోమరిపోతులై యుండిరి. భగవంతుఁడగు జనార్దనుఁడు వృద్ధబ్రాహ్మణరూపముతో మానవులం దఱను జూచి, వారికిఁ దరణోపాయమును యోజించుచు, వృద్ధబ్రాహ్మణరూపము వదలియథాప్రకారముగా లక్ష్మీసమేతుఁడై గరుడవాహనారూఢుఁడయి, కౌస్తుభమణి యయ్యెదను శోభిల్ల శంఖచక్రములు హస్తంబులందు మెఱయ, భక్తులబృందములు దన్నుఁ గొలువ ఋషిమండలమున కేతెంచెను. ఇట్లు తమ యాశ్రమముల కేతెంచినవాఁడును, అగసిపూవులవంటి దేహచ్ఛాయతోఁ గూడి, మేన నిగనిగ మెఱయు పీతాంబరము దాల్చి, కోటిసూర్యప్రకాశ

న్మకరకుండలమ్. ౪౭. అనేకరత్నసంయుక్తకిరీటేన విరాజితం, అనేకాదిత్యసంకాశమమేయమమరేశ్వరమ్. ౪౮. స్వయం ప్రసన్న మధ్యక్షు మాంద్యం దృష్ట్వా మునీశ్వరాః, జ్ఞానసిద్ధాదయ స్సర్వే మునయ శ్శంసితవ్రతాః. ౪౯. హరేస్సమీపమాజగ్ము స్సర్వే జాతసుబుద్ధయః, ప్రణామం చక్రు రనఘాః పాదయోః పరమాత్మనః. ౫౦. ఆగతా శ్చ సముద్భూతా స్తిష్ఠంత శ్చ పురో భువి, జ్ఞానసిద్ధాదయ స్సర్వే మునయః ప్రాంజలిస్థితాః. ౫౧. తుష్టువు స్తత్ర సంతుష్టా స్సర్వజ్ఞం జగదీశ్వరమ్.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,

అష్టాదశోఽధ్యాయః.

---

మానుఁడై, చెవుల పచ్చలకుండలములు శోభిల్ల, నవరత్నమయకిరీటమును దాల్చి, పెక్కుసూర్యుల కాంతివంటి కాంతితోఁగూడి యిట్టివాఁడని యెంచనలవి కాకున్నవాఁడును, నిర్మలుఁడును, హృదయేశ్వరుఁడును, పురాణపురుషుఁడు నగు విష్ణువుం గాంచి, జ్ఞానసిద్ధుండు మున్నగు ఋషులెల్లరు శిష్యులతో, పుత్రమిత్రకళత్రాదులతోను గూడి తమ యాశ్రమంబుల కేతెంచిన యా మహావిష్ణుదర్శనముచే సంతుష్టమనస్కులై యా పరమాత్మ పాదపద్మములకు మ్రొక్కిరి. అటు జ్ఞానసిద్ధాదులు నమస్కరించి, చేతులు జోడించికొని నిలఁబడినవారలై, జగదీశ్వరుఁడును, సర్వజ్ఞుఁడు నైన యాభగవంతుని స్తోత్రములు చేసిరి.

ఇది శ్రీ స్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి

పదునెనిమిదవ యధ్యాయము.

# ఏకోనవింశోఽధ్యాయః.

జ్ఞానసిద్ధిః—విదురధికవిధిజ్ఞా వేద వేద్యం సుగుహ్యం నిగమహృదయవాసం నిశ్చలం నద్వితీయం, హిమకరరవిశర్వబ్రహ్మముఖ్యైర్సురేంద్రైః స్తుతచరణయుగం త్వాం నౌమి భూయస్సురమ్యమ్. ౧. భవాన్న వాచాం విషయోఽసి నిత్యం భవార్చితాంఘ్రిర్భవభీతిహంతా, భవార్ణవస్థైస్సతతం భవాద్యైః స్తుతోఽభవ ద్భూధరభూతరూపైః. ౨. భూతాని భూతాని తథైవ సంతి భవ్యాని సర్వాణి చరాచరాణి, భవద్విభూతిః పరమా పరస్మాత్పరో భవానీపతిపూజితాంఘ్రిః ౩. త్వమీశ్వరో

---

## పందొమ్మిదవ యధ్యాయము.

జ్ఞానసిద్ధి విష్ణువు నిట్లని స్తుతింపఁ దొడఁగెను. విధివిశేషముల నెఱిఁగినవారలు నిన్ను వేదవేద్యునిగను, కడు రహస్యునిగను, వేదాంతమధ్యమున నుండువానినిగను, నిశ్చలునిఁగను, అద్వితీయునిగను నెఱిఁగియున్నారు. అట్టివాఁడవును, సూర్య చంద్ర శంకర బ్రహ్మాదులగు వేల్పులచేఁ గొల్వఁబడు పాదకమలములు గల రమణీయుఁడ వయిన నిన్నుఁ బలుమాఱు స్తుతించెదను. ౧. ఓమహాత్మా! నీవు వాచామగోచరుఁడవు. శంకరునిచేఁ బూజితమగు పాదములు గలవాఁడవు. సంసారభయమును తొలఁగించువాఁడవు. సంసారసాగరమున మునిఁగిన పర్వతాకారులయిన శంకరాదులచే నెల్లపుడుఁ గొనియాడఁబడినవాఁడవు. స్థావరజంగమము లగు సర్వభూతములును భూతములు, వర్తమానములు, భవిష్యత్తులును నైయున్నవి. అవి నిత్యములుగావు. నీమహిమమాత్రము ఉత్కృష్టమైనది. నీవు పరాత్పరుఁడవు. శంకరుఁడు నీపాదము లెప్పుడును బూజించుచుండును. చరాచరంబై విశ్వమునంతయు

యన్నిఖిలం విభాతి మాయామయం ప్రక్షణికల్పమీశ, చరా
చరంవిశ్వ మనేకబీజం భూతైర్మహద్భి స్సహ మాయయా చ.
४. ఆదౌ తథాఽంతే చ భవాన్ సమగ్రం విశ్వావతస్థః భవ
సీహమధ్యే, అన్నస్య యజ్ఞస్య చ తన్మురారే చతుర్విధస్యాపి
విచిత్రరూప. ౫. (సుప్త్వా త్వదీయం పరమం సుఖం తు సంజీవ్య
సచ్చిత్సుఖరూపమేతత్, ప్రతీయతే యద్వదిదం జగచ్చ సు
చంద్రికాయాం తు హరే పయోబ్ధిః. ౬.) ఆనందవారాన్నిధి
రీశ్వర త్వం త్వమేవ తద్వచ్చితి సర్వతోఽపి, సర్వాకరం సర్వ
పురాణసారం త్వత్త స్సమస్తం త్వయి లీయతే చ. ౭. ఆత్మాజ
నానాం హృదయాంశుజన్య స్సాక్షీ త్వమీశోఽఖిలలోకవం
ద్యః, ద్రష్టుం న శక్యో మనసాఽపి యద్య న్న దృశ్యసేమాం
సదృశాం త్వమత్ర. ౮. నమో నమస్తే శివ తే నమోఽస్తు

---

మహాభూతములతోను మాయతోను గూడి మాయామయమును, మాలా
రూపమగుసర్పతుల్యముగను, అనేకకారణములుగలదిగను గనుపట్టుచున్నది. నీ
వొక్కఁడవుమాత్రము సర్వసమర్థుఁడవయి విరాజిల్లెదవు. ఓమురారీ, విచిత్ర
రూపా, నాలుగువిధము లగు అన్నమునకును, యజ్ఞమునకును స్వరూపమైన
వాఁడవు. నీవు ప్రపంచముయొక్క యాద్యంతములందు సర్వపరిపూర్ణుఁడవై
యున్నాఁడవు. ఓయీశ్వరా, నీవానందసాగరుఁడవు, నీ వెల్లప్పుడు చిత్స్వ
రూపుఁడవు.సర్వమునకుస్థానమైనదియు,సర్వపురాణసారమునునైన సకలప్రపం
చమును నీనుండిపుట్టి, నీయందేలీనమగునది. నీవుసకలజనులహృదయమునందలి
కిరణములకుఁ గారణమయిన యాత్మస్వరూపుఁడవు. నీవఖిలలోకములచేఁగొని
యాడఁబడు నీశుఁడవు. మనస్సుచేతనుసైతము చూడనలవికానివాఁడవు. జ్ఞాన
నేత్రములకుఁ దక్క మాంసనేత్రములకు నీ వగపడువాఁడవు కావు. ఓయీశ్వరా,

నారాయణ స్త్వం కురు మాం కృతార్థం, త్వద్దర్శనం మా వి ఫలం మమాస్తు నమో మురారే పురుషాయ తుభ్యమ్. ౯. త్వం మాం సదా పాహి సురేశ్వరత్వం నమః పరేశాఖిలలోక వంద్య, ఏవం కృతేఽహం చ కృతః కృతార్థో న తేఽపి కించిత్పరి యాతి నాశమ్.౧౦. కృపానిదానం తు భవాన్ వదాన్య శ్శో చ్య స్తథాఽహం చ భవార్ణవస్థః, సంశుద్ధ పాహీశ్వర లోక వంద్య సంసారసింధౌ పతితం మురారే. ౧౧.నమ స్త్రైలోక్య నాథాయ నమ స్త్రైలోక్యవాసినే, అనంతాయాదిబీజాయ విష్ణవే వేధసే నమః. ౧౨. హంసాయ హంసపతయే నమః పూర్ణసదాత్మనే,గుణాతిగాయ గురవే నమ స్తే కరుణానిధే.౧౩. నిత్యానందసుధాబ్ధివారయే స్వర్గాపవర్గాప్తయే నానా భేద

---

నీకు పలునమస్కారములు. ఓనారాయణా నన్నుఁ గృతార్థునిఁ జేయుము. ఓ మురారీ! నీకుమ్రొక్కులర్పించెద. నీదర్శనము నావిషయమువ్యర్థగాకుండును గాక. ఓపరేశా!సకలజనములచేఁ బొగడఁదగినవాఁడా! సురేశ్వరా, ఈశ్వరా! నీకునమస్కారము. నీవు సదా నన్నుఁగాపాడుము. ఇట్లు చేసితి వేని నన్నును గృతా ర్థునిఁజేసిన ట్లగుదువు. నీకు దీనివలన నేకొఱఁతయురాదు. నీవు దయానిధివి, దాతవు. నేను దీనుఁడను. సంసారసముద్రమున మునిఁగియున్నాఁడను. నిర్మ లుఁడా, ఈశ్వరా, లోకముచే నమస్కరింపఁదగినవాఁడా! మురారీ, సంసార సముద్రమున మునిఁగిన నన్నుద్ధరింపుము. త్రైలోక్యనాథునకు నమస్కారము. త్రైలోక్యవాసివైన నీకు నమస్కారము. అనంతుఁడవు, ఆదికారణుండవు, సర్వవ్యాపివి, సృష్టికర్తవునగు నీకు నమస్కారము. దయానిధీ, హంసుఁడవు, హంసపతివి, పూర్ణసత్స్వరూపుఁడవు, గుణాతీతుఁడవు, గురుఁడవునైననీకునమ స్కారము. నిత్యానందసముద్రమున నున్నవాఁడవు, స్వర్గాపవర్గ ప్రాప్తికార

వివర్జితాయ సుతరాం తేజస్స్వరూపాయ చ, సాధుష్వబ్ధిగహృత్సరోరుహదళే ష్వంతస్థితా యాత్మనే గోవిందాయ సురేశ్వరాయ హరయే కృష్ణాయ తుభ్యన్నమః. ౧౭. విశ్వోత్పత్తివిపత్తిగుప్తిపతయే వైకుంఠవాసాయ తే వ్యాసాద్యైర్నతపాదపద్మ విబుధై రానమ్రవాక్కంధరైః, స్తుత్వా తే పదభక్తినావ మధికం త్వారుహ్య జన్మార్ణవం తీర్త్వా త్వాం సమమాపు రార్తిహరణం తేజోమయం తే హరే. ౧౮. నానాబోధసుతర్కవాక్యవిచయై ర్నానాపురాణాగమై ర్నానాశాస్త్రవిచారనీతిసహితై ర్న త్వాంవిదుర్మానవాః, త్వద్భక్త్యా చ నిరంజనద్యుతిబలాత్త్వత్పాదపద్మం హరే పశ్యంత్యాత్మవిశేషమేవ సతతం త్వద్భక్తిత శ్చోత్తమమ్ ౧౯. హస్తీంద్రధ్రువపాలకాయ

---

ణుఁడవు. సకలవిధభేదములు లేనివాఁడవు. తేజస్స్వరూపుఁడవు, సజ్జనుల హృత్సరోజదళములందు లోపల వసించునాత్మస్వరూపుఁడవు, సురేశ్వరుఁడవు, హరివి, కృష్ణుఁడవు నైన నీకు నమస్కారము. ౧౭. ప్రపంచసృష్టిస్థితిలయంబులకుఁ గారణుఁడవు, వైకుంఠవాసుఁడవు. నీ పాదపద్మములకు మ్రొక్కుచు వినయముచేఁ దల లించుక ముందుకు వాల్చిన వ్యాసాదులు నిన్ను స్తుతించి నీపదపద్మములందలిభక్తి యనెడి నావ నెక్కి, పుట్టుక యను సముద్రమును దాఁటి ఆర్తిఁ బోకార్చు తేజోమయుఁడ వగు నిన్నుఁ బొందిరి. మానవులు పెక్కుతెఱఁగులబోధనలు చేసికొని, ప్రత్యక్షానుమానాది తర్కశాస్త్రవాక్యములచే నూహించియు, నానావిధపురాణములు ఆగమములు పఠించియు, పెక్కుశాస్త్రములు విచారణచేసియు నిన్నుఁ దెలియరైరి. హరీ నీయందలిభక్తివశంబునఁ గలిగిన జ్ఞానమువలన, నీ పాదపద్మములఁ జేరి, నీయందలి భక్తిచేతనే యుత్తముఁడవగు నిన్నుఁ జూతురు. గజేంద్రుని, ధ్రువుని సంరక్షించినవాఁ

విభవే ప్రహ్లాదసంరక్షిణే మార్కండేయవిభీషణోద్ధవపరిత్రాత్రే యశస్సంపదే, త్వన్నామగ్రహణేన పాతకచయం తూర్ణం చ నశ్యత్యహో దిష్ట్యా యస్సకృదేవ త్వత్పదయుగం ప్రాప్నోతి తుభ్యన్నమః. ౧౭. కేశవాయ నమస్తేఽస్తు నమో నారాయణాయ చ, గోవిందాయ నమస్తేఽస్తు విష్ణవే జిష్ణవే నమః. ౧౮. మధుసూదనాయ దేవాయ మహేశాయ మహామతే, త్రివిక్రమాయ నిత్యాయ వామనాయ నమోఽస్తు తే. ౧౯. శ్రీధరాయ నమస్తేఽస్తు హృషీకేశాయ తే నమః, నమస్తే పద్మనాభాయ నమో దామోదరాయ చ. ౨౦. సంకర్షణ నమస్తుభ్యం పాహ్యస్మాన్కరుణానిధే. ఆంగీరసః.— స్తువంతమిత్థం భగవాన్ జ్ఞానసిద్ధిమువాచ హ. ౨౧. ఈషత్ స్మితాబ్జవదనో విష్ణుర్వైకుంఠవల్లభః, శ్రీభగవాన్— తుష్టోఽహం జ్ఞానసిద్ధేఽద్య వరం వరయ సువ్రత ౨౨. త్వయా కృతేన

---

డవు. ప్రహ్లాదునిఁ గాపాడువాఁడవు. మార్కండేయుని, విభీషణుని, ఉద్ధవుని పోషించినవాఁడవు, కీర్తిసంపదచే విరాజిల్లువాఁడవునైన నీకు నమస్కరించెదను. ఏమానవుఁడు నిన్నొకపర్యాయమేని స్మరించినమాత్రమున సకల పాపంబులు నశించునో నీపాదపద్మములను బొందునో, అట్టి నీకు నమస్కారము. కేశవా,నీకు నమస్కారము. నారాయణా,నీకు నమస్కారము. ఓవిష్ణూ, నీకు నమస్కారము. ఓజిష్ణూ, నీకు నమస్కారము. మధుసూదనా, దేవా, మహేశా, మహామతీ, త్రివిక్రమా, నిత్యా, వామనా, నీకు నమస్కారము. శ్రీధరా,నీకు నమస్కారము. హృషీకేశా, నమస్కారము. పద్మనాభా, నమస్కారము. దామోదరా, నమస్కారము. సంకర్షణా, నమస్కారము. ఓకరుణానిధీ నన్నుఁ గాపాడుము. ౨౦౪. ఇట్లు జ్ఞానసిద్ధిస్తుతింప, వైకుంఠనాయకుఁడగు విష్ణువు చిఱునగవు మోమునఁ గదుర నాజ్ఞానసిద్ధితో నిట్లనెను. ఓజ్ఞాన

స్తోత్రేణ ప్రసన్నం చ మనో మమ. ఋషిః—త్వత్పదం దేహి
గోవింద కృపా చేదస్తి తే మయి ౨౩. న కాంక్షయేఽహ
మధిక మితోఽన్యం వర ముత్తమమ్. శ్రీభగవాన్.—తథా
భవిష్యతి మునే శృణు చాన్యం సుఖప్రదమ్. ౨౪. లోకే
కేచిద్దురాచార మాశ్రయంత్యస్తబుద్ధయః, కల్పయేఽహం
వ్రతం తేషాం శ్రుత్యుక్తమఘహారకమ్. ౨౫. శృణ్వంత్వత్ర
స్థితాస్సర్వే వాక్యమ్మే భూతశంకరం, అహమాషాఢమాసస్య
దశమ్యాం శుక్లపక్షకే. ౨౬. నిద్రాం కరోమి విప్రేంద్ర
లక్ష్మ్యా సహ పయోనిధౌ, ఉద్బుధ్యేఽహం తథైవోర్జశుక్ల
ద్వాదశవాసరే ౨౭. మమ సుప్తిప్రదే పుణ్యే భూమ్యాం
మాసి చతుష్టయే, యస్తు వ్రతాదిదానైశ్చ యశ్శక్త్యా మా
ముపాసతే. ౨౮. తేషాం పాపాని నశ్యంతి సన్నిధిర్మే భవే

---

సిద్ధీ! నీవొనర్చినస్తోత్రముచే నేను సంతసించితిని. వరంబు వేఁడుము. ఒసంగె
దను అని చెప్పఁగా జ్ఞానసిద్ధి మురారీ, నాయందుఁగృప గలదేని, నాకు మీ
పదం బొసఁగుఁడు. ఇంతకంటె నాకుఁ గావలసినది వేఱొకట్టి లేదు. అని
యడుగఁగా భగవంతుఁ డమ్మునిం గాంచి, నీకోర్కి యట్లే నెఱవేఱఁగలదు.
మీకు మేలగు మఱొకట్టి చెప్పెద వినుము. లోకంబునఁ గొందఱు బుద్ధి
హీనులై దురాచారులను నాశ్రయింతురు. వారినిమిత్తము పాపహారక
మును వేదోక్తమగువ్రతము నొకదానిని నియమించెదను. ఇచ్చటివార లెల్లరు
సకలలోక క్షేమకరమైన నామాట వినుండు. నేను లక్ష్మీసమేతముగా
నాషాఢశుక్లదశమినాఁడు క్షీరాబ్ధియందు శయనించెదను. మఱలఁ గార్తిక
శుద్ధద్వాదశినాఁడు మేల్కాంచెదను. నేను యోగనిద్రయం దీనాలుగు
నెలలు నుందును. నన్నెవఁడైనను వ్రతాదులచేతను, దానములచేతను
బూజించెనేని, వారికి సకలపాపములు తొలఁగిపోయి, నాసాన్నిధ్యము

చ్చిరమ్,న కుర్యాద్యది యో లోకే వ్రతం మాసచతుష్టయమ్ ౨౯. మత్ప్రీతికారణే పుణ్యే స యాతి నిరయాలయం కుర్వంతు మునయస్సర్వే లోకే మద్భక్తిమాశ్రితాః ౩౦. మదాజ్ఞయా మునిశ్రేష్ఠాః వ్రతమిష్టార్థదాయకం, న కరోతియదా మూఢశ్చాతుర్మాస్యవ్రతం శుభమ్. ౩౧. బ్రహ్మఘ్నగతి మాప్నోతి కి మన్యైర్బహుభాషణైః, నిద్రాలస్యజడాద్యైశ్చ దుఃఖజన్మజరాదిభిః ౩౨. లాభాలాభై స్తథాఽన్యైశ్చనచాస్తి మమ తైర్భయం, యే మద్భక్తిపరా లోకే యే వై సద్ధర్మ వర్జితాః. ౩౩. తేషాం భక్తిపరీక్షార్థం సుప్తివ్యాజ ముపాశ్రయే, విహితాం యే మమాజ్ఞాం చ యే కుర్వంతి మమ ప్రియమ్. ౩౪. తేషాం పాపాని నశ్యంతి మనోవాక్కాయజాని చ, స్తోత్రం యః పఠతే పుణ్య మిదం సంధ్యాత్రయే నరః. ౩౫. మద్భక్తి రచలా చాస్తు స వైకుంఠే చిరం వసేత్, ఇత్యుక్త్వా

---

గలుగును. నాసుప్తికారణమైయున్న యీ నాలుగు నెలలును నే వ్రతమును మానవుఁడొనరింపఁడేని, అతఁడు నరకము నొందును. ఓమునీంద్రులారా! మీ రెల్లరు నాయందు భక్తినుంచి, నాయానతి ప్రకారమిష్టప్రాప్తిగలిగించెడి వ్రతమును జేయుఁడు. పెక్కుమాట లేల? నాయాజ్ఞప్రకారము మానవుఁడు చాతుర్మాస్యవ్రతమునాచరింపఁడేని, బ్రహ్మహత్యచేసినంతపాపము నొందును. నిద్ర, సోమరితనము, మొద్దుతనము, పుట్టుట, గిట్టుట, వగ మున్నగువాని వలనను, లాభాలాభములవలనఁ దక్కంగలవానివలనను నాభక్తులకు భయములేదు. నాయెడ భక్తిపరు లెవ్వరో, నాయెడ భక్తిహీను లెవ్వరో, వారి భక్తిని బరీక్షించునిమిత్తము నిద్రపోవునట్లు నటించెదను. నేను విధించిన యాజ్ఞ నెవ్వరు నెఱవేర్తురో, నాకుఁ బ్రియం బెవరు చేతురో వారిమనోవాక్కాయజన్యములైన పాపములు నశింపఁగలవు. నీవొనర్చినస్తోత్ర మెవఁడు మూఁడుసంధ్యాకాలములందుఁ బఠించునో, వానికి నాయెడ దృఢభక్తి గలు.

భగవాన్ కృష్ణః సలక్ష్మ్యా క్షీరసాగరమ్. ౩౬. ఆషాఢస్య దశమ్యాం తు శుక్లాయాం ప్రయయౌ హరిః, శేతే సుధానిధౌ విష్ణుః ఫణితల్పే సుఖప్రదే. ౩౭. విష్ణువాక్యమిదం పుణ్యం కథితం తే మహామతే, సర్వవ్రతోత్తమం పుణ్యం చాతుర్మాస్యం ఫలప్రదమ్. ౩౮ పాపీయాంసో దురాత్మానః సాధవో వా హరిప్రియాః, వ్రతం సమాచరేయుస్తే సంప్రాప్తే మాసచతుష్టయే. ౩౯. బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యాః శూద్రాశ్చాపి తథాపరే, పతయః స్త్రీజనా స్సర్వే వ్రతస్థా విష్ణుతుష్టయే ౪౦. అభర్త్రా వా సభర్త్రా వా తథా కాషాయధారకాః, ఆవశ్యకమిదం భద్రం వ్రతం సమ్యక్సమాచరేత్. ౪౧. నాచరేద్యది యో మోహాత్తదా దేవవ్రతం శుభమ్, బ్రహ్మఘ్నగతి మాప్నోతి శుచిత్వం నైవ విద్యతే. ౪౨. మనోవాక్కాయశు

---

గును గాక. వాఁడు వైకుంఠమునఁ జిరకాలము వసించును. అని పలికి, భగవంతుఁడగువిష్ణువు లక్ష్మీసమేతుఁడై యాషాఢశుక్లదశమినాఁడు ప్రయాణమై క్షీరసముద్రమధ్యమున సుఖప్రదమైన శేషశయనమునఁ బవ్వళించెను. ఓమహామతీ, యీవిష్ణువాక్యమును నీకుఁ జెప్పితిని. ఈచాతుర్మాస్యవ్రతంబు సకలవ్రతములలో నుత్తమము, పావనమైనది. ఫలప్రదమైనది. మహాపాపిష్ఠులగుదురాత్ములు గాని విష్ణుప్రియులగు సాధువులు గాని చాతుర్మాస్య రాఁగానే చాతుర్మాస్యవ్రతమునాచరింపవలయును. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు తక్కుంగలవారలు గాని, భర్తగలవారలుగాని, భర్తలేనివారలుగాని, స్త్రీలు గాని, పురుషులు గాని, సన్యాసులు గాని విష్ణుప్రీతికై యీవ్రతంబు నావశ్యకముగాఁ జేయవలయును. ఎవఁడేని మోహాముచే నీపవిత్రమైనచాతుర్మాస్యవ్రతంబు నాచరింపఁడేని, బ్రహ్మహత్యచేసినంత పాపంబును బొందుటే కాక యపరిశుద్ధుఁ డగును. ఎవఁడు మనోవాక్కాయములచేఁ బరిశుద్ధుఁడై

ద్ధేన సపర్యాం విష్ణవేఽన్వహం, యః కరోతి స ధన్యో ఽభూ త్సుప్తే దేవే జనార్దనే. ౪౩. యో న కుర్యాద్వ్రతం పుణ్యం విష్ణోః సుప్తిసుఖప్రదం, సురాపగతి మాప్నోతి కోటిజన్మ స్వ సంశయః. ౪౪. చాతుర్మాస్యవ్రతం పుణ్యం తుష్టయే పరమా త్మనః, న కుర్యా ద్యది వా మోహా త్స గోఘ్నస్య గతిం లభే త్. ౪౫. వ్రతం సమాచరే న్నిత్యం యేన కేనాపి మానవః, సోఽపి క్రతుశతం పుణ్యం ప్రాప్య పశ్చాద్ధరిం వ్రజేత్ ౪౬. ఇత్యాకర్ణ్య హరే ర్వాక్యం చాతుర్మాస్యవ్రతం శుభం, జ్ఞాన సిద్ధాదయస్సర్వే కృత్వా విష్ణుపదం యయుః. ౪౭.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,

ఏకోనవింశోఽధ్యాయః.

---

ప్రతిదినము విష్ణువునకుఁ బ్రీతికరమైన చాతుర్మాస్యవ్రతంబు చేయునో, అతఁడు పుణ్యాత్ముఁ డగును. విష్ణువునకు సుఖనిద్రాప్రద మగు నీవ్రతంబు నాచరింపని వాఁడు కోటిజన్మలదనుక సురాపానము చేసినవాని పాపము నొందును. మోహము చేనైనను పరమాత్మప్రీతికై పవిత్రమైనచాతుర్మాస్యవ్రతంబు సేయనివాఁడు గోహత్య చేసిన పాపంబు నొందును. ఏమానవుఁడు పవిత్రమైన చాతుర్మాస్య వ్రతంబు సేయునో, అతఁడు నూఱుజన్మము లొనర్చినంతపుణ్యము నొందును. తర్వాత నిత్యమైన విష్ణులోకంబు నొందును. ఈమాటలు విని, జ్ఞానసిద్ధాదు లెల్లరు చాతుర్మాస్యవ్రతంబు సేసి పుణ్యలోకంబుల నొందిరి.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గతమగు కార్తికమాహాత్మ్యమునందుఁ

బందొమ్మిదవ యధ్యాయము.

# వింశోఽధ్యాయః.

రాజోవాచ.—పునః కార్తికమాహాత్మ్యం వదస్వ ముని పుంగవ, సర్వపాపప్రశమనం సర్వసౌభాగ్యకారణమ్. ౧.
వసిష్ఠః—శృణు రాజన్ ప్రవక్ష్యామి మాహాత్మ్యం కార్తికస్య చ, అగస్త్యస్యాత్రిణా ప్రోక్తం సంవాదం పరమాద్భుతమ్ ౨. అత్రిః—కార్తికస్య చ మాహాత్మ్యం శృణుష్వ ముని పుంగవ, లోకత్రయోపకారాయ వక్ష్యామి హరిసత్కథామ్. 3.
అగస్త్యః—ధర్మం ధర్మభృతాం శ్రేష్ఠ వాసుదేవాంశసంభవ, సద్ధర్మశ్రవణే కాలః కార్తికః కీర్తిత స్సుకృత్. ౪. బ్రూహి తం విస్తరాద్విప్ర శ్రోతుకామాయ సాంప్రతం, సాధుసాధు మహా

---

ఇరువదియవ యధ్యాయము.

జనకమహారాజు వసిష్ఠమునీంద్రునిఁ గాంచి "మునీంద్రా! సకలపాపంబులఁ బోఁగొట్టునది, సకలసంపదల నొసఁగునది యగు కార్తికమహాత్మ్యమును జెప్పుము" అని యడుగఁగా నమ్మునీంద్రుఁ డతనితో నిట్లనియె.—ఓనృపాలా! కార్తికమాసమహిమంబును, అగస్త్యమునీంద్రుని కత్రిమునీంద్రునికి నడచిన సంవాదమును వినుము. ఒక్కనాఁడత్రిమునిం జూచి యగస్త్యమునీంద్రుఁడు కార్తికమాహాత్మ్యమును జెప్పవేయని యడుగ,నతఁడు మునీంద్రా!లోకత్రయోపకారమునకై హరిసత్కథను దెలిపెద నాలకింపుమనియగస్త్యమునీంద్రుఁడిట్లనియె. ధర్మవేత్తలలో శ్రేష్ఠా, వాసుదేవాంశసంభూతుఁడా, సద్ధర్మశ్రవణమునందు కార్తికమాసము తగినసమయమని చెప్పఁబడినది. ఆకార్తిక మహిమంబు వినఁగోరుచున్న నాకు వినిపింపవే యని యడుగఁగా నత్రిమునీంద్రుఁడిట్లనియె.

పుణ్యః ప్రశ్నోఽయం పాపనాశనః. ౫. త్వయా సముదభూ త్సాధు వాసుదేవకథాశ్రయమ్, త దహం తేఽభిధాస్యామి శృణు త్వం కుంభసంభవ. ౬. న కార్తికసమో మాసో న శాస్త్రం నిగమాత్పరం, నారోగ్యసమ ముత్థానం న దేవః కేశవాత్పరః. ౭ స్నానం చ దీపదానం చ పూజనం చ మధుద్విషః, కార్తికవ్రతధర్మేణ నరః ప్రాప్నోతి కాంక్షితమ్. ౮. విష్ణుభక్తిర్వేకాద్గా యశఃకీర్తిఫలం కలౌ, ఆపుర్లక్ష్మీం చ విజ్ఞానం సర్వత్ర విజయప్రదమ్. ౯. అత్రాప్యుదాహరం తీమ మితిహాసం పురాతనం, పురా త్రేతాయుగే రాజా సూర్యవంశసముద్భవః. ౧౦. అయోధ్యాధిపతి శ్శ్రీమాౕ పురంజయ ఇతి శ్రుతః, స శశాస కియత్కాలం ధర్మసంచయసంశ్రయః. ౧౧. ఐశ్వర్యవా నయం నష్టమతి ర్దుష్టపరాక్రమః, సర్వశస్త్రభృతాం శ్రేష్ఠ స్సత్యశౌచవివర్జితః. ౧౨. దేవబ్రాహ్మణభూహర్తా ద్వేష్యో

---

ఓయగస్త్యమునీంద్రా! నీవు మంచిప్రశ్న యడిగితివి.ఇదిలోకోపకారకమైనది. వాసుదేవునిచరిత్ర మాధారముగఁ గలది. దీనిని వినిపించెద నాలకింపుము. కార్తికముతో సమ మగుమాసము, వేదముతో సమ మగుశాస్త్రము, ఆరోగ్య సమ మగు పదవి, కేశవునితో సాటి యగు దైవము లేదు. కార్తికమున మనుజుఁడు నదీస్నానము,దీపదానము వీనిచేఁ గోరికనుబడయఁగలఁడు. కలియుగంబున సజ్జనులు విష్ణుభక్తివలన జ్ఞానమును, సంపదను, కీర్తిని, లక్ష్మిని, శాస్త్రజ్ఞానమును నొందిరి. ఈవిషయమున నొక యితిహాసముఁ జెప్పెద నాలకింపుము. తొల్లిత్రేతాయుగంబున నయోధ్యాధిపతి యగు పురంజయుం డనురాజుధర్మపద్ధతి నవలంబించి కొంతకాలము రాజ్యముఁ బాలించెను. కల్మిగలిగినయతఁడు చెడుబుద్ధి, దుష్టపరాక్రమము గలవాఁడై, విలుకాండ్రందఱలో మేటియై, సత్యమును,పరిశుద్ధినిమాని, దేవళములయుం, బ్రాహ్మణులయుం భూములనపహరిం

విప్రజనేషు చ, లోభీ క్రూరమతి శ్శూర స్స్వర్ణస్తేయజన ప్రియః. ౧౩. ఏవ మంతరితే కాలే చాధర్మనిరతే నృపే, తత స్సామంతరాజానః కాంభోజకురుజాదయః. ౧౪. మిలిత్వా బహవో భూపా స్సర్వే తే హరివిక్రమాః, నాగాశ్వరథపత్తిభి శ్చతురంగబలాన్వితాః ౧౫. అయోధ్యానగరీం ప్రాప్తాః పరితః పత్తనాద్బహిః, శిబిరం పరితశ్చక్రు రైక్షవం మాక్షికా ఇవ. ౧౬. పురంజయః పురా త్తూర్ణం నిశ్చక్రామ బలాన్వితః, తురంగతుంగమాతంగస్యందనై రభిసంవృతః. ౧౭. పురంజ యోఽక్షరగుణం ధ్వజేనో త్తంభితం రథమ్, దివ్యం దిగ్విజయం సూర్యదత్తశస్త్రాస్త్రపూరితమ్ ౧౮. సురథాంగసమోపేతం స్యందనం వాజిపూజితం, సమారుహ్య పరం శీఘ్రం ధృతబాణ శరాసనః ౧౯. సమస్తబలసంయుక్తః సోఽశ్వేభరథసద్భటైః, ప్రవివేశ పురద్వారాదమిత్రశిబిరాంకణమ్. ౨౦. జగర్జ ఘనవ

---

చియు, బ్రాహ్మణద్వేషియు, పిసినిగొంటును, కటికితలంపును గలిగి శూరుఁడై స్వర్ణముదొంగలించువారలతోఁ జెలిమిని బూనియుండెను. ఇట్లు కొంతకాలము జరుగ రాజధర్మపరుఁడైయుండ పరాక్రమవంతులగు కాంభోజుఁడు గురువు మున్నగురాజులందఱుగూడియయోధ్యాపురంబునకు వెలుపట డేరాలు వేయించి యాపట్టణమును తేనెపట్టును తేనెటీఁగెలు వోలె ముట్టడించిరి. ౧౯. అంతటఁ బురంజయుఁడు చతురంగబలసమేతుఁడై పట్టణంబు వెలువడివచ్చెను. అట్లు వచ్చి టెక్కెము గట్టినది, సూర్యుఁ డిచ్చినశస్త్రాస్త్రములు గలది, చక్కని చక్రములు గలది, మేటిగుఱ్ఱములు పూన్చినది యగునరద మెక్కి నలు తెగల బలము దన్నుఁ బరివేష్టింపఁ గడు వడిగా పయనమై పట్టణద్వారము నుండి శత్రువులగుడారము లున్నచోటి కేగెను. అట్లు లేగి, యల్లెత్రాటిని

ద్విప్రకృతచాపగుణస్వనః, భేరీతూర్యనినాదైశ్చ శంఖగోముఖకోటిభిః. ౨౧.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
వింశోఽధ్యాయః.

## ఏకవింశోఽధ్యాయః.

అత్రిః—యోద్ధుం ప్రత్యాగతం వీక్ష్య రాజానో రక్తలోచనాః, శస్త్రైరస్త్రైశ్శరైశ్శార్ఙ్గచ్యుతైస్తీక్ష్ణైశ్చ ముద్గరైః. ౧. ముసుండిభిర్భిండివాలైః ఖడ్గైర్భల్లాతకైరపి, పట్టసైర్ముసలైశ్శూలైశ్చక్రైస్తోమరయష్టిభిః. ౨. కుంభైః కుఠారైర్లగుడైః క్షేపణైరాయుధాదిభిః, యుయుధుస్తేమునేఽ

సారించి, తప్పెటలు, భేరులు మున్నగువాద్యముల మ్రోఁతలు మిన్నుముట్ట గొప్పయద్ధము నలిపెను.

ఇది శ్రీస్కాందపురాణమున కార్తికమాహాత్మ్యమున
నిరువదియవ యధ్యాయము.

## ఇరువదియొకటవ యధ్యాయము.

అత్రి యగస్త్యమునీంద్రునకిట్లనియె:—

అట్లు తమతో యుద్ధముసేయ నేతెంచిన పురంజయునిఁ గాంచి పెక్కండ్రు రాజులత్యాగ్రహము నొంది నానావిధములగు నాయుధములను గైకొని యొండొరులు యుద్ధము సల్పిరి. 3. మావటీండ్రు మావటీంద్రులోను

న్యోన్యం రణజ్ఞా బహవో నృపాః. ౩. తురంగా స్తురగై స్తద్వత్సాదిన స్సాదిభి స్తథా, కరిణః కరిభి స్తద్వత్ రథస్థా శ్చ రథాధిపైః. ౪. శూరాః శూరై స్సాయుధశ్చ ద్వంద్వయుద్ధం వితేనిరే, భటా స్సంభ ర్త్సయ న్క్రూర మన్యోన్యం చ పరాక్రమైః. ౫. మునే కాంభోజరాజశ్చ స్యందనస్థోరువిక్రమః, బధ్వా పరికరం గాఢం ధృత్వా స్వకవచం దృఢమ్ ౬. కోలాహలధ్వనిం కుర్వన్ ధృతబాణశరాసనః, బాణా న్విముంచన్నినదన్ రథే నై వాశుగామినా. ౭. రాజ్ఞః పురంజయస్యాసావభిసమ్ముఖ మాగతః, ముమోచ బాణత్రిశతం కాంభోజస్స పురంజయమ్. ౮. గత్వా తే ఛత్రదండం చ సమభిందన్ ధ్వజం రథం, తత శ్చుకోప కాంభోజః శరై ర్వివ్యాధ తం పునః. ౯. పంచభి స్తీక్ష్ణధారాభి రంగప్రత్యంగవేధిభిః, తత్ర చాపవినిర్ముక్తాత్ బాహు సేనభుజో జితః. ౧౦. పురంజయస్యందనస్యవా

---

రౌతులు రౌతులతోను, సారథులు సారథులతోను, రథికులు రథికులతోను బోరు సలిపిరి. శూరులు కొందఱు తమవంటిశూరులతో ద్వంద్వయుద్ధములు సలుపఁదొడఁగిరి. భటులొండొరులు క్రూరములుగా బెదరించుచుఁ దమకుగటిమి మెఱయఁ బోరుసలిపిరి. ఇట్లుభయసైన్యములు కడఁదిగ యుద్ధముసల్పుచుండ, పరాక్రమశాలి యగు కాంభోజమహారాజు రథారూఢుఁడై వలయు ధనుర్బాణములఁగొని, దృఢకవచము ధరించి, బొబ్బరింత పెట్టుచు బాణవర్షము గురిపించుచు నాపురంజయుం నెదుర్కొని, యాతనిపై మున్నూఱుబాణంబులు ప్రయోగించెను. ఆబాణములచే నాతనిఛత్రదండమును బడఁగొట్టి, మఱియు నుత్సాహవంతుఁడై యాతనియంగప్రత్యంగములను నొంచువాఁడియమ్ములతో నాపురంజయుని గాడ సేసెను. వేఱొకబాణముచే నాతనిబాహువులను ఖండిం

టినోఽంగలయం యయుః, పురంజయశ్చకోపాశు మహేంద్ర
ఇవ భూపతిః. ౧౧. ఆస్ఫాలితభుజః కోపాత్ కృత్వా జ్యానిన
దం రుషా, బ్రాహ్మ్యం చ దశకం తీక్ష్ణం చాపే సంయోజ్య
సజ్య చ. ౧౨. ముమోచ వీరసేనస్య కాంభోజాధిపతే ర్హృది,
తత్ర బాహుబలాధ్మాతా బాణాః పన్నగసన్నిభాః. ౧౩.
కాంభోజరాజప్రత్యంగం భిత్వాతద్ధృది శోభితం, వపుః పశ్చా
త్స యోధేషు నైవ నిర్గమనోత్సుకాః. ౧౪. వక్షస్సు కీలి
తాన్ లక్ష్య ద్బలా దుత్పాట్య పాణినా, తానేవ చాపే
సంయోజ్య జనస్తం ప్రత్యువాచ హ. ౧౫. త్వయోత్సృష్టం
బాణపూగం తవ దాస్యే నృపాత్మజ, సంగృహాణాశుగానాశు
న పారక్యప్రియా వయం. ౧౬. ఇత్యుక్త్వా విససర్జాథ కాం
భోజోఽథ పురంజయం, ప్రత్యాగత్య శరాస్తస్య సూతం
చక్రధనుర్గుణమ్. ౧౭. చిచ్ఛిదు ర్ధనుషో మధ్యం రథస్థ మధి

చెను. ఆతనిరథాశ్వములు మోములు వ్రేలాడవేయసాగినవి. పురంజయుఁ
డును కోపారుణితనేత్రుఁడై దేవేంద్రునివలెఁ గోపపడి భుజములు దట్టుచు,
నారిని మీటి, బ్రహ్మదేవతాకమగుపది బాణములను వింట సంధించి కాంభోజ
దేశాధిపుఁ డగు వీరసేనునిహృదయముఁ దాఁక నేసెను. ఆపురంజయుఁడు
బాహుబలముతో నేసిన పాములవంటి బాణములు కాంభోజరాజునొక్కొ
క్కయంగమును జిల్లులు వడ నాఁటి యాతనిదేహమునుండి వెలువడక
యుండినవి. ౧౪. అంతటఁ గాంభోజుఁడు బలాత్కారమున నాబాణములను
బట్టి లాగి, యాబాణములనే వింట సంధించి యాపురంజయునిఁ గాంచి, ఓ
నృపాత్మజా, నీబాణములను నీకే మఱల నిచ్చెదను గైకొనుము. మే మొరుల
సొమ్ము నొల్లము. అని పలికి యాపురంజయునిపై నేసెను. ఆతఁ డేసినబాణము
లు సూతుని, రథచక్రమును, వింటినారిని, రథికుని దాఁకెను. వింటిని రెండుగఁ

సంగరే, గృహీత్వాఽన్యధను ర్భూపో గాఢం దృఢగుణం మునే. ౧౮ శరాసనే శరా న్యోజ్య కంకపత్త్రై రలంకృతాన్. ఆకర్ణం తం సమాకృష్య కాంభోజం తు మహారుషా. ౧౯. రాజన్ శూరోఽసి సంగ్రామే ధీరో భవ రణం కురు, బాణానాం దశకం యస్మా దస్మదీయం త్వయాఽర్పితమ్. ౨౦. న వేత్తి కుజనో లోకే అర్పణ స్యార్పణే విధిం, అర్పయిష్యామి తే బాణవింశతిం చార్పణాత్పురా. ౨౧. ఇత్యుక్త్వా విససర్జాసౌ కాంభోజం స పురంజయః, చాపచ్యుతా శ్శరా స్తస్య న లక్ష్యోల్లంఘినో మునే. ౨౨. కాంభోజకవచం కాయం భిత్త్వా దూరం వినిర్యయుః, ఆసీ దాయోధనం ఘోరం తుములం రోమహర్షణం. ౨౩. బాణైశ్చాపగుణోన్ముక్తై ర్భటైరుద్వేగకారిభిః, నికృత్తభుజబాహ్వంఘ్రికంధరాః పేతు రద్భుతాః. ౨౪. హస్తినో గతహస్తా శ్చ వాజినో గతపుచ్ఛ

---

ద్రుంచెను. తర్వాతఁ గాంభోజుఁడు గట్టినారి గల వేఱొకవింటిని గైకొని గ్రద్దఱెక్కలు గట్టిన బాణములను సంధించి, కడుం గోపము గదుర నాకర్ణాంతము మీడ్చి కాంభోజునిఁగాడ నేసి, ఓరాజా! యుద్ధమున శూరుఁడవైతివి ధీరుఁడవు గమ్ము. రణము చేయుము. లోకంబున దుర్జనుఁ డిచ్చినదాని మఱల నియ్యవలయునని యెఱుఁగఁడు. నేనట్లుగాను. నీ విప్పుడు పదిబాణము లిచ్చితివి. నీవిచ్చియియ్యకమున్న యిరువది బాణముల నొసఁగెద గైకొనుము అని పలికి, పురంజయుఁ డిరువదిబాణములఁ గాంభోజునిపైఁ బ్రయోగించెను. అట్లతనివింటినుండి వెలువడినబాణములు కాంభోజునికవచమును భేదించి దేహమునఁదూఱియావలికి వచ్చినవి. భటులు భీకరులయి విండ్లనుండిబాణములేయఁ జూపఱకు వెఱపుపుట్టించుఘోరయుద్ధముజరిగెను. మెడలుదెగి, చేతులుపోయి, కాళ్లువిఱిగి చూపఱకు వెఱపుపుట్టించుకాల్బలమును, తొండములుతెగిన ఏనుఁ

కాః, పేతు ర్గతా స్తత్ర భిన్నగాత్రా శ్చైవ రణాంకణే. ౨౫. రథాశ్చ బహవో భగ్నాః సచక్రాః సహవాజిభిః, శరై రశని సంకాశై రన్యోన్యధనుషశ్చ్యుతైః. ౨౬. కేచి న్నిబద్ధా బహవః శూరాః కృత్తోరుకంధరాః, ధృతచాపో ధృతగుణో భటః పటుతరో రణే. ౨౭. శరనిర్భిణ్ణసర్వాంగో ప్రాహాస్యం సుభటం యుధి, నివర్తస్వ నివర్తస్వ తిష్ఠ తిష్ఠ మమాగ్రతః. ౨౮. మా మా పృష్ఠపదం త్వం హి కురు శూరోఽసి భో ద్రుతం, ఆకర్ణ్య యోధగదితం నిష్ఠురం ప్రభటః పటుః. ౨౯. ధృతచాపోద్ధృతగుణః కృతనారీఘునస్వనః, ముంచన్ సింహధ్వనిం రోషా చ్ఛరసంధానకౌతుకః. ౩౦. ముమోచ భట మాలక్ష్య తథా ప్రతిభటోమునే, ఆదానే శరసంధానే చావర్తన

గులును తోఁక తెగిన గుఱ్ఱములును నాయుద్ధభూమియందుఁ బడినవి. పెక్కు రథములు విఱిగి ముక్కలు ముక్కలై యుండినవి. కొందఱు యోధులు మెడలు దెగి తొడలు పోయి క్రింద పడియుండిరి. అప్పుడు యుద్ధరంగమున నొక మొనగాఁడు వింటిని గొని నారిని మీటి, శత్రు బాణములచే నిర్భిణ్ణశరీరుఁడయి తనవంటియుద్ధవీరునితో నిట్లనెను. "ఓరీ పాఱిపోకుము. పాఱిపోకుము. నాయెదుట నిలు నిలుము. వెను చూపకు చూపకు. నీ వేమి మొనకాఁడవు గదా" అని యిట్లొకశూరుని హేళనము సేయ నాతఁడు మఱలి, వింటిని జేపట్టి నారిమీటుచు సింహనాదము సేయుచు శత్రువుపై బాణములఁ బ్రయోగించెను. ఆభటులు బాణములు గైకొనుట, వింటసంధించుట, ప్రయోగించుట, మఱల్చుట వీనిని గనుఁగొనఁజాలక యాభటుల నేర్పును గూర్చి విమానచారులరు విద్యాధరకిన్నరాదు లచ్చెరు వందుచుండిరి. ఇత్తెఱంగున నాయుద్ధరంగమందలి వీరులు బాణవర్షము గురిపించిరి. భటులు కొందఱు చక్కగ

నివర్తనే. ౩౧. ఖస్థానాం సంశయో జాతః పాణిలాఘవచాపలం,
నిరంతరం చ బాణానాం వృష్టి రాసీ ద్రణాంకణే. ౩౨. ఏవ
మన్యోన్యయోధానాం శూరాణాం చైవ సర్వశః, స్వర్ణపుం
ఖాన్ శరాన్ తీక్ష్ణాన్ శాణోల్లీఢాన్ భటో భటమ్. ౩౩. నా
మాంకితాన్ ముంచన్ అలక్ష్యాన్యోన్య మంజసా, అర్ధ
చంద్రనిభై ర్బాణై ర్నారాచై రప్యయోముఖైః. ౩౪. ఖడ్గై
శ్చ పట్టసైః కుంతైః పివ్యధుస్తే పరస్పరం, నిహతా స్సాదిభిః
కేచి త్సాదినో గజరక్షకైః. ౩౫. పాశకై రథికై రుగ్రైః పథికైః
పాదచారిభిః, నికృత్తోరుభుజాదండచ్ఛిన్నా భిన్నాంగమస్త
కాః. ౩౬. అరుణాంబుజలస్రావా తత్రాఽభూ ద్రుధిరా నదీ,
మేఘచ్ఛన్నాంతరిక్షస్థా దేవనార్యో బృహత్కుచాః. ౩౭. మా
మకోఽయం మామకోఽయ మితి జల్పంతి వై మునే, శూ
రా శ్శూరేణ నిహతా దివ్యాంబరవపుర్ధరాః. ౩౮. దేవానీత

---

సానపెట్టిన వాఁడిములుకులు గలిగిన బాణముల నొండొరులపైఁ బ్రయోగించు
కొనిరి. మఱికొందఱు భటులు ప్రతిభటులపై నర్ధచంద్రబాణములు, ఇనుప
ములుకులుగలబల్లెములు వీనితోఁ బొడిచికొనిరి. మఱియు నానావిధాయుధము
లతో వారు యుద్ధము సల్పిరి. మావటీంద్రు కొందఱు మావటీంద్రనుగొట్టిరి.
రథికులు భయంకరపాశాయుధములతో నొండొరులఁ గొట్టుకొనిరి. ఇవ్విధం
బున నుభయపక్షములవీరులు పోరుసలిపి చేతులు కాళ్లు మొదలగునవి విఱుచు
కొని రణాంగణమునఁ గూలిరి. అప్పుడు యుద్ధమున రక్తము వెల్లువలై పాఱఁ
జొచ్చెను. మేఘములచేఁ గ్రమ్మఁబడిన యంతరిక్షమున పీనకుచలగు నచ్చరలు
నిలిచి వీఁడు నావాఁడు వీఁడు నావాఁడని యనుచుండిరి. (యుద్ధమున
మొనకాండ్రచేఁ జంపఁబడిన మొనకాండ్రు దివ్య వస్త్రాభరణములు దాల్చి

విమానేన ప్రపద్యంతే సురాలయమ్, సూర్యమండల భేత్తారో రణే చాభిముఖే హతాః. ౩౯. స్తూయమానాప్సరోభి శ్చ సిద్ధగంధర్వసేవితాః, సురనారీసమేతాశ్చ ప్రయాస్యంతి సురాలయమ్. ౪౦. భూభుజైర్బహుభిశ్శూరై స్తద్భటై రణకోవిదైః, కాంభోజ ప్రముఖై స్సర్వై రణరంగాభిమానిభిః. ౪౧. బభూవ తుములం యుద్ధం దుష్కరం రోమహర్షణం, పరాజితః పరం తత్ర సానుగః సపురంజయః ౪౨. ప్రవివేశ పురం తూర్ణం దినాంతేఽస్తం గతే రవౌ, రథభూమిం పరిత్యజ్య ప్రాపుః ప్రాంతే నృపాలకాః. ౪౩. శిబిర ప్రవరం చక్రుః పటమంటపరంజితం, భూతప్రేతపిశాచైశ్చ భేతాళై ర్జంబుకాదిభిః. ౪౪. కంకైః కఠోర వదనైః రణభూమి ర్విరాజతే, త్రయోదశాక్షోహిణీభి ర్యుక్తః కాంభోజవల్లభః ౪౫. శ్రుతం యద్రణరంగాగ్రే హత మక్షోహిణీత్రయం, అచింతయదసౌ రాజా రణభంగం పురంజయః.

---

సూర్యమండలమును భేదించుకొని సిద్ధగంధర్వకిన్నరకింపురుషులు పొగడ్తలు సేయ, నచ్చరలు గొనియాడ వీరస్వర్గము నొందిరి. అవ్విధంబున యుద్ధాభిముఖులై రణకోవిదులగు కాంభోజుఁడు మున్నగు రాజులకును నాపురంజయునకును ఘోరయుద్ధము నడచెను. ఆయుద్ధరంగమున పురంజయుఁడు బలసమేతంబుగా నోడి సాయంకాలమున ప్రొద్దు గ్రుంకినపడంపడి నిజనగరంబు సొచ్చెను. ౪౨-౪౫. నృపాలు రందఱును సాయంకాలముననే రణభూమిని బాసి తమతమశిబిరములకుఁ జేరిరి. భూతప్రేతపిశాచములును, బేతాళములును, కుక్కలు నక్కలును, గట్టిముక్కులు గల గ్రద్దలును నాయుద్ధభూమియందంతటను దిరుగుచుండెను. కాంభోజుఁడు పదుమూఁడక్షౌహిణులతోఁ గూడివచ్చి తనశత్రుసేనల నెల్లఁ జంపినట్లు గా తలఁచెను. పురంజయుఁ డింటికి మఱలివచ్చి తనపట్టణంబు శత్రువులచే ముట్టడింపఁబడి

౪౬. స్వస్య రాష్ట్రం సమాక్రాంత మమిత్రనరపాలకైః, ఏవం చింతయత స్తస్య ప్రమ్లానాస్యస్య భూపతేః. ౪౭. పురోహిత స్సుశీలాఖ్యః సర్వవిద్యావిశారదః, పురంజయమువాచేదం చింతాధిక్యకృతలోచనమ్. ౪౮. జేతుం యదీచ్ఛసే రాజన్ అమిత్రనివహాన్వృతాం, వీరసేనస్య సేనాం చ సేవాయాం లాలసో భవ. ౪౯. ఇదానీం కార్తికే మాసి పౌర్ణమీ పుణ్యసాధనీ, ఊర్జే పూర్ణకలానాథదినే చాగ్న్యృక్షసంయుతే. ౫౦. హితం బ్రవీమి నృపతే తస్మా దప్యధికం తవ, తత్కాలసంభవైః పుష్పైః కేశవం కార్తికేఽర్చయ. ౫౧. దీపప్రజ్వలనం విష్ణోర్దీపదానం నరేశ్వర, నర్తనం కురు కృష్ణేతి గోవిందేత్యాలయే హరేః ౫౨. తవోపజాయతే సూనుస్సత్యం శంకరభాషణం, రాజన్నేవంకృతేపుణ్యే కార్తికే కేశవప్రియే. ౫౩ స్వభక్తరక్షణా

---

యుండఁ గాంచి మిగులఁ జింతింపఁదొడఁగెను. అట్లు వగలపాలై మోమున విన్నపాటుతో నున్నపురంజయుఁ గాంచి సకలశాస్త్రవిశారదుఁడగు సుశీలుఁడనుపురోహితుఁ డతనితో నిట్లనియె. ఓనృపాలా, నీవు నీపట్టణముఁ గాపాడుకొనుటకును, శత్రుసేనలను సంహారింపను గోరితివేని మహావిష్ణుసేవ యొనరింపుము. కార్తికమాసపౌర్ణమి సకల కార్యసిద్ధినొసఁగునది. కార్తికమాసమునఁ గృత్తికానక్షత్రముతోఁ గూడిన పూర్ణిమయందు విష్ణుసేవ సేయుము. జయముకలుగును. నృపాలా యొకమాట సెప్పెద నాలకింపుము. మున్నుచెప్పిన దానికంటె హితమైనది. తత్కాలమునఁబుట్టినపుష్పములతో విష్ణువునుపూజింపుము. విష్ణువుమ్రోల దీపారాధనంబు చేయుట కడుమేలు. కృష్ణ, గోవిందా యని యాలయము మ్రోల నృత్యము చేయుట మిక్కిలి ప్రశస్తము. కేశవప్రియమైన కార్తికమాసమున నిట్లు విష్ణుదేవుని బూజించిన, నీకొకపుత్త్రుఁడు గలుగును. అని యీశ్వరుఁడు పలుకఁగా విని యున్నాము. ౫౩. భక్తుల

ర్థాయ సర్వాపద్భ్యో జనార్దనః, సుదర్శనం సహస్రాంశుం సంప్రేషయ దరం హరిః. ౫౪. ఊర్జే ఊర్జితపుణ్యానా మూర్జితం కో ను వర్ణయేత్, భూపాపజయ ఆసీత్తే అధర్మాచరణాత్తవ. ౫౫. అనువర్తస్వ సద్ధర్మం బ్రహ్మణ్యో భవ సర్వదా, విష్ణుభక్తో భవ నృప కార్తికోక్తం వ్రతం చర. ౫౬. కార్తిక వ్రతశీలానామాయురారోగ్యసంపదః, పుత్రలాభః కోశవృద్ధిః సర్వత్ర విజయోఽనిశమ్. ౫౭. సత్యం భవతి రాజేంద్ర తత్కురుష్వావిలంబనమ్.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
ఏకవింశోఽధ్యాయః.

---

యాపదలఁ దొలఁగించి వారిం గాపాడుటకై జనార్దనుండు వేయియంచులు గల చక్రమంపఁ గలఁడు. కార్తికమున సంపాదించినపుణ్యముల మేర నెవ్వఁడు నెప్పఁగలఁడు. నీవధర్మము నొనర్చుటంజేసి, యుద్ధంబున నీ కపజయంబు గలిగినది. ఓపురంజయా నీవు పెద్దలయాచారము ననుసరించి సత్కార్యములు చేయుము. బ్రాహ్మణులయందు భక్తి నుంచుము.ఎల్లపుడు విష్ణుభక్తుఁడ వగుము. కార్తికవ్రతంబును జేయుము. కార్తికవ్రతంబు నాచరించువారికి నాయురారోగ్యైశ్వర్యములును, ధనవృద్ధియు, పుత్రసంతానమును, ఎల్లయెడల విజయమును గలుగఁగలదు. కావున జాగుసేయక యీకార్తికవ్రతంబు నాచరింపుము.

ఇది శ్రీస్కాందపురాణంబునందలి కార్తికమాహాత్మ్యమున
నిరువదియొకటవ యధ్యాయము.

# ద్వావింశోఽధ్యాయః.

అత్రిః.—సుశీలస్య వచశ్శ్రుత్వా రాజా హృష్టమనా మునే,హారే ర్దేవాలయంగత్వా కార్తికేఽభ్యర్చ్య కేశవమ్. ౧. ఉపచారైః షోడశభిః ప్రసూనఫలపల్లవైః, ప్రదక్షిణనమస్కారై ర్నటచర్యాదిభిః క్రమాత్. ౨ అభ్యర్చ్య ప్రతిమాం లోహీంస్వామిరూపానుయాయినీం, ప్రదక్షిణనమస్కారై స్సహితః కృతదర్శనః. ౩. ఏవం సంపూజ్య గోవింద మూర్జే పూర్ణే కలాధరే, నిర్గతో నిశి రాజర్షి ర్లుప్తే నక్షత్రమండలే ౪. గోవిందభృత్యైఃప్రత్యాగాత్ ప్రస్ఫురత్సూర్యమండలే,గోవిందకృతధీ స్సమ్యక్ యోద్ధుం విప్రపురంజయః ౫. ఆరూఢస్స్యందనో ధన్వీ ఖడ్గతూణీధనుర్జయీ, కంఠలంబితసంలగ్నతులసీస్రగ్విశోభితః. ౬ ప్రస్ఫురద్బాహుయుగ్మే తు కంచుకాంకితమస్తకః, ప్రయాణమకరోదాశు పురంజయజయప్రదమ్. ౭

---

ఇరువదిరెండవ యధ్యాయము.

అత్రిమునీంద్రుఁ డగస్త్యమునితో నిట్లనియె. మునీంద్రా! పురంజయుఁడు తనపురోహితుఁ డగు సుశీలునిమాట విని కార్తికమాసమున విష్ణువు నాలయంబునకేగి, విష్ణువున కావాహనాదిపూజలు చేసి, పుష్పఫలాదులతో నర్చించి ప్రదక్షిణనమస్కారములు గావించి, గోవిందదర్శనము చేసినవాఁడై, కార్తిక పూర్ణిమరాత్రి గడచి తెల్లవాఱఁగనే, రథ మెక్కి, యుద్ధ సాధనములగు ధనుర్బాణములను గైకొని, కంఠమునఁ దులసీమాలను దాల్చి కవచమును ధరించి, కిరీటము పెట్టుకొని జయప్రదం బగు యుద్ధప్రయాణము నొనర్చెను.

బహిః పురంజయపురాన్నారీక్రేంకారమద్భుతం, ఆకర్ణ్యాస్య బలం యాత మాలోక్యాభ్యాయయు ర్నృపాః. ౮. ముంచన్తో బాణవర్షం చ గర్జన్త స్సింహగర్జనం, పేతుః పురంజయబలే మత్తభావేన భూమిపం. ౯. చక్రుర్యుద్ధం మహాఘోరంనిఘ్నంత స్తే పరస్పరం, బాణైరశనిసంకాశైః ఖడ్గైర్వజ్రాయుధోపమైః ౧౦ గజైరైరావతై ర్వాజిభిర్వ్యగగనగామిభిః, స్యందనైరాశుగమనైరన్యోన్యజయకాంక్షిభిః. ౧౧. బభూవ తుములం యుద్ధ మత్యంతం రోమహర్షణం, కాంభోజప్రముఖా స్సర్వే రాజానో యుద్ధదుర్మదాః. ౧౨. గతవాహా గతగజాః గతబాణశరాసనాః, ప్రవిశీర్ణతనుత్రాణా విద్ధదేహాంఘ్రిమస్తకాః ౧౩. వినష్టరథపాదాతిగజాశ్వాయుధయూథపాః, పురంజయభటై స్సార్ధం త్రాహి త్రాహీతి వాదినః. ౧౪. కాంభో

---

పురంజయుఁడు పురంబు వెలుపట సింహనాదంబు సేయఁగా, శత్రు రాజు లందఱు దాని విని పటమంటపములుబాసి బాణవర్షమును గురిపించుచు సింహనాదంబులు సేయుచు, గర్వముతో నాపురంజయునిబలంబుపైఁ గవిసిరి. తర్వాత నాయుభయపక్షసైనికు లొండొరులపైఁ బిడుగువంటి బాణములను, ఖడ్గములను వేయుచు ఐరావతంబుల ధిక్కరించు నేనుఁగులమీఁదను, ఆకాశమున సైతము పోవఁగల గుఱ్ఱములమీఁదను, వేగముగఁ బోవు రథములమీఁదను బోవుచు ఘోరయుద్ధము గావించిరి. ఇవ్విధంబున నుభయపక్షముల వారికిఁ జూపఱకు గగుర్పాటొదవించుఘోరయుద్ధము జరిగెను. ఆయుద్ధమున యుద్ధగర్వితులగు కాంభోజాదులచతురంగసైన్యములు బాణతూణీరాదియుద్ధ సాధనములను పోఁగొట్టికొని కవచములు చిల్లులుపడ దేహములయందును, పాదములయందును, శిరంబులను బాణములు నాఁట పురంజయభటులనుగాంచి రక్షింపుఁడు రక్షింపుఁడని పలుకుచు నలుదెసలకుఁ బాఱఁజూచిరి. కాంభో

జశ్చ బలం భగ్న మాలోక్యాత్మపరాజయం, పురంజయజయ ప్రాప్తిం మత్వా రాజా నరాధిప. ౧౫. స్వసహాయబలైశ్శేషైః పలాయనపరాయణః, రాజా స్వాత్మపురం ప్రాపత్కాంభోజో భగ్నసంగరః. ౧౬. పురంజయోఽజయత్సర్వాం జయలక్ష్మీకటాక్షితః. అత్రిః—అరి ర్మిత్రం భవేచ్చైవ అధర్మో ధర్మతాం వ్రజేత్. ౧౭. అనుకూలే జగన్నాథే విపరీతే విపర్యయః, కార్తికోక్తవ్రతం కుర్వన్ కేశవం క్లేశనాశనం. ౧౮. శరణ్యం శరణం గత్వా సర్వాపద్భ్యః సుఖం వ్రజేత్, విష్ణుభక్తో మహాన్ జేతా సత్య మత్యంతదుర్లభం. ౧౯. తత్రాపి దుర్లభం మన్యే కార్తికోక్తవ్రతే న సః, కించ గోవిందభక్తాయే కార్తికవ్రతనిష్ఠితాః. ౨౦. జ్ఞేయా స్తేవైష్ణవా శ్శుద్ధాః కలౌ ధర్మవిచక్షణైః, కార్తికవ్రతవేత్తారో నారాయణపరా

---

జుఁడును తన సేనచీకాకుపడుటయుఁ దనపరాజయమును, పురంజయుని జయమును గాంచి, హతశేషులగు సైనికులతోఁ గడువడిగఁ బరుగిడ నారంభించెను. ఇట్లు పరువిడి కాంభోజుఁడు యుద్ధమున నవమాన మొంది తనపురంబు చేరెను. పురంజయుఁడు జయలక్ష్మి జేపట్టి సకలమును స్వవశ మొనర్చుకొని నిజనగరంబు నొందెను. అగస్త్యమునీంద్రా, జగన్నాథుఁ డనుకూలుఁడై యుండ శత్రుఁడు మిత్రుఁ డగును. అధర్మము ధర్మ మగును. అతఁడు విపరీతుఁడై యుండిన నంతయుఁ విపరీత మగును. మానవుఁడు కార్తికవ్రతమును జేయుచుఁ గష్టముల నివారింపఁగల శరణాగతరక్షకుఁ డగు విష్ణువును శరణుపొంది, సకలాపదలనుండి తప్పించుకొని సుఖమునొందును. విష్ణుభక్తుఁడు లోకంబున దుర్లభమగువాని నెల్లఁ దప్పక పొందును. అందును కార్తికవ్రతమువలన మనకు దొరకనిది యేదియు లేదని యెంచెదను. అంతియగాక కలియుగంబున కార్తికవ్రతమం దెవ్వరు నిష్ఠ గలవారో వారిని బరిశుద్ధులగు విష్ణుభక్తులనుగ ధర్మ

యణాః. ౨౧. అపి శూద్రాదయో వాపి జ్ఞేయాస్తే వైష్ణ
వోత్తమాః, అపి ద్విజాతయో హ్యన్యే న చ భక్తా అధో
క్షజే. ౨౨. త ఏవ శూద్రతుల్యాశ్చ వేదాఢ్యా అపి కుం
భజ, వేదాభ్యాసీ విష్ణుభక్తః కార్తికవ్రతతత్పరః. ౨౩. సఏవ
వైష్ణవశ్రేష్ఠః తస్మిన్నివసతే హరిః, సంసారం దుస్తరం ఘో
రం తర్తుమిచ్ఛతి యో నరః. ౨౪. యో వా కోవాఽపి జాతీ
యః స విష్ణౌ భక్తిమాన్ భవేత్, సంసారాబ్ధే ర్ఘనే నూనం
తారయిష్యతి తత్ క్షణాత్. ౨౫. కిం వర్ణయామి విప్రేంద్ర
హరిభక్తిపరాక్రమం, పరాశరప్రభృతయో వసిష్ఠాద్యామహ
ర్షయః. ౨౬. అంబరీషాదయో భూపా స్తథైవ సగరాదయః,
భక్తి మేవ హరేర్నిత్య మాశ్రిత్యాయుః పరాం గతిమ్.
౨౭. తద్విష్ణో ర్భక్తిమాన్ విప్రః సుభక్త్యా నిత్యసువ్రతః,

---

వేత్త తెలియఁగవలయును. విష్ణుభక్తులై కార్తికవ్రతము నెఱింగినవారు శూద్రులయినను నుత్తమవైష్ణవులనుగ నెంచవలయును. కుంభజా, ఇతరులు బ్రాహ్మణులయినను వైష్ణవులు గారు. వారు వేదాధ్యయనము చేసినవారయినను శూద్రతుల్యులే. కార్తికవ్రతపరుఁడే వేదాధ్యయనపరుఁడు. అతఁడే వైష్ణవోత్తముఁడు. అతనియందే విష్ణువు సన్నిహితుఁడై యుండును. ఘోరసంసారమును దాఁట నిచ్ఛగలవాఁ డెవ్వఁడైనను విష్ణువునందు భక్తి నుంపవలయును. విష్ణుభక్తియే వాని సంసారసాగరమునుండి తరింపఁజేయును. అగస్త్యమునీ, విష్ణుభక్తిపరాక్రమము నేమని వర్ణింతును. పరాశరుఁడు వసిష్ఠుఁడు మొదలగు మహర్షులును అంబరీషాదు లగు రాజర్షులును, సగరాదు లగు రాజులును హరిభక్తినే ముఖ్యముగ నవలంబించి యుత్తమగతిని బొందిరి. కార్తికవ్రతనిష్ఠుఁ డగు విప్రుఁడు విష్ణువునందలి భక్తిచే నన్నివ్రతములను నొనర్చినవాఁ

స్వతంత్రోఽప్యస్వతంత్ర శ్చ విష్ణుపూజాపరో భవేత్. ౨౮. భక్తప్రియో హరిర్నిత్యంయేభక్తాశ్చ హరిప్రియాః, స్వభక్త రక్షణం కుర్వ న్నిహాముత్ర సుఖప్రదః. ౨౯. ఆస్తే సర్వత్ర భగవాన్ విష్ణు ర్విశ్వామరేశ్వరః, యద్భక్తియోగయుక్తస్య వైష్ణవస్య పరాత్మనః. ౩౦. కార్తికస్య వ్రతం మన్యే సులభం మునిసత్తమ, న కార్తికసమం లోకే న విష్ణుసదృశో విభుః. ౩౧ న సూర్యసదృశ స్తేజో నాశ్వత్థసదృశో ద్రుమః, తస్మాత్కార్తికమాసస్య వ్రత మిష్టార్థదాయకమ్. ౩౨. సర్వోత్తమోత్తమం విప్ర మయా తే త్వనుకీర్తితం, సర్వగుహ్యతమం శాస్త్రం సర్వవేదేషు సమ్మతమ్. ౩౩. య ఇదం శృణుయా న్నిత్య మధ్యాయం కార్తికస్య చ, స ముక్తపాపక స్సద్యో దేహాంతే యాతి మాధవమ్. ౩౪. యః శ్రాద్ధకాలే పఠతి

---

డగును. పరాధీనుఁ డేని, స్వతంత్రుఁడేని, విష్ణుపూజానిరతుఁడు గావల యును. ౨౮. విష్ణువు భక్తప్రియుఁడు. భక్తులు విష్ణుప్రియులు. కావున హరిభక్తులను సంరక్షింపుచు నైహికాముష్మికసుఖము లొసఁగును. మధు సూదనునియందు భక్తియోగము గలవారికి కార్తికవ్రతము నాచరించుట సులభము. కార్తికముతో సమ మగు వ్రతంబును విష్ణుతుల్య మగు దైవమును సూర్యునితో సమ మగు వెలుఁగును అశ్వత్థసమ మగు వృక్షమును లేదు. కావునఁ గార్తికవ్రతము సకలేష్టదాయకము. సర్వవ్రతములలో నుత్తమోత్త మము. రహస్యము లన్నిటిలోఁ గడురహస్యము. సర్వవేదములకు సమ్మతము. అగస్త్యమునీంద్రా! యిట్టిమహావ్రతమును నీకెఱిఁగించితిని. ఏమానవుఁడు కార్తికమాహాత్మ్యమున నీయధ్యాయమును వినునో, అతఁడు వెంటనే పాప ములనుండి విముక్తుఁడై దేహాంతమున విష్ణుసాయుజ్యము నొందును. మునీంద్రా!

కార్తికవ్రతవైభవం, పితరస్తృప్తి మాయాంతి హ్యాకల్పం మునిసత్తమ. ౩౫.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
ద్వావింశోఽధ్యాయః.

## త్రయోవింశోఽధ్యాయః.

అగస్త్యః—అత్రే పురంజయః పశ్చా జ్జయశీలో మహామనాః, కి మాచరతి ధర్మజ్ఞ త న్మే కథయ సాంప్రతమ్ ౧. అత్రిః—అయోధ్యానగరే రమ్యే తథా విగతకంటకే, తస్మిన్ పురంజయో రాజా సహస్రాక్షపరాక్రమః. ౨. సర్వశస్త్రభృ

---

ఎవఁడు శ్రాద్ధసమయమునఁ గార్తికవ్రతవైభవమును వినిపించునో, ఆతని పితృదేవతలు కల్పాంతముదనుకఁ దనివి నొందియుందురు.

ఇది శ్రీస్కాందపురాణమునఁ గార్తికమాహాత్మ్యమున
నిరువదిరెండవ యధ్యాయము.

---

### ఇరువదిమూఁడవ యధ్యాయము.

అగస్త్యమునీంద్రుఁ డత్రిమునీంద్రునితో నిట్లనియె. ఓ మహామునీ! మహాధైర్యశాలి యగు పురంజయుఁడు జయశాలియై యావల నేమి సేసెను? ఓధర్మజ్ఞా, నాకానతియ్యవే యని యడుగఁగా నతఁ డతని కిట్లనియె:—శత్రురహితమై యొప్పు నయోధ్యాపురంబున నింద్రునిఁ బురుడించువాఁడును, విలుకాఱులలో నుత్తముఁడును, సత్యవాదియును, సదాచారసంపన్నుఁడును, దాతయు, భోక్తయు, ప్రియవాదియు, రూపరియు, మేటిమేనిచాయతో

తాం శ్రేష్ఠ స్సత్యవాదీ సదా శుచిః, దాతా భోక్తా ప్రియం వక్తా రూపవా నమితద్యుతిః ౩. సర్వేషామేవ యజ్ఞానాం యష్టాఽసౌ బ్రాహ్మణప్రియః, ధనుర్వేదే చ వేదే చ శాస్త్రే చ నిపుణః కృతీ. ౪. నారీరత్నప్రియో నిత్యం పౌర్ణమాసీందువ జ్జనైః, మార్తాండ ఇవ దుష్ప్రేక్ష్య శ్శత్రుమండలశిక్షకః. ౫. వైష్ణవస్సత్త్వసంపన్నో జితషడ్వర్గకో నృపః, కార్తికవ్రత ధర్మేణ నిర్దగ్ధీకృతకల్మషః. ౬. తస్య బుద్ధిః సముత్పన్నా విష్ణో రారాధనే మునే, కథమారాధయిష్యామి దేవదేవం జనార్ద నమ్. ౭. కస్మిన్ దేశే తథా మాసి కస్మిన్ క్షేత్రే సుఖప్రదే, చింతాసంయుక్తమనసం నృపం ప్రాహాశరీరవాక్. ౮. కావే రీం గచ్ఛ భో భద్ర కార్తిక్యాం కమలాపతిం, శ్రీరంగాఖ్యం పరం ధామ వైకుంఠం రంగమందిరం. ౯. తమారాధయ

---

నొప్పినవాఁడు, సకలయాగముల నొనర్చి బ్రాహ్మణ ప్రియుఁడై, వేద శాస్త్రములందును విలువిద్దెయందును నిపుణుఁడై, నేర్పరియు, మేటిమచ్చు కంటికన్నుల కింపులు గుల్కు వాఁడును పున్నమచందురునిమాడ్కి జనులకుఁ గన్నులపండుగును శత్రువులకు వేడివెలుఁగువలెఁ జూడ నలవికానివాఁడును విష్ణుభక్తుఁడును, సత్త్వగుణశాలియు అరిషడ్వర్గమును జయించినవాఁడు నై, కార్తిక వ్రతాచరణముచేఁ బాపముల నెల్లఁ బోఁగొట్టుకొన్నవాఁడై యొప్పు చుండెను. విష్ణువు నారాధించువిషయమై యాపురంజయుని కిత్తెఱంగునఁ దలంపు గలిగెను. దేవదేవుఁ డగు జనార్దనుని ఏదేశమున ఏమా సమున సుఖప్రద మగు నేక్షేత్రమున నారాధింతును? అని యిట్లు చింతిల్లు చున్న యాతనితో నశరీరభూతం బిట్లనెను. "ఓపురంజయా! కార్తిక మాసం బునఁ గమలాపతి నర్చించుటకై రంగనాథుఁడు వసించునట్టి శ్రీరంగక్షేత్ర మగు కలియుగవైకుంఠమునకుఁ బొమ్ము. అచ్చట సంసారపాశమును దెగఁగొట్టు

గోవిందం భక్తకాంతం భవచ్ఛిదం, ఇత్యుక్త్వా విరరామాథ శ్రుత్వా తద్గిరమాదరాత్. ౧౦. హిత్వాఽయోధ్యాం యయౌరాజా కావేరీమధ్యవర్తినం, నాగాశ్వరథపత్తిభిఃసహిత స్స్వాత్మనోఽనుగైః. ౧౧. క్షేత్రాణ్యాలోకయ న్యాతి తీర్థా న్యాయతనాని చ, కావేరీమధ్యనిలయం భుజగాభోగశాయి నమ్. ౧౨. ఊర్జే మాసి సపర్యాం చ విధివద్విశ్వమంగళం, మాస మేకం వ్రతం చక్రే చక్రాబ్జాంక భుజద్వయమ్. ౧౩. గాయ న్కృష్ణేతి కృష్ణేతి గోవిందేతి నిరంతరం, వాసుదేవే త్యనంతేతి ప్రబ్రువ న్వైష్ణవాగ్రణీః. ౧౪. స్నానం దానం జపో హోమః దేవతాప్రోక్షణం తథా, భక్త్యా చారాధ్య విధి వత్ ప్రసన్నం నాగశాయినమ్ ౧౫ మాసాంతే మునిశా ర్దూల వ్రతపూర్తిం విధాయ చ,తతో న్యవర్తయద్రాజాస్వాం

---

శ్రీరంగనాథునిఁ బూజింపుము" అని చెప్పి యూరకుండెను. తర్వాత నాయ యోధ్యాపతి యగు పురంజయుఁ డయోధ్యను బాసి, చతురంగబలసమే తుఁడై యంతఃపురజనంబు తన్ను వెంబడింపఁ బరివారముతోఁ గూడి శ్రీరంగ క్షేత్రమున వెలసిన రంగనాథుని దర్శింపఁ బయనమయ్యెను. అట్లు ప్రయాణ మయి మార్గమధ్యమున నున్న పుణ్యతీర్థములను, దేవాలయములను గాంచుచు నా శ్రీరంగక్షేత్రము సేరి, కార్తికమాసంబునఁ గావేరిమధ్యమున శంఖచక్ర ధారి యగు విష్ణువును బూజించి, కృష్ణ కృష్ణయని గానము చేయుచు, వాసు దేవా అనంతాయని పలుకుచు, విష్ణుభక్తాగ్రేసరుఁడై స్నానము, దానము, జప ము, హోమము, దేవతాప్రోక్షణము మున్నగునవి గావించి, పైఁ జెప్పిన విధంబున శేషశాయియగువిష్ణువునుబూజించి, మాసముకడపట వ్రతపూర్తిని జేసి యటనుండి మఱలి సమృద్ధిగల తనదేశమును దిలకింపుచు నిజనగరమునకుఁ బోయెను.

పురీం వైష్ణవోత్తమః. ౧౬. ఆలోకయన్యయా సమ్యక్ స్వరా
ష్ట్రంచ సమృద్ధిమత్, అయోధ్యా నామ నగరీ సర్వరాష్ట్రైరలం
కృతా. ౧౭. హృష్టపుష్టజనాకీర్ణా దృఢప్రాకారతోరణా, దృఢ
యంత్రార్గళద్వారపరిఖాభిరలంకృతా. ౧౮ హస్త్యశ్వరథసం
పూర్ణా రథిబృందసమాకులా, గృహాగోపురసంస్థాభిర్వీథీభిస్సమ
లంకృతా. ౧౯. నానావర్ణపతాకైశ్చ చలద్భిర్మందవాయునా,
నానాయోధజనాకీర్ణా నానాజనపదైర్యుతా. ౨౦. జ్ఞాతారః
సర్వశాస్త్రాణాం భేత్తారః శత్రువాహినీం, దాతారః సర్వరత్నా
నాం భోక్తారః సర్వసంపదామ్. ౨౧. స్త్రియ స్తత్ర మునిశ్రేష్ఠ
దృశ్యంతే సుమనోహరాః, హంసవారణగామిన్యః కర్ణాం

---

అయోధ్యాపురంబు సకలరాష్ట్రములకు నాయకమణి యన నొప్పు
చుండు. అయ్యది సంతుష్టు లగుజనులతోఁ గూడినదై, గట్టి వగు నగడ్తలును
బహిర్ద్వారములును గలదై దృఢము లగు యంత్రములు గడియమ్రానులు ద్వా
రములు వీనితో నొప్పి, చతురంగబలముచేఁ జెంపొంది, యరదములగుంపుచే
నొప్పాఱును. వరుసలుఁదీర్చిన యిండ్లచేఁ జెన్నొందుచు మందమారుతము
లకుఁ గదలుబెక్కురంగులటెక్కెములతో మెఱయుచుఁ బలుపల్లెలతోఁ
గూడి యొప్పియుండును. సకలశాస్త్రముల నెఱిఁగినవారును, శత్రుసేనలఁ
దునుమాడువారును, సర్వశ్రేష్ఠములగు వస్తువుల నొసఁగువారును, నచ్చట
వసింతురు. అచ్చటి యతివలచక్కఁదనము చెప్ప నలవి కానిది, వారు హంస
గజగామినులు. క్రీఁగంటికొనలఁ దాఁకువెడదకన్నులవారు; వెడఁద పిఱుఁ
దులును, సన్నని నడుము గలవారు, బలిసి యుబ్బులగు గబ్బిగుబ్బలుఁగలవా
రలు. మేటివలువలు ఆభరణములు గలవారు. రూపలావణ్యసంపద గలవేశ్య
లెల్లరును కడు మోద మంది చూపులందును, ముచ్చటలందును నేర్పరులై,
అన్ని యోషిద్గణగుణములతోఁ గూడి యెల్లప్పుడు రచ్చలందును, మండువా

తాయతలోచనాః. ౨౨. పృథుశ్రోణ్యః కృశోదర్యః పీనోన్నతపయోధరాః, సువస్త్రాభరణోపేతాస్సర్వాలంకారభూషితాః. ౨౩. వారముఖ్యాశ్చ దృశ్యంతే గీతనృత్తవిశారదాః, రూపలావణ్యసంయుక్తాః సర్వాః ప్రముదితా స్సదా. ౨౪. క్రీడంత్యశ్చ మదోన్మత్తాః చత్వరేషు సభాసు చ, ప్రేక్షణాలాపకుశలాః సర్వయోషిద్గుణాన్వితాః. ౨౫. అన్యాశ్చ తత్ర దృశ్యంతే గుణాఢ్యాశ్చ కులస్త్రియః, సర్వాభరణసంపన్నాః పాతివ్రత్యపరాయణాః. ౨౬ స్వస్వధర్మరతా స్సర్వే తత్తద్వర్ణాశ్రితా జనాః. పురం ప్రతీక్ష్య తద్రాజా ముమోద మునిపుంగవ. ౨౭. ప్రత్యాగతం నృపం పౌరాః ప్రత్యుద్యయురనేకశః, లాజై రవాకిరన్ సర్వే ర్నృపతిం కుసుమాదిభిః. ౨౮. ప్రవిశ్య పట్టణం రాజా స్వాంతఃపురముపాగమత్, ప్రశశాస మహారాజః సుధర్మేణ వసుంధరామ్.

---

లందును (చావళ్లయందును) మదోన్మత్తలై విహరింపుచుండిరి. గుణవతులగు కులస్త్రీలు సకలాభరణభూషితలై, పాతివ్రత్యమునందే శ్రద్ధ వహించియుండిరి. జను లందఱు తమతమ వర్ణధర్మములందు శ్రద్ధగలవారై యుండిరి. ఇట్టిపురంబును పరికించి, రాజు మిక్కిలి యానంద మొందెను. పౌరజనులును, రాజు నెదుర్కొని యతనిపై సేసలు చల్లిరి. రాజు పురంబు ప్రవేశించి, తనయంతిపురంబు నొంది నీతి దప్పక భూమండలము నేలుచుండెను. తర్వాతఁ గొన్నియేండ్లదనుక రాజ్య మేలి పుత్రపౌత్రులతోఁ గూడి, సకలసంపదలు వడసి, తనపుత్రునందు రాజ్యముంచి, వానప్రస్థాశ్రమము వహించి యంతఃపురజనంబుతో నాశ్రమవాసము నేయుచు, విష్ణుభక్తి నొంది కార్తికవ్రతనిష్ఠ గలిగి, యచ్చటనే విష్ణుసాయుజ్యము నొందెను. ౩౧౪.ఓమునిశ్రేష్ఠా, కార్తీకవ్రతము పుణ్యప్రదము,

౨౯. పుత్రపౌత్రసమాయుక్తః సర్వభాగ్యసమృద్ధిమాన్, పురంజయాఖ్యః పుత్రే చ రాజ్యభారం నివిశ్య చ. ౩౦. కాంతారవాస మకరోత్ కాంతాభి స్స పురంజయః, వైష్ణవం యోగమాసాద్య కార్తికవ్రతనైష్ఠికః. ౩౧. తత్రైవ మునిశార్దూల విష్ణులోక మవాప్తవాన్, అగస్త్య కార్తికః పుణ్య స్సర్వేష్టార్థప్రదాయకః. ౩౨. కార్తికధర్మా స్సులభాః కేశవస్య ప్రియావహాః, అవశేనాపి యః కృత్వా స యాతి పరమాం గతిమ్. ౩౩. సర్వసౌఖ్యప్రదం పుణ్యం మఘఘ్నం కలినాశనం, కార్తికస్య వ్రతమిద మకృత్వా యాత్యశోభనమ్. ౩౪. యః శృణోతీదమధ్యాయం విష్ణుభక్త శ్శుచివ్రతః, నిర్ధూయ పాతకం సర్వం స యాతి పరమాం గతిమ్. ౩౫.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
త్రయోవింశోఽధ్యాయః.

---

అన్నికోరికెలను నొసఁగునది. కార్తికధర్మములు సులభములైనవి, కేశవునకుఁబ్రియములు. అట్టి కార్తికధర్మములను నరుఁడు బుద్ధిపూర్వకముగాఁగాకయైనను రచించి, యుత్తమగతిని బొందును. సర్వసుఖముల నొసఁగునది, పాపనాశకమునైన పుణ్యప్రదమగు కార్తికవ్రతంబు నాచరింపక, కీడు నొందును. ఆచారనిష్ఠుఁ డగు ఏవిష్ణుభక్తుఁడు ఈయధ్యాయమును వినునో, యాతఁడు పాపము నెల్లఁ బాసి, యుత్తమగతిని బొందును.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమునందు
నిరువదిమూఁడవ యధ్యాయము.

# చతుర్వింశోఽధ్యాయః.

అత్రిః—కార్తికస్య వ్రతమిదం శ్రోతుకామాయ తేఽనఘ, కథయామి కథాం పుణ్యాం వైష్ణవీం చ సుఖప్రదామ్. ౧ శృణు త్వం సావధానేన శ్రవణాదఘనాశనం, యస్యాస్త్యాస్తిక్యధీర్విప్ర కార్తికస్య హరేర్వ్రతే. ౨. ఊర్జేఽగస్త్యాతిఫలదా ద్వాదశీ హరిబోధినీ, యత్ఫలం సర్వతీర్థేభ్యో యత్ఫలం ద్వాదశీ తథా ౩. యత్ఫలం సర్వయజ్ఞేభ్యః తదసా హరిబోధినీ, భక్తిర్భవతి గోవిందే ఏకాదశ్యాం తథైవ చ ౪. తస్మాదాధిక్యఫలదా ద్వాదశీ విష్ణువల్లభా, సూర్యేందుగ్రహణాధిక్యా ఏకాదశ్యాశ్శతాధికా. ౫. సమస్తపుణ్యఫలదా ద్వాదశీ విష్ణువల్లభా, ద్వాదశ్యాం యత్కృతం పుణ్యం తత్కోటిగుణితం భవేత్. ౬. యది స్వల్పా భవేత్త్వ

---

## ఇరువదినాలుగవ యధ్యాయము.

అత్రిమునీంద్రుఁడు మఱల నగస్త్యునితో నిట్లనియె. ఓయనఘా, నీవు కార్తికమాసమహిమను వినఁగోరుచున్నావుగాన సుఖప్రదమైనది, పవిత్రమునైన విష్ణుసంబంధమైనచరిత్రను వినిపించెదను వినుము. ఓయగస్త్యా, కార్తికవ్రతమునం దాస్తిక్యబుద్ధి యెవనికిఁ గలదో, వానికి కార్తిమాసమంతయు వ్రతము నాచరించినఫలము హరిబోధినిద్వాదశివలనఁ గలుగును. సర్వతీర్థస్నానమువలన నెంత ఫలముగలదో యంతఫలము ద్వాదశీవ్రతమువలనఁ గలుగును సర్వయజ్ఞములవలన నెంత ఫలము గలదో యంతఫలము హరిబోధినీ ద్వాదశివలనఁ గలుగును. ఏకాదశినాఁడు గోవిందునియెడల భక్తివలన నెంత ఫలము గలదో, యంతకంటె నెక్కువఫలము విష్ణువల్లభ యగు ద్వాదశి

ణ్యా ద్వాదశీపారణోచితా, త్యాగానర్హా విద్యమానాసర్వేషా మపి దేహినామ్. ౭. వ్రతాన్యన్యాని సంత్యజ్య ద్వాదశీ లేశ మస్తిచేత్, ద్వాదశ్యాం పారణం కార్యం న త్యజే త్పుణ్యకాం క్షిణః. ౮. ఏకాదశ్యా ముపోష్యాథ ద్వాదశ్యాం పారణం భవేత్, ద్వాదశ్యాం విద్యమానాయాం పారణాహాని సర్వదా. ౯. ఇదం జానన్ పురా విప్ర అంబరీషాభిధో నృపః, మహా భాగవతో నైవ ద్వాదశీం పారణే జహౌ. ౧౦. ఉపోష్యైకా దశీం పుణ్యా మంబరీషోనృపోత్తమః, విజ్ఞాయ ద్వాదశీమల్పాం పారణం కర్తు ముద్యతః. ౧౧ తం యయాచే మునిర్విప్రః దూర్వాసో మునిసత్తమః, ఆతిథ్యవ్యపదేశేన పారణా హారి పుణ్యదా. ౧౨. నృపేణోక్త స్తథాహీంతి అంగీకృత్య చ పారణం, ద్వాదశీపారణార్థం తు కార్తికే మునిసత్తమః. ౧౩.

---

వలనఁగలుగును. సూర్యచంద్రగ్రహణకాలములయం దెంతఫలముగలదో,నూ ఱేకాదశులయుపవాసమువలన నెంతఫలముగలదో, యంతఫలము విష్ణువల్లభ యగుకార్తికద్వాదశివలనఁ గలుగును. దానికంటె నెక్కువ పుణ్యముగూడఁ గలుగును. ఆద్వాదశినాఁడు చేసినపుణ్యము కోటిమడుఁగులు హెచ్చైనది. ఇంచుకంత పుచ్ఛ మున్నను, ద్వాదశిపారణ కుచితమైనది యున్నచో, సర్వ జనులును దానిని విడువక, యనుష్ఠించియే తీరవలయును. పుణ్యముఁ గోరు వారు తక్కినవ్రతములనైనను విడిచి, ఇంచుకంత ద్వాదశియున్నను, దా నిని విడువక పారణ చేయక విడువరాదు. ఏకాదశినాఁ డుపవసించి, ద్వా దశినాఁడు పారణము చేయవలయును. పారణదినమున ద్వాదశియుండఁగా దానిని వదలరాదు. అగస్త్యమునీంద్రా, తొల్లి మహాభాగవతుఁడయిన యం బరీషుఁ డనురాజు ద్వాదశినాఁడు పారణము విడువఁ డయ్యెను. అంబరీష మహారా జొకప్పు డేకాదశినాఁ డుపవసించి, మఱునాఁడు మిగులు ద్వాదశి

అనుష్ఠానాయ గతవాన్ అంగీకృత్య చ పారణం, తస్మిన్ దినే భవే త్స్వల్పా ద్వాదశీ పారణోచితా. ౧౪. అంబరీష స్తు రాజర్షి స్సకంటే సముపస్థితే, ఇదం విచారయామాస హరిభక్తోఽతిచింతితః. ౧౫. బ్రాహ్మణ స్తాపసశ్రేష్ఠః పారణార్థం నిమంత్రితః, మయా న చాగత స్సోఽపి ద్వాదశీ చాతివర్తతే ౧౬. ద్వాదశ్యతిక్రమోఽధర్మః సత్యం సత్యం కథం భవేత్, బ్రాహ్మణా ద్భోజనం పూర్వ మధర్మో గృహమేధినః. ౧౭. బ్రాహ్మణో వహ్నిసదృశః కుపితః పూర్వభోజనాత్, శాపం దద్యా న్మమ తథా శుభం కిన్ను భవిష్యతి. ౧౮. అనతిక్రమణీయ స్స్యా ద్యథైవ హరివాసరః, ఉ

---

నాఁడు పారణచేయఁ గడఁగుచుండఁగా, దుర్వాసుఁ డను మునీంద్రుఁడేగుదెంచి యాతిథ్యముఁ గోరెను. అంత నంబరీషుఁడు 'కార్తికద్వాదశి పారణ యొక్కువఫలం బొసఁగునది. త్వరగ రావలయు' నని ప్రార్థించెను. అట్లే యని మునీంద్రుఁ డంగీకరించి పారణసమయమునకు వచ్చెద నని చెప్పి, యనుష్ఠానమునకై నదీతీరంబునకుఁ బోయెను. ఆదినమున పారణోచిత మగు ద్వాదశి యించుకయే యుండెను కాన హరిభక్తుఁడగు నంబరీషుఁడు సంకటము తటస్థింపఁగా నివ్విధంబునఁ జింతింపఁదొడఁగెను. ౧౫. తాపసులలో నుత్తముఁ డయిన దుర్వాసమునీంద్రునిఁ బారణకై రమ్మంటిని. అతఁడో యింతదనుక రాఁడు. ద్వాదశియు మిగిలిపోవుచున్నది. ద్వాదశినాఁడు పారణ మీఱుట నిక్కముగఁ ధర్మము గాదు గదా. గృహస్థునికి నతిథిని విడిచిపెట్టి ముందుగఁ బారణ సేయుటయు ధర్మము గాదు. బ్రాహ్మణుఁ డగ్నిసదృశుఁడు. కనుక ముందు భుజించుటంజేసి, కుపితుఁడై శాపం బొసఁగును. దాన మే లెట్లు గలుగును? ఏకాదశి యెట్లు మీఱరానిదో

పోషణే ద్వాదశీ చ పారణే తద్వదీరితా. ౧౯. హరిభక్తిపరి
త్యాగో ద్వాదశీత్యాగతో భవేత్, యతోఽనుపోషితోభూ
యాత్కృత్వా సమ్యగుపోషణమ్. ౨౦. పూర్వాం ద్వాదశీ
సంఖ్యాకే పురుషో హరివాసరే, పాప ముల్లంఘనే పాపాత్
కలుషం జాయతే నృణాం. ౨౧. హరేర్దినస్య పుణ్యత్వాత్
నైవ త్యాజ్యం మనీషిణా, న చాప్యుల్లంఘితో యస్సాల్ల
త్పుంసస్సుకృతసంచయః. ౨౨. భూరిజన్మాంతరకృతం దవనే
మధువిద్విషః, హరేర్దినపరిత్యాగః ప్రతీకారవివర్జితః. ౨౩.
పుంసః ప్రజాపతే పార మేకస్యాపి బహూర్న్న కిం, హరి
భక్తిః పరిత్యక్తా త్యజ్యతాం హరివాసరమ్. ౨౪. పుంసాం
మమ తతో భీతి ర్మహతీ విద్యతే యది, హరిభక్తిపరిత్యాగా

---

యట్లే పారణవిషయమున ద్వాదశియు నట్టిదే యనఁబడును. ద్వాదశీపరిత్యాగమువలన హరిభక్తిని విడిచినట్లే యగును. ఏకాదశినాఁ డుపవసించి, ద్వాదశినాఁడు పారణ చేసెనేని, ఆవ్రతము సార్థక మగును. అట్లు పారణకాలముల్లంఘించుటచే పాపము సంభవించును. హరివాసరము పుణ్యప్రదమగుటంజేసి దానిని విడువరాదు. అట్లు హరివాసర ముల్లంఘించినయెడల, మానవుని పుణ్యము లెల్ల క్షీణించును. జన్మాంతరమునఁ జేసిన పాపములెల్ల హరివాసరము ననుష్ఠించుటచేఁ గలుగును. హరివాసరము వీడుటకుఁ బ్రాయశ్చిత్తమే లేదు. హరివాసరము పరిత్యజించిన, హరిభక్తియు లేనట్లే యగును. నాకు మానవుల వలన నాపద సంభవించునట్లున్న, హరిభక్తి లేకపోవుటయు, పారణ నిలుచుటయుఁ సంభవించును. ఆకల్పాంతము దుఃఖప్రదముగానున్నను, విప్రశాపము వలన భీతి లేదు. ద్వాదశీపారణపరిత్యాగమువలన హరివాసరమును వదలినట్లే యగును. తుదకు హరిభక్తియుఁ దగ్గిన ట్లగును. ఓనరోత్తమా, హరిభక్తి వీడుటకంటె విప్రశాపము పడుట మేలు. బ్రాహ్మణశాపమునకు వెఱచి

ద్విహితా పారణాపది. ౨౫. విప్రశాపాన్న మే భీతిః కల్ప
దుఃఖప్రదా అపి, ద్వాదశ్యాస్తు పరిత్యాగే త్యక్తాస్స్యుర్హరి
వాసరాః. ౨౬ త్యక్తా తతోఽన్తతో భక్తిర్హరేర్యాన్యా
నా భవిష్యతి, హరిభక్తి పరిత్యాగాద్విప్రశాపో నరోత్తమ.
౨౭. అపి తత్త్యాగరూపేణ మయా త్యక్తా భవేత్పునః,
తథా కృతే మయా నూనం హరి స్త్రాతా భవిష్యతి. ౨౮.
అత్రిః—అంబరీషో విచింత్యైవమ్మనసైవ మహాత్మనా, బ్రా
హ్మణాన్వేదపురుషాన్ పప్రచ్ఛేదం నృపోత్తమః. ౨౯. దు
ర్వాసా నాగతోఽద్యాపి బ్రాహ్మణో యో నిమంత్రితః, కింక
రోమి ద్విజశ్రేష్ఠా ద్వాదశీచాతివర్తతే. ౩౦ బ్రాహ్మణాదౌ భోజనం
పూర్వం ద్వాదశ్యా మప్యతిక్రమః, ఉభయోః కిన్ను మే శ్రే

---

హరివాసరము విడిచినపక్షమున, బ్రాహ్మణునిఁ దిరస్కరించిన ట్లగును. అట్లు కాక, హరివాసరము ననుష్ఠించిన, బ్రాహ్మణునిశాపమునుండి హరివాసరమే నన్నుఁ గాపాడఁగలదు. అంబరీషుఁ డివ్విధంబున మనంబునఁదలపోసి, వేదపురుషులగు బ్రాహ్మణుల నివ్విధంబున నడిగెను. ఓ ద్విజోత్తములారా, ద్వాదశి పారణ నిమిత్తము నిమంత్రితుండైన బ్రాహ్మణుఁ డింతకును రాఁడు. ఓ ద్విజోత్తములారా! ద్వాదశియు మిగిలిపోవుచున్నది. నేనేమి చేయుదును? బ్రాహ్మణుని కంటె ముందు భుజించుట శ్రేయమా? ద్వాదశి పారణ మతిక్రమించుట శ్రేయమా? ఇం దేది శ్రేయము! సెలవిండని యడిగెను. ౩౦౧. అంత ధర్మజ్ఞులగు బ్రాహ్మణు లెల్లరును ఏది మేలో ఏది తక్కువయో పరికించి యిట్లనిరి. ద్వాదశికిని భోక్తకును అతిథికిని, బ్రాహ్మణునికిని సకల భూతములకుఁ బరమేశ్వరుఁడు అగ్నిరూపమున గూఢుఁడై యున్నాఁడు. ఆఁకలిచేఁ బీడితుఁడైన వాఁడు. ప్రాణవాయువు ననుగ్రహమువలన జఠరాగ్ని మండుచున్నపుడు నాలుగు తెగ లగునన్నమును భుజింపుచున్నాఁడు. అన్నమును గోరుచున్న జంతు

యః తద్వదంతు ద్విజోత్తమాః, ధర్మజ్ఞాశ్చింతయామాసుః గౌరవం లాఘవం తథా. ౩౨. బ్రాహ్మణాః.—ద్వాదశ్యాశ్చ తథా భోక్తురతిథేర్బ్రాహ్మణస్య చ, అగ్నిస్సర్వేషు భూతేషు గూఢోఽయం పరమేశ్వరః. ౩౩. భుఙ్క్తే చతుర్విధం సర్వమన్నం స్వాదుక్షుధాతురః, ప్రాణవాయుప్రసాదేన జఠరే ప్రకటీకృతే. ౩౪. వహ్నౌ సంజాయతే జంతోః క్షుధా హ్యన్నాభికాంక్షతః, ప్రాణప్రణున్నో భగవాన్ జాఠరోఽత్ర విభావసుః. ౩౫. సంతాపం యం కరోత్యేషా క్షుత్పిపాసేతి కీర్తితా, ప్రాణేన సహితస్తస్మాత్ వహ్నిస్సర్వసురార్చితః. ౩౬. సర్వభూతస్థితో యస్మాత్తస్మాత్తం నిత్యమర్చయేత్, అథ శ్వపాకం శూద్రం వా స్వగృహేఽనాగతం శుభమ్. ౩౭. అతిక్రమ్య న భుంజీత గృహమేధ్యతిథిం నిజం, కిం పునర్బ్రాహ్మణం సాక్షాద్వర్ణానాం జన్మతో గురుమ్. ౩౮. అవజ్ఞా బ్రాహ్మణస్యేయ మతి

---

వున కగ్ని యున్నప్పుడే యాఁకలిపుట్టుచున్నది. మానవునందున్న జాఠరాగ్ని యెప్పుడు ప్రాణవాయువుచేఁ బ్రేరిత మగునో, అప్పుడే యాఁకలిదప్పులు గలుగుచున్నవి. కనుక ప్రాణసహితమైన యగ్ని సకలదేవతలచేఁ బూజితమైనది. అగ్ని సర్వభూతములందున్నది కనుక నట్టియగ్నిని దప్పక యర్చింపవలయును. మఱి గృహస్థుఁడు తనయింటికి వచ్చినయతిథిని చండాలునైనను విడిచి, ముందుగ భుజింపఁ జనదు. అది యట్లుండ, వర్ణముల కెల్లను ఆశ్రమముల కెల్లను గురువయిన బ్రాహ్మణుని విడిచిపెట్టి ముందుగ భుజింపఁ జనదు. ఇట్లొనరించుట యతిథి నవమానించినట్లే కదా యగును. అందును గృహస్థుఁడు తానే యతనిని నాహ్వానించి, యతనికంటె ముందుఁ గుడుచుట యయ్యతిథికిఁ గడుంగడు నవమానంబు గదే. బ్రాహ్మణుని నవమానించుటఁ బురుషునకు నాయువు, సంపద, కీర్తి, మఱి మనసులోని శ్రేయంబు గలిగించునది,

థేః పూర్వభోజనం, గృహస్థ స్త్వతిథిం కృత్వా స్వయ మేవ నిమంత్రితమ్. ౩౯. బ్రాహ్మణావజ్ఞయా పుంస స్సర్వమేవ వినశ్యతి, ఆయుశ్శ్రీశ్చ యశో ధర్మః శ్రేయోఽన్యత్ మనసి స్థితమ్. ౪౦. బ్రాహ్మణాః కథితాస్సర్వాః దేవతా నాకసంస్థితాః, దేవతానా మవజ్ఞానా త్సర్వం నామ వినశ్యతి. ౪౧. బ్రాహ్మణా జాతిమాత్రేణ దేవవ త్కిం తపోయుతే, విశేష శ్చ పరం సాక్షా ద్దూర్వాసస్యాతితేజసః. ౪౨. యద్యప్యేష న చావజ్ఞాం కురుతే నృపసత్తమ, తథాపి ప్రథమం విప్రాద్భోజనం న ప్రకీర్తితమ్. ౪౩. బ్రాహ్మణస్యాపి సుమహా నన్యాయోఽయం నిమంత్రణే, ద్వాదశ్యాం ప్రతిగృహ్యాపి తస్మిన్కాలే త్వనాగమః. ౪౪ ద్వాదశీ త్యాగత స్త్వక్త శ్లాఘ్యోఽపి హరివాసరః, హరే ర్దినస్య సంత్యాగే ప్రాయశ్చిత్త న్న విద్యతే. ౪౫. అవజ్ఞానా చ్చ విప్రస్య సమమేతద్ద్వయం తతః, గౌరవం లాఘవ న్నాత్ర పశ్యామ శ్శాస్త్రదృష్టి

---

యొల్లఁ దఱుగును. బ్రాహ్మణులు భూమియందలి వేల్పు లనఁబడుదురు. వారిఁ దిరస్కరించిన నంతయుఁ దఱుగును. బ్రాహ్మణులు జాతిమాత్రముచేఁ బూజ్యులు. అట్లుండఁ దపోయుతుఁ డయిన యట్టివిప్రునివిషయమునఁ జెప్పవలసిన దేమి యున్నది? అందుకు మహాతపశ్శాలిని దూర్వాసుని నవమానించిన నీకుఁ జెప్పవలసినదే లేదు. ఓనృపోత్తమా, యీతఁ డొకవేళఁ గోపము చేయఁడనుకొన్నను, బ్రాహ్మణునికి ముందు భోజనము యుక్తము గాదు. ఈబ్రాహ్మణుఁడును ద్వాదశినాఁడు పారణసమయమున కేతెంచెదనని యొప్పుకొని యటురాకయుండుటచే తప్పుచేసినవాఁడే. ద్వాదశిని విడుచుటకంటె హరివాసరము విడిచినను మేలె. అంత చేటు వాటిల్లదు. ద్వాదశిని విడిచినఁ బ్రాయశ్చిత్తమే లేదు. విప్రావమాననమును నట్టిదోషకారియే. శాస్త్రదృష్టిచే

భిః. ౨౬. అనర్థ స్సర్వదైవాత్ర భూయాంశ్చ సముపస్థి
తః, ద్వాదశ్యాం పారణత్యాగా త్త్యక్తా భక్తి ర్హరే స్తథా.
౨౭. పారణే తు కృతే నూనం విప్ర శ్శాపం ప్రదాస్యతి.
అత్రిః—ఇతి సంచింత్య సకలా బ్రాహ్మణా వేదవాదినః, రాజాన
మిదమూచు స్తే యాథాతథ్యం సమాశ్రితాః. ౨౮.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే
చతుర్వింశోఽధ్యాయః.

## పంచవింశోఽధ్యాయః.

బ్రాహ్మణాః.—రాజన్ ఉభయతః పాశా రజ్జురేషా
సమాగతా, భవతా నరశార్దూల ఘోరా త్పాపా త్పురా
కృతాత్. ౧. వయం న నిశ్చయం క్వాపి గచ్ఛామో నర

నిం దేది ముఖ్యము? ఏదియముఖ్యము నని తెలియలేదు. ఎట్టు లాలోచించినను గొప్పచేటు వాటిల్లినది. ద్వాదశినాఁడు పారణము చేయనియెడ, హరిభక్తియే లేనిదగును. పారణచేసినయెడల విప్రుఁడు తప్పకశపించును. ఏమి చేయనగును. ఇవ్విధంబున వేదపారగు లగు విప్రు లందఱు యోచించుకొని, తమ యభిప్రాయమును దలపోసి, రాజుతో ని ట్లనిరి.

ఇది శ్రీ స్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి
నిరువదినాలుగవ యధ్యాయము.

### ఇరువదియైదవ యధ్యాయము.

బ్రాహ్మణులు రాజుతో నిట్లనిరి. నృపాలా! యిది యిరువైపులముల్లు గలత్రాడుగ నున్నది. ఇది జన్మాంతరకృతపాపఫల మేమో కాని వేఱు కాదు. నృపేంద్రా, మే మెంతతడవు చింతించియు నిశ్చయంబు సేయఁజాలకున్నాము.

పుంగవ, స్వబుద్ధ్యా తు సమాలోచ్య కుర్వన్యం తవ నిశ్చ
యమ్. ౨. ఇత్యుక్తో బ్రాహ్మణైరాజా తానాహ స్వాత్మ
నిశ్చయం, హరిభక్తిపరిత్యాగా ద్విప్రశాపోఽవరో ద్విజాః. ౩.
అంభసా కేవలేనైవ కరిష్యే వ్రత పారణం, ఆహు శ్చాబ్భక్ష
ణం విప్రా హ్యశితం నాశితం చ యత్. ౪. ఏవంకృతే న
చావజ్ఞా బ్రాహ్మణస్య భవిష్యతి, ద్వాదశ్యా శ్చ పరిత్యాగో
బ్రాహ్మణానాం కథంచన. ౫. ఏవం కృతే న చే చ్ఛాపం
దూర్వాసా మే ప్రదాస్యతి, మమజన్మాంతరకృతం క్షణం పాపం
ప్రదాస్యతి ౬. ఇతి నిశ్చిత్య రాజర్షి శ్చక్రే నీరేణ పారణం,
తావతా సమయే నైవ దూర్వాసా భృశకోపనః. ౭. అంబరీ
షం మహారాజం లోచనాభ్యాం దహన్నివ, పశ్య న్నువాచ
వచన మిదం కర్ణవిభేదనమ్. ౮. భవతా పారణం రాజన్ అతిథిః

---

కావున, మహారాజా, నీవ స్వబుద్ధితో యోజించి, నిర్ణయంబు సేయుము.
అని విప్రులు పలుకఁగా, నంబరీషుఁడు బ్రాహ్మణులను గాంచి తన మనోనిశ్చ
యంబుఁగూర్చి యిట్లనియె. ఓ ద్విజపుంగవులారా! విష్ణుభక్తిని బాయుటకంటె
బ్రాహ్మణశాపంబు హెచ్చుగాదు. కేవలము నీటిని బుచ్చుకొని పారణము
గావించెదను. నీరుద్రాగినను, భోజనము చేసినట్లే యని పెద్దలందురు. ఇట్లొ
నర్చుట బ్రాహ్మణుని యాజ్ఞకు భంగకరముగాదు. ద్వాదశీపారణ చేయకుం
డుట బ్రాహ్మణులకు సైతము మేలుగాదు. కావున నే నిట్లు జలపారణ గావిం
చినను, దూర్వాసుఁడు నాపైఁగినిసి నన్ను శపించెనేని నేనుజన్మాంతరము నొన
ర్చినపాపఫలంబును నాకొసఁగిన వాఁడగును" అని నిశ్చయించి యంబరీషుడు
నూఁడు నీటితోఁ బారణగావించెను. అంతలోనే యతికోపిష్ఠుఁడగు దూర్వా
సుఁ డంబరీషమహారాజుం గాంచి, కన్నులతో గాల్చువాని మాడ్కిఁ జూ
చుచుఁ జూచుచు, చెవులు తూట్లుపోవునట్టి యీమాటపలికెను. ఓరాజా, నీవ

ష్మాం విహాయ కిం, అశాస్త్రార్థధియం కృత్వా దుర్థియా
ధర్మఘాతినా. ౯. అస్నాత్వా తు మలం భుఙ్క్తే హ్యద
త్త్వాఽర్ఘ్యం తు కేవలమ్. ౧౦. యో నిమన్త్ర్యాతిథిం
మోహా ద్భుఙ్క్తే పూర్వం తతోఽధమః, మలాశీ స చ వి
జ్ఞేయః క్రిమిర్విష్ఠాగతో యథా. ౧౧. భుంజతే తే త్వఘం
పార్థ యే పచంత్యాత్మకారణాత్, అతిథ్యర్థం చ పక్వం యే
భుంజతే తే త్వఘాదఘమ్. ౧౨. పక్వం వా హ్యథవాఽపక్వం
పత్రం పుష్పం ఫలం పయః, అద్య నూనం భవేదన్న మన్న
ప్రతినిధౌ స్థితమ్. ౧౩. భవానన్నప్రతినిధిం కృత్వా పాపోఽతి
దుష్టధీః, అద న్మాం సంపరిత్యజ్య హ్యతిథిం చ నిమంత్రితం.
౧౪. విప్రావజ్ఞాకరో మందో విష్ణుభక్తః కథం భవాన్, అవ
జ్ఞాం కురుతే నైవ బ్రాహ్మణానాం కదాచన. ౧౫. విష్ణుర్దైవం

---

తిథివైన నన్నుఁబాసి యేలపారణగావించితివి? శాస్త్రార్థముఁ దెలియఁజాలక, ధర్మముఁ జెడగొట్టుబుద్ధితో నీవికార్యంబొనర్చితివి. ఎవఁడతిథికర్ఘ్యంబైన నొసఁగక, ముందుభుజించునో, వాఁడు నీటమునుఁగకయు, మలంబు భక్షించు వాఁడు. ఎవఁ డతిథినిమంత్రించి, యతనికంటె ముందుగాఁ గూడు గుడుచునో, అతఁ డమేధ్యమందలి పురుగువోలె మలభక్షకుఁడగును. ఎవరు తమ నిమిత్తము పాకము నొనర్చుకొందురో, వారు తమపాపంబు లనుభవింతురు. మఱియు నెవ రతిథినిమిత్తమై వండినయన్నమును దా ముపయోగించుకొందురో, వారు మఱి నీచమైన పాపము ననుభవింతురు. వండినది, వండనిది, పత్రము (ఆకు), పుష్పము, ఫలము, నీరు, అన్నమునకుఁ బదులుగనుండు నదియెల్ల నన్నమేయగును. పాపాత్ముఁడవై, కడుదుష్టబుద్ధికల నీవునిమంత్రించిన యతిథినైన నన్నుఁబాసి అన్న ప్రతినిధి యగునీటిని పానము చేసి, న న్నవమానపఱచితివి. ఇట్లు బ్రాహ్మణుని నవమానించిన మూఢుఁ

తవ కథం తస్య భక్తికరో భవాన్, భవతో నాస్తికా హ్యత్ర బ్రాహ్మణే మధుసూదనే. ౧౬ భక్తం యతో బ్రాహ్మణం మాం త్యక్త్వా భక్షితవా న్నృప, యథా పురోధస స్స్వస్య మదమోహా న్మహీపతే. ౧౭. అవజ్ఞాస్యసి తద్వన్మాం త్వ మివ జ్ఞాతవానసి, ధర్మధ్వజో భవాన్ ధర్మమర్యాదానాం విభేదకః. ౧౮. పాపాచారః కథం భూమౌ జాతో ధర్మాత్మ నా మిహ, ఏవ ముక్తశ్చ ఋషిణా భియా తం ప్రణిపత్య చ. ౧౯. మునిం ప్రసాదయామాస సోఽంబరీష ఇదం వదన్, పాపోఽహం పాపకర్మాఽహం పాపచేతా శ్చ సర్వదా. ౨౦. భవంతం శరణం ప్రాప్తః పాహి మాం మునిపుంగవ, ధర్మమార్గే విమూఢ మ్మాం సీదంతం పాపకర్దమే. ౨౧. పాహి మాం కృపయా విప్ర శరణం త్వాం సమాగతం, అహం క్షత్రియ

---

డగు నీ వెట్లు విష్ణుభక్తుఁడ వగుదువు? విష్ణుభక్తుఁ డగువాఁడు బ్రాహ్మణుల నెప్పటి కవమానింపఁడు. నీ కెట్లు విష్ణువు దైవమగును! నీవు విష్ణువున కెట్లు భక్తుఁడ వగుదువు! నీవు బ్రాహ్మణునందును భక్తిలేదు. విష్ణువునందును భక్తి లేదు. లేకున్న, భగవద్భక్తుఁడవైన నన్నుఁ బాసి, యన్నముఁ గుడిచియుండుదువే. నృపాలా, నీవు గర్వాంధుఁడవై, నీపురోహితుని మాడ్కి నన్నెంచి యవమానించితివి. నీవు ధర్మిష్ఠుఁడని వేషముదాల్చి, ధర్మముల నెల్లఁ బాడు సేయఁ దొడఁగితివి. పాపాత్ముఁడవు నీ వెట్లు పుడమినిపుణ్యులవంశమున జన్మించితివి'' అని యిట్లు దుర్వాసమునీంద్రుఁడు పలుకఁగా, అంబరీషమహారాజు భీతితో నతనికి మ్రొక్కి యిట్లనిపలుకుచు నతని వేఁడుకొనెను. ఓమునీంద్రా, నేను పాపుఁడను. పాపకృత్యము లొనర్చినవాఁడను. ఎల్లప్పుడు పాపమునందే తలంపు గలవాఁడనే. ఓమునీంద్రా, నిన్ను శరణు చొచ్చితిని, నన్నుఁ గాపాడుము. ధర్మమార్గముఁ దెలియనివానిని, పాపపు టడుసునఁబడి లేవలేనివానిని, నిన్ను

ధర్మోఽస్మి పాపాజ్ఞానవిమోహితః. ౨౨. భవాన్ విప్ర శ్శాంతిసారః తతో మాం పాహి సర్వథా, బ్రాహ్మణాస్తు క్షమావంతో దయాసారా భవాదృశాః. ౨౩. మాదృశాన్పాపపంకేఽస్మి న్పాంతి మగ్నా న్మహాధియః, ఇత్యాదివాదినం కోపా ద్దూర్వాసా పాదసంస్థితమ్. ౨౪. శిరస్యతాడయ ద్భూపం వామపాదేన నిర్ఘృణః, ప్రాతాడ్య భూమిపం దూరే తస్మాత్ స్థిత్వాఽవద త్తీవ్రదమ్. ౨౫. ప్రబ్రవీచ్ఛాపదానాయ ప్రవృత్తోఽతీవ కోపనః, నాహం కృపాళుహృదయో న చ మాం భక్షతే క్షమా. ౨౬. అశాంతిసారసర్వస్వం దూర్వాసం సమవైహి మాం, అన్యే తే మునయో భూపాః కుపితా శ్శాంతిభాగినః. ౨౭ కుపితస్య న మే శాంతి రాసీ దస్తి భవిష్యతి, అద

---

శరణు చొచ్చిన నన్నుఁ గరుణతోఁ గావుము. ఏను క్షత్రియధర్ముఁడను. పాపముచే జ్ఞానములేనివాఁడను. నీవో విప్రుఁడవు. శాంతిప్రధానుఁడవు. నన్ను సర్వవిధములదయతోఁ గావుము. తమబోఁటివిప్రు లోర్పుగలవారలు; దయయే ముఖ్యధర్మముగఁ గైకొన్నవారలు; అట్టిబుద్ధిమంతులగు బ్రాహ్మణపుంగవులు పాపపుటడుసునఁబడిన మమ్ముబోంట్లను లేవఁదీసి కాపాడుదురు." ఇట్లు పలుకుచున్న నృపేంద్రునిఁ జాలిలేక యెడమకాలితో నెత్తిన బాగుగఁ దన్ని, యాతనికి దవ్వననే నిలఁబడి శాపంబియ్యఁగోరి, చండుఁడైన దుర్వాసుఁ డితనితో నిట్లనియె. నే నెల్లప్పుడు దయగలవాఁడనుగాను. ఓర్పు నన్నెప్పుడు లోఁగొనదు. ఆశాంతిసారమంతయుఁ నేనే యని యెఱుఁగుము. తక్కినమునులేని, రాజులేని కోపమునొంది యావల నోర్పునొందువారు గలరు. కోపముగలిగించిన దురాత్ములగువారికిఁ గ్రూరశాపంబు నొసఁగక నాకుకోపమువచ్చిన నిదివఱకెన్నఁడు శాంతింపలేదు. ఇపుడు శాంతింపదు. ఇఁక శాంతి నొందబోదు. ఇట్లని పలికి,

త్వా దారుణం శాపం కోపహేతుం దురాత్మని. ౨౮. ఇత్యుక్త్వా దత్తవా౯ శాప మంబరీషాయ భూభుజే, మీనః కూర్మో వరాహ స్త్వం వామనో వికృతాననః. ౨౯. బ్రాహ్మణః క్రూరకర్మా చ క్షత్రియో జ్ఞానవర్జితః, రాజ్యానర్హః క్షత్రియశ్చ దురాచారరతి స్తథా. ౩౦. పాషండమార్గవేత్తా చ బ్రాహ్మణై స్సద్విగర్హితః, బ్రాహ్మణో బ్రాహ్మణానాం చ ఘాతకో నిర్ఘృణ స్తథా. ౩౧. ఇతి తే దశ జన్మాని సంతు పండితమానినః, పున శ్శాపం ప్రదాస్యామి మా మతిక్రమకారిణః. ౩౨. ఇత్యుక్త్వా వ్యాదితే వక్త్రే పునశ్శాపాయ కోపినా, అంబరీషస్య హృదయే బ్రాహ్మణో మధుసూదనః. ౩౩. స్థితో భక్త

---

యంబరీషమహారాజునకు ఘోరశాపంబొసంగెను. నీవు చేపవు, తాబేలవు, వరాహమవు, వికృతరూపుండవగు మఱుగుజ్జవు, కటికిపనులు సేయు బ్రాహ్మణుండవు జ్ఞానహీనుండవగు క్షత్రియుండవు, దురాచారపరాయణుండవైనరాజ్యము నేల నర్హుండవుగాని క్షత్రియుండవును, సకలజనులచే నిందింపఁబడిన, పాషండమార్గము నెఱింగిన బ్రాహ్మణుండవును, క్రూరుండవై దయలేక, బ్రాహ్మణులను సంహరించు బ్రాహ్మణుండవు నను నీపది నీచజన్మములు సకలము నెఱింగినవాఁడనని గర్వించు నీకుఁ గలిగెడుంగాక, నన్నవమానించిన నీకింకను శాపంబొసంగెదను. అనిచెప్పి శాపంబొసంగుటకై కుపితుండయిన యాదూర్వాసుండు నోరుదెఱవఁగనే, అంబరీషుని హృదయమున భక్తప్రియుండును, శరణాగతవత్సలుండును, శ్రీమంతుండయిన మధుసూదనుండు భక్తునింగాపాడుటకై యాబ్రాహ్మణునిచే నొసంగఁబడిన శాపంబును దాననుభవించి మఱల శాపంబొసంగ నుంకించుచున్న యాబ్రాహ్మణుని శిక్షించుటకై తన చక్రాయుధమును సృజించెను. తర్వాత మంటలచేఁ గోటిసూర్యప్రకాశమానమై వెలుఁగుచున్న చక్రమునుజూచి, ముని మిగుల భయకంపితుండై ప్రాణములఁ గాపా

ప్రియ శ్రీమాన్ శరణాగతవత్సలః, భక్తం సమవతుం తద్వ
చ్ఛాపం విప్రేణ కీర్తితమ్. ౩౪. సత్యం కర్తుం ప్రజగ్రాహ స్వ
యం శాపం ద్విజేరితం, పున శ్చాతిక్రమం కర్తుం ప్రవృత్తం
బ్రాహ్మణోత్తమమ్. ౩౫. దృష్ట్వైవం శిక్షితుం దేవోఽప్యసృ
జత్ స్వం సుదర్శనం, అథ జ్వాలాకరానంతసూర్యకోటిసమ
ప్రభమ్. ౩౬. వ్యాదితాస్యే ముని శ్చక్రం దృష్ట్వా భయము
పాగతః, ప్రాణత్రాణాయ సహసా పలాయనపరోఽభవత్. ౩౭.
తమన్వగచ్ఛద్ధుష్ప్రేక్ష్యం జ్వాలావ్యాప్తదిగంతరం, మహాచ్చ
క్రం ముని స్సోఽపి పర్యగా ద్వసుధా మిమామ్. ౩౮. సుద
ర్శనేనానుగతో దూర్వాసా అఖిలం జగత్, పర్యగా న్నైవ
కో ప్యాసీద్రక్షక స్తద్భయా దిహ. ౩౯. శక్రాదయో లోక
పాలా వసిష్ఠాద్యా శ్చ తాపసాః, హరబ్రహ్మాదయశ్చాపి శ
క్తా నాసన్ హి కేఽపి చ ౪౦. తాపసస్య మునీశస్య కోపసం

---

దుటకై పరుగిడ నారంభించెను. మంటలు దెసలయందుఁ గ్రమ్మఁ జూపఱకు
నోర్వరాని యామునిని వెంబడించి తఱుము, నాముని భూమండలమంతయుఁ
దిరిగెను. చక్రము వెంబడించితరుమ నామునీంద్రుఁడాచక్రమునుండిసంరక్షింపఁ
గలవాఁడొక్కరుఁడును గానరాడయ్యెను. ఇంద్రుఁడు మున్నగులోకపాల
కులు, వసిష్ఠాదులగు ఋషులు, బ్రహ్మరుద్రాదులును, మఱియెవ్వరును నాము
నీంద్రుని సంరక్షింపఁజాలరైరి. తాపసుఁడయ్యుఁ గోపముచే మంచిచెడ్డలెఱుఁ
గని యాదుర్వాసునికి విష్ణుభక్తు నవమానించుటచేఁ బ్రాణసంకటము తటస్థ

క్రాంతదుర్ధియః, హరిభక్తావమానేన బభూవ ప్రాణసంకటమ్.
ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
పంచవింశోఽధ్యాయః.

---

## షడ్వింశోఽధ్యాయః.

అత్రిః.—అథాజగామ వైకుంఠంవిష్ణునా పరిపాలితం, భూరాదినిఖిలాం ల్లోకా నతిత్యైవ త్వరాన్వితః. ౧. త్రాహి త్రాహి జగన్నాథ బ్రహ్మణ్య మధుసూదన, కరాలధారత శ్చక్రా త్త్వదీయా ద్విజసంభవాత్. ౨. ఇదం సుదుస్సహం విష్ణో సూర్యకోటిసమప్రభమ్, చక్రం త్వదీయం దుష్ప్రేక్ష్యం

---

పడెను. దుర్వాసునకు దిక్కు దోఁపదయ్యెను.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి
ఇరువదియైదవ యధ్యాయము.

---

ఇరువది యాఱవయధ్యాయము.

అవ్విధంబున దుర్వాసుఁడు భూమండలంబెల్లఁ దిరిగియు సంరక్షణంబు గానక వైకుంఠమున కేగి, విష్ణుదేవుని నివ్విధంబునఁ బ్రార్థింపఁదొడఁగెను. ఓజగద్రక్షకా, బ్రాహ్మణశరణ్యామధుసూదనా, వాడియంచులు గలిగి వజ్రాయుధమునుండి పుట్టిన నీచక్రంబునుండి నన్నుఁగాపాడుము. ఓసర్వవ్యాపకా కోటిసూర్యప్రకాశమానమై చూడనలవికాని యానీసుదర్శనాయుధమునన్నుఁ జంపవచ్చెడి. దీని నివారింపుము. నీభక్తులలో నగ్రగణ్యుఁడగు నయంబరీషుని

హంతు మ్మా మేతి వార్యతామ్. ౩. మమ పాపస్య జాతే యం శిక్షా మధునిషూదన, అంబరీషే మహాభక్తే త్వయి శాపస్య దీపినః. ౪. బ్రాహ్మణానాం సహస్రేషు యత స్త్వ మతిపాతకః, తతో యామీతి పాపం త్వాం రక్షస్వేదం జనార్దన. ౫. బ్రాహ్మణస్య పదం విష్ణో తవ వక్షసి తిష్ఠతి, యత స్తతో మాయా ప్యేత త్కృతం పాపం త్వమీశ్వరః. ౬. అత్రిః—ఏవం వదన్ సోఽన్త ముపాగతస్సన్ సాష్టాంగపా తం పురతః పపాత, స్వరక్షణాయైవ వినీతచేతా స్త్రాహీతి వాక్యం బహుశో మురారేః. ౭. మునిం దూర్వాససం విష్ణు రిద మాహ హసన్నివ, మునీశ బ్రాహ్మణా దైవం మమ నా స్త్యత్ర సంశయః. ౮. భవాదృశా విశేషేణ సర్వదా తాప సోత్తమాః, భగవన్ శంకర స్సాక్షాత్ భవా న్నైవ బ్రహ్మ రూపధృక్. ౯ జ్వలజ్జటాకలాప శ్చ భ్రుకుటీకుటిలం ముఖం,

---

యెడ శాపంబు నొసఁగిన పాపాత్ముఁడనగు నన్నుఁగాపాడుము. వేలకొలఁది బ్రాహ్మణులలో నీవు పాపిష్ఠుఁడవనినన్నుఁ ద్రోసిపుచ్చకుము. నేను నిన్ను శరణు నొందితిని. నన్నుఁగాపాడుము. తొల్లిభృగుమహర్షి నిన్ను ఱొమ్మున దన్నఁగా దానినోర్చితివిగదా. అట్లే నా యీయపరాధంబును సైరింపుము. ౬. ఇత్తెఱఁ గునఁ బలుకుచు దుర్వాసుఁడు విష్ణువు నందఁజేరి, సాష్టాంగ నమస్కారము గావించి, వినయభరితుఁడై, ఓజనార్దనా, నన్నుఁగావుము కావుమని పలుమాఱు మొరలిడెను. అప్పుడు శ్రీవిష్ణుమూర్తి చిఱునవ్వు నవ్వుచు దుర్వాసమునీంద్రు నితో నిట్లనియె. ఓమునీంద్రా, బ్రాహ్మణులు నాకునుదైవము. అందులకుసందియ ము లేదు. అందును తాపసులలో మేటులగుతమబోంట్లను గూర్చి చెప్పవలసినది లేదు. ఓభగవంతుఁడవగు మునీంద్రా, నీవు సాక్షాచ్ఛంకరుఁడవు. నీవు బ్రహ్మరూప

నిరీక్షకస్త్రిభువనే తవ కో న భయంగతః. ౧౦. ప్రకృతేర్వికృతింనైవ ప్రయచ్ఛంతి భవాదృశాః, బ్రాహ్మణానా మహం నైవ కరోమ్యప్రియమణ్వపి. ౧౧. కర్మణా మనసా వాచా తద్భవా న్వర్తి కిన్ను తత్, దేవానా మపి విప్రాణాంసాధూనాం చ గవామపి. ౧౨. సుఖాయ సర్వదా దేహాన్ ధారయామి యుగేయుగే, భవతా తాపసశ్రేష్ఠ కృతం కర్మాతినిందితమ్. ౧౩. అంబరీషస్య యచ్ఛాపో దత్తం కారణవర్జితం, అంబరీషో నరపతిః కర్మణా మనసా గిరా. ౧౪. అనిష్టం కురుతే నైవ శత్రోరపి కదాచన, సర్వభూతేషు మాం పశ్యన్ స్థావరేషు చరేషు చ. ౧౫. స్వధర్మనిరతో విప్ర భవతాభర్త్సితో బహు, భవాన్ని మంత్రణం తస్య స్వీకృత్యాథ భవా న్మహాన్. ౧౬.

---

ధారివి. నిగనిగ మెఱయు జడలసమూహాముతోఁ గూడినవాఁడవు. నీమోము కనుబొమలముడితోఁ గూడి భీకరమైయున్నది. ఇట్టి నీమోముచు జూచిన యెవఁడు భయమునొందఁడు. నీబోంట్లెల్లప్పుడు స్వభావమున మార్పునొందరు. వారెల్లప్పుడు స్వభావ సిద్ధముగుశాంతస్వభావము గలిగియుందురు. ఏను త్రికరణశుద్ధిగా బ్రాహ్మణుల కించుకేని యప్రియంబుసేయను. ఆవిషయము నీవెఱుఁగనిదికాదుగదా. వేల్పులకును, విప్రులకుచు, సజ్జనులకును, గోవులకును మేలుగావించు నిమిత్తమే నేనెల్లప్పుడు యుగయుగమునను దేహముఁ దాల్చి యున్నానుగదా. ఓతాపసోత్తమా, నీవు కడునీచమైన పని యొనరించితివి. నిష్కారణముగ నంబరీషనరపాలునికి శాపంబొసఁగితివి. ఆనరపాలుఁడు స్థావరజంగమరూపములగు సకలభూతములందును నన్నుఁ గాంచుచు త్రికరణశుద్ధిగా శత్రువులకైన నపకారంబుసేయఁడు. అట్టి స్వధర్మములందు శ్రద్ధగలయంబరీషుని నీవు గడునీచముగా నిందించితివి. నీవతని యాతిథ్యము నంగీకరింప నియ్యకొని, వేళకు రాక, . యాతని కనుజ్ఞను

నచైవాగమనం కాలేనైవానుజ్ఞాం చ దత్తవాన్, అంభ
సా కేవలే నైవ ద్వాదశీ తేన సాధితా. ౧౭. అంభసో భక్ష
ణే తస్య కో దోషశ్చ మహాత్మనః, అనాహారేఽపి యచ్ఛస్తం
శుధ్యర్థం వర్ణినాం సదా. ౧౮. అమునా హి చ తత్పీతం పిపా
సోపశమాయ చ, తదా చ భవతా కోపః కృతో నచ్ఛిద్రవీ
క్షణాత్. ౧౯. యదా శాస్త్రార్థసిధ్యర్థం కృతమంభశ్చ భక్షి
తం, తదా తే కేన కోపః స్యాచ్ఛాస్త్రమార్గానువర్తినః. ౨౦.
ప్రసాద్య బహుధా రాజా భవంత 'మతికోపినం, అప్రసన్నే
త్వయి గతే దూరం మాం శరణం గతః. ౨౧. సభూతం స్వ
స్య హృదయే అంతస్థాంబుజవాసినం, భీత స్త్వత్తో మహాభా

---

సైత మొసఁగవైతివి. అతఁడు చాలతడవు నిరీక్షించి జలపానమాత్రముచేఁ బారణను నెరవేర్చెను. అతఁడు జలపానము చేయుటచే మహాత్ముఁడనగు నీకు వచ్చినదోషమేమి? అతఁడు పారణసేయకమున్నె యాతనిని శపించితివి? తఱచుగా సకలాశ్రమములవారును బరిశుద్ధికై యెట్టి యాహారము గైకొందురో, అట్టియాహారమునే యాతఁడు గైకొనెను. మఱియుం దప్పిదీర్చుకొను నిమిత్తమే యితఁ డట్టిపారణముఁ గావించెను. అట్టితఱి నీవేల రంధ్రాన్వేషణ చేసి కోపంబు గొంటివి? అతఁడు శాస్త్రవిహితఫలంబు నొందు నిమిత్తమే యతఁడు జలపానము చేసినప్పుడు శాస్త్రపద్ధతి యెఱిఁగిన నీకేల కోపంబువచ్చును. అంతియకాక బ్రాహ్మణప్రియుఁడగు నారాజు మిగులఁ గోపమునొందిన నిన్ను శాంతిపఱుపఁ బ్రయత్నించియు, నీవు శాంతి నొందకపోఁగా, నీవలన భీతుఁడయి, తనహృదయకమలంబున వసించు విశ్వరూపుండయిన నన్ను శరణొందెను. ఆవల మహాతపస్సుచే నొప్పినఁ బ్రాహ్మణుఁడవయిన నీయొక్క శాపంబును వేఱుగాకుండు నిమిత్తమై, నీవు రాజున కొసఁగినశాపంబును నేను భరించి దశావతారంబులు నేనెత్తఁదలఁచి

గో బ్రాహ్మణాత్ బ్రాహ్మణప్రియః. ౨౨. తతో భో భవతా దత్తం శాపం కర్తు న్న చాన్యథా, యస్మా న్నాభూ ద్వచోఽసత్యం బ్రాహ్మణ స్యాతితేజసః. ౨౩. అగృహ్ణాం దశజన్మాఖ్యం తదారూఢో నృపోత్తమే, భవేతి భవతాప్రోక్తం నా శృణో న్నృపనందనః. ౨౪. ఆర్తో మాం శరణం ప్రాప్తో విప్ర దుఃఖం మయాకృతం, ఇతి బుద్ధిం సమాదాయ నిజపాపప్రశాంతయే. ౨౫. మదేకమానసో భూత్వా విసస్మార వపుర్నిజం, తత్కర్ణవివరా త్తస్య హృదయాంభోజసంస్థితః. ౨౬. భవేతి వచనం శృణ్వ న్నహం భక్తార్తినాశనః, భక్తశాపం త్వయా దత్తం స్వస్వబుద్ధి మచీక్లృపమ్. ౨౭. బ్రాహ్మణస్య వచస్సత్యం యది స్యా న్నైవతద్వరం, మమ భక్తస్య చానిష్ట మితిబుద్ధ్వా

---

తిని. నీవు రాజును పదిజన్మములెత్తుదువు గాక యని శపించినమాట కూడ నా రాజుచెవిని బడదయ్యె. అతఁడును "నేనేల బ్రాహ్మణుని కింతకోపంబు వచ్చునట్లు చేసితిననుచుఁ దన పాపంబుతొలఁగునుద్దేశమున నన్ను శరణు పొందెను. నాయెడనే తన మనసును జేర్చి యాతఁడు స్వదేహమునుగూడ మఱచెను. అతని హృదయకమలంబున నున్న నే నాతని చెవిరంధ్రము మూలమున అగుదువుగాక అనినమాటను విని, భక్తులబాధలఁ దీర్చువాఁడనై బ్రాహ్మణుని శాపంబును వృథ గాఁగూడదు. నాభక్తునికిని జెడుపుగలుగరాదు" అని తలఁచి, నీవు నాభక్తుని కొసఁగిన శాపంబును నాకే యనియే యెంచితిని. బ్రాహ్మణుని శాపంబును వృథగాఁగూడదు. భక్తులకు బ్రాహ్మణుని శాపంబు దగులరాదు. కావున నోమునీంద్రా, నీ వొసఁగిన శాపంబును భరింప నెంచితిని. ఓద్విజేంద్రా, నాభక్తులందఱకు దుఃఖమోహంబులు గలిగించుదువేని సకలదుఃఖములను నేను దీర్చుదును. ధర్మనిష్ఠుఁడగు భక్తుఁడు నాకు సర్వభూతములకు సముఁడు. ఓధర్మహీనుఁడా, సర్వజ్ఞుఁడైన

ద్విజోత్తమ. ౨౮. బ్రాహ్మణాయ వచో మహ్యం స్వభక్తాశ్చ మయా సదా, విప్రశాపోఽపి మే న స్యాద్భక్తానా మితి దర్శ యన్. ౨౯. అహం శాప మముం విప్ర తేన స్వీకృతవానిహ, వ్యసనాని దురంతాని శోకమోహప్రదాని చ ౩౦. సర్వేషాం సర్వదా విప్ర భక్తానాం నాశయామ్యహం, భక్తశ్చ ధర్మ నిరతస్సర్వభూతసమో మమ. ౩౧. విజ్ఞస్యాపి త్వయా శాపో దత్తో వై ధర్మవర్జిత, ధర్మా నానావిధా వేదే విస్తృతా నర జన్మనామ్. ౩౨. దేశకాలవయోవస్థావర్ణాశ్రమవిభాగశః, పుంసః స్త్రియ శ్చ కేచిత్తు నృజాతేరపి కేచన. ౩౩. న త్యాజ్యో నరజాతీనాం ధర్మ స్సర్వై ర్నృజన్మభిః, సర్వవేదే చ తేష్వే వ ధర్మః పరముదీరితః. ౩౪ పక్షయో రుభయోర్నౄణాం సర్వదా న హ్యవర్జనం, హరేశ్చ వాసరేష్వేవ త్యాగేదోషో మహాన్ స్మృతః. ౩౫. ద్వాదశ్యాతిక్రమే తత్స్యాద్దోషో మ

యానాభక్తునికి నిష్కారణముగ శాపంబొసఁగితివి. వేదములందు మానవులకు వలసిన నానావిధ ధర్మములును చెప్పఁబడినవి. దేశము, కాలము, వయస్సు, అవస్థ, వర్ణములు, ఆశ్రమములు వీని విభాగంబుల ననుసరించి స్త్రీలకుఁ బురుషులకు వలసిన ధర్మములును వేదములందే చెప్పఁబడినవి. మానవులందఱు స్వధర్మములను వదలరాదు గదా! సకలవేదములందును స్త్రీపురుషుల కందఱు కును వలసిన ధర్మములు చెప్పియుండ, వానిని స్త్రీపురుషులు విడువరాదు గదా. హరివాసరములం దుపవాసము చేయకుండుట దోషముగదా. ద్వాదశి పారణము విడుట నాభక్తునికిఁ జెఱుపుగదా. కావుననే నాభక్తికి వెఱచి, యంబరీషుఁడు నీటితోఁ బారణ కావించెను. ద్వాదశి పారణ విడుచుట కంటె విప్రశాపమునుండి భీతి గలుగలేదు అని తలఁచి పారణకావించిన నా భక్తుని నీవు దండించి శాపం బొసంగితివి. మఱల నీవు శాపంబొసఁగ నోఱు

ద్భక్తఘాతకః, మద్భక్తిత్యాగతో భీతేః స్వయం చక్రే సహా
రణమ్. ౩౬. శాపాత్తస్య పరిత్యాగే దోషో మే న భవేదిహ,
ఏవం విచింత్య నృపతిః ప్రవృత్తో దండితస్త్వయా. ౩౭. పునః
శాపప్రదానాయ ప్రవృత్తశ్చ మయాఽపి చ, మాభూత్తవ వ
చోఽసత్యం తపోరాశేర్మహాత్మనః. ౩౮. వ్యాదితాస్యే త్వయి
తతః చక్రం సంప్రేషితం మయా, తతో గచ్ఛన్నృపం బ్ర
హ్మన్ అతిదుఃఖసమన్వితమ్. ౩౯. త్వత్కృతే సంప్రసాద్యైవ
స్వస్తి తేఽత్ర భవిష్యతి,విప్రవర్య విషాదం త్వం మా వ్రజా
ఖిలపూజిత. ౪౦. అంబరీషే నరపతౌ శాపస్తదవరో మమ,
భవితవ్యం మయా రూపైరేతైరేవాత్ర సర్వథా. ౪౧ కల్పే
ఽస్మిన్వర్తమానేహి జగతః స్థితికారణాత్, అహం శంఖవధా
ర్థాయ రక్షణాయ మనోరపి. ౪౨. మహీమిమాం భవిష్యామి
ప్రలయేఽవాంతరే సతి, సురాసురాణా ముదధిం మథ్నతాం
మందరాచలం ౪౩. కూర్మస్సంధారయిష్యామి స్వకే పృష్ఠే

---

దెఱవఁగా, నేను చక్రంబు బ్రయోగించితిని. కావున ఓద్విజపుంగవా! నీవు
మహాదుఃఖసంపన్నుఁడైన నృపాలునికడకుఁ బొమ్ము. నీవాతనిని వేఁడుము. నీ
కాతనివలననే మేలు కలుగఁగలదు. సకలజనపూజితుఁడవైన యోనృపాలా!
నీవు వగ నొందకుము. అంబరీషుని కొసఁగిన శాపంబు నేను భరింపవలయును.
నేనే యీపదిరూపంబులును దాల్పవలయును. ఈవర్తమానకల్పముననే జగ
ద్రక్షణకొఱకును శంఖుం డను నసురుని సంహరించు నిమిత్తము మనువును
సంరక్షించుటకును వేఱొకకల్పంబునఁగాని దేవాసురులు మందరపర్వతముతో
క్షీరసముద్రమును జిల్కునప్పుడు కూర్మావతారుఁడనై భూమిని దోఁచెదను.

వినాశినీం, హిరణ్యాక్షస్య నాశాయ భూమే రుద్ధరణాయ చ. ౨౪. వరాహోఽహం భవిష్యామి మహానీలాచలోపమః, హిరణ్యకశిపుం హంతుం నృసింహో వికృతాననః. ౨౫. భవిష్యామి క్రోధవహ్నిజ్వాలావ్యాప్తదిగంతరః, వామనోఽహం భవిష్యామి లోకత్రయజిగీషయా. ౨౬. బలిబంధాయ శక్రస్య హృతరాజ్యార్పణాయ చ, జామదగ్న్యశ్చ రామోఽహం క్రూరకర్మా ద్విజోత్తమః. ౨౭. భవిష్యామి క్షత్రియాణా మభవాయ మహాబలః, రావణస్య వినాశార్థం రామో రాజీవలోచనః. ౨౮. భవిష్యామి నృపస్తస్మా దాత్మజ్ఞానవివర్జితః, పునశ్చ యాదవే వంశే కృష్ణః కమలలోచనః. ౨౯ గోపీజారో భవిష్యామి జ్ఞానినాం ధురి సంస్థితః, బుద్ధో నామ దితేః పుత్రః పాషండాద్యుపదేశకః. ౩౦. కలికాలే భవిష్యామి పాపమోహాయ కేవలం, అశ్వారూఢః కల్కినామా తథా విష్ణు

---

హిరణ్యాక్షునిసంహరింపను, భూమి నుద్ధరింపను నల్ల నడగొండవంటి వరాహమయ్యెదను. హిరణ్యకశిపును జంప వికృతరూపుఁడగు నృసింహావతార మెత్తెదను. కోపజ్వాలలు దిక్కులకొనలకుఁ బర్వఁజేయుచు, వామనరూప మెత్తి బలిదర్పమును దగ్గించుటయు, కోలుపోయిన యింద్రునిరాజ్యమును మఱలఁ దెచ్చుటయు నొనర్తును. క్షత్రియసంహారమునిమిత్తము క్రూరకర్ముఁడగు పరశురామునియవతార మెత్తెదను. రావణునిసంహారమునకై, యాత్మజ్ఞానము లేని, రాజీవనేత్రుఁడయిన రామనృపాలుఁడనుగ జన్మింతును. మఱల యాదవవంశమున బలరాముఁడుగను, గోపీజారుఁడగు శ్రీకృష్ణుఁడనుగను జన్మింతును. కలియుగంబున పాపులను మోహింపఁజేయు నిమిత్తమయి, పాషండాదులగు మతములను బోధించుటకై దితిసుతుఁడయిన బుద్ధుఁడనుగను కలి

యశస్సుతః. ౫౧. కలేరంతే భవిష్యామి విప్రో విప్రారిఘాతకః, ఇతి మే దశ జన్మాని పాతితాని శ్రితాని చ. ౫౨. సంస్కృతాన్యపి సర్వేషాం సద్యః పాపౌఘహాని చ.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
షడ్వింశోఽధ్యాయః.

---

## సప్తవింశోఽధ్యాయః.

అత్రిః—ఇత్యుక్త్వా తం పునః ప్రాహ భగవాన్ పురుషోత్తమః, స్వభక్తపాలనాధిక్యం ప్రశంసన్నివ కుంభజ. ౧. శ్రీభగవానువాచ.—ప్రాప్తాన్యేవ త్వయా విప్ర శాపవ్యాజేన

---

యుగాంతమున బ్రాహ్మణశత్రువులనెల్ల వధించుటకై విష్ణుయశుఁడను బ్రాహ్మణునికి సుతుఁడనై పుట్టి గుఱ్ఱపురౌతునై, కల్కియను పేరుతో నవతరింపఁగలను. ఇత్తెఱఁగున నీవొసఁగిన పదియవతారంబుల నెత్తఁగలను. జనులందఱు పాపపురాసులును వెంటనే నశింపఁగలవు. అని దుర్వాసునితో విష్ణువు పలికెను.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమున
నిరువదియాఱవ యధ్యాయము.

---

## ఇరువదియేడవ యధ్యాయము.

అత్రిమునీంద్రుఁ డగస్త్యునితో నిట్లనియె. ఇవ్విధంబున భగవంతుఁడగు పురుషోత్తముఁడు భక్తపరిపాలనమునందలి యాధిక్యమును గొనియాడుచు, మఱల నాదుర్వాసమునీంద్రునితో నిట్లనియె:—ఓబ్రాహ్మణోత్తమా, నీవు శాపమను నెపంబున రాజేంద్రునికి నొసఁగిన వరంబు నాకుఁ బరమసంతోషము

భూభుజే, దత్తాని మే పరం తోషం కుర్వంత్యత్ర న సంశయః. ౨. అనేన న చ మే క్లేశ అతో౽హం బ్రాహ్మణోత్తమ, తవ సత్యం తు కుర్వాణో వచనం వేదసమ్మితమ్. ౩. అన్యథా చేత్ బ్రాహ్మణస్య మర్యాదా నైవ వర్తతే, ఇమమేవ పునశ్శాపం ప్రాప్స్యమ్యానందకారణమ్. ౪. గచ్ఛ శీఘ్రం తత్రైవాస్తే రాజా ప్రాయోపవిష్టవత్, ఆత్మానం నిందయన్నిత్యం బ్రాహ్మణైః పరివారితః. ౫. ధిక్ భూపం దుష్టబుద్ధిం తు విప్రోపద్రవకారిణమ్, మన్నిమిత్తం యతశ్చక్రం మునిం తమనుధావతి. ౬. గవార్థే బ్రాహ్మణార్థే చ సద్యః ప్రాణాన్పరిత్యజేత్, యస్మాద్రాజా తు నృపతిః యస్య ముఖ్యం హి రక్షణమ్. ౭. రాజా చతుర్విధాన్ జీవాన్పాలయేత్ సాధుచేష్టితాన్, నిగృహ్ణీయాత్పరాం త్సదస్యస్సర్వాన్బ్రాహ్మణవర్జితాన్. ౮. బ్రాహ్మణో బ్రాహ్మణైరేవ నిగ్రాహ్యో వేదవాది

---

నొసఁగినది. ఓబ్రాహ్మణోత్తమా! ఈశాపంబువలన నాకెట్టి యాయాసంపాటును గలుగదు. ఓద్విజేంద్రా! వేదవాక్యమువంటి నీమాట నిక్కముపఱప నెంచి, నేనే యీపదిజన్మంబు లెత్తెదను. లేనిచో బ్రాహ్మణునికి మర్యాద లేకపోవును గదా. ఈశాపము నానందమునకుఁ గారణముగా నెంచెదను. నీవు వేగ నా రాజుకడకుఁ బొమ్ము. ఆనృపాలుఁడు తన చుట్టును బ్రాహ్మణులు పరివేష్టించి యుండ, విప్రునికి నుపద్రవము గావించు నేనేల బ్రదికియున్నాను. నానిమిత్తముగదా సుదర్శనము అను విష్ణుచక్ర మీతనిని నొకచోట నిలువనీయక తఱుము చున్నది. గోబ్రాహ్మణుల నిమిత్తమయి రాజు తన ప్రాణములను సైతము విడువవలయును. రాజు నరపాలకుఁడు గాదే. రాజ్యమందలి జన సంరక్షణ మతనియధీనమైకదాయున్నది. రాజు మంచినడవడిగల నాలుగు తెగల జీవులను సంరక్షింపవలయునుగదా. బ్రాహ్మణులనుదక్కఁ దక్కినవారినిఁ

భిః, సత్యధర్మాదినిరతైః లోభడంభవివర్జితైః. ౯. త్యాజ్య ఏవ భవే ద్విప్రో విప్రాణా మపి పాపకృత్, ప్రాయశ్చిత్త మకుర్వాణో దండ్య స్తత్ర తతః పరం. ౧౦. వపనం ద్రవిణాదానం స్థాననిర్యాపనం తథా, క్రూరకార్యస్య విప్రస్య కార్యం నాజ్ఞా వినా పరమ్. ౧౧. బ్రాహ్మణో బ్రాహ్మణాదశ్చేత్ కురుతే హింసనం ఖలః, తథాపి దండధారీ తం న హన్యా చ్ఛ కదాచన. ౧౨. స్వస్యానిష్టం ప్రకుర్వాణో రాజ్ఞా ధర్మానుగామినా, సమాగత శ్శస్త్రపాణే ర్బ్రాహ్మణస్య కదాచన. ౧౩. భయలేశవిహీనశ్చ క్షాత్రకీర్తిముపాగతః, నాన్యస్మిన్విప్రవధతో యతో దోషో మహాన్ స్మృతః. ౧౪. యదర్థం హన్యతే విప్రో యేన వాపి స హన్యతే, స్వయం వాన్యేన వా

---

దనకుఁ గీడొనరించినవారిని వెంటనే పట్టవలయును. సత్యధర్మశీలురును లోభడంభాది గుణరహితులును నైన వేదవేదాంగ పారగులగు బ్రాహ్మణులేయపరాధము లొనర్చినను, బ్రాహ్మణులే యట్టి పాపకారియగు బ్రాహ్మణుని శిక్షింతురు. అట్టి యపరాధియగు బ్రాహ్మణునకుఁ దలగొఱిగించుట, దండుగగొనుట, ఊరువెడల నడుచుట మొదలగు వానిని జేయరాదు. ఖలుఁడగు బ్రాహ్మణుఁడు బ్రాహ్మణుని హింసించెనేని, దుష్టుఁడగు రాజు దండన గావించును. తెలిసినవాఁడు అట్టి దుష్టబ్రాహ్మణునిఁ దానుగా దండింపఁడు. ధర్మజ్ఞుఁడై ధర్మము ననుసరించు నృపాలుఁడు, తనకు ననిష్టము సేయఁగోరి శస్త్రపాణియైవచ్చిన బ్రాహ్మణునిఁగాంచి యించుకేని వెఱవక క్షత్రియ ధర్మపాలకుఁడై దండింపరాదు. దాన నట్టి రాజు కీర్తిపడయును. విప్రుని కంటె నితరుని నిట్టివానిని దండింపని రాజు మహాదోషము నొందును. ఎవని నిమిత్తము వేదవేత్తయై షట్కర్మనిరతుఁడగు బ్రాహ్మణుఁడు చంపఁబడునో,

స్వస్య బ్రహ్మహా స్మృతిదర్శనాత్. ౧౫. ఆకృష్ట స్తాడితో వాపి ధనై ర్వాపి ప్రయోజితః, య ముద్దిశ్య త్యజేత్ప్రాణాన్ సోఽపి బ్రాహ్మణఘాతకః. ౧౬. మదర్థ మాగతం హ్యేతద్వ్యసనం ప్రాణహారకం, దూర్వాససో బ్రాహ్మణస్య తతోఽహం బ్రహ్మహా ధ్రువమ్. ౧౭. ఇత్యాదివచనా ద్రాజా భృశం తిష్ఠతి దుఃఖితః, గచ్ఛ త్వం తత్ర తే స్వస్తి భూభుజశ్చ భవిష్యతి. ౧౮. అత్రిః.—వైకుంఠస్య వచః శ్రుత్వా నమస్కృత్య క్షణాన్మహాఋః, సార్ధం చక్రేణ నృపతిం ప్రత్యగా ద్బ్రహ్మణై ర్వృతమ్. ౧౯. త మాయాంతం సమాలోక్య మునిం భాస్కరతేజసం, అంబరీషో నరపతి ర్నమస్కృత్యేదమబ్రవీత్. ౨౦. అంబరీషః.—క్షమ్యతాం మద్య భో చక్ర హంతు మార్హం న చార్హసి, పాలయాద్య న హంతవ్యమతిక్రౌర్యేణ కర్హిచిత్.

---

ఎవనిచే స్వయముగాఁ జంపఁబడునో, ఎవనిచేతనైన జంపింపఁబడునో, వాఁడు బ్రహ్మహత్య యొనర్చినవాఁ డని స్మృతులు పలుకుచున్నవి. ఎవనినిమిత్తము విప్రుఁ డీడ్వఁబడునో, కొట్టఁబడునో, లేక ధనము నొసఁగి యితరులచేఁ జంపింపఁబడునో, వాఁడును బ్రహ్మహత్య యొనర్చినవాఁడే. నానిమిత్త మీ దుర్వాసమునీంద్రుని కింత ప్రాణాంతకష్టము వచ్చినది గాన నేను నిక్కముగ బ్రహ్మఘ్నుఁడనే. అని యివ్విధంబున రాజు పలుతెఱంగుల వాపోవుచు మిగుల ఖిన్నుఁడై యున్నాఁడు. నీవు వేగ నట కేగుము. నీకును నతనికిని గూడ మేలు గలిగెడి. ౧౮.

అని యిట్లు విష్ణువు చెప్పఁగా, దుర్వాసుఁడు విష్ణువునకుఁ బలుమాఱు నమస్కరించి, చక్రము వెంబడింప బ్రాహ్మణులచేఁ జుట్టఁబడియున్న యంబరీషుని కడ కేగుదెంచెను. ౧౯. సూర్యకోటిసమానుఁడై వెలుఁగుచుఁ దన కడ కేగుదెంచు మునీంద్రుని గాంచి నమస్కరించి యిట్లనియె, ఓ సుదర్శనమా,

౨౧. త్రాహీతి వాదినం మాం చ బ్రాహ్మణం శరణాగతం, ఏవం వద న్మునిం రాజా బాహుభ్యాం పరిషస్వజే. ౨౨. పశ్చా త్తం పృష్ఠతః కృత్వా విప్రం తస్థౌ నృపస్స్వయం, విస్ఫారితధను శ్చాపసా సమ్ముఖో భయవర్జితః. ౨౩. అంబరీష ఇదం వాక్య ముక్తవాం శ్చ సుదర్శనమ్.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే సప్తవింశోఽధ్యాయః.

---

## అష్టావింశోఽధ్యాయః.

అంబరీషః—తిష్ఠ తిష్ఠ నమ స్తేఽస్తు సుదర్శనహరిప్రియ,

---

యార్తుండైన యీమునీంద్రుఁడు జంపఁదగదు. అతనియెడ దోషము మన్నించి యతనిని సంరక్షింపుము. కడుఁ గ్రౌర్యముతో నతనిని జంపవలదు. రక్షింపు మనెడి నన్నును, శరణాగతుఁడగు మునిని గావుము. అని పలుకుచు రాజు దుర్వాసమునీంద్రునిఁ గౌఁగిలించెను. అట్లు కౌఁగిలించుకొని యంబరీషుఁడు దుర్వాసమునీంద్రునిఁ దనమఱుఁగునకుఁ బంపి, తాను వింటిని దాల్చి దిగులు మాని యా సుదర్శనమున కెదురుగా నిలిచెను. అట్లు నిలిచి యంబరీషుఁ డా సుదర్శనాయుధముతో నిట్లని పలికెను.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గతమగు కార్తికమాహాత్మ్యమునందుఁ నిరువదియేడవ యధ్యాయము.

---

ఇరువదియెనిమిదవ యధ్యాయము.

అంబరీషుఁడు చక్రముఁ గాంచి యిట్లనెను. విష్ణుప్రియమగు సుదర్శ

బ్రాహ్మణోఽయం ముదా త్రాహి నైనం హంతు మిహార్హసి.
౧. అహం జీవం తు దాస్యామి భవతే వధకారిణే, బ్రాహ్మ
ణస్య వధం ముంచ తూర్ణం యుద్ధ్యస్వ వా మయా. ౨.
యద్యపి త్వం హరే స్సాక్షా దవ్యాహత మిహాయుధం, యత
స్తతోఽసి మే దైవం త్వయా యోత్స్యే తథాప్యహమ్. 3.
క్షత్రియస్య న మే యాచ్ఞా విహితాఽత్ర స్వయంభువా,
వినా యుద్ధం తత స్త్వహి యాచ్యతే దైవ మాత్మనః. ౪. జానే
త్వాం నిఖిలై ర్యాఖ్యాతై రజేయం చాత్మనో బలం, తథాపి పద్య
తే చక్ర బలం బాహుద్వయోత్థితమ్. ౫. మాం చ త్వామపి
పశ్యంతు విష్ణునా సహితా స్సురాః,మయా నిపాతితం భూమౌ
ముంచతే నక్షణా దముమ్. ౬. యది తే జీవనస్యేచ్ఛాభరుచిర్యది

నమో, నిలునిలు. నీకు నమస్కరించెద. ఈతఁడు విప్రుఁడు. వీనిని ముద
ముతోఁ గాపాడుము. ఈతనిఁ జంపుట యుక్తముగాదు. వధముచేయు నీకు
నీతనిప్రాణమునకు బదులుగ నాప్రాణంబు నొసఁగెదను. బ్రాహ్మణవధమును
మానుము. కాదేని నాతో వేగ యుద్ధము సేయుము. నీవు శత్రువులకు లొం
గని భగవంతుని యాయుధమవైనను, నీవు నాకు దైవమైనను నీతో నేను
యుద్ధమొనర్చెదను. క్షత్రియుఁ డొకనిని యాచింపఁగూడ దని బ్రహ్మ
విధించియున్నాఁడు. అయినను, జగడ మేల యని, దైవస్వరూపమైన నిన్ను
నేను యాచించెదను. నీవు సకలదేవతలకు జయింపరానిదాన వనియు, నీ
బలము హెచ్చనియు నెఱుఁగుదును. ఐనను, నాబాహుద్వయములబలిమి
నిన్ను యుద్ధమునకుఁ బిలుచుచున్నది. విష్ణువు మున్నుగాఁగల వేల్పులందఱు
మన యిద్దఱయుద్ధమును జూతురు గాక. నేను నిన్నుఁ గ్రిందఁద్రోచిపుచ్చిన
క్షణమే నీవు మునీంద్రుని వదలుదువు. నీకు ప్రాణములం దిచ్ఛ గలదేని,
విష్ణునిచేలియం దిఁకఁ గొంతకాల ముండఁ దలఁచితేని, నన్ను శరణుచొచ్చిన

హరేః కరే, తదా పాహి విముం చైనం విప్ర మ్మాం శరణం గతమ్. ౭. అత్రిః.—ఇతి స్తుత్వాతిసంతుష్ట ఆహేదం తంసుదర్శనః. అతస్తస్య పరీక్షార్థం కోపావిష్ట ఇవ స్థితః. ౮. మయా హతం యజ్ఞానీషే దనుం కైటభసంయుతం,అన్యేఽపి చ తథా దైత్యా అజేయా స్సకలై స్సురైః. ౯. అస్య దూర్వాససః కోపాత్ భ్రుకుటీకుటిలం ముఖం, మాం విహాయ జగత్యస్మిన్ పురుషో వీక్షితుం క్షమః. ౧౦. స ఏషోఽద్య మయా నీతో దశా మేనాం వినిందితాం, బ్రాహ్మం చ శాంకరం తేజో బిభ్రత్సర్వైః సుదుస్సహమ్. ౧౧. శంకరాత్తేజసో జాతం క్షత్రసంహారకా ద్భువి, మత్తోఽధికం న తద్బ్రాహ్మ్య మతిక్రాంతం క్వ చిత్ప్రభుః. ౧౨ క్షత్ర తేజోయుత స్స్వల్పో ధర్షితో బ్రహ్మతేజసా, శక్తః కిం త్వం మయా యోద్ధుం తేజోద్వయవిరో

---

యీమునీంద్రుని వదలుము. ౭. ఇట్లంబరీషుఁడు స్తుతింపఁగా, మిక్కిలి సంతసమొందినదై విష్ణుచక్రము అంబరీషునిఁ బరీక్షించుటకై కోపము నొందినట్లు నటించుచు నతనితో నిట్లనియె. ఓయంబరీషా, మధుకైటభు లను రాక్షసులను నేను సంహరించితిని. మఱియెందఱో రక్కసులు వేల్పులకుఁగూడ నసాధ్యులు నాచేఁ జంపఁబడిరి. కనుబొమముడిగల యీదుర్వాసుని మోమునుజూడ నేను దప్ప మఱెవ్వరు నీలోకంబునఁజాలరు. అట్టి యీదుర్వాసు నేనిట్టి దీనదశకుఁ దెచ్చితిని. నేను బ్రాహ్మశంకరతేజస్సులను ధరించినదానను. ఒరులు నన్నుఁ దలయెత్తియైనఁ జూడలేరు. క్షత్రసంహారకమైన శరీరరూపమైన తేజమునుండి జనించితిని. బ్రహ్మతేజము నన్ను మించినదికాదు. ఎచ్చటను నన్ను మీఱిపోఁజాలదు. అట్లు బ్రహ్మరుద్రతేజంబుల మీఱిన నన్నుఁ గేవల క్షత్రతేజము గలిగి, బ్రహ్మతేజమునకు బెదరిన యల్పుఁడవయిన నీవు చెనకఁ గలవే. రెండుతేజంబులనుమించిన నాతో పోరుసల్పుటకు నీవు చాలుదువా?

ధినా ౧౩. రాజ న్బలవతా సంధిః కార్య స్స్యా త్కుశలార్థినా, స త్వం మౌర్ఖ్య ముపాశ్రిత్య మాం యోద్ధుం కేన సంస్థితః. ౧౪. హరే ర్భ క్త స్త్వ మిత్యేత న్మత్వా తే క్షాంతవానహం, సంభ్రమం యాహి శీఘ్రం త్వం మా ప్రాణా నత్ర సంత్యజ. ౧౫. అత్రిః — ఇతి తద్వచనం శ్రుత్వా కోపసంర క్తలోచనః, అంబరీష ఇదం వాక్య ము క్తవాం స్తం సుదర్శనమ్. ౧౬. అంబరీషః. — సుదర్శన తవాస్మాకం దేవస్యాస్యాయుధం పరం, ఇతి మత్వా మయా బాణై శ్శతథా నాత్ర కారితః. ౧౭. ఇతః పరం గౌరవం తే నూనం నాశం గమిష్యతి, క్షాత్రధర్మముపాశ్రిత్య భాషసే యో మయా సహ. ౧౮. బాణా న్మమ చ హ స్తే తాన్ స్వాత్మగర్వవినాశకాన్, క్షాత్రం ధర్మముపాశ్రిత్య య స్త్వం గర్వ ముపాగతః ౧౯. నాహం విప్రేషు దేవేషు స్త్రీషు జ్ఞాతిషు గోషు వా, శూర స్త్వ మిహ దేవోఽసి తేన

---

బలవంతుఁడగు పగతునితోఁ బోరుసల్పరాదు. మేలుగోరువాఁ డట్టివానితో సంధిచేసికొనుటయే సముచితము. నీవు మూర్ఖుఁడవై మంచిచెడ్డలుగానక నాతో బోరునకు సమకట్టితివి. నీవు హరిభక్తుఁడ వని నీమాటల నింత తడ వోర్చితిని. వేగ నీవేగుము. ఈయుద్ధమందలి మక్కువను వీడుము. వృథాగా నీప్రాణముల నిటవీడకుము. పోపొమ్మని సుదర్శనము రాజుతోఁ జెప్పెను. అంబరీషుఁడీ పలుకు లాలించి, కోపముచేఁ గన్నులెఱ్ఱనచేసి, యాసుదర్శనముతో నిట్లనెను. సుదర్శనమా, మాదైవమగు వెన్నునిచేతి యాయుధమవని యింతతడవోర్చితిని. లేకున్న నాబాణములచే నిన్నుఁ దుత్తునియలు గావింపనే. ఇఁక నీగౌరవంబు దక్కదు. నీవు క్షత్రధర్మముపూని నాతో మాటాడుచున్నావు. నేను శత్రుగర్వమును బోఁగొట్టు బాణముల నింతదనుక విడువనైతిని. విప్రులందును వేల్పులందును, స్త్రీలయందును, జ్ఞాతులందును, గోవులందును నింతదనుక బాణములఁ

జీవసి మే పురః. ౨౦. దేవత్వం సంపరిత్యజ్య క్షత్రేణ పురతో మమ, స్థితో గృహాణ మే బాణాన్ దుస్సహానగ్నిసన్నిభాన్. ౨౧. ఇత్యుక్త్వాఽథ ముమోచాస్య పాదయో రుభయో రపి, చతుర్వింశతిసంఖ్యాకాన్ బాణాన్ జ్వలనవర్చసః. ౨౨. సుదర్శనస్తు తం దృష్ట్వా తస్య పౌరుష మద్భుతం, క్షాత్రం చ పరమప్రీత ఇద మాహా హాసన్నివ. ౨౩ సుదర్శనః.—రాజన్ తవైవ రక్షార్థం విష్ణునా ప్రేరితోఽస్మ్యహం, విముక్తోఽయం మయా విప్ర స్తవ యశ్శరణాగతః. ౨౪. అత్రిః—ఇత్యుక్త్వా సంపరిత్యజ్య ధనుర్బాణసమన్వితం, పపాత సహసా భూమౌ నమ శ్చక్రే కృతాంజలిః ౨౫. నృప స్తదాగతం చక్రం వినీతః కుంభసంభవ, క్వాహం క్రిమి స్సంసృతిమధ్యవర్తీ క్వ త్వం హ

ప్రయోగింపనైతిని. ఇట నీవు శూరుఁడ వైతివి. అయినను నాకు దైవమవు. కాన నీవు నాయెదుటఁ బ్రాణములతో నున్నావు. నీవు నీ దేవత్వమును వదలి క్షత్రధర్మముతో నున్నావు. కావున నోర్వరాని యగ్నితుల్యబాణములను గైకొనుము. ౨౧. ఇట్లని పలికి, యాచక్రమున కిరుపార్శ్వములం దిరువదినాలుగు వేఁడివెలుఁగువంటి బాణముల నేసెను. సుదర్శనము నతని యాశ్చర్యకరంబగు మగటిమి గాంచి "నృపాలా! నిన్నుఁ గాపాడుటకై విష్ణువు నన్నుఁ బురికొల్పెను. నిన్ను శరణఁజొచ్చిన యీవిప్రుని విడిచితిని" అని ధనుర్బాణములతోఁ గూడిన యంబరీషునివదలిపెట్టి క్రిందఁబడి చేదోయి మోడ్చి సాష్టాంగముగాఁ బ్రణమిల్లెను. ఓయగస్త్యమునీ! అంబరీషుఁడును అట్లు వచ్చిన చక్రముఁ గాంచి యడఁకువ మెఱయ నిట్లనియె:—ఓసుదర్శనమా! వెన్నుని కరకమలమున నుండు నీ వేడ? సంసారసాగరమున మునఁగి యుండు పురుగునైన నే నేడ? ఇది యెఱిఁగియుం, క్రూరమైన నాక్షత్రియధర్మము నే పూని నీతో యుద్ధము సేయ వచ్చితిని. నాయపరాధమును మన్నింపుము, ఇదియో

రే ర్దేవకరాంబుజస్థః. ౨౬. ఏవం విజానన్నపి తే పురస్తాద్యుద్ధార్థమాగాం తదిదం క్షమస్వ, సావజ్ఞయా తేఽత్ర సమాగతోఽహం యుద్ధాయ సాక్షా ద్యతితుం ప్రవృత్తః. ౨౭. క్రూరం నిజం క్షత్రియధర్మ మేవం సంపాదయన్మే తదిదం క్షమస్వ, పక్షస్సితోఽయం దివసశ్చ తద్వత్సంగ్రామభూమి ర్మకర శ్చ మాసః. ౨౮. ఇచ్ఛన్మృతిం కేవల మాగతోఽహం త్వత్తస్మన్నృతం కేవల మాత్మదైవం, జ్వాలాకరాలం నిఖిలైరసహ్యం దైత్యై స్సదేవై రపి రూప మేతత్. ౨౯. నేహే వరాహః కథ మద్య చాహం విద్యుచ్ఛతాదప్యధికాత్మకాంతిం, బింబం రవే రగ్నిసహస్రయుక్త మావర్తకోటీ రపి కుర్వ దత్ర. ౩౦. యద్యావ్రజ త్తేన భవే కథంచిద్రూపం పరం తేఽఖిలమర్దకస్య, దంష్ట్రాకరాళం వదనం ,త్వదీయం వహ్నిన్వమత్సర్వత ఏవ దిగ్భ్యః ౩౧. ద్రష్టుం చ శక్తః కతమోఽపి వీరో దే.

---

మకరమాసము. పక్షము శుక్లపక్షము. దివసము నట్టిదే (శుద్ధమే.) ఇది యుద్ధభూమి. నేను దైవసమమగు నీవలన మృతినొందఁ గోరి, యుద్ధమునకు వచ్చితిని. ఓసుదర్శనమా, నీరూపము దేవాసురులకునుఁ జూడ నలవి కానిది, జ్వాలలచేఁ జూపరకు భయముగలిగించునది, నూఱు మెఱుపుల కాంతి పుంజము మీఱఁగలది, కోటిసూర్యబింబములకాంతిని, వేలకొలఁది యగ్నిజ్వాలలగుమినిబురుడించునదై, గిరగిరమని సుడిదిరుగుచున్న నిన్నువరాహమూర్తియగు విష్ణుఁడు ధరింపఁగలిగెను. కాని యల్పుఁడనయిన నేను నిన్ను తేఱి పాఱఁ జూడఁగలనే? సకలసంహారకమైన యన్ని దెసలను నిప్పుకలుమియుచున్న నీవళమునఁ జిక్కినవాఁడు జీవింపఁగలుగునే? దేవాసురుల కధిపుఁడయినను, వారి కంటె మించిన శూరుఁడయినను, వారిని మించిన మొనగాఁడైనను, నీభయంకరరూపముఁ జూడఁ జాలఁడు. మెఱుపు, రవి, అగ్ని యివిగొల్ల భయంకర-

వాసురాణా మధిపః పరో వా, యద్యత్ర విద్యుద్రవిరశ్మిమా
లా భవేయు రేకత్ర కరాలరూపాః. 3౨. తథాఽపి తే తేజసి
నాగమాః స్యుస్సర్వస్య తేజోఽభిభవే పరేశ, భవంత మాశ్రిత్య
సదా కరాళం విష్ణుస్త్రిలోకస్థితయే ప్రవృత్తః. 33. న జీయతే
కై రపి భూరిసత్త్వై ర్దేవైః పరై ర్వా రిపుతాం ప్రయాతైః,
నమోఽస్తు తే దైత్యవినాశకాయ తథైవ భక్తస్య చ రక్ష
ణాయ. 3౪. విష్ణోరనంతద్యుతిదీపితాయ ప్రాణప్రయాణార్తిహ
రాయ మేఽద్య. అత్రిః—ఇతి స్తువంతం రాజానం భూమౌ నిప
తితం తథా. 3౫. ఉత్థాప్య ప్రేరయామాస స్వస్తి తేఽస్త్వితి
కీర్తయన్, ఇదం సుదర్శనస్తోత్రం త్రిసంధ్యం యః పఠేచ్ఛుచిః.
3౬. సర్వాపద్భ్యో విముచ్యేత చిరం సుఖ మవాప్నుయాత్,
య శ్శృణోతీద మధ్యాయం సకృద్వా మానవః కలౌ. 3౭.

---

మైన రూపముతో వరుసగా నిలిచెనేని, వానికాంతులెల్లను నీకు సాటి గావు. ఓపరేశా, నీవు సకల తేజస్సులను ఖురుడించుదానవు. శ్రీమహావిష్ణువు భయంకరమవైన నిన్ను సాయముగఁ బడసి, ముల్లోకములను దుష్టులనుండి కాపాడఁ గలిగెను. బలాఢ్యులగు వేల్పులు గాని, నీతోఁ బగగొన్న యసురులు గాని నిన్నుఁ జెనకఁజాలరు. రాక్షససంహారివి, భక్తపరిపాలకమవు, విష్ణువుయొక్క యనంతకాంతిచే వెలిఁగింపఁబడినదానవు, ప్రాణము పోవునప్పుడు బాధ దొలఁగించుదానవు నైన నీకు నమస్కారము. అని యిట్లు స్తుతించి, సాగిలఁబడి మ్రొక్కిన యంబరీషుని సుదర్శనము లేవఁ దీసి కూర్చుండఁబెట్టి, "ఓనృపాలా! నీకు మేలయ్యెడు లెమ్ము. అంతియకాక నీవొనర్చిన యీసుదర్శనస్తోత్రమును మూఁడువేళలందు నెవఁడు పరిశుద్ధుఁడై పఠించునో, వాఁడు సర్వాపదలనుండి విముక్తుఁడై చిరకాలము సుఖంబునొం

స సర్వత్ర సుఖం ప్రాప్య తతో యాతి శుభాం గతిమ్.
ఇతి శ్రీ స్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
అష్టావింశోఽధ్యాయః.

---

## ఏకోనత్రింశోఽధ్యాయః.

అత్రిః—సుదర్శనః స్వయం చాగాదంతర్ధాం తస్యపశ్యతః, అంతర్ధానం గతే తస్మిన్ విష్ణుచక్రే సుదర్శనే. ౧. రాజా తస్మై నమస్కృత్య బహుభక్తిసమన్వితః, వవందే శిరసా పశ్చాద్దూర్వాసం చాప్యకల్మషమ్. ౨. అహ చైతత్ప్రహృష్టాత్మా మునిం భక్తిసమన్వితః, స శిరః పాదయోస్తస్య కృత్వాఽథస్థాన్నృపుంగవః. ౩. పాపినం పాపపంకేఽస్మిన్ సీదంతం గృహమేధినం, మాం సముద్ధర విప్రేంద్ర గృహాణాన్నం

---

దును. ఎవఁ డీయధ్యాయమును వినుచున్నాఁడో, అతఁ డైహికసుఖముల నెల్ల ననుభవించి, మేలయిన గతి నొందును.

ఇది శ్రీస్కాందపురాణంబునందలి కార్తికమాహాత్మ్యమున
నిరువదియెనిమిదవ యధ్యాయము.

---

### ఇరువదితొమ్మిదవ యధ్యాయము.

సుదర్శన మివ్విధంబున నంబరీషునితోఁ జెప్పి యతనియెదుటనే యంతర్ధాన మయ్యెను. అట్లు విష్ణుచక్ర మంతర్ధానమొందఁగా, నంబరీషమహారాజు పాపరహితుఁడయిన దూర్వాసమునీంద్రుని సాష్టాంగముగఁ బ్రణమిల్లి, భక్తి మున్నిడుకొని సంతుష్టుఁడై యామునీంద్రునితో నిట్లనియె. ఓ మునీంద్రా! పాపపు టడుసునఁ బడిపోవుచున్న గృహస్థుఁడనైన నన్ను లేవనె

గృహే మమ. ౮. కృపావతాఽద్య భవతా రక్షితోఽస్మి న సంశయః, పున రాగమనం యస్మా దధునా మే గృహే కృతమ్. ౫. కా నామ లోకతో భీతి ర్జగతో భయదాయినః, భయవ్యాజా త్పున శ్చాగా ద్రక్షితుం కేవలం హి మామ్. ౬. పున ర్దర్శనదానేన స్వాత్మనాఽభయదానతః, ప్రాణాదానం కృతం తద్వ త్పరలోకస్య రక్షణమ్. ౭. అత్రిః.—ఇతి బ్రువాణం రాజానం బాహుభ్యాం మునిసత్తమః, సంప్రహృష్టేన మనసా సముత్థాప్యేద మబ్రవీత్. ౮. దూర్వాసః.—ప్రాణానాం రక్షక శ్శాస్త్రే పితేతి పరికీర్తితః, భవతా రక్షితాః ప్రాణాః మమ తేన పితా భవాన్. ౯. మయా కృతే నమస్కారే భవాన్ దుఃఖముపావ్రజేత్, పితా మే త్వమతో నాహం నమస్కారం కరోమి తే. ౧౦. మయాఽపి సుమహాన్ క్లేశో బ్రహ్మణ్యస్య కృతో నృప, తత్ఫలం సుమహ జ్జాతం మమ నా

---

త్తుము. మాయింట నతిథిసత్కారమును గైకొనుము. మునీంద్రా, తాము మఱల నాగృహమునకు వచ్చితిరి గాన తమచే నేఁ గాపాడఁబడితిని. నన్నుఁ గావ వచ్చితిరే కాని వేఱు గాదు. దీన సందియము లేదు. జగత్తునెల్ల వెఱపించు తమకు లోకమువలన భీతియెక్కడిది? భయ మను నెపముచే నన్ను రక్షించుటకే మఱల మాయింటికి కేతెంచితిరి. మఱల దర్శనమొసఁగి యభయము నొసఁగియుఁ బ్రాణదానము సేసితిరి. అంతియకాక, పరమపదప్రాప్తిని గలిగించితిరి అని యిట్లు పలుకుచున్న రాజును దుర్వాసమునీంద్రుఁడు కౌఁగిలించికొని, డెందమున నానంద ముప్పొంగ నామహారాజును లేవనెత్తి యిట్లనియె. ఓనృపాలా, ప్రాణదాత తండ్రి యనఁబడు. నీవు నాప్రాణముల రక్షించితివి. కావున నీవు నాకుఁ దండ్రివి. నేను నీకు నమస్కరించితినేని నీవు కష్టము నొందుదువు కావున నేను నీకు నమస్కరింపను. బ్రాహ్మణులయెడ సాధువయిన

స్త్యత్ర సంశయః ౧౧ ఫలం చ తస్య పాపస్య సంప్రాప్తం
వినివారితం, భవతా నరశార్దూల బ్రహ్మణ్యేన కృపావతా. ౧౨.
భోక్ష్యే చ భవతో గేహే మహారాజ త్వయాసహ. అత్రిః.
ఇత్యుక్త్వా భోజనం చక్రే తం ముని ర్న్యాభుజా సమమ్. ౧౩.
అంబరీషేణ ధర్మజ్ఞో ధర్మజ్ఞేన కృపావతా, సాక్షాచ్ఛివస్స
దూర్వాసా వైష్ణవస్య మహాత్మనః. ౧౪. తస్య భక్తిపరీక్షా
ర్థం గత్వా తమభినంద్య చ, అనుజ్ఞాతోఽంబరీషేణ స్వాల
యం ప్రయయౌ మునిః. ౧౫. తస్మాదూర్జే మునిశ్రేష్ఠ ద్వాదశీ
హరిబోధినీ, సమస్తదానఫలదా సర్వతీర్థఫలప్రదా. ౧౬.
సర్వేషామేవ యజ్ఞానాం ఫలదా హరిబోధినీ, య శ్శుక్లైకా
దశీం పుణ్యాం కార్తికే మునిసత్తమ. ౧౭. ఉపోష్య జాగరం
కృత్వా ద్వాదశ్యాం బ్రాహ్మణై స్సహ, కృత్వా దానాని

---

నిన్నెక్కువశ్రమపెట్టితిని. దానికిఁ దగినఫలము నాకుఁ జాలఁ గలిగినది. సందియములేదు. నరేంద్రా! యీపాపఫలమైన నాకష్టమును దయాళుఁడవగు బ్రాహ్మణభక్తిగలనీవు తీర్చితివి. నీతోడ మీయింట నిస్సంశయముగా భోజనమొనర్చెద ననిపలికి యమ్మునీంద్రుఁడంబరీషమునీంద్రునితోఁగూడభుజించెను. ధర్మజ్ఞుఁడయినపరమేశ్వరుఁడగుదుర్వాసుఁడుదయాళువును, ధర్మముల నెఱిఁగినవాఁడును, విష్ణుభక్తుఁడును నైన యంబరీషుని భక్తిని పరీక్షించునిమిత్తమయిపోయి, యాతనిభక్తికై యతనింబొగడి యాతని యనుజ్ఞవడసి నిజనివాసమునకరిగెను. కనుక, మునీంద్రా! కార్తికమున హరిబోధిని యగుద్వాదశి సకలయజ్ఞములఫలం బొసఁగును. సకలదానములఫలము నిచ్చును. పుణ్యతీర్థము లన్నిట స్నానముచేసినపుణ్యము లభించును. ఎవఁడు కార్తికశుద్ధైకాదశినాఁ డుపవసించి రాత్రి జాగరణముచేసి ద్వాదశినాఁడు బ్రాహ్మణులకు దానముల నెల్ల

యో భక్త్యా పారణం తు సమాచరేత్. ౧౮. స సద్యో ముచ్యతే నూనం పాపైర్నిష్కృతివర్జితైః, యది స్వల్పా భవేత్పుణ్యా ద్వాదశీ విష్ణువల్లభా. ౧౯. నాతిక్రమ్యా హరేర్భక్తై ర్వైష్ణవై ర్లోకకాంక్షిభిః, తత్రాపి కార్తికే పుణ్యా ద్వాదశీ హరిబోధినీ. ౨౦. నాతిక్రమ్యా మునిశ్రేష్ఠ సర్వథా నాత్ర సంశయః, కార్తికే సితద్వాదశ్యాం యత్కృతం తన్మహత్ఫలమ్ ౨౧. య ఇదం పుణ్యమాఖ్యానం శృణోతి శ్రద్ధయాఽన్వితః, సర్వాఘౌఘ వినిర్ముక్తః పుత్రపౌత్రసమన్వితః. ౨౨. భుక్త్వా భోగా ననేకాంశ్చ తతో యాతి పరాం గతిమ్.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే,
ఏకోనత్రింశోఽధ్యాయః.

---

నొసఁగి, భక్తితోఁ బారణ సేయునో అతఁడు వెంటనే ప్రాయశ్చిత్తములేని సమస్తపాపములచే విడువఁబడును. కార్తికమున శుక్లపక్షమున విష్ణువల్లభయగు ద్వాదశి యించుకంతయున్నను, ఉత్తమలోకముఁ బడయఁగోరు విష్ణుభక్తులా ద్వాదశిని విడువక తప్పక పారణ సేయవలయును. ఓమునిశ్రేష్ఠా! హరిబోధిని ద్వాదశిని దప్పక విడువరాదు. కార్తికశుద్ధద్వాదశినాఁ డొనర్చిన దానము పారణము మహాఫలము నొసఁగును. ఈయుపాఖ్యానమును శ్రద్ధాభక్తులతో విన్నవాఁడు సకలపాపములనుండి తప్పి పుత్రపౌత్రాదులతోఁ గూడి సకలసుఖముల ననుభవించి, యుత్తమగతి నొందును. అని అత్రిమహర్షి యగస్త్యునకుఁ జెప్పెను.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి
యిరువదితొమ్మిదవ యధ్యాయము,

# త్రింశోఽధ్యాయః.

ఋషయః.—సూతేన కథితం పుణ్యం మాహాత్మ్యం మాధవస్య చ, భూయో వయం శ్రోతుకామాః కార్తికస్య వ్రతస్య చ. ౧. కలౌ కల్మషచిత్తానాం తథా రాగాత్మయాయినాం, సంసారాంబుధిమగ్నానా మనాయాసేన కా గతిః. ౨. కో ధర్మ స్సర్వధర్మాణా మధికో మోక్షసాధనః, కో దేవ స్సర్వదేవేషు గురుర్గురుఫలప్రదః. ౩. కేన దూరాయతే మోహః కర్మణా మునిసత్తమ, మానవా మందమతయో మృత్యుపాశే నియంత్రితాః. ౪. జడాత్మానః కలౌ తేషాం అనాయాసేన కా గతిః, ఏతత్సర్వం యథాఽన్యచ్చ బ్రూహి నో

---

## ముప్పదవ యధ్యాయము.

ఋషులందఱు సూతమహాముని చెప్పిన పవిత్రమైన మాధవునిమాహాత్మ్యమును విని, కార్తికవ్రతమహిమమును వినఁగోరిన వారలై యిట్లనిరి. ''ఓమహాత్మా! మేము మఱిమఱి కార్తికవ్రతమహిమను వినఁగోరెదము. కలియుగంబునఁ బాపమనస్సుగలవారికిని, రాగములో నిండినవారికిని, సంసారసముద్రమున మునిఁగినవారికిని నాయాసము లేనియుత్తమగతి యేది? సర్వధర్మములలోను మోక్షసాధనమగు ముఖ్యధర్మ మేమి? వేల్పులందఱిలోను నెక్కువ ఫలము నొసఁగు ముఖ్యదేవుఁ డెవ్వఁడు? ఏకర్మచేత మోహము దూరమునకుఁ దొలఁగిపోవును, బుద్ధిహీనులు, మృత్యుపాశమునకుఁ గట్టుపడ్డవారు, జడస్వభావులు నగుమానవులకు సులభముగా నుత్తమగతి యెట్లు లభించును? ఇదియంతయును, భగవంతునిసచ్చరిత్రమును మా కెఱింగింపుము.''

విందసత్కథామ్ ౫. సూతః.—మునయ స్సాధుపృష్టోఽహం భవద్భి ర్విష్ణుకీర్తనం, సంస్మారితం జగద్భద్రం సర్వలోకసుఖావహామ్ ౬ భవద్భిర్యత్కృతః ప్రశ్నో మర్త్యానా మల్పమేధసాం, తన్నిర్వాణాయ కల్పోఽత్ర శ్రోత్రానందకరః పరః. ౭. శ్రుతం హితాయ జంతూనాం లోకోపహితకారకం, లోకోపకారిణో యూయం క్రతుభిర్భూరిదక్షిణైః. ౮. యత్ఫలం పుణ్యతీర్థాదిస్నానదానాదికర్మభిః, తత్ఫలం యాంతి విప్రేంద్రాః సద్గిరా నాత్ర సంశయః. ౯ శృణుధ్వ మృషయో యూయం ఊర్జే శ్రుత్యుదితం ఫలం, మురారిప్రీతిసంబోధకారణం కార్తికవ్రతమ్. ౧౦. సారం సారతమం వక్ష్యే సర్వశాస్త్రేషు సత్తమాః, బహ్వత్ర ఫలమాఖ్యాతుం న సాకల్యమహం క్షమః. ౧౧. సంక్షేపా దభిధాస్యామి కైటభారికథాం ద్విజాః,

---

అని మునులంద ఱడుగఁగా, సూతుఁడు వారితో నిట్లనియె. ఓమునులారా! మీరు సద్విషయముల నడిగితిరి. గోవిందునిచరిత్రముఁ జెప్పుమంటిరి. సకల లోకంబులకు మేలుగావించు లోకమంగళమును జ్ఞప్తిపఱచితిరి. మీరు బుద్ధిహీనులగు మానవుల శ్రేయస్సును గోరి యడిగిన ప్రశ్న చెవుల కింపైనది. మోక్షము నొసఁగునదియుం, వేదము లోకమునందలి ప్రాణులమేలు గావించునది. మీరును లోకోపకారులగుదురు. కావున, విస్తారదక్షిణ లిచ్చు యాగము లొనర్చిన నెంతఫలము గలుగునో, పరిశుద్ధము లగు తీర్థములు మున్నగు చోట్ల స్నానముచే నెంత ఫలము గలుగునో అంతఫలమును, ఓద్విజశ్రేష్ఠులారా! మీరు పడయుదురు. అందులకు సందియము లేదు. సకలశాస్త్రవేత్తలగు ఓఋషులారా! వినుఁడు. వేదమునందుఁ జెప్పిన కార్తికమునందలి ఫలమును వినుఁడు. విష్ణువునకు ప్రీతిగలిగించునదియు, మిగులనుత్తమమగు కార్తికవ్రతమును గూర్చి చెప్పెద. ఆలకింపుఁడు. కార్తికవ్రతమును గూర్చి విస్తర

కైటభారికథాసక్తాః తరంతి భవసాగరమ్. ౧౨. నిర్గచ్ఛత్యధి
కం ఘోరం నితరాం నిరయాస్పదం, కార్తికే కేశవం భక్త్యా
తులాసంస్థే దివాకరే. ౧౩. స్నానం విష్ణ్వర్చనం దానం దీపప్ర
జ్వాలనం నిశి, నరః కృత్వా విముచ్యేత వృజినైరార్జితైర్జవాత్.
౧౪. తులారాశిం గతే సూర్యే తదారభ్యానురాగతః, ప్రా
తః ప్రతిదినే మాస మేకం విష్ణుపరాయణః. ౧౫. య ఆచరే
ద్వ్రతమిదం జీవన్ముక్త స్స ఉచ్యతే, బ్రాహ్మణః క్షత్రియో
వాపి వైశ్యః శూద్రః స్త్రియోఽపి వా. ౧౬. న కార్తికవ్రత
మిదమాచరంతి నరాధమాః, తే యాంత్యంధతమం సత్యం
కులైరపి న సంశయః. ౧౭. కార్తికం ప్రాప్య కావేరీసలిలే యో
నిమజ్జతి, స కేశవపురం యాతి స్తూయమానోఽమరాదిభిః.

---

ముగాఁ జెప్పియున్నది. దానినంతయుం వర్ణింప నేఁజాలను. సంగ్రహముగా విష్ణుచరిత్రమును వర్ణించెదను. విష్ణుచరిత్రము వినఁగోరువారు సంసారసాగరమునుండి తప్పించుకొందురు. కార్తికంబున సూర్యుఁడు తులారాశియందుండఁగా, విష్ణువును భక్తితోఁ బూజించి స్నానము, పూజ, దానము, వేయిదీపములు వెలిగించుట యొనరించి, జన్మాంతరార్జితములైన సకలపాపములను బోఁగొట్టుకొనును.

సూర్యుఁడు తులారాశియందుఁ బ్రవేశించినదిమొదలు విష్ణుభక్తిపరాయణుఁడై యెవఁడు నెలయంతయుఁ గార్తికవ్రతమునాచరించునో యాతఁడు జీవన్ముక్తుఁ డనఁబడును. బ్రాహ్మణుఁడేని, క్షత్రియుఁడేని, వైశ్యుఁడేని, శూద్రుఁడేని, స్త్రీలు గాని, పురుషులు గాని, కార్తికవ్రతము నాచరింపని మానవులు నరాధము లనఁబడుదురు. వారు తమవంశములతో నంధతమస మను నరకము నొందుదురు. కార్తికమాసము రాఁగానే కావేరీనదీస్నాన మాచరించుమానవుఁడు వేల్పులు చుట్టుముట్టికొనియాడ వైకుంఠమునొందును.

కార్తికే మాసి సంప్రాప్తే స్నాత్వా సంపూజ్య కేశవం, స పుమాన్యాతి వైకుంఠం మానవో ముక్తకిల్బిషః. ౧౯. యే నాచరంతి విప్రేంద్రాః కార్తికోక్తం వ్రతం శుభం, చండాల యోనిం తే యాంతి జన్మసాహస్రకేషు చ. ౨౦. కీర్తితః కార్తికః పుణ్యః సర్వమాసోత్తమోత్తమః, సర్వపాపప్రహారణం కార్తికస్య వ్రతోత్తమమ్ ౨౧ విష్ణుప్రీతికరం పుణ్యం దుర్లభం త్వకృతాత్మనాం, యః కార్తికే తులాసంస్థే మార్తాండే మానవః కలౌ. ౨౨. స్నానం దానార్చనం హోమం పరిచర్యాం మధుద్విషః, స నరః సర్వదుఃఖేభ్యో విముక్తోఽమృతమశ్నుతే. ౨౩. దీపదానం కాంస్యదానం దీపప్రజ్వాలనం హరేః, ధాన్యం ఫలధనం సద్మ అక్షయ్యం కార్తిక వ్రతే. ౨౪. ఆఢ్యో వాపి దరిద్రో వా యః ప్రీత్యై శార్ఙ్గధన్వనః, ఊర్జే మాసి

---

లేక మఱి యేనదియందైనను కార్తికమాసంబున స్నాన మాచరించి, పాపముల నుండి విడుదలనొంది వైకుంఠము నొందును. కార్తికవ్రతము నాచరింపని మానవులు వేలకొలఁది జన్మములు చండాలురై జన్మింతురు. కార్తికమాసము మాసములలో నుత్తమోత్తమము. కార్తికవ్రతము వ్రతములలో మేటియై సకల పాపములఁ బోఁగొట్టునది. పాపాత్ములు వ్రతమే యాచరించుట కడునరుదు. వారికీవ్రతము చేయుటవలన ఫలంబేయరుదు. కార్తికమాసమున సూర్యుఁడు తులారాశియం దుండ కలియుగమున మానవుఁడు విష్ణుని ప్రీతికై స్నానము, దానము, హోమము, అర్చనము, సేవ యొనరించెనేని సకలపాపములనుండి విడుదలనొంది, పునర్జన్మరాహిత్యరూపమైన మోక్షము నొందును. కార్తిక మాసమున దీపదానము, కంచుపాత్రదానము, విష్ణ్వాలయమున దీపమాలలు వెలిఁగించుట, ఫలములు, ధనము, ధాన్యము గృహము వీని నొసంగుటయు

మునిశ్రేష్ఠాత్ కథా శ్రావ్యా మహత్ఫలం. ౨౫. సర్వపాపప్రశమనం సర్వసంపత్సుఖావహం, సర్వోత్కృష్టం ఫల మితి మాహాత్మ్యం కార్తికస్య చ. ౨౬. ఇదం య శ్శృణుతే పుణ్య మధ్యాయ మ్మాధవప్రియః, సుఖం చైవం సమాసాద్య పశ్చాద్యాతి పరం సుఖమ్. ౨౭.

ఇతి శ్రీస్కాందపురాణే, కార్తికమాహాత్మ్యే
ఫలస్తుతిర్నామ త్రింశోఽధ్యాయః.

శ్రీ కార్తికమాహాత్మ్యం సమాప్తమ్.

---

విస్తారఫలము నొసఁగును. దరిద్రుఁడేని, ధనికుఁడేని విష్ణుప్రీతికై ద్విజోత్తమునివలనఁ గార్తికమాహాత్మ్యము వినినయెడల నెక్కువపుణ్యము గలుగును. పాపము లెల్ల నశించి యెక్కువ ఫలమును లభించును. ఈయధ్యాయము వినువాఁడు ఇహపరసుఖములను రెంటిని బొందును.

ఓం తత్ సత్.

ఇది శ్రీస్కాందపురాణాంతర్గత కార్తికమాహాత్మ్యమందలి
ముప్పదవ యధ్యాయము.

శ్రీ కార్తికమాహాత్మ్యము సంపూర్ణము.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.

# సంస్కృతగ్రంథములు.

| | | |
|---|---|---|
| అధ్యాత్మరామాయణము, మూలము ప్రతి 1-కి రు. | 1 | 0 |
| అధ్యాత్మరామాయణము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము | 8 | 0 |
| కాశీమాహాత్మ్యము, తెనుఁగువచనము ... | 0 | 8 |
| గయామాహాత్మ్యము, తెనుఁగువచనము ... | 0 | 6 |
| గరుడపురాణము, సవ్యాఖ్యానాంధ్రతాత్పర్యము | 1 | 0 |
| జగన్నాథమాహాత్మ్యము, తెనుఁగువచనము ... | 0 | 2 |
| ధనుర్మాసమాహాత్మ్యము, ఆంధ్రతాత్పర్యసహితము | 0 | 2 |
| బాలరామాయణము, సటీక ... | 0 | 2 |
| పద్మపురాణాంతర్గతమాఘపురాణము, ఆంధ్రతాత్పర్యసహితము, చక్కనికూర్పు ... | 2 | 0 |
| శ్రీమద్రామాయణము, వ్యాఖ్యానచతుష్టయవిశిష్టము 2 సంపుటములు, చిన్నసైజున చక్కగముద్రితము | 15 | 0 |
| శ్రీమద్రామాయణము, ఉత్తరకాండసహా, ఆంధ్రతాత్పర్యసహితము, 7 వాల్యుములు ... | 17 | 0 |
| ,, బాలకాండము, ఆంధ్రతాత్పర్యసహితము | 2 | 0 |
| ,, అయోధ్యాకాండము ,, ... | 3 | 0 |
| ,, ఆరణ్యకాండము ,, ... | 2 | 0 |
| ,, కిష్కింధాకాండము ,, ... | 2 | 8 |
| ,, సుందరకాండము ,, ... | 2 | 0 |
| ,, యుద్ధకాండము ,, ... | 4 | 0 |
| ,, ఉత్తరకాండము ,, ... | 2 | 8 |

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి.